తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-1-2018 గురువారం సంపుటి :23 సంచిక : 334 పేజీలు :16 వెల : 5.00



హైదరాబాద్‌లో బుధవారం 450 మీటర్ల పొడవైన అండర్ పాస్‌ను మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కెటిఆర్, మహేందర్ రెడ్డి ప్రారంభించిన దృశ్యం

23 వేల కోట్లతో హైదరాబాద్
విశ్వనగరం

ఎస్ఆర్‌డిపి కింద రూ. 3200 కోట్ల అభివృద్ధి పనులు: మున్సిపల్ మంత్రి కెటిఆర్

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. అయ్యప్ప సొసైటీ చౌరస్తాలో 450 మీటర్ల పొడవైన అండర్ పాస్‌ను మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్, పట్నం మహేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం(ఎస్ఆర్‌డిపి) తొలి దశ పనుల్లో ఈ అండర్ పాస్‌ను ప్రారంభించినట్లు ≫2



'పెద్దల' ఎన్నికకు
కసరత్తు షురూ!

ఈ ఏడాదిలో 65 మంది రాజ్యసభ సభ్యులు రిటైర్
జాబితాలో స్టార్లు సచిన్, జయా బచ్చన్, రేఖ
ఎపి నుంచి దేవేందర్ గౌడ్, చిరంజీవి, రేణుకా చౌదరి
తెలంగాణ నుంచి సిఎం రమేశ్, రాపోలు ఆనంద భాస్కర్
ఈసారి బ్యాలట్ పత్రంలో అభ్యర్థుల పేర్ల పక్కనే ఫోటో

వై.నాగేశ్వరరావు / హైదరాబాద్

దేశంలోనూ, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ రాజ్యసభ ద్వైపాక్షిక ఎన్నికల హడావుడి అప్పుడే ప్రారంభ మైంది. ఈ ఏడాది ప్రారంభంలో దాదాపు 65 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈమేరకు ఖాళీ అవుతున్న స్థానాల్లో జరిగే ఎన్నికల్లో అభ్యర్థులను బరిలో దింపేందుకు రాజకీయ పార్టీలు కసరత్తులు ప్రారంభించాయి. ఈ మేరకు ఎవరెవరు ఏ రాష్ట్రం నుంచి రిటైర్ అవుతున్నారో వారి జాబితాను ప్రకటిస్తూ రాజ్యసభ పార్లమెంటరీ బులిటెన్‌ను రెండు రోజుల క్రితం విడుదల చేసింది కూడా. ఢిల్లీ రాష్ట్రంలో ముగ్గురు (జనార్ధన్ ద్వివేది, పర్వేజ్ హాష్మీ, డాక్టర్ కరణ్‌సింగ్) ఈనెల 27న రిటైర్ అవుతున్నారు. సిక్కిమ్ నుంచి ఒక్కరు (హిషే లాచుంగ్పా) ఫిబ్రవరి 23న రిటైర్ అవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి (టి.దేవందర్ గౌడ్, డాక్టర్ కె.చిరంజీవి, రేణుకాచౌదరి) ఏప్రిల్ 2న రిటైర్ అవుతున్నారు. బిహార్ నుంచి ఆరు గురు(బి. నారాయణ సింగ్, డాక్టర్ మహేంద్ర ప్రసాద్, డాక్టర్ అనిల్ కుమార్ సహాణి, ధరే ్మంద్ర ప్రదాన్, ఒకటి ఖాళీ)ఏప్రిల్2న రిటైర్ అవుతున్నారు. చత్తీస్‌గడ్ నుంచి ఒకరు(డాక్టర్ భూషన్ లాల్ జంగ్డే) ఏప్రిల్ 2న రిటైర్ అవుతున్నారు. గుజరాత్ నుంచి నలుగురు(అరుణ్ జెట్లీ, మాను ్క్ ఎల్.మాండవియ, శంకర్‌భాయి, పురుషోత్తమ్‌రూపాల) ఏప్రిల్ 2న రిటైర్ కానున్నారు. హర్యానా నుంచి ఒక్కరు (షాదీలాల్‌భత్రా) ఏప్రిల్ 2న రిటైర్ అవుతున్నారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి ఒకరు (జగత్‌ప్రకాశ్ నడ్డా) ఏప్రిల్ 2న రిటైర్ కానున్నారు. కర్ణాటక నుంచి నలుగురు (రాజీవ్‌చంద్రశేఖర్, కె. రహమాన్ ఖాన్, రంగసాయి రామకృష్ణ, బస్వరాజ్ పాటిల్) ఏప్రిల్2న రిటైర్ అవుతున్నారు. మధ్యప్రదేశ్ నుంచి ఐదుగుర ు(సత్యవ్రత్ చతుర్వేది, తవార్ చంద్ గెహ్లాట్, ప్రకాశ్ జవడేకర్, మెగరాజ్ జైన్, లాల్ గనేషన్) ఏప్రిల్ 2న రిటైర్ అవుతున్నారు.

మహారాష్ట్ర నుంచి ఆరుగురు (అనిల్ దేశాయి, రజనీ పాటిల్, డిపి త్రిపాఠీ, వందన చవాన్, రాజీవ్ శుక్ల, అజయ్ సంచేటి) ఏప్రిల్ 2న రిటైర్ అవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ముగ్గురు(సిఎం. రమేశ్, రాపోలు ఆనంద భాస్కర్, పాల్వాయి గోవర్దన్ రెడ్డి ఆకస్మిక మరణంతో ఒక స్థానం ఖాళీ) ఏప్రిల్ 2న రిటైర్ అవుతున్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి పదిమంది (అలోక్ తివారి, చౌదరి మున్వర్ సలీమ్, దర్శన్ సింగ్ యాదవ్, కిరణ్‌మే నందా, నరేశ్ అగర్వాల్, జయా బచన్, ప్రమోద్ తివారి, వినయ్ కటియార్, మునుక్వాద్ అలీ, ఒకటి ఖాళీ) ఏప్రిల్ 2న రిటైర్ అవుతున్నారు. ఉత్తరాఖండ్ నుంచి ఒకరు (మహేందర్ సింగ్ మహ్రా) ఏప్రిల్ 2న రిటైర్ అవుతున్నారు. పశ్చిమ బెంగాల్ నుంచి ఐదుగురు(తపన్‌కుమార్ సేన్, కుమార్ ఘోష్, నదీముల్ హక్, వివేక్ గుప్తా, ఒక స్థానం ఖాళీ) ఏప్రిల్ 2న రిటైర్ అవుతున్నారు. ఒడిస్సా నుంచి ముగ్గురు(దిలీప్‌కుమార్, ఎయు సింగ్ దేవ్, ఏవి స్వామి) ఏప్రిల్ ≫2

> ఈసారి రాజ్యసభ ఎన్నికలు దేశమంతా అన్ని రాష్ట్రాల్లోనూ ఉండడంతో హడావుడి నెలకొననుంది. ఎపిలోనూ, తెలంగాణలోనూ రాజ్యసభ సీట్లు ఆశిస్తున్నవారు ఇప్పటి నుంచే పెద్దల చుట్టూ తిరుగుతున్నారు.



తాజ్ సందర్శకులపై
ఆంక్షలు!

కాలుష్య కోరల్లో చిక్కడమే కారణం
కోర్టు తీర్పులతో కదులుతున్న ప్రభుత్వాలు

ఆగ్రా, జనవరి3, ప్రభాతవార్త: తాజ్‌మహల్ సౌందర్యం ప్రమాదంలో పడుతోంది. దీనిపై ఇటీవల సుప్రీంకోర్టు కూడా కఠినమైన తీర్పులతో వెండివెన్నెలో ఆహ్లాదకరమైన తాజ్ అందాలను భూమిలో శాశ్వతం చేసే చర్యలను తీసుకోమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తొందర పెడుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర పురావస్తు శాఖ తాజ్‌ను తన పరిధిలో రక్షించే చర్యలకు ఉపక్రమించింది. భారీ సంఖ్యలో పర్యాటకులను అనుమతించటంవల్ల తాజ్ పరిసరాలలో కాలుష్యం పెరుగుతోందని అధికారులు తెలిపారు. అయితే వీరిని రోజుకు 40 వేలకు మించకుండా నియంత్రిస్తే కొంత ఫలితం ఉంటుందని అన్నారు. తాజ్‌ను సందర్శించే టిక్కెట్ ధరను ≫2

విద్యుత్ కొనుగోలు
పెద్ద దగా

కరెంటుపై కెసిఆర్ చెప్పేవన్నీ అబద్ధాలే
విద్యుత్ కొనుగోలు ఉత్పత్తి కింద చూపారు
ప్రైవేటు కంపెనీలకే లాభం.. ఉత్పత్తి తగ్గడానికి కారణం ఏవరు?
విద్యుత్ వాస్తవాలపై కాంగ్రెస్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్



బుధవారం విద్యుత్‌పై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో పిసిసి చీఫ్ ఉత్తమ్

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్టు కడితే వాటిని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రచారం చేసుకుంటున్నారని, గత ప్రభుత్వాల కృషి ఫలితమే నేటి విద్యుత్ ఫలాలు అని టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. దేశంలో ఉన్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని యుపిఎ-1, యుపిఎ-2 ప్రభుత్వాలు చేపట్టిన అనేక విద్యుత్ సంస్కరణలలో భాగంగానే నేడు దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో విద్యుత్ ఉత్పత్తి పెరిగి మిగులు విద్యుత్ ఉందని, తెలంగాణలో విద్యుత్ మిగులు, 24గంటల విద్యుత్ సరఫరా కాంగ్రెస్ ప్రభుత్వాల కృషి ఫలితమేనని ఆయన అన్నారు. బుధవారం గాంధీభవన్ ఆవరణలోని ఇందిరాభవన్‌లో టిపిసిసి ఆధ్వర్యంలో విద్యుత్ అంశాలపై ఏర్పాటు చేసిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో ఆయనతో పాటు శాసనమండలి విపక్ష నేత మహ్మద్ అలీ షబ్బీర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్‌లో కలిసి విద్యుత్ అంశాలపై సమగ్ర సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ ఆధ్వర్యంలో గత ప్రభుత్వం దేశంలో పెరుగుతున్న భవిష్యత్తు అవసరాల కోసం వివిధ రాష్ట్రాల్లో ఉన్న 200బొగ్గు గనులను ప్రైవేటు పరం చేసిందన్నారు. ఆ పనులు పూర్తయి నేడు అక్కడ విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, అందుకే నేడు దేశవ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తి సాధ్యం అయిందని వివరించారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన పవర్ పాయింట్ ప్రాజెక్టులో ఒక యూనిట్ విద్యుత్ ఉత్పత్తి అయిందా? అంటూ ప్రశ్నించారు. ఒక్క యూనిట్ కూడా ఉత్పత్తి చేయని ప్రభుత్వం ఎలా విద్యుత్ మిగులు సాధించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రారంభించిన యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్రాజెక్టుల పనులు కూడా నేటికి ప్రారంభం కాలేదని, ఈ ప్రాజెక్టులు 2020నాటికి పూర్తి అవుతుందనే నమ్మకం లేదన్నారు. ఈ ప్రాజెక్టులలో అత్యంత లోపభూయిష్టమైన సబ్ క్రిటికల్ పద్ధతిని ప్రభుత్వం ఉత్పత్తి కేంద్రాలు పనులు ప్రారంభించిందని అన్నారు. దీని వల్ల ప్రజలపై వేల కోట్ల రూపాయల భారం పడుతుందని, కాంట్రాక్టర్లకు మాత్రం మంచి లాభాలు ఉంటాయని ఎద్దేవా చేశారు. ఈ సబ్ క్రిటికల్ విధానాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వంతో పాటు హరిత ట్రిబ్యునల్ కూడా నిషేదించిందని అయినా కాళ్లవేళ్ల పడి ఇటీవలే అనుమతి తెచ్చుకున్నారన్నారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని కంపెనీలకు లాభం చేకూరేలా ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. దీర్ఘకాలిక ఒప్పందాలతో తెలంగాణ ప్రజలపై అధిక భారం మోపిందన్నారు.

సిఎం కెసిఆర్ ప్రజలను ఘోరంగా మోసం చేస్తున్నారన్నారు. చత్తీస్‌ఘడ్ నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేయడంతో పాటు ఇతర సంస్థల నుంచి కొనుగోలు చేసిన పవర్ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ చూపారని ఇది దగాఅన్నారు. తెలంగాణ ప్రైవేటు విద్యుత్ కొనుగోళ్లతో కోట్లు దండుకునేందుకు ఈ ప్రభుత్వం జెన్‌కోను నిర్వీర్యం ≫2


16 నెలల పనులు
8 నెలల్లో చేయండి

నీటి పారుదల పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి
అధికార యంత్రాంగానికి హరీశ్‌రావు పిలుపు



బుధవారం హైదరాబాద్‌లో సమీక్షా సమావేశంలో మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్ జనవరి 3, ప్రభాతవార్త : రాబోయే ఎనిమిది నెలల కాలం ఇరిగేషన్ శాఖకు అత్యంత కీలకమని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రతిగంట విలువైనదని, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని అధికార యంత్రాంగానికి పిలుపునిచ్చారు. తెలంగాణ నీటి పారుదల శాఖ 2018 క్యాలెండర్‌ను మంత్రి బుధవారం జలసౌధలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 నెలల్లో చేయవలసిన పనులను ఎనిమిది నెలల్లో చేయడానికి ఇరిగేషన్ అధికార యంత్రాంగం నడుంబిగించాలన్నారు. గత మూడున్నరేళ్ళుగా అంకితభావంతో పనిచేస్తున్న ఇంజనీర్లు ఈ ఏడాది ఇంకా పట్టుదలతో పని చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సాగునీళ్లు వస్తాయని, ప్రాజెక్టులు పూర్తవుతాయని ప్రజలు భావించారని అన్నారు. ప్రజలను, రైతులను నిరాశపరుచవద్దని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టవలసిన బాధ్యత ప్రతి ఇంజనీరుకు ఉందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఇంత విస్తృతంగా, సంపూర్ణంగా అవగాహన ఉన్న సిఎం దేశంలో మరెవరూ లేరని అన్నారు. భవిష్యత్తులో కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించే అవసరం, అవకాశం రాదని, కాళేశ్వరం ప్రాజెక్టులో పనులు జరుగుతున్న వేగాన్ని స్ఫూర్తిగా తీసుకొని మిగితా ప్రాజెక్టుల్లోనూ వేగవంతం చేయాలని సూచించారు. లక్షలాది మంది రైతుల జీవితాల్లో వెలుగు నింపే జల సంకల్పంలో భాగస్వాములైనందుకు ప్రస్తుత ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లంతా గర్వపడాలని అభిప్రాయపడ్డారు. ఒక ఉద్యోగం వలె గాకుండా సామాజిక బాధ్యతగా డ్యూటీ చేయాలని కోరారు. ఈ ఎనిమిది మాసాలు వీలైనంతవరకు సెలవులు, పండుగ దినాల వంటి రోజుల్లోనూ పని చేసి జిల్లాల వారిగా, ప్రాజెక్టుల వారిగా టార్గెట్లను పూర్తి చేయాలని ఇంజీర్లకు మంత్రి విజ్ఞప్తి ≫2



ప్రతినెల 1 నుండి 15 దాకా రేషన్
పంపిణీ

16 నుండి 18 వరకు డిడిలకు గడువు

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: ప్రతి నెలా 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు సరుకులు పంపిణీ చేయాలని పౌరసరఫరాల శాఖ నిర్ణయించింది. ఈ మేరకు పలు మార్పులు చేసి కొత్త సంవత్సరంలో పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించింది. లబ్ధిదారులకు సరుకుల పంపిణీ కచ్చితంగా జరిగేలా ఈ మార్పులు చేశారు. ఇందుకోసం సరుకుల రవాణా తేదీల్లో, క్లోజింగ్ బ్యాలెన్స్ ≫2

హైకోర్టుపై అమరావతికి త్వరలో
పరిశీలక కమిటీ

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: ఎపిలో హైకోర్టు ఏర్పాటుపై ఎట్టకేలకు కదలిక వచ్చింది. ఉమ్మడి ఎపికి సంబంధించిన హైకోర్టు ప్రస్తుతం హైదరాబాద్‌లో కొన సాగుతుండడం తెలిసిందే. 2014 జూన్ రెండవ తేదీన ఉమ్మడి ఎపి నుంచి తెలంగాణ విడిపోయి నూతన రాష్ట్రంగా ఏర్పాటైన విషయం విదితమే. అప్పటి నుంచి తె లంగాణతో పాటు ఎపి కూడా ప్రత్యేక హైకోర్టుల ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తేసాగాయి. ఇటీవల పార్లమెంటు సమావేశాల్లో తెలంగాణ ఎంపిలు ఇదే విషయమై గళంఎత్తారు. కాగా దీనిపై హైకోర్టు ఓ సమావేశం నిర్వహించింది. ఎపిలో హైకోర్టు ఏర్పాటుకు వున్న అవకాశాలను పరిశీలించేందుకు సిద్ధమైంది. ఈ విషయమై కొందరు అధికారులు త్వరలోనే ఎపిలోని అమరావతిని సందర్శించే వీలుంది.

తెలంగాణ మైనారిటీ కమిషన్ ఏర్పాటు 2లో

భవనంపై నుంచి దూకి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి
ఆత్మహత్య

గచ్చిబౌలి, జనవరి 3 ప్రభాతవార్త: బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఓ యువకుడు బుధవారం హైదరాబాద్‌లో శవమై తేలాడు. పది రోజుల సెలవు మీద నగరానికి వచ్చిన సదరు యువకుడు భవనంపై నుంచి దూకి అనుమానస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకున్నాడు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... వరగంటి అరుణ్‌కుమార్(29) అనే యువకుడు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కాగా వ్యక్తిగత పనుల నిమిత్తం పది రోజులు సెలవు పెట్టి నగరానికి వచ్చిన అరుణ్‌కుమార్ బుధవారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో గచ్చిబౌలిలోని వంశీరామ్ బిల్డర్స్ భవనంలోకి వచ్చాడు. అక్కడ ఉన్న రిజిస్టర్‌లో తన పేరురాసి లిఫ్ట్ ద్వారా 5వ అంతస్థుకు చేరుకున్నాడు. అనంతరం టెర్రస్‌పైకి చేరుకొని అక్కడ ఉన్న భవనం మేనేజర్ అశోక్‌కుమార్ వద్ద నీళ్ల అడిగి ≫2

'గజల్'కు మరో షాక్!

'సేవ్ టెంపుల్' బ్రాండ్ అంబాసిడర్‌గా తొలగింపు
సంస్థ పేరు అడ్డం పెట్టుకుని అశ్లీల కార్యక్రమాలకు పాల్పడితే సహించం: సంస్థ అధ్యక్షుడు వెలగపూడి
శ్రీనివాస్ బెయిల్, కస్టడీ పిటిషన్లపై తీర్పు వాయిదా



హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: మహిళలను లైంగిక వేధింపులకు గురి చేసిన కేసులో అరెస్టయిన ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్‌కు మరో షాక్ తగిలింది. ఆలయవాణి రేడియోను నడుపుతూ అందులో పనిచేస్తున్న మహిళలను లైంగికంగా వేధిస్తున్నట్లు ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు ఆయనను మంగళవారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత నెల 29న బాధిత యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు కాగా, విచారణ నిర్వహించిన పోలీసులు బలమైన సాక్ష్యాధారాలు లభించడంతో కోర్టు ఆయనకు ఈనెల 12 వరకు రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. అయితే, ఖైరతాబాద్‌లోని ఆనంద్‌నగర్‌లో నిర్వహిస్తున్న సేవ్ టెంపుల్ అనే సంస్థకు శ్రీనివాస్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఆ సంస్థనే ఆలయవాణి రేడియోను నిర్వహిస్తోంది. సంస్థ యజమానులు అమెరికాలో ఉంటుండగా, శ్రీనివాస్ దాని నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు. అయితే, శ్రీనివాస్ లైంగిక వేధింపుల కేసులో అరెస్టు కావడంతో సేవ్ టెంపుల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఆయనను తొలగిస్తున్నట్లు సేవ్ టెంపుల్ అధ్యక్షుడు వెలగపూడి వెంకటేశ్వరరావు ప్రకటించారు. సంస్థ పేరును అడ్డం పెట్టుకుని ఎలాంటి అశ్లీల కార్యక్రమాలు చేసినా సహించేది లేదనీ, అందుకే శ్రీనివాస్‌ను ఆ స్థానంనుంచి తొలగిస్తున్నట్లు చెప్పారు. కాగా, చంచల్‌గూడ జైలుకు తరలించిన శ్రీనివాస్‌కు ఖైదీ నం.1327ను ≫2

హైదరాబాద్ విశ్వనగరం

>> కేటిఆర్ పేర్కొన్నారు. నగరంలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ అండర్ పాస్‌ను పూర్తి చేయడానికి 12 నెలల సమయం ఉన్నప్పటికి 9 నెలల్లోనే పూర్తి చేయటం సంతోషంగా ఉందన్నారు. ఎస్ఆర్‌డిపిని నాలుగు దశల్లో అమలు చేస్తున్నామని, 110 కిలో మీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించడానికి త్వరలోనే ప్లాన్ చేస్తున్నామన్నారు. నగరంలో రూ. 23 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఎస్ఆర్‌డిపి కింద రూ. 3200 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. మరో రూ.3 వేల కోట్ల అభివృద్ధి పనులకు టెండర్లు పిలవబోతున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. భారతదేశంలోనే ప్రత్యేక అనుకూలతలు సంతరించుకున్న నగరం హైదరాబాద్ అని అభివర్ణించారు. అత్యుత్తమ జీవన ప్రమాణాలు కలిగిన నగరంగా హైదరాబాద్ వరుసగా మూడు సంవత్సరాలు ఎంపిక అయిందని మంత్రి గుర్తు చేశారు. దేశంలో ముంబై నగరం తర్వాత నగరంను ఓడిఎఫ్‌గా ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసీ సిబ్బందికి మంత్రి కేటిఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఆర్‌డిపి కింద రూ.3200 కోట్ల పనులు జరుగుతున్నాయని తెలిపారు. మైండ్‌స్పేస్ వద్ద నిర్మాణంలో ఉన్న అండర్‌పాస్ మార్చి వరకు పూర్తవుతుందని ఉద్ఘాటించారు. మైండ్‌స్పేస్ జంక్షన్‌లో వచ్చే ఏడాది జూన్ నాటికి ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. జూన్ నాటికి కామినేని జంక్షన్ ఫ్లైఓవర్, మార్చి లేక ఏప్రిల్ నాటికి చింతలకుంట అండర్‌పాస్ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. అంబర్ పేట్ ఫ్లైఓవర్ నిర్మాణం పరిశీలనలో ఉందన్నారు. జవాబుదారీతనంతో, ప్రణాళికబద్ధంగా పనులు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం పనులన్నింటిని ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని కేటిఆర్ ప్రకటించారు. నగరంలో రోడ్లను యుద్ధ ప్రతిపాదికన మరమ్మత్తులు చేస్తున్నామని అన్నారు. వర్షం వచ్చిన రోడ్లు దెబ్బతినకుండా ఉండేందుకు కొత్త టెక్నాలజీతో 950 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం జరుగుతుందని కేటిఆర్ స్పష్టం చేశారు.



మరో భూమినీ వెతకండి!

హెచ్చరిస్తున్న స్టీఫెన్ హాకింగ్

భారీ జనాభా, న్యూక్లియర్ విజ్ఞానం వల్ల అంతా మసి

అమెరికా కాలుష్యమే అసలు కారణం

వార్త, సైన్స్‌డెస్క్: శరీరంలో ఏ అవయవం పని చేయకుండా కేవలం కళ్లలోనే ప్రాణాలు నిలుపుకొని, కళ్లతోనే మాట్లాడుతూ, బెడ్‌కే పరిమితమైన అభినవ భీష్ముడు, ప్రపంచ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ గురించి తెలియని వారుండరు. ఆయన ఇటీవల పలు ఇంటర్యూలలో చెప్పిన అంశాలు ప్రపంచానికి ఆందోళనను కలిగిస్తున్నాయి. అసలు ఈ భూమి కి ఆయువు మూడింది అంటున్నాడు. దానికి 5 కారణాలు చెప్పాడు ఆయన. మొదటిది... మరో 600 ఏళ్లకు ఈ భూమిమీద మనుషులు నుంచోటానికే చాలనంత జనాభా పెరిగిపోతుందట. వాతావరణ కాలుష్యం, భారీ కార్బన్‌డైఆక్సైడ్ వల్ల ఊహించలేనంత ఉష్ణోగ్రతలు పెరిగి పోతాయట. మనుషుల పిట్టల్లా రాలిపోతారట. రెండవది... అసంఖ్యాకంగా పుట్టుకువచ్చే రోబోలు మనుషులపై దాడి చేసి సర్వం నాశనం చేస్తాయట. మూడవది.. జన్యు పరిజ్ఞానం వెర్రితలలువేసి మనిషి రూపాన్నేకాదు ప్రాణాలను తీసేస్తుందట. సహజత్వం ఎక్కడా కనిపించదట. ప్రపంచ ఆధిపత్యం కోసం అణువిజ్ఞానాన్ని అందరూ టపాకాయలు లెక్క వాడేసి భూమిని నాశనం చేసేస్తారట. నాల్గవది.. పైమూడు కారణాల వల్ల భూమి టపాకాయలా పేలిపోతుందట. దీన్ని ఆపాలంటే వేరే భూమిని వెతుక్కోవటమే శరణ్యం అంటున్నాడు. చివరిగా అమెరికాపై ఓ గుగ్లీ వేసాడు. పారిస్ వాతావరణ ఒప్పందం నుండి ట్రంప్ అమెరికాను తప్పించి ప్రపంచానికి చెప్పలేనంత చేటు చేసాడన్నాడు హాకింగ్. భూమి నాశనమవటానికి ఐదో కారణంగా ట్రంప్‌ను చెప్పాడాయన. జీవితం చివరి దశలో.. కాదు కాదు.. చివరి ఊపిరిలో కూడా పరుల మంచినే ఆశించి సలహాలు ఇస్తున్న ఆయనకు చూసి ప్రపంచ నాయకులు, ప్రజలు మారితే బాగుంటుంది కాదా!! కనీసం ఇప్పటి నుండైనా భూమిని, భూ వాతావరణాన్ని కాపాడుదాం అని ప్రతిజ్ఞ చేద్దాం.

'పెద్దల' ఎన్నికకు కసరత్తు షురూ!

>> 3న రిటైర్ అవుతున్నారు. రాజస్థాన్ నుంచి ముగ్గురు (భూపేందర్ యాదవ్,నరేంద్ర బుదానియా, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వి) ఏప్రిల్ 3న రిటైర్ అవుతున్నారు. జార్కండ్ నుంచి ఇద్దరు(డాక్టర్ ప్రదీప్ కుమార్, సంజీవ్ కుమార్)మే3న రిటైర్ అవుతున్నారు. కేరళ రాష్ట్రం నుంచి ముగ్గురు(జాయ్ అబ్రహామ్, ప్రొఫెసర్ పి.జె.కురియన్,సిపి నారా యణ్) జూలై 1న రిటైర్ అవుతున్నారు.నామినేటెడ్ కోటాలో ఎంపికైన నలుగురు(రేఖా,అను ఆగా, సచిన్‌తెండూల్కర్) ఏప్రిల్ 26న రిటైర్ అవుతున్నారు. కె.పరాసరన్ జూన్28న రిటైర్ అవుతున్నారు. ఈసారి రాజ్యసభ ఎన్నికలు దేశమంతా అన్ని రాష్ట్రాల్లోనూ ఉండటంతో హడావుడి నెలకొననుంది. ఆంధ్రప్రదేశ్‌లోనూ, తెలంగాణలోనూ రాజ్యసభసీట్లు ఆశిస్తున్నవారు ఇప్పటి నుంచే పెద్దల చుట్టూ తిరుగుతున్నారు. తెలంగాణ సిఎంకెసిఆర్ పలు సమావేశాల్లో యాదవులకు ఒక రాజ్యసభ సీటు ఇస్తానని హామి ఇచ్చారు. తెలంగాణ నుంచి నాలుగు స్థానాలు ఖాళీ కానుండటంతో అనేక మంది ఆశలు పెట్టుకుని అధినేత చుట్టూ తిరుగుతున్నారు. కాగా, ఈసారి రాజ్యసభ ఎన్నికల్లో ఓపెన్ బ్యాలెట్ సిస్టమ్‌ను అమలు చేస్తున్నారు. అభ్యర్థి పేరు పక్కన ప్రాధాన్యత ఓటు వేసిన తర్వాత ఆ బ్యాలెట్ పత్రాన్ని వారి సొంత పార్టీ ఏజెంట్‌కు చూపి బాక్స్‌లో వేసే ముందు చూపించుకోవచ్చు. ఇతర పార్టీల ఏజెంట్లకు బ్యాలెట్ పత్రాన్ని చూపించవద్దు, కాగా, ఈసారి పోలింగ్‌లో కేంద్ర ఎన్నికల సంఘం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. బ్యాలెట్ పత్రంలో అభ్యర్థి పేరు పక్కన అభ్యర్థి ఫోటోను పెట్టనున్నారు. అభ్యర్థి పేరు కూడా ఇంగ్లీష్‌తో పాటు ఆయా రాష్ట్రాల్లోని అధికార భాషలో ఉండనుంది. బ్యాలెట్ పత్రంలో ఓటర్లు రైట్ టిక్ పెట్టకుండా, ప్రాధాన్యతా క్రమంలో 1,2,3 తదితర అంకెలను రాయాల్సి ఉంటుంది. రాజ్యసభ ఎన్నికల నిర్వహణపై తాజాగా అసెంబ్లీలో అధికారులందరికీ అసెంబ్లీ నూతన కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. రాజ్యసభ ఎన్నికల నిర్వహణపై ఆయన ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించిన అవగాహన సదస్సుకు వెళ్లి వచ్చారు.

రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన ఆప్

ఢిల్లీ రాష్ట్రంలో రాజ్యసభ ద్వైపాక్షిక ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యంలో పోటీకి ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధమైంది. డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాలకు ఆప్ నుంచి అభ్యర్థులను ప్రకటించారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్న సంజయ్ సింగ్‌తో పాటు, చార్టర్డ్ అకౌంటెంట్ నారాయణ్‌దాస్ గుప్తా, విద్యావేత్త డాక్టర్ సుశీల్ గుప్తాలను రాజ్యసభకు పంపాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయితే పార్టీ వ్యవస్థాపక సభ్యుడు కుమార్ విశ్వాస్ కూడా రాజ్యసభ సీటు ఆశిస్తున్నట్లు వార్తలు వినిపించాయి.

16 నెలల పనులు 8 నెలల్లో చేయండి

>> చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పర్యటించిన తర్వాత ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ పై ప్రజల్లో విశ్వాసం కనిపిస్తోందని హరీశ్‌రావు అన్నారు. మూడు బ్యారేజీలు, మూడు పంప్ హౌజ్‌ల పనులు అత్యంత వేగంగా జరుగుతుండడం పట్ల ఇరిగేషన్ అధికార యంత్రాంగంలోనూ ఆత్మ విశ్వాసం పెరిగిందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమిష్టిగా, సమన్వయంతో పని చేయడం వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు లో భూసేకరణ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. అటవీ సంబంధిత సమస్యలు పరిష్కారమైనట్లు చెప్పారు. 8 వేల ఎకరాల భూ సేకరణ జరిగిందని గుర్తు చేశారు. 16 జిల్లాల్లో కాళేశ్వరం పై ప్రజాభిప్రాయ సేకరణ సజావుగా సాగిందన్నారు. సెంట్రల్ డిజైన్స్ఆర్గనైజేషన్ విభాగం సిబ్బంది రేయింబవళ్లు డిజైన్ల రూపకల్పనలో పనిచేశారని హరీశ్‌రావు ప్రశంసించారు. సెలవులు, పండుగల సమయాల్లో కూడా పనిచేయడం వల్ల అనుకున్న సమయానికి డిజైన్లు పూర్తి చేయగలిగినట్లు చెప్పారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎర్పడిన తర్వాత మొదటి రెండేళ్ళు మిషన్ కాకతీయ కార్యక్రమం వల్ల మైనర్ ఇరిగేషన్ విభాగంలో జరిగిన పనుల వల్ల మంచి పేరు వచ్చిందన్నారు.

గత సంవత్సరం 382 మంది ఏఈఈలను ఇరిగేషన్ శాఖలో నియమించామని, ఈ సంవత్సరం మరో 312 మంది ఏఈఈలను నియమిస్తున్నట్లు మంత్రి చెప్పారు. తొలి ఏడాదిన్నర కాలం కొత్త రాష్ట్రం బాలరిష్టాలను ఎదుర్కొన్నదని గుర్తు చేశారు. 2019లో ఎన్నికలు జరుగనున్నందున సాగునీటి పథకాలకు సంబంధించి 2018 కీలకమని అన్నారు. ప్రభుత్వ స్పెషల్ సిఎస్ జోషి, ఇరిగేషన్ ఈఎన్‌సీలు మురళీధరరావు, నాగేందర్ రావు, అనిల్, లిఫ్ట్ పథకాల సలహాదారు పెంటారెడ్డి పలువురు సిఈలు, ఎస్ఈలు, ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భవనంపై నుంచి దూకి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

>> తాగిన అరుణ్‌కుమార్ తన రెండు ఫోన్లను అక్కడే ఉంచి భవనంపై నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కిందపడిన అరుణ్‌కుమార్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు అరుణ్‌కుమార్ వద్ద ఉన్న పర్సులో ఉన్న వివరాల ఆధారంగా అతని పేరు, ఉద్యోగం, అతని స్నేహితుడి వివరాలు తెలుసుకొని సమాచారం అందించారు. కాగా అరుణ్‌కుమార్ తల్లిదండ్రులు, గ్రామానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. ఈమేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా అరుణ్‌కుమార్ మృతికి గల కారణాలు తెలియరాలేదు. ప్రాథమికంగా అతను ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు.



బుధవారం న్యూఢిల్లీలో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోడీ తదితరులు

'గజల్'కు మరో షాక్!

>> కేటాయించారు. ఈ కేసుకు సంబంధించి గజల్ శ్రీనివాస్‌ను ఏ-1గా అతని కార్యాలయంలో పనిచేసే పనిమనిషి పార్వతిని ఏ-2గా చేర్చారు. మహిళల పట్ల గజల్ అసభ్యంగా ప్రవర్తించే వాడనీ, అభ్యంతరకరమైన ప్రాంతాలలో మసాజ్ చేయమని బెదిరించే వాడనీ, వేధింపులు ఎదుర్కొన్న యువతి చెప్పిన విషయాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. శ్రీనివాస్ మహిళల పట్ల వ్యవహరించే లైంగిక వేధింపులకు సంబంధించి బాధిత మహిళ చేసిన స్టింగ్ ఆపరేషన్ వీడియోలను బాధితురాలు పోలీసులకు అందజేసింది. గజల్ తన కార్యాలయంలోని బెడ్రూంలో విశృంఖలంగా ప్రవర్తించే వాడనీ, ఆయన బాధితులు ఎంతో మంది ఉన్నారనీ, వారంతా ధైర్యంగా ముందుకు రావాలని ఆమె కోరారు. గజల్ శ్రీనివాస్ దృష్టిలో మహిళలంటే కోర్కెలు తీర్చే వస్తువులనీ, అతను తన దగ్గర పనిచేసే మహిళలను లోబరచుకోవడం, వినకపోతే భవిష్యత్తు లేకుండా చేస్తానని బెదిరించడం, అతని వెకిలి మాటలు, దారుణమైన చేష్టలు అన్నీ వీడియో టేపులలో బంధించానని పేర్కొన్నారు. మరోవైపు లైంగిక వేధింపుల కేసులో అరెస్టయిన శ్రీనివాస్ తరఫు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ వేశారు. దీంతో బెయిల్, కస్టడీ పిటిషన్లపై నాంపల్లి కోర్టులో బుధవారం వాదనలు పూర్తి అయ్యాయి. కోర్టు తీర్పును రేపటికి వాయిదా వేసింది. సెక్షన్ 354, 354ఎ బెయిలబుల్ కేసులు అయినప్పటికీ పోలీసులు బెయిల్ ఇవ్వలేదని శ్రీనివాస్ తరఫు న్యాయవాది వాదించారు. వివరణ ఇచ్చేందుకు సమయం సైతం ఇవ్వకుండానే పోలీసులు అరెస్టు చేశారనీ, అందుచేత పోలీసు కస్టడీ అవసరం లేదని వాదించారు. విచారణకు పూర్తిగా సహకరిస్తామని విజ్ఞప్తి చేశారు. కాగా, గజల్ శ్రీనివాస్‌కు బెయిల్ ఇవ్వవద్దంటూ పంజగుట్ట పోలీసులు కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. బెయిల్‌పై బయటకు వస్తే బాధితులను భయపెట్టే అవకాశం ఉందనీ, సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని పోలీసుల తరఫు న్యాయవాదులు వాదించారు. దీంతో గజల్ పిటిషన్‌ను న్యాయమూర్తి రద్దు చేశారు.

తెలంగాణ మైనారిటీ కమిషన్ ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఏర్పాటయ్యింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్ చైర్మన్‌గా మహమ్మద్ కమరుద్దీన్‌ను ప్రభుత్వం నియమించింది. వైస్‌చైర్మన్‌గా రాజారపు ప్రతాప్ నియమితులయ్యారు. సభ్యులుగా మహమ్మద్ అర్షద్ అలీ ఖాన్, విద్యాస్రవంతి, గస్టీ నోరియా, బొమ్మల కట్టయ్య, సురేందర్ సింగ్ నియమితులయ్యారు. కమిషన్ చైర్మన్, సభ్యులు మూడేళ్ళ పాటు పదవిలో ఉంటారు.

వారం - వర్జ్యం

4-1-2018 గురువారం
హేవళంబి నామ సంవత్సరం,
దక్షిణాయనం,
పుష్యమాసం, కృష్ణపక్షం
తదియ రా. 9.31
ఆశ్లేష తె. 3.54
రా. మ. 1.30-3.00
యమ. ఉ. 6.00-7.30
వ. సా. 5.44-7.11



బుధవారం హైదరాబాద్‌లో పవర్‌పాయింట్ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ నేతలు

15 దాకా రేషన్ పంపిణీ

>> (సిబి), రిలీజ్ ఆర్డర్ (ఆర్‌ఓ)లో మార్పులు చేశారు. ఒక నుండి ప్రతి నెలా 1వ తేదీ నుండే లబ్దిదారులకు రేషన్ సరుకులు పొందేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు పౌరసరఫరాల కమిషనర్ సివి ఆనంద్ తెలిపారు. ఇందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటున్నామన్నారు. ఈ పాస్ అమలవుతున్న 25 జిల్లాల్లో ఈ విధానం తక్షణం అమల్లోకి వస్తుందన్నారు. 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు లబ్దిదారులకు రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ, 16వ తదిన పౌరసరఫరాల శాఖ కేంద్ర కార్యాలయం నుండి జిల్లాలకు సరుకుల కేటాయింపులు జరుపుతారు. ఇందుకోసం 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు డీలర్లు మీ సేవా కేంద్రాల్లో డీడీలు కట్టడానికి తుది గడువుగా నిర్ణయించారు. ఈ తేదీల్లో డీడీలు కట్టిన డీలర్ల రిలీజ్ ఆర్డర్లను స్థానిక ఏసిఎస్ఓ / ఎంఆర్‌ఓలు సంబంధిత మండల స్థాయి నిల్వ కేంద్రానికి వెంటనే పంపించాలి. రిలీజ్ ఆర్డర్‌లు అందుకున్న వెంటనే గోదాం ఇన్చార్జీలు సరుకులు పంపిణీ ప్రక్రియను ప్రారంభిసారు. దీని ప్రకారం 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు స్టేజ్-2 రవాణాదారులు మండల స్థాయి నిల్వ కేంద్రాల నుండి రేషన్ షాపులకు చేరవేస్తారు. స్టేజ్-1 రవాణా కాంట్రాక్టర్లు పౌరసరఫరాల సంస్థ మండలస్థాయి గోదాములకు ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ లోపు సరుకుల రవాణా చేస్తారు.

సందర్శకులపై ఆంక్షలు!

>> పెంచటం వల్ల కొత రద్దీ తగ్గుతుందని తెలిపారు. అయితే ఇది కేవలం అంచనానే అని తాజ్ అందాలను సందర్శించటానికి పర్యాటకులు ఎంతైనా ఖర్చు చేస్తారని తెలిపారు. ఇప్పుడు విదేశీ పర్యాటకులకు వేయి రూపాయలు, భారతీయ పౌరులకు 40 రూపాయలను తాజ్‌ను సందర్శించటానికి వసూలు చేస్తున్నారు. 2016లో తాజ్ మహల్‌ను 6.5మిలియన్ల పర్యాటకులు సందర్శించారు. పర్యాటకుల సంఖ్య ఏటేటా పెరుగుతోంది. కాలుష్యం వల్ల తాజ్‌మహల్ వెలుపలి లోపలి పాలరాతి గోడలు మసిబారి పసుపు రంగులోకి మారుతున్నాయి. ఆగ్రా పరిసరాలలో పెరిగిన పరిశ్రమలు, భారీ సంఖ్యలో విచ్చేసే పర్యాటకుల వల్ల ఏర్పడే కాలుష్యం... ఇలా అనేక రకాలుగా తాజ్ మహల్ చుట్టూ కాలుష్యం నిండుకుంది. ఇప్పటికైనా ప్రభాత్వాలు తొందర పడకపోతే శతాబ్దాల చరిత్ర కలిగిన తాజ్‌మహల్ అందాలు కేవలం ఫోటోలలో వీడియోలలోనే చూసి ఆనందిచాల్సిన దుస్థితి కలుగుతుందని తాజ్ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేసున్నారు.

విద్యుత్ కొనుగోలు పెద్ద దగా

>> చేసిందన్నారు. ప్రస్తుతం జెన్‌కో రూ.13వేల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ 85శాతం ఉత్పత్తి చేసిన జెన్‌కో ప్రస్తుతం 69శాతం విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అవుతుందన్నారు. ఎంతో సామర్థ్యంతో ఉన్న జెన్‌కో ఉత్పత్తి ఎవరి లాభాల కోసం తగ్గించారని ఆయన విమర్శించారు. తెలంగాణాలో గత ప్రభుత్వ హయాంలోనే భూపాలపల్లి మొదటి, రెండవ దశలు, కొత్తగూడెం, జురాలా, సింగరేణిలోని జెన్‌కోలో, పులిచింతల విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన చర్యలు తీసుకున్నామని అందులో భాగంగానే ఈ ప్రాజెక్టుల కింద విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. దీంతో పాటు చత్తీస్‌ఘడ్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న విద్యుత్‌తో రాష్ట్రంలో ప్రస్తుతం 24గంటల విద్యుత్ ఇచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు.

మండలి విపక్ష నేత షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణా 6500 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం విద్యుత్ ఉత్పత్తి 14వేల మెగావాట్ల ఎలా చేరుతుందన్నారు. అదే సమయంలో వచ్చే సంవత్సరం నాటికి 28వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఎలా చేరుకుంటుందని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సమయంలో సోనియాగాంధీ తెలంగాణపై విద్యుత్ భారం పడకుండా ఉండేందుకు ఎన్‌టిపిసితో పాటు సీలేరును కేటాయిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత వల్ల సీలేరు ఆంధ్రప్రదేశ్‌లో వీలీనం అయిందన్నారు.

టిపిసిసి ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ 2011-12లో -7.2 లోటుగా ఉన్న విద్యుత్ ప్రస్తుతం 0.2కు పడిపోయిందన్నారు. అదే 2017-18కి ఏపిలో 10.8 ఉండగా, తెలంగాణాలో 6.3కి పెరిగిందన్నారు. ప్రభుత్వం చత్తీస్‌గడ్ నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం లోపభూయిష్టం ఒప్పందం కారణంగా బహిరంగ మార్కెట్‌లో రూ.3.5 నుంచి రూ.4 ఉండగా, తెలంగాణ ప్రభుత్వం మాత్రం రూ.6కు కొనుగోళ్లు చేయడం వల్ల ప్రతి యేటా ప్రజలపై రూ.1200కోట్ల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం వారి నుంచి ఎలా విద్యుత్ కొనుగోళ్లు చేసిందనే దానితో సంబంధం లేకుండా ప్రతి యేటా వెయ్యిమెగా వాట్ల విద్యుత్‌కు సంబంధించి డబ్బులు ఈ కంపెనీకి చెల్లించాల్సిందేనని తెలిపారు. అదే సమయంలో ప్రభుత్వం కుట్రపూరితంగా టెలిస్కోపిక్ విధానంలో విద్యుత్ చార్జీల భారం ప్రజలపై వేస్తూ ప్రైవేటు కంపెనీలకు లాభం చేకూరుస్తుందన్నారు. ప్రభుత్వంపై రైతులకు 24 గంటల విద్యుత్ ఇవ్వడంలో తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవన్నారు.

గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ రంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. 24గంటల విద్యుత్ పేరుతో ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనలతో కోట్లాది రూపాయల ఖర్చు చేస్తున్నారని ఇది ఎవ్వరి సొమ్మని వారు ప్రశ్నించారు. దీనిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కెసిఆర్ చేస్తున్న మోసాలను ప్రజలు గ్రహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ లీడర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎమెమల్యే రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపిలు వి.హనుమంతరావు, పొన్నం ప్రభాకర్, మల్లురవి, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కోదండరెడ్డి, హైదరాబాద్‌మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డిలు పాల్గొన్నారు.

వార్తాఫలం

మేషం: ధనస్థాలకు అవకాశం. వ్యాపారం సరిగా ఉండదు. నీచులతో, దుర్మార్గులతో కలహానికి అవకాశం మాత్రమే కాదు, కొన్ని నష్టాలకు కూడా అవకాశం. కొత్త సామాగ్రిని కొనుగోలు.

వృషభం: సమాజంలో గౌరవమర్యాదలు పొందుతారు. ధనలాభాలను పొందుతారు. కుటుంబ సమస్యలు. చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేస్తారు.

మిథునం: అధికారుల ఒత్తిడి మీపై ఉంటుంది. అధికార సందర్శనం చేస్తారు. వ్యాపారం తగ్గుట. రుణాలు తీర్చడం లో కొన్ని ఇబ్బందులకు అవకాశం.

కర్కాటకం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. అధికార కోపాలకు అవకాశం. ధనలాభాలను పొందుతారు.

సింహం: ధనవృద్ధిని పొందుతారు. కార్యసిద్ధి యోగ్యతలు, వ్యతిరేకతలకు అవకాశం. విశేషారోగ్యం, ప్రమోషన్స్ కొన్ని శారీరక సమస్యలకు అవకాశం.

కన్య: ధనలాభాలను పొందుతారు. యాత్రాసందర్శనం చేస్తారు. భోజనసౌఖ్యంతో ఆనందంగా గడుపుతారు. ప్రమోషన్స్, కొన్ని అనారోగ్య సమస్యలకు అవకాశం.

తుల: బంధువుల యోగక్షేమాలను అడిగితెలుసుకుంటూ వుండడం మంచిది. సామాన్య ధనలాభాలను పొందుతారు. విలాస జీవిత విశేషాలు దారిద్ర్య సమస్యలకు అవకాశం.

వృశ్చికం: చోరాగ్ని రాజభయాలు, తొందరపాటు చర్యలు వద్దు., బంధుమిత్ర వైరానికి అవకాశం. మిత్ర ద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం.

ధనుస్సు: శుభకార్య ప్రాప్తి. ఆరోగ్యదాయకం. సంతాన విషయ చర్చలకు అవకాశం. రుణాలు చేస్తారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

మకరం: వృత్తివ్యవహారాల్లో విజయాన్ని పొందుతారు. వస్తుసముదాయం. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వ్యాపారంలో వృద్ధి, యత్నకార్య జయం.

కుంభం: వాహనప్రాప్తి, లాభాలను పొందుతారు. దారిద్రసమస్యలకు అవకాశం. శత్రువులపై విజయాన్ని పొందుతారు. సంతానాభివృద్ధి, ధర్మరక్షణ, వ్యాపారంలో లాభాలను పొందుతారు.

మీనం: అనుకోని ఆపదలు. వాహన యోగం, రుణాలు తీరుస్తారు. మృష్టాన్న భోజనం చేస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
Draw No:134 DrawDate on:03/01/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 797359
2nd Prize Rs.7000/- 03237
3rd Prize Rs.3500/-
10686 15979 35633 40358 41314
58359 63941 64520 78202 93108
4th Prize Rs.200/-
0298 0418 0784 1648 1735 4253 6459
8397 8670 9288
5th Prize Rs.100/-
0422 0427 1012 1065 1600 3375 4118
4922 7038 7824
6th Prize Rs.50/-
0015 1738 2877 4407 5322 6264 8983
0517 1761 2886 4511 5330 6539 9149
0710 1793 3188 4569 5350 6882 9404
0742 1900 3334 4571 5511 6980 9488
0841 2003 3567 4588 5564 7114 9540
0860 2019 3617 4675 5661 7209 9881
0910 2109 3650 4692 5791 7464 9964
1011 2237 3860 4781 5796 7757 9987
1110 2340 3938 4956 5874 7874 9988
1162 2357 3968 5099 5888 8024 9992
1322 2548 3969 5218 5905 8119
1348 2621 4167 5235 5913 8144
1395 2695 4177 5251 5926 8223
1598 2752 4197 5275 6059 8340
1718 2804 4286 5292 6130 8399

KUIL SERIES
1st Prize Rs.50000/- 295350
2nd Prize Rs.7000/- 76242
3rd Prize Rs.3500/-
04612 26203 30115 34674 48981
54268 57931 91058 92210 99025
4th Prize Rs.200/-
0048 1351 2035 4369 5126 5387 6328
6678 7126 9658
5th Prize Rs.100/-
0518 0718 3858 5039 5067 5872 6005
8019 9283 9752
6th Prize Rs.50/-
0013 1416 2863 4299 5607 7132 9238
0289 1538 3063 4341 5714 7263 9379
0304 1571 3239 4377 5741 7305 9455
0369 1667 3319 4380 6078 7479 9534
0379 1893 3378 4537 6186 7520 9583
0488 2017 3467 4590 6443 7569 9671
0498 2066 3498 4760 6519 7820 9678
0573 2295 3499 4865 6521 7828 9758
0726 2379 3556 5034 6716 7841 9808
0830 2390 3561 5041 6806 8228 9953
1062 2409 3586 5082 6842 8687
1069 2455 3670 5111 6847 8726
1209 2546 3936 5156 6907 8916
1317 2552 4144 5173 7033 9045
1342 2575 4296 5187 7104 9152

ROSA DEER PEARL WEDNESDAY
Draw No:134 DrawDate on:03/01/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 947705
2nd Prize Rs.7000/- 16375
3rd Prize Rs.3500/-
05108 08400 09640 23239 33766
52089 66432 84839 91848 95180
4th Prize Rs.200/-
0255 0679 3654 5085 6255 6410 7200
7620 8255 9865
5th Prize Rs.100/-
2085 3493 3591 3682 4429 5105 6326
6580 7494 9526
6th Prize Rs.50/-
0049 1754 3558 5303 6867 8465 9274
0312 1804 3616 5398 6886 8487 9451
0399 2179 3709 5506 6899 8533 9500
0415 2268 3719 5508 6931 8561 9617
0533 2292 3848 5944 7072 8599 9654
0621 2525 3926 5998 7242 8610 9728
0637 2550 4051 6002 7453 8625 9829
0837 2677 4230 6269 7514 8630 9943
1321 2707 4332 6384 7639 8732 9970
1401 2848 4381 6407 7652 8888 9995
1435 2991 4508 6490 7715 8896
1506 3083 4589 6621 7916 8959
1522 3440 4802 6643 8116 9038
1645 3472 5015 6651 8147 9249
1742 3515 5152 6773 8446 9272

DEER SERIES
1st Prize Rs.50000/- 597931
2nd Prize Rs.7000/- 52377
3rd Prize Rs.3500/-
03374 09153 20391 38163 40917
45440 61591 88701 90991 96130
4th Prize Rs.200/-
0127 0495 2332 2785 6567 7551 8266
9116 9370 9924
5th Prize Rs.100/-
0270 0785 1559 4413 4486 7053 7059
7429 8289 8343
6th Prize Rs.50/-
0084 1593 2245 3979 5264 7184 8441
0090 1611 2472 3992 5288 7261 8466
0100 1656 2623 3997 5313 7271 8559
0205 1691 2672 4129 5781 7308 9177
0213 1695 2760 4168 5835 7328 9683
0265 1696 2797 4204 6001 7361 9716
0280 1864 2998 4617 6104 7466 9789
0564 1965 3052 4688 6230 7603 9799
0576 2001 3087 4693 6287 7759 9851
0744 2069 3097 4725 6309 7817 9876
0768 2105 3122 4777 6434 7938
0857 2165 3403 4826 6862 7949
1340 2197 3497 5030 6916 8062
1484 2224 3898 5035 7066 8293
1578 2240 3957 5116 7068 8433

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:134 DrawDate on:03/01/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 196253
2nd Prize Rs.7000/- 12697
3rd Prize Rs.3500/-
04989 35445 54582 55995 58651
65910 82392 83968 85333 97972
4th Prize Rs.200/-
1647 2592 3151 3981 4235 4484 4596
5560 8352 8473
5th Prize Rs.100/-
1383 1785 3525 4560 4794 4799 5174
6176 6376 7630
6th Prize Rs.50/-
0220 1930 3401 4661 6136 7990 8902
0381 1936 3423 4666 6157 8011 9024
0438 2112 3479 4743 6163 8072 9104
0547 2147 3482 4839 6673 8117 9162
0570 2230 3524 4889 6759 8126 9173
0693 2352 3786 4978 6849 8215 9292
0813 2799 4014 5086 7028 8230 9399
0855 2831 4130 5206 7071 8380 9666
0989 2875 4176 5366 7150 8472 9838
1070 3000 4213 5380 7166 8641 9935
1258 3077 4302 5517 7358 8678
1516 3147 4404 5911 7513 8763
1553 3225 4452 5922 7552 8773
1870 3385 4494 6031 7729 8774
1916 3398 4600 6047 7961 8853

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 475235
2nd Prize Rs.7.000/- 91701
3rd Prize Rs.3.500/-
20394 24958 28754 33350 41411
51327 58650 72358 79262 82674
4th Prize Rs.200/-
1051 1191 2223 2420 2968 4810 7105
8134 8994 9297
5th Prize Rs.100/-
0166 1717 1908 1973 2266 2597 4909
5997 7611 9867
6th Prize Rs.50/-
0027 1565 2862 4390 5923 7065 8740
0030 1677 2923 4519 6072 7078 8887
0478 1699 2993 4541 6150 7162 9015
0545 2027 3173 4583 6171 7252 9082
0580 2098 3454 4615 6222 7437 9102
0616 2121 3530 4819 6324 7472 9134
0657 2169 3608 4867 6455 7535 9254
0820 2203 3638 4946 6504 7631 9708
0897 2243 3750 5075 6509 7728 9823
0964 2304 3803 5096 6687 7867 9918
0965 2585 4191 5189 6700 7964
1278 2629 4241 5197 6714 7995
1318 2656 4324 5608 6750 8171
1396 2773 4337 5670 6959 8674
1397 2842 4357 5893 7042 8734

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:134 DrawDate on:03/01/18

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 117932
2nd Prize Rs.7.000/- 40114
3rd Prize Rs.3.500/-
14074 27502 52980 60256 70231
75866 89155 96443 97234 99192
4th Prize Rs.200/-
0916 2850 3028 3804 4845 6246 7087
8985 9237 9916
5th Prize Rs.100/-
1637 2643 4581 5038 6791 6917 8564
9008 9419 9651
6th Prize Rs.50/-
0098 1344 3145 4965 6475 7522 9117
0120 1398 3185 5237 6479 7643 9128
0310 1501 3322 5325 6563 7664 9171
0332 1752 3418 5339 6697 7905 9304
0374 1874 3461 5371 6767 7960 9433
0777 1903 3600 5432 7103 8001 9452
0806 2015 3732 5586 7108 8114 9471
0814 2062 3766 5852 7138 8145 9756
0824 2330 3818 6035 7205 8174 9770
1080 2456 4275 6089 7210 8210 9835
1091 2461 4331 6131 7336 8267
1178 2544 4394 6153 7350 8396
1248 2781 4550 6174 7355 8507
1285 2959 4665 6247 7406 8570
1294 3142 4827 6445 7419 8661

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 023614
2nd Prize Rs.7.000/- 58360
3rd Prize Rs.3.500/-
08596 33342 35981 47548 50361
54981 61036 78688 85099 99860
4th Prize Rs.200/-
1627 3355 3621 3972 4611 4687 9039
9411 9607 9741
5th Prize Rs.100/-
0494 0773 1135 1830 4083 4690 4825
5102 8493 8894
6th Prize Rs.50/-
0117 1267 2452 4273 6069 7540 8948
0133 1505 2476 4347 6208 7708 9204
0266 1582 2603 4389 6281 7855 9282
0309 1584 2639 4999 6354 7863 9330
0328 1621 2844 5070 6398 7871 9360
0585 1839 2887 5144 6517 7954 9364
0593 1861 2911 5167 6624 7976 9584
0762 1924 3018 5503 6764 8113 9610
0767 1929 3297 5579 6909 8142 9706
0770 2012 3439 5685 7153 8239 9857
0874 2094 3473 5712 7185 8370
0906 2250 3529 5772 7239 8499
1093 2279 4008 5805 7369 8527
1202 2282 4088 5962 7416 8560
1217 2283 4190 5989 7532 8880

కేంద్రం సాయంతోనే తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా

ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉంది: డా. కె.లక్ష్మణ్

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం సహాయం చేయడంవల్లే.. రాష్ట్రంలో వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అవుతోం దని.. మోడీ ప్రభుత్వం చొరవతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో నింతరం విద్యుత్ సాధ్యమైందని, తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి పెంచడానికి రుణ సాయం, నార్త్ అండ్ సౌత్ గ్రిడ్ అనుసంధానం చేయడంతోపాటు వ్యవసాయ, గృహ, పరిశ్రమ లుసహా అనేక రంగాలకు నిరంతర విద్యుత్ అందిం చడానికి కేంద్రం చర్యలు చేపట్టిందని బిజెపి తెలం గాణ అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ స్పష్టం చేశారు. వాస్తవం ఇలా ఉంటే నింతర విద్యుత్ సరఫరా తామే సాధించిన గొప్పగా టిఆర్ఎస్ నాయకులు కోతలుకోయడం సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టా రు. టిఆర్ఎస్ పాలన కోతలరాయుల చేతుల్లో ఉం దని, చేసేది రవ్వంతైతే.. చెప్పేది కొండంతని విమ ర్శించారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు కోతలతో బాధపడితే.. కెసిఆర్ మాటలకోతలతో ప్రజలు ఆవ స్థలు పడుతున్నారన్నారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బిజెపి జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్‌వర్గీయతోపాటు లక్ష్మణ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చొరవవల్లే తెలంగాణ ఇవాళ 24 గంటల కరెంటు ఇవ్వ గలుగుతున్నారని.. కేంద్ర ప్ర భుత్వ చర్యలను విస్మరించి టిఆర్ఎస్ సర్కార్ లేని పోని గొప్పలు చెప్పుకుంటుందని ఆయన మండిప డ్డారు. రామగుండంలో 4 వేల మెగావాట్ల సామ ర్థ్యంతో ఉత్పత్తికి ప్రధాని మోడీ స్వయంగా శంకు స్థాపన చేస్తే అది తమఘనతగా టిఆర్ఎస్ సర్కార్ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. 2014 కంటేముందు విద్యుత్ ఉత్పత్తి లోటు కొనసాగిందని, నరేంద్ర మోడీ ప్రభు త్వం వచ్చిన తర్వాత బొగ్గు ఉత్పత్తి పెరిగి దేశ వ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తి పెరిగిందన్నారు. టిఆర్ ఎస్ పాలకులు వాస్తవాలు మరుగునపెట్టి సొంత దబ్బా కొట్టుకుంటున్నారన్నారు. కేంద్రం సౌర విద్యుత్ ప్రోత్సాహంలో భాగంగా రాష్ట్రానికి 3500 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఏర్ప డిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో ప్రవేశ పెట్టిన ఎల్ఇడి బల్బుల ద్వారా దేశవ్యాప్తంగా 12 వేల మెగవాట్ల విద్యుత్ ఆదా అయిందన్నారు. మోడీ చొరవవల్ల విద్యుత్ మిగులు దేశంగా, మన దేశం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. మిగు లు విద్యుత్ ఉన్న రాష్ట్రాల్లో ఛండీగర్, పంజాబ్, ఒరిస్సాలలతోపాటు తెలంగాణ వంటి 19 రాష్ట్రాల నిలపవడం మోడీ ఘనత మాత్రమేనని ఆయన కొనియాడారు. ఎస్సీల వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉందని.. ఇదే విషయానిన జాతీయ ప్రధాన కార్య దర్శిద్వారా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నా మని లక్ష్మణ్ స్పష్టం చేశారు.



బిజెపి తెలంగాణ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్‌వర్గీయ, చిత్రంలో రాష్ట్ర అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్

2019లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావటానికి అన్ని ప్రయత్నాలు చేస్తాం: కైలాష్ విజయ్‌వర్గీయ

2019 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి అన్నిరకాల ప్రయత్నాలు కొనసాగిస్తామని.. ఇప్పటికే 19 రాష్ట్రాల్లో అధికా రంలో ఉన్న బిజెపిని తెలంగాణలో కూడా బలో పేతం చేస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి కైలాష్ విజయ్‌వర్గీయ తెలిపారు. ప్రధాని మోడీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయన్నారు. ప్రజలు మోడీపై పూర్తి విశ్వాసాన్ని కలిగి ఉన్నందువల్లే వరుసగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో విజయాలు చేకూరు తున్నాయన్నారు. కేంద్రంలో దీర్ఘకాలం అధికా రంలో ఉన్న కాంగ్రెస్ దేశానికి ఎంతో ఉపయోగ పడే జిఎస్టీని అమలు చేయలేకపోయిందని, ప్రధాని మోడీ ఎంతో ధైర్యంతో నిర్ణయం తీసుకున్నారన్నారు. నోట్ల రద్దు, జిఎస్టీ లాంటి ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయాలతో సంస్కరణల ఫలితంగా దేశ ఆర్థికాభివృద్ధి పరుగులు తీస్తుందని, ఆసియా బ్యాంకు, వరల్డ్‌బ్యాంక్ సంస్థలే చెప్పాయని ఆయన గుర్తు చేశారు. ముస్లిం మహిళలు ఎంతో ఇబ్బం దులకు గురవుతున్న ట్రిపుల్ తలాక్ రద్దు సాహ సోపేతమైన చర్యని, 8 కోట్ల మంది ముస్లిం మహి ళలకు దీనివల్ల లాభం చేకూరుతుందన్నారు. హజ్ యాత్రకు మహిళలు వెళ్లే అవకాశాన్ని కూడా ప్రధా ని కల్పించారని, ఇప్పటికే 1500 మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారనీ కైలాష్ విజయవర్గీయ తెలిపారు. మూడున్నరేళ్ల మోడీ పాలనలో అవినీతి లేని పారదర్శక పాలన కొనసాగుతుందని, దేశాభివృద్ధి వేగవంతంగా జరుగుతున్నదని ప్రజలు బిజెపికి మద్దతు ఇస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బిజెపి శాసన సభా పక్షనాయకులు జి. కిషన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, మనోహర్‌రెడ్డి, కార్యదర్శి గౌరి, మాజీ ఎమ్మెల్యేలు బాల్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు కృష్ణసాగర్ రావు, సుభాష్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు విజయ, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్య క్షుడు బిక్కునాథ్ నాయక్, మీడియా కమిటీ కన్వీ నర్ సుధాకర్‌వర్మ, మల్లేశం పాల్గొన్నారు.

తెలంగాణలో పవన్‌కల్యాణ్ జోక్యం అనవసరం

- ఆయనకు గ్లామరుందికాని.. రాజకీయ పరిజ్ఞానం లేదు
- సొంత పనికి వెళ్లి కెసిఆర్‌ను మెచ్చుకున్నారు
- సిఎల్‌పి ఉపనేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శలు

నల్లగొండ, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి: టిఆర్ఎస్ ప్రభుత్వం సాగుకు 24 గంటల విద్యుత్ ప్రవేశపెట్టాక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విమర్శలు గుప్పిస్తూ వస్తున్నారు. కరెంట్ ఉత్పాదక శక్తి పెంచింది తమ హయాంలోనేనని ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కెసిఆర్‌ను జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కలిసి 24 గంటల విద్యుత్‌పై ప్రశంసలు గుప్పించిన విషయమై సిఎల్‌పి ఉపనేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడుతున్నారు. ఆయన బుధవారం టివి ఛానెళ్ళతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పవన్‌కళ్యాణ్ జోక్యం అనవసరమన్నారు. ఆయన ఎక్కడ ఏమి మాట్లాడుతు న్నారో అంతుపట్టడం లేదన్నారు. మూడేళ్ళ క్రితం వరం గల్‌లో పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రిపై పదునైన విమర్శలు చేసి ఇప్పుడిలా మాట్లాడటమేమిటని ప్రశ్నించారు. ఆయన సొంత పనిపై వచ్చి కెసిఆర్‌ను మెచ్చుకున్నాడని విమ ర్శించారు. తెలంగాణలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న 15 వేల మెగావాట్ల విద్యుత్‌లో కాంగ్రెస్ హయాంలోనే 10 వేల మెగావాట్లు ఉత్పత్తి జరిగిందని తెలిపారు. మిగిలిన విద్యుత్‌ను సోలార్ ద్వారా, ఛత్తీస్‌ఘడ్ నుంచి కొనుగోలు చేసి గొప్పలు చెపుకుంటున్నారని కోమటిరెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. 9 గంటలు విద్యుత్ ఇస్తా అన్నప్పుడే కొందరు రైతులు వ్యతిరేకించారని తెలిపారు. నల్లగొండలో ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయని వెయ్యి అడుగులు తవ్వితే కాని బోర్లు పడని పరిస్థితి ఉంద న్నారు. కెసిఆర్ ఈ అంశాన్ని అర్థం చేసుకొని కరెంట్ విషయంలో నిర్మాణాత్మక వైఖరి అవలంభించాలన్నారు. లేకపోతే తెలంగాణ రైతుల ఆగ్రహాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం చవి చూడాల్సి వస్తోందన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన విద్యార్థులు ఉద్యోగాల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారని ఉద్యోగాలు ఇచ్చే ఆలోచన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేదన్నారు. దామరచర్ల వద్ద ఏర్పాటు చేయతలపెట్టిన యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంటు విషయంలో ఉత్పత్తికి అయ్యే ఖర్చు ఎక్కువగా ఉంటు న్నందున తాము వ్యతిరేకించటంతో తమను అభివృద్ధి వ్యతిరేకులుగా కెసిఆర్ చిత్రీకరించాడని కోమటిరెడ్డి అన్నారు. తక్కువ ధరకు విద్యుత్ దొరుకుతుంటే అధిక ఖర్చు చేసి రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చుతున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. వందమంది పవన్‌కళ్యాణ్‌లు వచ్చినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును నిలువరించలేరని ధీమా వ్యక్తం చేశారు.



కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నిద్రలో మూత్ర విసర్జన చేసిందని... చిన్నారికి వాతలుపెట్టిన తండ్రి అరెస్ట్

అడ్డగుట్ట, జనవరి 3, ప్రభాతవార్త: నిద్రలో మూత్ర విసర్జన చేస్తుందన్న నెపంతో కన్న కూతురిని ఇనుపకడ్డీతో కాల్చిన తండ్రిని బుధవారం తుకారాంగేట్ పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ కిషన్ కథనం ప్రకారం అడ్డగుట్ట బి సెక్షన్‌లో నివాసం ఉంటున్న రాజు, సుజాతలకు ముగ్గురు కూతర్లున్నారు. రాజు ఓ ప్రైవేట్ బస్‌డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పెద్ద కూతురు వైష్ణవి (8) గత కొన్ని నెలల నుంచి రాత్రివేళల్లో నిద్రిస్తుండగా పక్కబట్టల్లో మూత్రవిసర్జన చేస్తున్నది. నిద్రలో మూత్ర విసర్జన చేయకూడదని తల్లిదండ్రులు ఎన్నిసార్లు హెచ్చరించినా వైష్ణవిలో మార్పురాలేదు. అదేవిధంగా డిసెంబరు 30న రాత్రి వైష్ణవి పక్కబట్టల్లో మూత్ర విసర్జన చేసింది. దాంతో కోపోద్రిక్తుడైన రాజు కన్న కూతురిని వేడి గరిటెతో తొడపైన, రెండుచోట్ల వెనుకభాగంలో కాల్చాడు. విషయం తెలుసుకున్న బాలల హక్కుల సంఘం అధ్యక్షుడు అచ్యుతరావు ఉత్తర మండలం డిసిపి సుమతికి ఫిర్యాదు చేశాడు. డిసిపి ఆదేశాల మేరకు కూతురిని కాల్చిన కన్న తండ్రిపై తుకారాంగేట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని బుధవారం రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ కిషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ గణేష్ దర్యాప్తు చేస్తున్నారు.

ట్రిపుల్ తలాక్ బిల్లును సెలెక్ట్ కమిటీకి నివేదించాలి: సురవరం

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: స్త్రీలకు న్యాయం చేయాలనుకుంటే దానిని మరింత పటిష్ట వంతంగా రూపొం దించేందుకు ట్రిపుల్ తలాక్ బిల్లును సెలక్ట్ కమిటీకి లేదా పార్లమెంట్ స్టాం డింగ్ కమిటీకి నివేదించాలని సిపిఐ ప్రధాన కార్య దర్శి సురవరం సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ట్రిపుల్ తలాక్‌ను శిక్షార్హమైన నేరంగా ప్రకటించక పోతే అరికట్టలేమనే భావన సరైందికాదన్నారు. ట్రి పుల్ తలాక్ చట్టంమంచిదే అయినప్పటికీ ప్రమాద కరమైన నిబంధనలవల్ల చట్టం ఉద్దేశం నేరవేరదన్నారు. మతంపట్ల వివక్షగానే చూడబడుతుందన్నా రు. బుధవారం మగ్దూంభవన్‌లో ఆయన మీడియా సమా వేశంలో మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడవెంకట్‌రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ట్రిపుల్ తలాక్‌కు సిపిఐ ఎప్పుడూ వ్యతిరేకమేనని, ఈ విషయంలో ముస్లింలతో అం తర్గతంగా సంస్కరణ రావాలని సిపిఐ మొదటి నుండి కోరుతోందన్నారు. ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిన నేపథ్యంలో దానిపై కేంద్రం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడంపై సిపిఐకి అభ్యంతరం లేదన్నారు. ఒకే దేశం ఒకే పౌరస్మృతి అంటున్న బిజెపి బిల్లులో మూడేళ్ల శిక్షా ర్హమైన నేరాన్ని ఒక్క మతంవారికే అమలు చేయ డాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బిల్లులోని ఈ నిబంధనను వివ క్షగా భావిస్తున్నామని, భార్యలను విడాకులు తీసుకోకుండా చట్ట విరుద్ధంగా వదిలేసే అన్ని మతాలలోని వారికి ఈ శిక్షను వర్తింపజేస్తే వివక్ష అనిపించుకో దన్నారు. ట్రిపుల్ తలాక్‌పై బిజెపి ప్రభుత్వ వైఖరి వారికి అన్యాయం చేయడంకంటే కక్షతీర్చుకునే వి ధంగా ఉందని అన్నారు. అన్ని మతాలకు చెందిన మహిళా సం ఘాలు కోరుతున్నట్లు మహిళలకు నష్టపరిహారం, భరణం, అంశం ట్రిపుల్ తలాక్ చట్టంలో ఉండా లని కోరారు. మహారాష్ట్రలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుతున్న దళితులపై దాడి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన అనంతరం హిందుత్వ శక్తులు పెట్రేగిపోవడానికి నిదర్శనమని ఈ చర్యలు ఏంత మాత్రం క్షమార్హం కాదన్నారు. ఆందోళనలో లక్షలాది మంది దళితులు పాల్గొని వారి ఆవేదనను , ఆగ్రహాన్ని వ్యక్తం చేశారన్నారు. దళితుల ఆందోళన కొనసాగడానికి మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వ వైఖరే కారణమని అందుకు ఆ ప్రభుత్వమే సమా ధానం చెప్పుకోవాల న్నారు. ఈ ఆందోళ నలను పీష్వాలు, మెహర్‌ల కుల ఘర్ష ణగా చిత్రీకరిస్తున్నా రని, అక్కడ దళితు లపై దాడి జరిగిందని వారి మధ్య ఘర్షణ కాదని అన్నారు.



సురవరం

కేంద్రం సాయంతోనే తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా

ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉంది: డా. కె.లక్ష్మణ్

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వంసహాయంచేయడంవల్లే.. రాష్ట్రంలో వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అవుతోందని.. మోడీ ప్రభుత్వం చొరవతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో నింతరం విద్యుత్ సాధ్యమైందని, తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి పెంచడానికి రుణ సాయం, నార్త్ అండ్ సౌత్ గ్రిడ్ అనుసంధానం చేయడంతోపాటు వ్యవసాయ, గృహ, పరిశ్రమలుసహా అనేక రంగాలకు నిరంతర విద్యుత్ అందించడానికి కేంద్రం చర్యలు చేపట్టిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ స్పష్టం చేశారు. వాస్తవం ఇలా ఉంటే నింతర విద్యుత్ సరఫరా తామే సాధించిన గొప్పగా టిఆర్ఎస్ నాయకులు కోతలుకోయడం సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. టిఆర్ఎస్ పాలన కోతలరాయుల చేతుల్లో ఉందని, చేసేది రవ్వంతైతే.. చెప్పేది కొండంతని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు కోతలతో బాధపడితే.. కెసిఆర్ మాటలకోతలతో ప్రజలు ఆవస్థలు పడుతున్నారన్నారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బిజెపి జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్‌వర్గీయతోపాటు లక్ష్మణ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చొరవవల్లే తెలంగాణ ఇవాళ 24 గంటల కరెంటు ఇవ్వగలుగుతున్నారని.. కేంద్ర ప్రభుత్వ చర్యలను విస్మరించి టిఆర్ఎస్ సర్కార్ లేనిపోని గొప్పలు చెప్పుకుంటుందని ఆయన మండిపడ్డారు. రామగుండంలో 4 వేల మెగావాట్ల సామర్థ్యంతో ఉత్పత్తికి ప్రధాని మోడీ స్వయంగా శంకుస్థాపన చేస్తే అది తమఘనతగా టిఆర్ఎస్ సర్కార్ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. 2014 కంటేముందు విద్యుత్ ఉత్పత్తి లోటు కొనసాగిందని, నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బొగ్గు ఉత్పత్తి పెరిగి దేశవ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తి పెరిగిందన్నారు. టిఆర్ఎస్ పాలకులు వాస్తవాలు మరుగునపెట్టి సొంత దబ్బా కొట్టుకుంటున్నారన్నారు. కేంద్రం సౌర విద్యుత్ ప్రోత్సాహంలోభాగంగా రాష్ట్రానికి 3500 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో ప్రవేశపెట్టిన ఎల్ఇడి బల్బుల ద్వారా దేశవ్యాప్తంగా 12 వేల మెగవాట్ల విద్యుత్ ఆదా అయిందన్నారు. మోడీ చొరవవల్ల విద్యుత్ మిగులు దేశంగా, మన దేశం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రాల్లో ఛండీగర్, పంజాబ్, ఒరిస్సాలలతోపాటు తెలంగాణ వంటి 19 రాష్ట్రాల నిలపవడం మోడీ ఘనత మాత్రమేనని ఆయన కొనియాడారు. ఎస్సీల వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉందని.. ఇదే విషయానిన జాతీయ ప్రధాన కార్యదర్శిద్వారా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని లక్ష్మణ్ స్పష్టం చేశారు.



బిజెపి తెలంగాణ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్‌వర్గీయ, చిత్రంలో రాష్ట్ర అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్

2019లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావటానికి అన్ని ప్రయత్నాలు చేస్తాం: కైలాష్ విజయ్‌వర్గీయ

2019 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి అన్నిరకాల ప్రయత్నాలు కొనసాగిస్తామని.. ఇప్పటికే 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బిజెపిని తెలంగాణలో కూడా బలోపేతం చేస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ్‌వర్గీయ తెలిపారు. ప్రధాని మోడీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయన్నారు. ప్రజలు మోడీపై పూర్తి విశ్వాసాన్ని కలిగి ఉన్నందువల్లే వరుసగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో విజయాలు చేకూరుతున్నాయన్నారు. కేంద్రంలో దీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశానికి ఎంతో ఉపయోగపడే జిఎస్టీని అమలు చేయలేకపోయిందని, ప్రధాని మోడీ ఎంతో ధైర్యంతో నిర్ణయం తీసుకున్నారన్నారు. నోట్ల రద్దు, జిఎస్టీలాంటి ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయాలతో సంస్కరణల ఫలితంగా దేశ ఆర్థికాభివృద్ధి పరుగులు తీస్తుందని, ఆసియా బ్యాంకు, వరల్డ్‌బ్యాంక్ సంస్థలే చెప్పాయని ఆయన గుర్తు చేశారు. ముస్లీం మహిళలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్న ట్రిపుల్ తలాక్ రద్దు సాహసోపేతమైన చర్యని, 8 కోట్ల మంది ముస్లిం మహిళలకు దీనివల్ల లాభం చేకూరుతుందన్నారు. హాజ్ యాత్రకు మహిళలు వెళ్లే అవకాశాన్ని కూడా ప్రధాని కల్పించారని, ఇప్పటికే 1500 మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారనీ కైలాష్ విజయవర్గీయ తెలిపారు. మూడున్నరేళ్ల మోడీ పాలనలో అవినీతి లేని పారదర్శక పాలన కొనసాగుతుందని, దేశాభివృద్ధి వేగవంతంగా జరుగుతున్నదని ప్రజలు బిజెపికి మద్దతు ఇస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బిజెపి శాసనసభా పక్షనాయకులు జి. కిషన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, మనోహర్‌రెడ్డి, కార్యదర్శి గౌరి, మాజీ ఎమ్మెల్యేలు బాల్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు కృష్ణసాగర్‌రావు, సుభాష్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు విజయ, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బిక్కునాథ్ నాయక్, మీడియా కమిటీ కన్వీనర్ సుధాకర్‌వర్మ, మల్లేశం పాల్గొన్నారు.

ట్రిపుల్ తలాక్ బిల్లును సెలెక్ట్ కమిటీకి నివేదించాలి: సురవరం



సురవరం సుధాకరరెడ్డి

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: స్త్రీలకు న్యాయం చేయాలనుకుంటే దానిని మరింత పటిష్టవంతంగా రూపొందించేందుకు ట్రిపుల్ తలాక్ బిల్లును సెలక్ట్ కమిటీకి లేదా పార్లమెంట్ స్టాండింగ్ కమిటీకి నివేదించాలని సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ట్రిపుల్ తలాక్‌ను శిక్షార్హమైన నేరంగా ప్రకటించకపోతే అరికట్టలేమనే భావన సరైందికాదన్నారు. ట్రిపుల్ తలాక్ చట్టంమంచిదే అయినప్పటికీ ప్రమాదకరమైన నిబంధనలవల్ల చట్టం ఉద్దేశం నెరవేరదన్నారు. మతంపట్ల వివక్షగానే చూడబడుతుందన్నారు. బుధవారం మగ్ధూంభవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డికూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ట్రిపుల్ తలాక్‌కు సిపిఐ ఎప్పుడూ వ్యతిరేకమేనని, ఈ విషయంలో ముస్లింలతో అంతర్గతంగా సంస్కరణ రావాలని సిపిఐ మొదటి నుండి కోరుతోందన్నారు. ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిన నేపథ్యంలో దానిపై కేంద్రం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడంపై సిపిఐకి అభ్యంతరం లేదన్నారు. ఒకే దేశం ఒకే పౌరస్మృతి అంటున్న బిజెపి బిల్లులో మూడేళ్ల శిక్షార్హమైన నేరాన్ని ఒక్క మతంవారికే అమలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బిలులోని ఈ నిబంధనను వివక్షగా భావిస్తున్నామని, భార్యలను విడాకులు తీసుకోకుండా చట్ట విరుద్ధంగా వదిలేసే అన్ని మతాలలోని వారికి ఈ శిక్షను వర్తింపజేస్తే వివక్ష అనిపించుకోదన్నారు. ట్రిపుల్ తలాక్‌పై బిజెపి ప్రభుత్వ వైఖరి వారికి అన్యాయం చేయడంకంటే కక్షతీర్చుకునే విధంగా ఉందని అన్నారు. అన్నిమతాలకు చెందిన మహిళా సంఘాలు కోరుతున్నట్లు మహిళలకు నష్టపరిహారం, భరణం, అంశం ట్రిపుల్ తలాక్ చట్టంలో ఉండాలని కోరారు. మహారాష్ట్రలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుతున్న దళితులపై దాడి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన అనంతరం హిందుత్వ శక్తులు పెట్రేగిపోవడానికి నిదర్శనమని ఈ చర్యలు ఏంత మాత్రం క్షమార్హం కాదన్నారు. ఆందోళనలో లక్షలాది మంది దళితులు పాల్గొని వారి ఆవేదనను , ఆగ్రహాన్ని వ్యక్తం చేశారన్నారు. దళితుల ఆందోళన కొనసాగడానికి మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వ వైఖరే కారణమని అందుకు ఆ ప్రభుత్వమే సమా ధానం చెప్పుకోవాల న్నారు. ఈ ఆందోళ నలను పీష్వాలు, మెహర్‌ల కుల ఘర్షణగా చిత్రీకరిస్తున్నారని, అక్కడ దళితు లపై దాడి జరిగిందని వారి మధ్య ఘర్షణ కాదని అన్నారు. వాస్తవాలను వక్రీకరణ జరుగుతోందన్నారు. మహారాష్ట్రలో దళితుల ఆందోళనకు సిపిఐ సంపూర్ణ మద్దతుని స్తుందన్నారు. మెడికల్ కౌన్సిల్ ఇండియా స్థానంలో కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన మెడికల్ బిల్లు వైద్యవృత్తిని, మెడికల్ అసోసియేషన్‌ను విధ్వంసం చేసి సంఘ్‌పరివార్‌కు చెందిన వారితో నింపడానికి తప్పుడు ప్రయత్నం చేస్తుందన్నారు. ఇందులో ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఎంత ఫీజునైనా నిర్ణయించుకోవచ్చని, 60 శాతం సీట్లను అమ్ముకోవచ్చని, మెజారిటీ సభ్యులను నామినేటెడ్ ద్వారా నియమించుకోవచ్చని బిల్లులో పొందు పర్చిన అంశాలు బిజెపి ప్రభుత్వ నిజస్వారూపాన్ని వెల్లడిస్తున్నాయన్నారు. ఈ అంశాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వైద్యులు చేస్తున్న ఆందోళనలకు సిపిఐ సంపూర్ణ మద్దతు నిస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కెసిఆర్ వర్గీకరణ కోసం అన్ని రాజకీయ పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్లాలని చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని వామపక్షాలు భావిస్తున్నాయని, జనసేన ఒకవైపు వామపక్షాలు చేపట్టిన ధర్నా చౌక్ పరిరక్షణ ఉద్యమానికి మద్దతివ్వగా మరోవైపు పవన్ కళ్యాణ్ కెసిఆర్ పాలనను పొగడడం ద్వంద వైఖరే అవుతుందన్నారు. తెలంగాణ ఉద్యమంతో పవన్ కళ్యాణ్‌కు సంబంధం లేదన్నారు. రాష్ట్ర రాజకీయాలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని చాడ అన్నారు.

తెలంగాణలో పవన్‌కల్యాణ్ జోక్యం అనవసరం

- ఆయనకు గ్లామరుండేకాని.. రాజకీయ పరిజ్ఞానం లేదు

- సొంత పనికి వెళ్లి కెసిఆర్‌ను మెచ్చుకున్నారు - సిఎల్‌పి ఉపనేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శలు

నల్లగొండ, జనవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి: టిఆర్ఎస్ ప్రభుత్వం సాగుకు 24 గంటల విద్యుత్ ప్రవేశపెట్టాక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విమర్శలు గుప్పిస్తూ వస్తున్నారు. కరెంట్ ఉత్పాదక శక్తి పెంచింది తమ హయాంలోనేనని ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కెసిఆర్‌ను జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కలిసి 24 గంటల విద్యుత్‌పై ప్రశంసలు గుప్పించిన విషయమై సిఎల్‌పి ఉపనేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడుతున్నారు. ఆయన బుధవారం టివి ఛానెళ్ళతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పవన్‌కళ్యాణ్ జోక్యం అనవసరమన్నారు. ఆయన ఎక్కడ ఏమి మాట్లాడుతు న్నారో అంతుపట్టడం లేదన్నారు. మూడేళ్ళ క్రితం వరం గల్‌లో పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రిపై పదునైన విమర్శలు చేసి ఇప్పుడిలా మాట్లాడటమేమిటని ప్రశ్నించారు. ఆయన సొంత పనిపై వచ్చి కెసిఆర్‌ను మెచ్చుకున్నాడని విమర్శించారు. తెలంగాణలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న 15 వేల మెగావాట్ల విద్యుత్‌లో కాంగ్రెస్ హయాంలోనే 10 వేల మెగావాట్లు ఉత్పత్తి జరిగిందని తెలిపారు. మిగిలిన విద్యుత్‌ను సోలార్ ద్వారా, ఛత్తీస్‌ఘడ్ నుంచి కొనుగోలు చేసి గొప్పలు చెపుకుంటున్నారని కోమటిరెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. 9 గంటలు విద్యుత్ ఇస్తా అన్నప్పుడే కొందరు రైతులు వ్యతిరేకించారని తెలిపారు. నల్లగొండలో ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయని వెయ్యి అడుగులు తవ్వితే కాని బోర్లు పడని పరిస్థితి ఉంద న్నారు. కెసిఆర్ ఈ అంశాన్ని అర్థం చేసుకొని కరెంట్ విషయంలో నిర్మాణాత్మక వైఖరి అవలంభించాలన్నారు. లేకపోతే తెలంగాణ రైతుల ఆగ్రహాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం చవి చూడాల్సి వస్తోందన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన విద్యార్థులు ఉద్యోగాల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారని ఉద్యోగాలు ఇచ్చే ఆలోచన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేదన్నారు. దామరచర్ల వద్ద ఏర్పాటు చేయతలపెట్టిన యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంటు విషయంలో ఉత్పత్తికి అయ్యే ఖర్చు ఎక్కువగా ఉంటు న్నందున తాము వ్యతిరేకించటంతో తమను అభివృద్ధి వ్యతిరేకులుగా కెసిఆర్ చిత్రీకరించాడని కోమటిరెడ్డి అన్నారు. తక్కువ ధరకు విద్యుత్ దొరుకుతుంటే అధిక ఖర్చు చేసి రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చుతున్నారని కోమటిరెడ్డి ఆరోపించారు. వందమంది పవన్‌కళ్యాణ్‌లు వచ్చినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును నిలువరించలేరని ధీమా వ్యక్తం చేశారు.



కోమటిరెడ్డి వెంకటరెడ్డి

వైద్య,ఆరోగ్యశాఖ పాపులేషన్ పాలసీపై అవగాహన కల్పించాలి

హైదరాబాద్,జనవరి 3ప్రభాతవార్త : వైద్య,ఆరోగ్యశాఖ ద్వారా స్టేట్ పాపులేషన్ పాలసీ కింద అమలు పర్చే పలు కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని హైదరాబాద్ జిల్లా ఇంచార్జీ జాయింట్ కలెక్టర్ నిఖిల జిల్లా వైద్య ఆరోగ్యశాధికారులకు సూచించారు.బుదవారం తన చాంబర్‌లో జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇండిమిటి స్కీమ్‌పై ఏర్పాటైన జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించినప్పుడు దురదృష్టవశాత్తు పేషంటు మరణిస్తే ఇండిమినిటీ పథకం కింద వారికి రూ.2లక్షలను శస్త్రచికిత్స నిర్వహించిన వారం తరువాత నుంచి నెలలోపు మరణిస్తే రూ.50వేలను, ఆపరేషన్ ఫెయిలైతే రూ.30వేల,ఆపరేషన్ కారణంగా ఇతరత్రా అనారోగ్య సమస్యలు ఏర్పడితే రూ.25వేల నష్టపరిహారాన్ని అందించేందుకు వీలుగా ప్రభుత్వం నిబందనలను రూపొందించిందన్నారు. ఇందుకనుగుణంగా ఆయా జిల్లా కమిటీల ద్వారా సిఫారసు చేసే ప్రతిపాదలను రాష్ట్ర స్థాయి కమిటీలో ఆమోదించి పరిహారాన్ని అందజేస్తారన్నారు.ఇంతటి ముఖ్యమైన పథకం గూర్చి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ ఈస్కీమ్‌పై తగు అవగాహన కల్పించాల్సిందిగా సూచించారు. ఈకమిటీ విధివిధానాలపై పూర్తిస్థాయి గైడ్‌లైన్స్‌ను తనకందజేయాల్సిందిగా ఆమె కోరారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పద్మజ మాట్లాడుతూ 2013 సంవత్సరంలో ఈపథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈకమిటీలో అదనపు డిఎంహెచ్ మెంబర్ కన్వీనర్‌గా,జిల్లా ఫ్యామిలీ ప్లానింగ్ ఆఫీసర్ తదితరులు సభ్యులుగా ఉంటారని వివరించారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులో సంవత్సరానికి దాదాపు 2వేల కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో అదనపు డిఎం అండ్ హెచ్ డా.సరళ కుమారి,సభ్యులు డా.మహాలక్ష్మి, డా.శ్రీదర్,అడ్వకేటు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల చేతికి సాంకేతిక సొబగులు

- టెక్నాలజీ ఫ్యూషియన్ సెంటర్‌తో నేరాల అదుపు - ట్రాఫిక్ నిబంధనల అమలుకు పక్కా వ్యూహం

- నేరాల నియంత్రణకు అత్యాధునిక పరిజ్ఞానం - హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో అత్యాధునిక పరిజ్ఞానం

- ఫేసియల్ రికగ్నైజేషన్ కెమెరాల నిర్వహణద్వారా నేరస్తుల పట్టివేత సులభం

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: నగరంలో ట్రాఫిక్ పోలీసులు లేని చోట సిగ్నల్ జంప్ చేయడానిక చాలా మంది మొగ్గు చూపుతుంటారు, రోడ్లన్ని ఖాళిగా ఉన్నాయి పైగా ట్రాఫిక్ పోలీసులు లేరు అని మీరు సిగ్నల్ జంప్ చేసే వారు ఇక ఇప్పటి నుండి మీ తీరుమార్చుకోక తప్పదు. ఇప్పటి వరకు ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే వారికి రోజులో 1000 నుండి 1500వరకు చలాన్లు విధిస్తున్నారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన అత్యాదునిక టెక్నాలజీతో ఒకే రోజు ఏకంగా 25,000 నుండి 30 వేల వరకు ట్రాఫిక్ ఉల్లంఘనులకు ఫోటో సాక్ష్యంతో సహ ఈ -చాలానాలను ఏకంగా వారి మొబైల్‌ఫోన్లకే చేరవేయగలరు. కాగా ఈ విదానం ద్వారా 24 గంటల ట్రాఫిక్ వ్యవస్థను పర్యవేక్షించేలా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం(ఐటిఎంఎస్) అందుబాటులోకి తీసుకోచ్చారు. ఈ వ్యవస్థకోసం అన్ని హంగులు నిపుణులతో ఈ విభాగంను రెడి చేసారు. నగరంలో ఇప్పటికే అత్యాదునిక పరిజ్ఞానంతో నగర పోలీసు విభాగం నేరగాళ్ల పని పడుతుంది. దేశంలో ఐదవ అతిపెద్ద నగరంగా పేరొందిన హైదరాబాద్ ఇక్కడి జనాభా 50 లక్షల పైమాటే. ఇదే సమయంలో నగరానికి మరో 20 నుంచి 20 లక్షల మంది నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత జనాభా కలిగిన హైదరాబాద్ పోలీసు విభాగంలో వున్న సిబ్బంది 15 వేల లోపేనంటే అశర్చం కలిగించక మానదు. కోటిదాటిన జనాభా ..లక్షలాది వాహనాలు ..వేల సంఖ్యలో నేరస్థులు..వందలాది మంది అంతరాష్ట్ర దొంగల ముఠాలు. ఏటా 25,000-30,000 వరకూ కేసులు .ఇది చాలదన్నట్లు ట్రాఫిక్‌తొ తిప్పలు ,వాటికి తోడు సిటిలో ఉన్న సిబ్బంది 15000వేలు మాత్రమే పోలీసులు ఏ ఘటన జరిగినా అప్రవత్తమయ్యే పోలీస్ యంత్రాంగం. నేరం చేసిన నిందితుడిని గుర్తించేందుకు వెచ్చించే సమయం 24 గంటలు మాత్రమే గతంలో జరిగిన కొన్ని కేసుల ఆనవాళ్లు పసిగట్టేందుకు పోలీసులు కేవలం5-6 గంటలే ,ఈ నేరాల పరిశోధనకు ఉపయోగించిన టెక్నాలజీ, సీసీ కెమరాల పూటేజీలు నిందితులు నగరంలొ ఎ మూల దాగినా పసిగట్టేందుకు కీలక ఆయుదాలుగా మారాయి.



హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ నుంచి ఐటిఎంఎస్ సిస్టంద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను పరిశీలిస్తున్న దృశ్యం

ఇప్పటి వరకూ హైదరాబాద్ నగరపోలీసులు ట్రాఫిక్ వ్యవస్థ నిర్వాహణకు హైదరాబాద్ ట్రాఫిక్ ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్ సిస్టం ను ఉపయోగించనున్నారు. నగరం నలువైపులా ఏర్పాటు చేసిన అత్యాధునిక 10 మెగా పిక్సల్ కెమరాలు ట్రాపిక్ నిభందనులు ఉల్లఘించే 25,000 వేల వాహన దారుల వరకు వాహనదారుల ఫోటోలను భిన్న కోణాలలో స్పష్టంగా బందించగలవు. కమాండ్ కంట్రోల్ రూంలో ఫోటోలను సేకరించి వాటిని షార్ట్‌ఔట్ చేసేందుకు చేసేందుకు 42 మంది నిపుణులైన పోలీసు సిబ్బంది 24గంటలపాటు విధులు నిర్వహించనున్నారు.. ఈ సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ట్రాఫిక్ రద్దీ వాహనదారుల సమస్యలను గుర్తించి వెంటనే వాటిని ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళతారు. వీటి ద్వారా ప్రదాన కూడళ్లలో సమస్యలు, వాహనదారులకు అవగాహనతో పాటు ప్రయాణ సమయాన్ని సాధ్యమైనంత వరకూ తగ్గించడం, సిగ్నల్స్ వద్ద అధిక సమయం వెచ్చించడం నుండి బయటపడేలా చేయడం,అత్యవసర వాహనాలైన అంబులైన్స్, ఫైర్ సర్విస్ వంటివి ట్రాఫిక్‌లో చిక్కుకునే ఇబ్బంది లేకుండా తక్కువ సమయంలో గమ్యానికి చేర్చడం వాటి ప్రధాన లక్ష్యం.నగరంలోని ఫ్లైఓవర్లు,వంతెనలకు ఇరువైపులా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ సిస్టం(ఏఎస్‌పీఆర్) అమలు చేయనున్నారు. సుమారు 50 వరకూ సీసీ కెమరాలను ఏర్పాటు చేస్తారు.వాటిద్వారా వంతెనలు ,ఫ్లైఓవర్లపై ప్రయాణించే వాహనాలను రికార్డు చేస్తారు. పీవీ ఎక్స్‌ప్రెస్,మాసాబ్‌ట్యాంక్,తెలుగుతల్లి తదితర ఫ్లైఓవర్లపైకి వాహనాలు ఏ సమయంలో బయటకు వచ్చాయి, వంటివివరాలను కెమరాలు బందిస్థాయి. వాహన నెంబర్‌ప్లేట్, అక్షరాలను క్షుణ్ణంగా రికార్డు చేయగల సత్తా కెమరాలకు ఉండటం వీటి ప్రత్యేక .వాహనం నడిపే వారు, ప్రయాణికుల ముఖాలను కూడా కెమరాల ద్వారా పరిశీలించవచ్చు. ట్రాఫిక్ ఉల్లఘంనులను గుర్తించడమే కాకుండా, నేరాలకు పాల్పడి నగరం దాటి పారిపోయేందుకు ప్రయత్నించే దొంగలను తేలికగా పసిగట్టవచ్చేనేది అధికారుల వ్యూహం, కెమరాల్లో రికార్డయిన దృశ్యాలు.ఫోటోలను వాహనాల రంగు, రిజిస్ట్రేషన్ ఆదారంగా కూడా వేరు చేసి పరిశీలించే సౌలభ్యం టెక్నాలజి ద్వారా పోలీసులకు సొంతమైంది . ఇప్పటికే దీన్ని క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా పరిశీలించి సానుకూల ఫలితాలు రాబట్టారు.ట్రాఫిక్ నిబందనలను ఉల్లఘించే వారిని అదుపుచేసేందుకు అందుబాటులోకి తీసుకరానున్నారు. నగరపోలీసు విభాగం వారు నగరంను సురక్షితమైన నగరంగా మార్చడానికి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.అందులో బాగంగా నగరంలో అత్యాదుని పరిజ్ఞానం సమకూర్చుకున్నారు. టెక్నాలజీ ఫ్యూషన్ సెంటర్‌లో అన్నికమాండ కంట్రోల్ సెంటర్‌లను అనుసందానం చేసి నేరాల నియంత్రణలో బాగంగా కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తేచ్చారు. ఇక అందులో బాగంగా నగరం అంతట లక్షా ఆరవైవేల సీసీ కెమరాలను ఏర్పాటు చేసారు. నగరంలో మొత్తం 10లక్షల కెమరాలను ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తున్నారు. మూడు కమిషనరేట్‌ల పరిధిలో టెక్నాలజీ ఫ్యూషన్ సెంటర్ ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణలో ఉపయోగపడనుంది. బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 12లో ఏర్పాటు చేయనున్న కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అన్ని రకాల నేరాలను నియంత్రించడానికి ఇది చాల ఉపయోగపడుతుంది. పేసియల్ రికగ్నైజేషన్ సాఫ్ట్‌వేర్‌తో 65వేల మంది నేరగాళ్ల డేటాను భద్రపరిచారు. కాగా వారు నగరంలో ఎక్కడ సంచరించిన వారిని వారి సమాచారం క్షణాల్లో వారికి తెలిసిపోతుంది. ఇందులో అసాంఘీక శక్తుల సమాచారం వాటి ఫోటోలను అందులో బద్రపరిచారు, వాటితో పాటు ఇందులో మిస్సింగ్ వ్యక్తుల సమాచారంను అప్‌డేట్ చేయడం ద్వారా వారిని గుర్తించడం కూడా సులువు అవుతుంది. కాగా నగరంలో దోపిడి చేసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే నేరగాళ్లు భయపడుతున్నారు. కాగా నగరంలో హైదరాబాద్ పోలీస్‌కమిషనరేట్ పరిధిలో సీసీ కెమరాల ఏర్పాటుతో

ఇప్పటికే గత సంవత్సరం కంటె 13 శాతం నేరాలు తగ్గాయి . చైన్ స్నాచింగ్‌లు 47శాతం,హత్యలు 26శాతం, తీవ్రమైన నేరాలు14శాతం,ఆస్తీపరమైన నేరాలు 20 శాతం, మహిళల మీద వేధింపులు -11 శాతం తగ్గాయి. కాగా సీసీ కెమరాల నిఘా, పోలీసు వ్యవస్థ పటిష్ట చర్యలతో హైదరాభాద్ దేశంలోనే అత్యంత సేఫ్ సిటిగా మారనుంది.

ఆడపిల్లల పథకాలకు ఆదరణ కరవు

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త; చాలా మంది మధ్యతరగతి కుటుంబాలలో ఆడపిల్ల పుట్టిందంటే, కొంత నిరుత్సాహానికి గురవుతారు. ఇంట్లో ఆడపిల్ల ఉంటే ఆనందాయకమని మన పూర్వీకులు చెప్పేవారు. కానీ నేటి సమజంలో ఆడపిల్లలపై ఇప్పటికీ వివక్షలు కొనసాగుతునే ఉన్నాయి. ఇటీవలే ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో నివ్వెరపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. భవిష్యత్ రోజుల్లో పెండ్లి కోసం ఆడపిల్లల శాతం తక్కువగా ఉంటుందని ఆ సర్వేలో వెల్లడైంది. ముఖ్యంగా భాగ్యనగరంలోనైతే పరిస్థితి ధీనంగా మారే అవకాశం ఉందని సర్వే ప్రతినిధులు హెచ్చరించారు. భాగ్యనగరంలో బాలురు, బాలికల నిష్పత్తి పరిశీలిస్తే, 1000/954గా ఉంది. అంటే ప్రతి వెయ్యి మంది బాలురుకు దాదాపు 46 మంది బాలికలు తక్కువగా ఉన్నట్లు గణాంకాలను విడుదల చేశారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల సంరక్షణ కోసం వివిధ పథకాలు ప్రవేశపెడుతున్నప్పటికీ, వాటిపై ప్రచారం, తగిన అవగాహన లేక పథకాలను సద్వినియోగపరుచుకొనే వారి సంఖ్య తక్కువ శాతం ఉంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలకు ఆధరణ బాగానే ఉన్నా, కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 2, 2014న ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకానికి ప్రచారం లేక స్పందన కరవైంది. ఈ పథకం వచ్చి దాదాపు మూడేళ్లైన ఆశించిన స్థాయిలో స్పందన రావటం లేదని పలువురు అధికారులే చెబుతున్నారు. వాస్తావానికి ఈ పథకం వలన అధిక ఉపయోగాలే ఉన్నాయి. 5-10 సంవత్సరాలు కల్గిన బాలికలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులు. అప్పుడే పుట్టినటువంటి చిన్నారులు కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఒకే ఇంట్లో ఇద్దరు, ఒకే కాన్పులో ముగ్గురు బాలికలు జన్మించినా పథకం పొందేందుకు అర్హులే. దానికోసం వారి పేరు మీద స్థానికంగా ఉన్న బ్యాంక్, పోస్టాఫీస్‌లలో నెలకు కనిష్ఠంగా రూ. 1000 నుంచి రూ. 12,500 వరకు పొదుపు చేయవచ్చు. ఇలా వారు 14 సంవత్సరాలు వచ్చే వరకు పొదుపు చేస్తే, వారికి 21 ఏళ్లు వచ్చేసరికి కనిష్ఠంగా రూ. 6లక్షలు, గరిష్టంగా రూ. 75 లక్షలు పొందవచ్చు. నెలకు రూ. 1000 చొప్పున ఏడాదికి రూ. 12వేలు కడితే, 14 ఏళ్లకు రూ.1.68 లక్షలు జమ అవుతాయి.

వార్త

గులాబీ బోధ చేయదు. పరిమళాన్ని గుబాళిస్తుంది. అలాగే అధ్యాపకుడు తన జీవిత పరిమళంతో బోధించాలి.

-మహాత్మాగాంధీ

మోయలేని ఫీజుల భారం

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన 'సరస్వతి' రానురాను అంగడి బొమ్మగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధన భారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. విద్యాశాఖా అసమర్థతకు పాలకుల నిర్లక్ష్యానికి, పక్షపాతానికి నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. పెరిగిన ఫీజులను భరించలేమని కొన్ని విద్యాసంస్థలు ఇష్టానుసారంగా రకరకాల పేరుతో వసూళ్లు చేస్తున్నారని ఏనాటి నుంచో వేలాది మంది తల్లిదండ్రులు ఆందోళనలు చేస్తున్నారు. పాలకులను సంబంధిత అధికారులను కలిసి మొరపెట్టు కుంటూనే ఉన్నారు. కానీ కొన్ని విద్యాసంస్థల అధికారం ముందు వారి వేదన అరణ్యరోదనగానే మారిపోతున్నది. ఫీజుల విషయంలో ప్రభుత్వం నియమించిన ఆచార్య తిరుపతిరావు కమిటీ కూడా విద్యాసంస్థలవైపే మొగ్గు చూపిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొన్న ప్రభుత్వానికి సమర్పించిన తమ నివేదికలో తగ్గించేది అటుంచి ప్రతి ఏడాది పది శాతం ఫీజులు పెంచుకోవచ్చనే ప్రతిపాదన చేయడం తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. దీనిపై రకరకాల విమర్శలు అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే కానీ ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో ఈ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. అందుకే ఆనాడు చట్టాల అవసరం తలెత్తలేదు. కానీ పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, రాజకీయ జోక్యంతో ప్రభుత్వ విద్య నానాటికీ దిగజారిపోవడం మమ్మీ, డాడీ చదువుల మోజు పెరగడంతో ఈ విద్యావ్యాపారం విజృంభించింది. బీదాబిక్కి జనం కూడా ప్రైవేట్ విద్య కోసం ఆరాటపడుతున్నారు. ఏ మాత్రం ఆర్థికసవతి లేక మరొక దారిలేక విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు.

ఇంతకాలం గ్రామాలకు ప్రైవేట్ వ్యాపారం సోకక పోవడంతో పట్టణాలకు పంపించి చదివించే ఆర్థిక స్తోమతలేని మధ్యతరగతి వారు సైతం తప్పనిపరిస్థితుల్లో ప్రభుత్వ విద్యపై ఆధారపడ్డారు. ఇప్పుడు మండల, కేంద్రాలకు చివరకు మారుమూల గ్రామాలకు సైతం ఈ విద్యావ్యాపారం వ్యాపించిపోయింది. ఈనాడు అన్ని వ్యాపారాల్లో విద్యావ్యాపారం అనూహ్యమైన లాభాలు తెచ్చిపెడుతున్నది. నిర్వాహకులకు ధనరాశులను గుమ్మరిస్తున్నది. ఒక్క ఇంటర్మీడియేట్ స్థాయిలోనే దాదాపు పది, పదిహేనువేల కోట్లరూపాయల వ్యాపారం జరుగుతున్నట్లు అనధికార సమాచారం. కొన్నికార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్నే శాసించేస్థాయికి ఎదిగిపోయాయి. ఏ అధికారి ఎక్కడఉండాలో కూడా కార్పొరేట్ విద్యా సంస్థలు నిర్దేశిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. నిర్దిష్టమైన ఫీజు వసూలు చేయాలని, స్పష్టమైన ఆదేశాలున్నాయి. క్రీడామైదానాలు, సైన్స్‌లాబ్‌లు, లైబ్రరీలు, మరుగు దొడ్లు, సరిపడ వెలుతురుగాలి ఉండేలా నిబంధనలను ఏనాడో రూపొందించారు. వీటిని పాటించే వారికి అనుమతులు ఇవ్వాలన్నారు. కానీ ఎన్నిప్రైవేట్ యాజమాన్యాలు ఈ నిబంధనలను పాటిస్తున్నాయో పాలకులకు తెలియంది కాదు. కాలుమోపడానికి ఖాళీ స్థలంలేని విద్యాసంస్థలు ఎన్నో ఉన్నాయి. అసలు అనుమతి తీసుకోకుండా నడుస్తున్న విద్యాసంస్థల గురించి పట్టించుకునే తీరిక అధికారులకు లేకుండా పోయింది. అలాంటి విద్యాసంస్థల్లో చేర్పొద్దని ఏడాదికి ఒకసారి ప్రకటన ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ప్రజాధనాన్ని నెలనెలా వేలాదిరూపాయలు జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారగణం ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కాకపోవడానికి అదేమీ బ్రహ్మారహస్యంకాదు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రవేశాలకు రేపటి నుంచి శ్రీకారంచుట్ట వచ్చునని ప్రభుత్వం అనుమతించింది. ఇప్పటి నుంచే తల్లిదండ్రులకు టెన్షన్ ఆరంభమైందని చెప్పొచ్చు.

ఎల్‌కేజికి కూడా లక్షలాది రూపాయలు డొనేషన్లు వసూలు చేసే హైటెక్ స్కూళ్లు పుట్టుకొచ్చాయి. తిరుపతిరావు కమిటీ అయినా క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నివేదిక ఇస్తారనే ఆశలు అడియాశలు అయ్యాయి. పోనీ ఇలా తల్లిదండ్రుల ముక్కుపిండి వసూలు చేస్తున్న ఫీజుల్లో నిబంధనల ప్రకారం అందులో విద్యాబోధన చేస్తున్న అధ్యాపకులకు నెలనెలా ఎంత ఇస్తున్నారో మరెంతకు రశీదు తీసుకుంటున్నారో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ఏది ఏమైనా తిరుపతిరావు కమిటీ ప్రతిపాదన తిరస్కరించాలని తల్లిదండ్రుల కమిటీలతో పాటు ఇతర సంఘాలు, సంస్థలు గత మూడు నాలుగు రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనచేస్తున్నాయి. కమిటీ చేసిన ప్రతిపాదన అమలు చేయొద్దని డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యాలయాలు ఇలా వ్యాపారసంస్థలుగా రూపుదిద్దకుండా మారినపరిస్థితులకు అనుగుణంగా చట్టాలు రూపొందించాలి. ఫీజుల విషయంలో ప్రభుత్వం ఒక నిర్దిష్ట విధానాన్ని ప్రకటించి అమలుచేయాలి. ఈ విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్‌లో ఎలాంటి విపరీతపరిణామాలు చోటు చేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతున్నాయి.

సైనికుల ప్రాణాలకు ప్రభుత్వం విలువ లేకుండా చేస్తోంది. పాక్‌తో నెలకొన్న సంబంధాల వల్లనే దాడులు జరుగుతున్నాయి.



-జ్యోతిరాధిత్య సింధియా
కాంగ్రెస్ ఎంపీ

ఉగ్రవాద నిర్మూలనలో పాక్ కృషిని గుర్తించాలి. ఆ దేశం ఎన్నో త్యాగాలు చేసింది. అంతర్జాతీయ సమాజం దానిని గుర్తించాలి.



-గెంగ్ షువాంగ్
చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి

ప్రజావాక్కు

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన

పట్టణాల్లో, నగరాల్లో రోడ్డుప్రమాదాలు సర్వసాధారణమయిపోయాయి. వేగంగా వాహనాలు నడిపేవారు అనేకసార్లు ప్రమాదాలకు కారణమవుతున్నారు. ప్రమాదంలో గాయపడిన వాళ్ల గురించి పట్టించుకోకుండా వాహనాలు నడిపేవారు పరారుకావడం చూస్తూనే ఉన్నాం. వాహనం నంబరు నోట్‌చేసుకుని ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేసినా చాలా సందర్భాలలో ఫలితం ఉండటం లేదు. వారూ పట్టించుకోరు. నిబంధనలు ఎన్ని ఉన్నా వాహనాలు నడిపేవాళ్లు చాలా మంది వాటిని పట్టించుకోరు. ట్రాఫిక్ పోలీసులు కూడా నిబంధనలు పాటించవలసినదిగా ప్రోత్సహించరు. మామూళ్లపైనే వారి దృష్టి. ప్రమాదాలకు కారకులయిన వారు కూడా తప్పించుకు తిరగగలుగుతున్నారు. బాధ్యతారహితంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులవుతున్న వారిని కఠినంగా శిక్షించాలి.

-జి. అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

వినియోగదారుల చట్టాన్ని మార్చాలి

1986లో ఏర్పడిన వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని కాలంతోపాటు మారుతున్న అవసరాలకు తగినట్లు మార్పు చేయాల్సిన అవసరం ఎంతోఉంది. ఈ చట్టం చేసినప్పుడు సూపర్ మార్కెట్లు, షాపింగ్‌మాల్స్ పెద్దగాలేవు. వినియోగదారులకు చేతనైనంతగా తగు నాణ్యతతో సేవలు అందించాలన్న చిత్తశుద్ధి సంస్థలకు కొద్దోగొప్పోఉండేది. ఇప్పుడు ఇ-కామర్స్, ఆన్‌లైన్ మార్కెటింగ్, టెలీషాపింగ్, మల్టీలెవెల్ మార్కెటింగ్ ఇత్యాది నూతన విధానాలు వినియోగదారులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతంలో నూతన మార్కెటింగ్ విధానాలకు సంబంధించి సమస్యలు తలెత్తినప్పుడు ఫిర్యాదులు అందినప్పుడు తగిన నిర్దేశాలు లేవు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ఆర్థిక సంస్కరణలు చేపట్టాలి

పెద్దనోట్ల రద్దువల్ల పేదలకుఎలాంటి ప్రయోజనం కలగలేదు. పెద్దలు ఎవ్వరు ఇబ్బంది పడలేదు. కొందరు బ్యాంకు సిబ్బంది ప్రయోజనం పొందినట్లు ప్రజాభిప్రాయం. ఇక జి.ఎస్.టి వల్ల ధరలు తగ్గలేదు. ప్రజలందరూ ప్రతి వస్తువుపైనా పరోక్షంగా పన్నులుచెల్లిస్తున్నారు. నేడు నాయకులు పేదల సంక్షేమం అంటూ అర్హులైన తమ వారికి లబ్ధి చేకూరుస్తూ తమబలం పెంచుకుంటున్నారు. రైతులకు భూములు దక్కకుండా పెద్దవారు భూములను కొనుగోలుచేస్తున్నారు. ఇదంతా నల్లధనమే.

-యస్. ఉద్దవరెడ్డి, గుంతకల్లు, అనంతపురం జిల్లా

ఔషధ ప్రయోగాలను అడ్డుకోవాలి

ఇటీవల 2తెలుగు రాష్ట్రాలలో ఏటా లక్షల ఔషధ ప్రయోగాలు అడ్డగోలుగా, విశృంఖలంగా సాగుతున్న వైనం ప్రజలను దిగ్భ్రాంతుల్ని చేసింది. హైదరాబాద్, విశాఖ, చెన్నై, బెంగళూరు, గోవా, పూణె తదితర నగరాలలో అన్ని అనుమతులు, నిబంధనలకు తిలోదకాలిచ్చి సాగుతున్న ఔషధ ప్రయోగాలకోసం కావల్సిన మానవవనరుల సరఫరా కోసం తెలుగు రాష్ట్రాలలో నెలకొన్న దళారుల వ్యవస్థగూర్చి కథనాలు చదివి ప్రజలు భయభ్రాంతులవు తున్నారు. ఆస్పత్రులలో రోగులపై కూడా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రయోగాలు చేస్తున్నారంటే క్షేత్రస్థాయిలో నియంత్రణ చర్యలు శూన్యమని అర్థమవుతోంది.

-ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

పుస్తక పఠనం అలవరచుకోవాలి

తెలుగు రాష్ట్రాలో వివిధ ముఖ్యమైన పట్టణాలలో జనవరిలో వివిధ తేదీలలో పుస్తకపండుగలు జరుగుతున్నాయి. నిరంతరం గ్రంథపఠనం వల్ల విజ్ఞాన వివేక వంతులు, సంఘసేవకులు, మేధావులు అయినవారు ఎందరో ఉన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని నేటి బాలలు, యువత పుస్తక పఠనాన్ని వ్యసనంగా చేసుకొని బంగారు భవితను ఏర్పరచుకోవాలి. కానీ నేటి యువత పిల్లలు సోషల్‌మీడియా, యూట్యూబ్, మొబైల్ గేమ్స్‌తో భవిష్యత్‌ను అంధకారం చేసుకుంటున్నారు.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

పతనమైపోతున్న విలువలు

నేడు మనిషి భోగాలకు బానిసైపోయాడు. డబ్బుకు దాసుడైపోయాడు. వాటిని పొందేందుకు అక్రమాలకైనా, హత్యలకైనా సిద్ధపడిపోతున్నాడు. ఈ ఫ్యాషన్ ప్రపంచం స్త్రీని తన పరిధులు దాటేలా చేస్తోంది. ఆనందాన్ని వెతుక్కుంటూ బాధ్యతల్ని విస్మరించి మానవ సంబంధాలకు మంగళం పాడేస్తున్నారు. దీనిని అరికట్టగల శక్తి కేవలం సమాజానికి మాత్రమే ఉంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

మత మార్పిడులను అరికట్టాలి

భారతదేశం లౌకిక రాజ్యం. ఎవరూ కాదనలేరు. అయితే కొందరు ఇంటింటికీ వెళుతూ మత ప్రచారం చేస్తున్నారు. అందరూ మతం మారితే పర్వాలేదు. ఏ గొడవ ఉండదు. కాని కొందరు మారడం లేదు. ఆ కుటుంబం నుండివిడిపోతున్నారు. ఇలా కుటుంబాల మధ్య చిచ్చుపెడుతున్నారు ఛాందసవాదులు. ప్రభుత్వం చట్టాలు చేయాలి. మత మార్పిడిలు చేసేవారిని కఠినంగా శిక్షించాలి.

-డి.మోహన్, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

మందుల ధరలపై జిఎస్‌టి పోటు



డాక్టర్ బి. రామకృష్ణ
(మదర్‌థెరిస్సా కేర్ సెంటర్)

ప్రాణాంతకమైన అరుదైన వ్యాధు లకు కావలసిన మందుల ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేని విధంగా ఉంటున్నాయి. జిఎస్‌టి అమ లులోకి రావడంతో వీటిధరలు అమాంతం గా 12 శాతం ఎక్కువ పెరిగాయి. దీంతో మెడికల్ బిల్లులు ఆకా శాన్ని అంటుతున్నాయి. వీటిని కొనేస్తోమత లేక రోగులు నిస్సహాయులవుతున్నారు. ఎక్కువ విలువ కలిగే ఈ మందులు ఎముకల మజ్జమార్పిడి, హాడ్జికిన్ లింఫోమా, క్రోన్స్, మెలనోమా, వ్యాధుల నివారణకు వినియోగిస్తారు. జీవితకాలం వీటిని ఉపయోగిస్తూ చికిత్స పొందవలసి వస్తుంది. ఇప్పుడు అదనంగా 12 శాతం ధర చెల్లించక తప్పడం లేదు. ప్రాణాధారమయిన మందులు దాదాపు 100 వరకు ఉంటున్నాయి. 50 కోట్ల నుంచి 60 కోట్ల రూపాయ ల వ్యాపారం సాగుతోంది. జన్యుపరంగా సంక్రమించే వ్యాధులకు ఈ మందులను దిగుమతి చేసుకోవలసి వస్తోంది. రేర్ డిసీజెస్ అండ్ డిసార్డర్స్-రీసెర్చి, రీసోర్స్, రిపోజిటరీ ఆఫ్ సౌత్ ఆసియా 2011 ప్రకారం ఈ అరుదైన వ్యాధులతో 7కోట్ల మంది రోగులు మనదేశంలో అల్లాడుతున్నారు. అయితే దీనికి భిన్నంగా దేశంలో అమ్ముడైన మందులపై జిఎస్‌టి ప్రభావం పెద్దగా తటస్థంగా కని పించింది. స్వదేశీ మందుల కంపెనీలు 2.29 శాతం వరకు పెరిగి న పన్నురాయితీలను గ్రహిస్తున్నందున ధరల పెరుగుదలపై చెప్పు కోదగిన ప్రభావం కనిపించలేదు. మార్గదర్శకాల ప్రకారం ఒగులు వ్యక్తిగతంగా తమకు ప్రాణాధారమయిన మందులను దిగుమతి చేసుకోవచ్చు. అయితే మనదేశంలో అత్యవసరమైన మందులు, ఔషధాలు, కొనుగోలు చేయ డానికి తగిన ఆర్థిక స్తోమత లేక ఏటా ఎందరో పేదరోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. 2016 నవంబర్‌లో ఐక్యరాజ్యసమితి ఈ పరిస్థితిని విశ్లేషిస్తూ నివేదిక సమ ర్పించింది. పేద దేశాలకే ఈ సమస్య పరిమితం కాదని ప్రపంచ మొత్తం మీద లక్షలాది మంది రోగులు ఖరీదైన మందుల కారణం గానే వైద్యం చేయించుకోలేక కృశించిపోతున్నారని స్పష్టం చేసింది. ఇదే సందర్భంగా కొత్త ఔషధం మార్కెట్‌లోకి రాడానికి వేల కోట్లరూపాయలు వెచ్చించాల్సి వస్తుందని అందువల్ల మేధోహ క్కుల పరి రక్షణ నిబంధనలకు భంగంవాటిల్లకూడదన్న వాదనను ఐక్యరాజ్యసమితి తోసిపుచ్చింది. మేధోహక్కుల కన్నా ఆరోగ్యసేవ లకే ప్రాము ఖ్యం కల్పించాలన్న మానవ ధర్మానికి మద్దతు ఇచ్చింది. అందుకని ఖరీదైన మందుల స్థానంలో వాటి మూల ఔష ధాలను జనరిక్ రకాల పేరిట ఉత్పత్తిచేయగల అవకాశాలు విస్తరిం పచేయాల్సిన అవసరంఉంది. సాధారణ రోగాల చికిత్సకు ఉపయో గపడే దాదాపు 300రకాల జనరిక్ మందులు మనదేశంలో అందు బాటులోకి వచ్చినా వాటికి తగిన ప్రజాదరణ కనిపించడం లేదు.

గత పదిహేనేళ్లకాలంలో గుండెజబ్బులు, హెచ్‌ఐవి/ ఎయిడ్స్, మధు మేహం, క్యాన్సర్ వ్యాధుల చికిత్సకు దాదాపు 500కుపైగా ఫార్మా స్యూటికల్, బయోటెక్ సంస్థలు, ప్రవేశపెట్టాయి. వాటన్నిటికీ ప్రత్యామ్నాయంగా జనరిక్ మందులు ఉత్పత్తి ఎంతో అవసరం. గతంలో బ్లడ్‌క్యాన్సర్ రోగులు 'గ్లివెక్'మందు నెలరోజుల మోతా దుకే లక్షాపాతిక వేల రూపాయల వరకూ ఖర్చుపెట్టవలసి వచ్చేది. అయితే సుప్రీంకోర్టు ఆ మందు ఉత్పత్తిదారులైన నొవార్టిస్‌కు పేటెంట్ హక్కులు నిరాకరించడంతో ధరలో 90 శాతం వరకు తగ్గుముఖం వచ్చింది. ఇలా బహుళజాతి సంస్థలు అధిక ధరలతో రోగుల నుంచి విపరీత లాభాలు పిండుకుంటున్నాయి. ఈపరిస్థితిని గ్రహించి గతంలో యుపిఎ ప్రభుత్వం 'జన్ ఔషధ్'ని ప్రవేశపెట్టినా అసమర్థ నిర్వాకంగానే అప్రతిష్ట మూటగట్టుకుంది. గతంలో భార తీయ డ్రగ్ కంట్రోలర్ కార్యాలయం సరైన క్లినికల్ పరీక్షలు నిర్వహించకుండా కొత్త ఔషధాలకు అనుమతులు మంజూరు చేసిన ఉదంతాలు నిరాఘాటంగా సాగాయి. ఈ నేపథ్యంలో ఔషధ వ్యయ భారాన్ని తట్టుకోలేక తల్లడిల్లుతున్న పేదరోగులకు మేలు చేకూర్చే విధానాలు అమ లు చేయడానికి కేంద్ర ప్రభుత్వం దీక్ష వహించక తప్పదు. వైద్య వ్యయంలో 70 శాతం వరకు ప్రజలే భరించాల్సి వస్తోంది. రోగి క్షేమానికే ప్రాధాన్యం ఇవ్వాల్సిన ప్రభుత్వం ఆస్ప త్రుల్లోనూ అవినీతి జాడ్యం జడలు విచ్చుకొంటోంది. 'గ్రామీణ ఆరోగ్య మిషన్' మాటున వేలకోట్ల రూపాయలు ప్రజాధనం దారి మళ్లిన సంఘటనలు ఉన్నాయి. ఇటువంటి అక్రమ విధానాలను అరికడితేనేకాని ఆరోగ్య బీమా లక్ష్యానికి స్వస్థత చేకూరదు. ఈ నేపథ్యంలో తాజాగా ఔషధ ధరల నియంత్రణ వ్యవస్థ (ఎన్‌పిపిఎ) అనేక ఫార్మా సంస్థలకు దేశీయ మొదటి, రెండవ భారీ ఔషధాల తయారీ సంస్థలయిన సన్‌ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీలకు నోటీసులు జారీ చేసింది. దీనికి కారణం కొన్ని మందుల ధరలు విపరీతంగా పెంచి వినియోగదారులకు అందుబాటులో లేకుండా చేయడమే. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ ఆథారిటీ (ఎన్‌పిపి ఎ)వివరాలప్రకారం కొన్ని ఫార్మా సంస్థలు113ఔషధాలను ఒకరేటు తో విక్రయిస్తున్నాయి. అవి డ్రగ్‌ప్రైస్ కంట్రోలు ఆర్డర్ (డిసిసిఒ) ప్రకారం నిర్దేశించిన ధరలకన్నాఎక్కువ ధరలకు అమ్ముడుపోతున్నా యి. ఈ నియంత్రణ వ్యవస్థ ఆ ఔషధాలు కొన్నిరూపాయలనుంచి కొన్నివేలరూపాయలకు అమ్ముడుపోతున్నాయని కనుగొంది. నోటీస్‌లు జారీఅయిన సంస్థల్లో సన్‌ఫార్మా, లుపిన్, టొరెంట్, జిఎస్‌కె, ఎబ్బోట్, సిప్లా, న్యూటిక్, తదితర సంస్థలు ఉన్నాయి. ఔషధాల ధరల నియంత్రణ ఉత్తర్వు (డిపిసిఒ) ప్రకారం నేషనల్ ఫార్మా స్యూటికల్ ప్రైసింగ్ ఆథారిటీ (ఎన్‌పిపిఎ) షోకాజ్ నోటీసులను జారీచేసి ఏ మందులకు ఎంత ఎక్కువ ఛార్జీలకు విక్ర యించారో ఆయా కంపెనీల నుంచి అదితిరిగి వసూలు చేయవచ్చు. అయితే ఇదంతా చట్టప్రకారం జరగాలి. ఎన్ పిపిఎ 680 మందుల ధరలను నిర్దేశిస్తూ నిర్ణయించింది. డిపిసిఒ షెడ్యూలు ఒకటిలో భాగంగా ఈ నిర్ణయం జరిగింది. 2017-18లో ఔషధ ధరల క్రమబద్ధీక రణ వ్యవస్థ నిర్ణయించిన ధరల కన్నా అత్యధికంగా విక్రయించిన 65 కేసులను పరిశీలించింది. ఈ వ్యవస్థ 1997లో ఏర్పాటయిన దగ్గర నుంచి ఎన్‌పిపిఎ అత్యధిక ధరలకు మందులను విక్రయించే 1610 కేసులకు కనుగొనగలిగింది. ఫార్మాస్యూటికల్ కంపెనీలు తమకు తామే స్వచ్ఛందంగా సుమోటో ఆధారంగా మందులకు సంబంధించి 156.62కోట్ల రూపాయలను డిపాజిట్ చేసినప్పటికీ డిపి సిఒ 2013 కింద ఆయా ఔషధ ధరలను స్థిరీకరించినప్పటికీ అధిక చార్జీల సొమ్మును తిరిగి రాబట్టుకోడానికి డిమాండ్ నోటీస్ జారీ చేసినట్టుఅధికారయంత్రాంగం చెబుతోంది. అసాధారణ పరిస్థితులు, ప్రజాప్రయోజనాల దృష్ట్యా మందులధరలను నియంత్రించే సాధికా రత ఎన్‌పిపిఎకు ఉందని ఆయా మందులు జాతీయఅత్యవసర మందుల జాబితాలోలేవని చెప్పారు.

దేశం మొత్తం మీద నాసిరకం మందుల జోరువిచ్చలవిడిగా సాగుతోంది. దేశంలోని 654 జిల్లాల నుంచి47954 మందుల నమూనాలను సేకరించారు. షాపుల్లో విక్రయించే మందుల కన్నా ప్రభుత్వ వ్యవస్థాపరంగా సరఫరా చేసే మందుల్లోనే అత్యధిక శాతం నకిలీవి, నాసిరకానివి బయటపడడం విశేషం. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బయోలాజికల్స్ (ఎన్ఐబి)అనే స్వతంత్ర సంస్థతోపాటు ఆరోగ్య శాఖ నిర్వహించిన సర్వేల్లో షాపు ల్లో మూడు శాతం మందులు నాసిరకానివి, నకిలీవని ప్రభుత్వ వ్యవస్థలోని 10.2 శాతం నాసిర కానివి, 0.059 శాతం నకిలీవని తేలింది. తెలంగాణ మేఘాలయ, మిజోరం అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరా ఖండ్, పంజాబ్ రాష్ట్రాల్లో కూడా ఏవి చిల్లర దుకాణాలవి, ఏవి ప్రభుత్వ సరఫరాలోనివి అనేతేడా కనిపించడం లేదు.

అంధులకు జ్ఞానాక్షర కాంతి బ్రెయిలీ

ధనుంజయ

రవికాంచనది కవిగాంచును' అనేది ఆర్యోక్తి. కవితా హృదయం కలిగినవారు తమ సూక్ష్మదృష్టితో సృష్టిలోని అందాలను, నిగూఢమైన విషయాలను వెలుగులోకి తేగలరు. ఇలా సమాజం ముందరకు వచ్చిన విషయాలన్నీ అక్షర రూపంలో ఉంటాయి. ఈ విజ్ఞానాన్ని మనం మన అమూల్యమైన నేత్రాలతో స్పృశించగలం. మన 'కన్ను'లతో ఆస్వాదించగలుగుతాం. మరి ఈ సమాజంలో విధివంచనకు గురైన అంధులు ఎందరో ఉన్నారు. ఈ సృష్టి అందాలను చూడలేని నిర్భాగ్యులూ ఉన్నారు. ఇలాంటి వారందరూ నిరాశానిస్పృహలతో కృంగిపోకుండా, అంధులైన మన ఈ మిత్రుల కోసం వారి విజ్ఞాన జీవితాలకు దిక్సూచిలా మహోన్నత గురువులా భువిపైన జన్మించాడు లూయీ బ్రెయిలీ.

లూయీ బ్రెయిలీ ఒక ఫ్రెంచ్ విద్యావేత్త. బ్రెయిలీ లిపి సృష్టికర్త. జనవరి 4వతేదీ 1809 సంవత్సరంలో పారిస్ దగ్గరలోని క్రూవే గ్రామంలో మోనిక్ బ్రెయిలీ, సైమన్ రెనె బ్రెయిలీలకు లూయిస్ బ్రెయిలీ జన్మించాడు. లూయీ తన నాలుగేళ్ల వయసులోనే అనుకోండా జరిగిన ప్రమాదంలో 2 కళ్లను కోల్పోయాడు. అలా అంధుడయ్యాడు. 1784లో స్పెయిన్ దేశానికి చెందిన ఫ్రాన్సిస్కో లూకాస్, అక్షరాలను చెక్కమీద ఉబ్బె త్తుగా ఉండేటట్లు రూపొందించాడు. ఫ్రాన్సిస్కో లూకాస్ కనుగొన్న ఉబ్బెత్తు అక్షరాల ద్వారా అంధులకు విద్యనే నేర్పేటువంటి పాఠశాలను 1784లో పారిస్‌లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించారు. ఈ పాఠశాలలో చదువుకునేందుకు లూయీ బ్రెయిలీ వెళ్లాడు. ఆ పాఠశాలలో చేరిన అతి తక్కువ కాలంలోనే లైన్‌టైప్ పద్ధతిలో గల చదువులో విశేష ప్రతిభను ప్రదర్శించాడు. తద్వారా తన 17వ ఏటనే తను విద్యాభ్యాసం చేసిన పాఠశాలలోనే ప్రొఫెసర్‌గా నియమించబడ్డాడు. సాధారణ విద్యార్థుల లాంటి పుస్తకాల ద్వారా అంధ విద్యార్థులు విద్యను అభ్యసించలేరు. వారికి కేవలం స్పర్శ ద్వారానే చదువుకునే అవకాశం ఉంది కాబట్టి ఆ స్పర్శ ద్వారానే చదువుకునేటట్లు వారి కోసం లిపిని కనిపెట్టడానికి రకరకాల ప్రయోగాలు జరిగాయి. ఇందులో గొప్ప ఆసక్తికర అంశం ఏమిటంటే ఈలిపి కనుగొనుటకు చేసిన కృషి భాగంలో అంధులే ఉం డడం. 16వ శతాబ్దంలో పాదరస్ అనే అంధ సంగీత విద్వాంసుడు, అతని స్నేహితుడైన హెయిలీ కలిసి పేపరు మీద అక్షరాలను ఉబ్బెత్తుగా ప్రింటు చేయడం రూపొందించారు. ఇదే సమయంలో స్పెయిన్‌కు చెందిన ఫ్రాన్సిస్కో లూకాస్ ఉబ్బెత్తు అక్షరాలను కాగితం మీద కాక చెక్కపై ముద్రించాడు. ఈ రెండు అంశాలపై విశేష పరిశోధనలు జరిపిన లూయీ బ్రెయిలీ 20 సంవత్సరాల వయసులో ఆరు



నేడు లూయీ బ్రెయిలీ జయంతి

చుక్కల సంపూర్ణ నవీన ఆవిష్కరణనూ నూతన సిద్ధాంతాన్ని అంధులకు వజ్రాయుధంగా అందించాడు. మొత్తం ఆరు చుక్కలను వివిధ రకాలుగా పేర్చుతూ ఇంగ్లీష్ అక్షరాలను వాటి ఆకృతిని సృష్టించాడు. అలా మొత్తం 26అక్షరాలను కనిపెట్టాడు. తద్వారా 1784లో కనుగొనబడిన లిపి, నూతన ఆవిష్కరణ గావించబడినందున లూయీ బ్రెయిలీకే ఈ ఘనత దక్కింది.

బ్రెయిలీ ఆవిష్కరణకు బీజం

అంతవరకు ఉన్న పుస్తకాలు అవేవి అర్థం చేసుకోవడానికి అంధ విద్యార్థులువారి స్పర్శజ్ఞానాన్ని ఎక్కువస్థాయిలో వినియోగించాల్సి ఉంటుందని భావించాడు. ఇందులో చాలా లోపాలున్నాయని అసహనానికి లోనయ్యాడు. వీరికోసం చాలా సులువైన మార్గమేదో ఒకటి కనుగొనాలనే సంకల్పం బలంగా నాటుకుంది. అప్పుడే అటు కాగి తంగా, ఇటు చెక్కలపై రూపొందించబడిన అక్షరాలు వరుసలుగా కాకుండా చుక్కల రూపంలో గనుక అందుబాటులో ఉంటే ఆ ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులు, చాలా తేలికగా అర్థం చేసుకుంటారని భావించాడు. దీనికోసమే అహర్నిశలు శ్రమించాడు. 1821 సంవత్సరంలో ఛార్లెస్ బార్బియర్ అనే సైనికాధికారి తన సైనికులు చీకట్లలో సైతం తాను పంపే సమాచారం చదవగలగాలి అనే ఉద్దేశ్యంతో 12చుక్కలతో సంకేతాలు కనిపెట్టి, చిహ్నాలతో లిపిని రూపొందించాడు. ఈ విషయం తెలుసుకున్న లూయిస్ బ్రెయిలీ ఆ 12 చుక్కలను ఆరు చుక్కలకు కుదించి అక్షరాలను, పదాలను, అంకెలను రూపొందించాడు. వీటికోసం బ్రెయిలీ రాత్రి, పగలు తేడా లేకుండా నిర్విరామ కృషిచేయడం వల్ల ఆయన క్షయవ్యాధికి గురై 1852వ సంవత్సరం జనవరి 6వ తేదీన తుదిశ్వాస విడిచారు. లూయిస్ శిష్యులు తమ గురువు రూపొందించిన లిపికి గుర్తిం పునివ్వాలని ఉద్యమించడంతో ఫ్రాన్స్ ప్రభుత్వం లూయీ కనిపె ట్టిన లిపిని బ్రెయిలీ లిపి అని పేరుపెట్టి ప్రతి సంవత్సరం జనవరి 4వ తేదీని ప్రపంచబ్రెయిలీ (భాష, లూయిస్ బ్రెయిలీ) దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. బ్రెయిలీ 43వ ఏటనే ప్రపంచాన్ని విడిచివెళ్లడం బాధాకరం. 1952లో లూయిస్ అస్తికలను పారిస్‌లోని పాంథియన్‌లోకి మార్చి మహోన్నత వ్యక్తిగా కీర్తించారు. 2009వ సంవత్సరంలో బ్రెయిలీ200 జన్మదినోత్సవ సందర్భంగా యావత్ ప్రపంచం ఆయనను స్మరించింది. బెల్జియం, ఇటలీ దేశాలు బ్రెయిలీ బొమ్మతో రెండుయూరోల నాణాన్ని ముద్రించాయి. వీరిని స్మరిస్తూ మన భారత ప్రభుత్వం కూడా రెండు రూపాయల నాణాన్ని బ్రెయిలీ బొమ్మతో విడుదల చేసింది. అతి ముఖ్యంగా అమెరికా దేశం తన డాలర్‌పై బ్రెయిలీ బొమ్మను ముద్రించడం అద్భుతం. వీరి అశేషకృషి ఫలితంగా నేడు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది అంధ విద్యార్థులు హృదయంతో వారిస్పర్శతో ఈ ప్రపంచాన్ని చూడగలు గుతున్నారు. రోజు వారి దినపత్రికలు కొన్ని బ్రెయిలీలిపిలో ప్రచురిస్తున్నాయి. ఈ చిరస్మరణీయుడూ అంధులమనస్సులలో వారిచేతి పది వేళ్లకొనలలో వారిస్పర్శయై చిరకాలం వర్ధిల్లుతూనే ఉంటాడు.

పశ్చిమాసియాలో రగులుతున్న సెగలు



దామరపల్లి నర్సింహ్మారెడ్డి

పశ్చిమాసియాలోని జెరూసలెం మహానగరం అంటే తెలియని వా రుండరు. ఇజ్రాయెల్ రాజధానిగా జెరూసలెంను ప్రకటించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రపంచంపై మరో బాంబ్ పేల్చారు. ఇప్పటికే ఉత్తరకొరియా, అమెరికాల మధ్య పచ్చగడ్డి వేయకుండానే భగ్గుమంటుంది. రెండు దేశాల మధ్య యుద్ధం జరిగే సంకేతాలు కనిపిస్తున్నాయి. రసాయన, బయో ఆ యుధాలతో పాటు అణ్వాయుధాల ప్రయోగానికి రెండు దేశాలిప్పు డు వెనుకాడకపోవచ్చని అంతర్జాతీయ సమాజం అందోళన చెందు తోంది. ఎన్నికల సమయంలో యూదుల ఓట్లను ఆకర్షించేందుకు ట్రంప్, జెరూసలెం వివాదాన్ని తెరపైకి తెచ్చారు. ఇజ్రాయెల్‌కు రాజధానిగా అమెరికా గుర్తింస్తుందని చెప్పారు. ట్రంప్‌నిర్ణయం యావత్ ప్రపంచాన్నే వణికిస్తోంది. అరబ్ దేశాలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ నిర్ణయం శాంతికి విఘాతం కల్గిస్తుందని జోర్డాన్ రాజు అబ్దుల్లా నిరసన వ్యక్తం చేశారు. టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ తీవ్రంగా ప్రతిఘటించారు. మధ్య ప్రాచ్యంలో సరికొత్త ఉద్రిక్తతకు దారితీసే ప్రమాదముందని చైనా అధ్యక్షుడు జింగ్‌పింగ్ అన్నారు.

ప్రపంచంలో ఉన్న ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని సౌదీ అరేబియా .రాజు సల్మాన్‌బిన్ అబ్దుల్ అజీజ్ మండిపడ్డారు. ఈజిప్టు అధ్యక్షులు అబ్దుల్‌ఫలూడ్, ట్రంప్‌కు లేఖను విడుదల చేశారు. తమ ప్రాంత సమస్యను జటిలం చేయొద్దన్నారు. ఐరోపా యూనియన్, ఫ్రాన్స్‌లు సమర్థించలేకపోయాయి. యూదులు, ముస్లింలు, క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావించేనగరం జెరూసలెం. ఈ నగరంపై అధిపత్యం కోసం ఎన్నో యుద్ధాలు జరిగాయి. 1948లో అరబ్-ఇజ్రాయెల్ యుద్ధంలో, పశ్చిమ జెరూసలెం ఇజ్రాయెల్ ఆధీనంలోకి వచ్చింది. అదే సమయంలో పాతనగరాలతో కూడిన తూర్పు జెరూసలెం ప్రాంతాన్ని, జోర్డాన్ స్వాధీనం చేసుకుంది మళ్ళీ1967లో ఆరు రోజుల యుద్ధం తరువాత జోర్డాన్ నుంచి తూర్పు జెరూసలెంను ఇజ్రాయెల్ తన ఆధీనంలోకి తెచ్చుకుంది. జెరూసలెం. అంతా తనదే అని ఇజ్రాయెల్ వాదన. కానీ తూర్పు జెరూసలెం తమదేనని, ఎప్పటికైనా తమ రాజధాని అని పాలస్తీనియన్లు అంటున్నారు. ప్రపంచదేశాలు కూడా తూర్పు జెరూసలెం పాలస్తీనాకు చెందిన ప్రాంతమని, ఇజ్రాయెల్ ఆక్రమంగా ఆక్రమించుకుందని శతాబ్దకాలం నుంచి ఇజ్రాయెల్‌లో, పాలస్తీనా రెండు దేశాల మధ్య జెరూసలెం ఎవరిప్రాంతమో తెల్చు కోలుకపోతున్నారు. సంప్రదింపులు. చర్చల ద్వారా 2 దేశాలు పరిష్కరించుకోవాలని అన్ని దేశాలు సూచిస్తున్నాయి. 2000 సంవత్సరంలో అప్పటి ఇజ్రాయెల్‌ప్రధాని ఎహ్రాద్‌బారక్, అనాటి పాలస్తీనాఅధినేత అరాఫత్‌లు ఆర్మిస్టిస్ పై అవగాహన కొచ్చారు. ఆ నగరం అడుగునున్న సొరంగాల నియంత్రణపై విభేధాలొచ్చి ఒప్పందం అగిపోయింది. ఇజ్రాయెల్ దురాక్రమణతో సర్వం కోల్పోయిన ఆర్మిస్టిస్ పై కమిషన్ విభజన రేఖను గౌరవించి తూర్పు జెరూసలెంతో సరిపెట్టుకోవడానికి పాలస్తీనా నాయకులు అంగీకరించారు. చర్చలకు ఒప్పందాలకు సిద్ధమంటూనే జెరూసలెంలో అంగుళం భూమిని వదిలేది లేదని షరతు విధిస్తోంది ఇజ్రాయెల్. ట్రంప్ తాజా నిర్ణయం వల్ల బీరట్, లెబనాన్, పాలస్తీనా, గాజా, లిబియా, సిరియా. శరణార్థి శిబిరాల్లోను భయాందోళనలు మొదలైనాయి. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ఎలాంటి ముప్పు వాటిల్లుతుందోనని కంటికి కునుకు లేకుండా చేస్తున్నారు. 90వ దశకంలో ఓస్లో వేదికగా ఇజ్రాయెల్-పాలస్తీనాల మధ్యశాంతి ఒప్పందాలు జరిగాయి. జెరూసలెం అడ్డు ఉండకూడదని భవిష్యతు చర్చలు వదిలేసినారు. అమెరికా దౌత్య కార్యాలయాన్ని టెల్ అవీవ్ నుంచి జెరూసలెంకు తరలిస్తున్నట్లు ప్రకటించారు. పేదలకు అతి తక్కువకు వైద్యం అందించే ఒబామా కేర్‌కు మంగళం పాడారు. అమెరికాతోపాటు మరో ఐదు అగ్రరాజ్యాలతో ఇరాన్ అణు ఒప్పందానికి వచ్చేలా ఒప్పిస్తే దానిని కాలదన్నారు. ఇప్పటికే సవాలక్ష సమస్యలతో సతమతం అవుతున్న పశ్చిమాసియా లోమరో చిచ్చురగిల్చారు. ట్రంప్‌నిర్ణయాన్ని అరబ్‌దేశాలతోపాటు యూరప్‌దేశాలు చైనా, భారత్ తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి.


మూడు మతాలకు పవిత్రమైన ప్రదేశం. యూదులకు విడదీయరాని అనుబంధం. ఏస్తు క్రీస్తు నడియాడిన నేల. మహ్మద్ ప్రవక్త ప్రార్థన. మూడు మతాలకు చెందిన పురాతన చిహ్నాలూ జెరూస లెంలో ఉంటాయి. ట్రంప్ అంటున్నట్లుగా ఇజ్రాయెల్ లో ప్రధాని నివాసం పార్లమెంట్ భవనం ఉన్నాయి. తూర్పు జెరూసలెంలో ఇజ్రాయెల్ శిబిరాల్ని ఏర్పాటు చేసి యూదులిని పంపింది. రెండులక్షల మంది తూర్పు జెరూసలెంలో యూదులున్నారు. ఇది శాంతి ఒప్పందానికి ఆటంకం. అంతర్జాతీయ సమాజం గతంలో హెచ్చ రించినా ఇజ్రాయెల్ లెక్క చేయలేదు. యూదులనివాసం అంటూ ప్రపంచాన్నే నమ్మించడానికే ప్రయత్నిస్తోంది. ఇజ్రాయెల్ కున్న ఆర్థిక సైనిక సంపద వల్ల జెరూసలెం పై గుత్తాధిపత్యం కోసం ప్రయత్నిస్తుంది. ప్రపంచదేశాలు. ఐక్యరాజ్య సమితి. జెరూసలెంను రెండుదేశాల పవిత్రనగరంగా భావిస్తున్నారు. 1980నుంచి జెరూసలెంను శాశ్వత రాజధానిగా చేసుకోవాలని ఇజ్రాయెల్ ప్రయత్నాలకు ట్రంప్ నిర్ణయం ఊతమిచ్చినట్లయింది. పాలస్తీనియన్ల ఆశలు వట్టివయిపోయినాయి. వైరుధ్యం రాజుకుంది. ఇది ఎక్కడికి దారి తీస్తుందో ప్రపంచదేశాల్లో అలజడి మొదలైంది. జెరూసలెంపై, ట్రంప్ నిర్ణయంతో అరబ్ దేశాలలో సెగలు రగులుతున్నాయి. పాలస్తీనియన్లు వేలాది సంఖ్యలో వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. సైన్యంతో జరిగిన ఘర్షణలో పాలస్తీనియన్ ఒకరు మృతి చెందారు. అరబ్‌దేశాల్లో పాలస్తీనియనులకు సంఘీభావంగా నిరసనలు తెలిపారు. ఇజ్రాయెల్ సైన్యం ఆందోళనకారులపైకి కాల్పులు జరిపింది. వెస్ట్‌బ్యాంక్ గాజాలలో ఇజ్రాయెల్ సైన్యం జరిపిన కాల్పులో వందమంది గాయపడ్డారు. జెరూసలెం మొత్తం పాలస్తీనీయనులకు దక్కేవరకు పోరు ఆగదని హమాస్ ప్రకటించింది. వివాదాలకు కేంద్ర బిందువుగా ఉండటం వల్ల బిల్‌క్లింటన్ నుంచి బరాక్ ఒబామా వరకు జెరూసలెం రాజధాని అంశాన్ని వాయిదా వేశారు. ట్రంప్ అనాలోచిత నిర్ణయతో అరబ్ దేశాల్లో అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. ప్రపంచదేశాలన్ని ఒక తాటిపైకి వచ్చి పాలస్తీనా పౌరులకు భరోసా కల్పించడం. అమెరికా ప్రజానీకం యావత్తు పాలసనియనులకు మద్దతు ప్రకటించి వారికి నమ్మకం కల్గించాలి. ట్రంప్ నిర్ణయం మళ్లీవెనక్కి తీసుకున్నట్లయితే పశ్చిమాసియాలో శాంతి ఉంటుంది. లేనిచో ఇది ఎక్కడికి దారితీస్తుందో ఎలాంటి పరినామాలు జరుగుతాయో ఊహించలేం. జెరూసలెం పాలస్తీనియనులకే చెందాలి. పాలస్తీనా, ఇజ్రాయెల్‌ల సమస్య పరిష్కారానికి ఐక్యరాజ్య సమితి చొరవ చూపాలి. ఇప్పటికైనా ప్రపంచదేశాలు, పాలస్తీనియనులకు న్యాయం చేయాల్సి ఉంది. ఏదైనా చర్చలద్వారా నే సమస్యకు పరిష్కారాలు దొరుకుతాయి. పాలస్తీనియనుల డిమాండ్ న్యాయబద్ధమైంది.

'జన్మభూమి-మా ఊరు'

తొలిరోజు విజయవంతం

అమరావతి, జనవరి 3 ప్రభాతవార్త: ఐదో విడత 'జన్మభూమి-మా ఊరు' తొలిరోజు విజయవంతం అయ్యింది. ప్రజలు ఉత్సాహంగా పాల్గొడనం స్ఫూర్తిదాయకం. గ్రామ, వార్డు సభల్లో ప్రపజలందరినీ భాగస్వాములను చేయాలని, కృష్ణా పుష్కరాలలో 90శాతం సంతృప్తి సాధించాం, జన్మభూమిలో కూడా అదే స్ఫూర్తి కనిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం తన నివాసం నుంచి రెండవరోజు జన్మభూమిపై ముఖ్యమంత్రి జిల్లాలు ఏ గ్రేడ్ వచ్చేలా పోటీపడాలని దిశానిర్ధేశం చేశారు. నకరికలు , తిక్కవోలు, కొత్తపల్లి, అమలాపురం, పెందుర్తి తదితర మండలాలు ఏ గ్రేడ్ సాధించాయంటూ, అదే విధంగా కొత్తపల్లి, అశ్వాపురం, నక్కపల్లి, ఎగువ తంబళ్లపల్లి గ్రామాలు ఏ గ్రేడ్‌లో ఉన్నాయని తెలిపారు. మిగిలిన మండలాలు, గ్రామాలు కూడా ఏ గ్రేడ్ సాధించాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. గ్రామ, వార్డు సభలు ప్రశాంతంగా, పూర్తి క్రమశిక్షణతో జరపాలన్నారు. ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే లేదా? చంద్రన్న భీమా మీ గ్రామంలో అమలు అవుతుందా, లేదా? ఉచిత వైద్య శిబిరాలు, పశు వైద్య శిబిరాలలో సేవలు బాగున్నాయా, లేదా? వివిధ అంశాలపై జన్మభూమి అధికారులు అవగాహన కల్పిస్తున్నారా, లేదా? అనే అంశాలపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్నట్లుగా ముఖ్యమంత్రి తెలిపారు. గుంటూరు, పశ్చిమగోదావరి, నెల్లూరు, కృష్ణా, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో తొలిరరోజున ప్రజల్లో 70 నుంచి 80శాతం సంతృప్తి వచ్చిందన్నారు. 80శాతం సంతృప్తే లక్ష్యంగా పనిచే

అంకిత భావంతోనే ప్రజల్లో సానుకూలత
ప్రజాసేవల పోటీతత్వం పెంచేందుకే జన్మభూమి గ్రేడింగ్‌లు
అత్యున్నత జీవన ప్రమాణాలు ఉన్న రాష్ట్రంగా ఎపి
జన్మభూమి జరిగిన తీరుపై ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటా: టెలికాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు



అధికారులు, ప్రజాప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా, సమ ర్థంగా పనిచేయాలని, మన అంకిత భావంతోనే ప్రజల్లో సానుకూలత సాధ్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ప్రజాసేవలో పోటీతత్వం పెంచేందుకు జన్మభూమి గ్రేడింగ్‌లు: జన్మభూమి నిర్వహణపై గ్రామాలు, వార్డులకు రోజువారీ గ్రేడింగ్‌లు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రజాసేవలో పోటితత్వం పెంచేందుకే జన్మభూమి గ్రేడింగ్‌లు ఇస్తున్నామన్నారు. రోజువారీ నివేదికలు వెంటనే పంపించాలని ఆదేశించారు. నివేదికలు సకాలంలో పంపినందుకు 40శాతం గ్రామ స్థాయిలో సర్వేకు 40శాతం, జిల్లా స్థాయిలో సెంటిమెంట్ అనాలిసిస్‌కు 20శాతం మార్కులు ఇస్తున్నట్లు తెలిపారు. తొలిరోజున విజయనగరం, కడప, గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాలు ఏ గ్రేడ్ సాధించినట్లు వెల్లడించారు. నెల్లూరు, విశాఖ, కర్నూలు, ప్రకాశం, శ్రీకాకుళం, అనంతపురం, చిత్తూరు జిల్లాలు బిగ్రేడ్ వచ్చిందన్నారు. అన్ని కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్థికేతర ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, ఆర్థికపర మైనవి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని సూచించారు. జమాబందీ తరహాలో ఫిర్యాదుల పరిష్కారం శరవేగంగా జరగాలన్నారు.

అత్యున్నత జీవన ప్రమాణాలున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్: గ్రామాలు, వార్డులు అత్యత్తమంగా రూపొందాలని, అత్యున్నత సమాజం ఏర్పాడని సీఎం చంద్రబాబు అన్నారు. 16వేల గ్రామాలు, వార్డులలో జరిగే అతిపెద్ద సామూహిక ప్రజాసేవా కార్యక్రమం జన్మభూమి అని అన్నారు. ప్రజా సంతృప్తే అభివృద్ధి, సంక్షేమం, అధికారుల పనితీ రుకు కొలమానం. 80శాతం సంతృప్తే లక్ష్యంగా పనిచేయాలని, ప్రజల్లో అవగాహన, పోటితత్వం పెంచడం మనందరి బాధ్యత అన్నారు. అత్యు న్నత జీవన ప్రమాణాలున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రూపొందాలని సిఎం చంద్రబాబు ఆకాం క్షించారు.

జన్మభూమి జరిగిన తీరుపై ప్రజాభిప్రాయం తీసుకుంటున్నాం: అర్హులు అందరికీ పింఛన్లు సకాలంలో అందుతున్నాయా? రేషన్ సకాలంలో అందుతోందా? అర్జీల పరిష్కారం బాగుందా, యాలని మార్గదర్శకం చేశారు. సాధికారమిత్రలు, జన్మభూమి కమిటీలు, స్థానిక సంస్థల ప్రతినిధుల అభిప్రాయాలు కూడా తీసుకోవాలని సూచించారు. సాధికారమిత్రులను విలేజ్ రిసోర్ స పర్సన్ స గా వినియోగించుకోవాలన్నారు. సాధికార మిత్రల పనితీరును ఎప్పటికప్పుడు విశ్లేషిస్తున్నామన్నారు.

అవగాహన, చైతన్యంతోనే ప్రజారోగ్యం సాధ్యం: తినే తిండి, తాగేనీరు, పరిసరాల పరిశుభ్రత, జీవన విధానంపై మన ఆరోగ్యం ఆధారపడి వుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. అంటువ్యాధులు ప్రజలకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆహారంలో పోషక విలువులు పెంచుతున్నామన్నారు. శారీరక వ్యాధులు చాలా వరకు నియంత్రిస్తున్నామంటూ మానసిక వ్యాధులను ప్రజల్లో అవగాహన పెంచడం, చైతన్య పరచడం ద్వారానే అధిగమించగలమని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, సంక్షేమం, ప్రణాళికాశాఖ, రియల్ టైం గవర్నెన్స్, గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలనా సంస్థల అధికారులు పాల్గొన్నారు.



ఇఒ కె.రామచంద్రమోహన్

విజయవాడ దుర్గామల్లేశ్వర అమ్మవారి ఆలయ ఇన్‌చార్జ్ ఇఒగా కె.రామచంద్రమోహన్!

అడివివరం (విశాఖపట్నం), జనవరి 3, ప్రభాతవార్త: విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరి అమ్మవారి ఆలయ ఇన్‌చార్జ్ ఈఓ గా ప్రస్తుత సింహాచలం దేవస్థానం కె.రామచంద్రమోహన్‌కు అప్పగించినట్టు దేవాదాయ శాఖ అధికారులు చర్చించుకుం టున్నారు. ఇటీవల విజయవాడ అమ్మవారి ఆలయంలో క్షుద్ర పూజలు జరిగిన సంఘటన నేపథ్యంలో నెలకొన్న అత్యవసర పరిస్థితులకు సంబంధించి సింహాచలం ఈఓ కె.రామచంద్రమోహన్ మంగళవారం మధ్యాహ్నం విజయవాడకు బయలుదేరి వెళ్లారు. క్షుద్రపూజలపై అభియోగాలు ఎదుర్కొంటున్న ఈఓ సూర్యకుమారిపై ప్రస్తుతానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టనప్పటికీ ఆలయ బాధ్యతలకు సంబంధించి చార్జ్ తీసుకోవాలని ఈఓ కె.రామచంద్రమోహన్‌కు ఆదేశాలు ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. అయితే గురువారం సిఎం చంద్రబాబు విశాఖ రానుండడం అదే విధంగా దేవాదాయ శాఖ ప్రస్తుత కమిషనర్ వై.అనురాధ విశాఖలో జరిగే జన్మభూమి నోడల్ అధికారిగా విశాఖలోనే ఉండడం నిర్ణయం కాస్తా సమయం పట్టే అవకాశం వున్నట్టు దేవాదాయ శాఖ అధికారులు చర్చించుకుంటున్నారు. విజయవాడ ఈఓగా కొత్తగా కోటేశ్వరరావు ఐఆర్ఎస్ పేరు వినపడుతోంది. ఆయన్ను ప్రభుత్వం నియమించే వరకు సింహాచలం దేవస్థానం ఈఓ కె.రామచంద్రమోహన్‌ను చార్జ్ తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఉన్నట్టు దేవాదాయ శాఖ అధికారులు చెబుతున్నప్పటికీ బుధవారం 9.30 గంటల సమయం వరకు ఎటువంటి ఆదేశాలు అందలేదన్నది సమాచారం.

జగన్ పాదయాత్రపై సిఎం ఆరా

చిత్తూరు జిల్లా నాయకులతో విడియో కాన్ఫరెన్స్
సంక్రాంతికి వస్తా.. సవివరంగా చర్చిస్తా: చంద్రబాబు

తిరుపతి, ప్రభాతవార్త ప్రతినిధి: వైఎస్సార్సీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లాలో చేపడుతున్న పాదయాత్రపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీసినట్లు తెలిసింది. ఆయన చిత్తూరు జిల్లా నాయకులతో ఇటీవల వీడియో కాన్ఫరెన్సులో చర్చలు జరిపినట్లు సమాచారం. ఎట్టి పరిస్థితిలోను జిల్లాలో తెలుగు దేశం పార్టీదే పైచేయిగా ఉండాలని ఆయన సూచించినట్లు తెలిసింది. దీనికి గాను నాయకులంతా విభేదాలు వీడి కలసి పని చేయాలని అన్నారట. జగన్ పాదయాత్రకు సంబంధించి ఇంటలిజెన్స్ నివేదికలు కూడా ఆయన తెప్పించుకున్నారట. జగన్ ప్రసంగాలను ప్రజలు ఏ విధంగా వింటున్నారు, సాధ్యాసాధ్యాలపై జగన్ చేస్తున్న వ్యాఖ్యల పట్ల, ప్రజల్లో ఎటువంటి స్పందన వస్తోందనే విషయాలపై సీఎం ఆరా తీసినట్లు తెలిసింది. రాబోయే రోజుల్లో తెలుగు దేశంనేతలు, కార్యకర్తలు చురుకుగా ఉండాలని, జగన్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోను పై చేయి కాకూడదని పేర్కొన్నట్లు తెలిసింది. కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ అశించినంత స్థాయిలో ముందుకు పోవడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ నియోజకవర్గాలను గుర్తించి, అక్కడ వివిధ కార్యక్రమాలు చేపట్టి, కార్యకర్తలను ఉత్తేజ పరచాలని సూచించారని తెలిసింది. వచ్చే ఏడాది రానున శాసనసభా ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, కార్యకర్తలను ఉత్సాహ పరిచే బాధ్యతలను పార్టీ సీనియర్ నాయకులు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని అన్నట్లు తెలిసింది. చాలా కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్లడం లేదని అన్నారట.అయితే ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు నాని, ఎమ్మెల్సీ రాజనరసింహులు పలువురు సీనియర్ నాయకులు, ఈ విషయాలను పంచుకోవడానికి నిరాకరించారు. కాగా వీరిలో ఒకరు నియోజకవర్గ అభ్యర్థులను ప్రకటించాలని కోరగా, అది వ్యక్తిగతంగానే చెబుతానని, అందరికి చెప్పబోనని సీఎం అన్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, జగన్ తన ప్రసంగాలలో తెలుగు దేశం ప్రభుత్వాన్ని కించ పరిచేలా మాట్లాడుతున్నాడని, దీనికి సరైన సమాధానం ఇవ్వాలని కూడా అధిష్టానం సూచించినట్లు తెలిసింది. ముఖ్యంగా రుణ మాఫీ, నిరుద్యోగ భృతి లాంటి అంశాలపై ఘాటైన సమాధానాలు ఇవ్వాలని చెప్పారట.దీంతో పాటు ప్రత్యేక హోదా గురించి జగన్ పదే పదే హేళనగా మాట్లాడుతున్నారని, ఇటువంటి అంశాలు ప్రజల్లో నాటుకుని పోకుండా ఉండాలంటే, అప్పటికప్పుడు సమాధానం ఇవ్వాలని సూచించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, సీఎం చంద్రబాబు నాయుడు సంక్రాంతి పండుగకు స్వగ్రామమైన నారావారిపల్లికి రెండు రోజుల పాటు రానున్నారు. ప్రతి సంవత్సరం ఆయన తన స్వగ్రామంలో సంక్రాంతి జరుకునేందుకు వస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీనియర్ నాయకులతో జిల్లాలో పార్టీ అంశాల గురించిచర్చిస్తానని అన్నట్లు తెలిసింది. అదే రోజున నియోజకవర్గాల వారిగా నివేదికలను అందజేయాలని కూడా కోరినట్లు తెలిసింది.. వీటిపై చర్చించి ఆయా నియోజక వర్గాల్లో పార్టీని బలోపేతం చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. సొంత జిల్లాపై పట్టు సాధించాలని ముఖ్యమంత్రి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన వ్యూహ రచన ఆయన సంక్రాంతికి చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలిసింది. నారావారి పల్లికి సీనియర్ నాయకులు అందరూ హాజరు కావాలని ఆదేశాలు జారీచేసినట్లు తెలిసింది. మరో నాలుగురోజుల్లో కుప్పంలో పర్యటించనున్న చంద్రబాబు జిల్లా అధ్యక్షుడు నానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తారని సమాచారం.

దుర్గ గుడి ఇఒ బదలీ అన్యాయం

స్వామి పరిపూర్ణానంద

హైదరాబాద్ (పంజాగుట్ట), జనవరి 3 ప్రభాతవార్త: విజయవాడ లోని కనకదుర్గా ఆలయంలో క్షుద్ర పూజలు జరిగాయన్న ఆరోపణలపై ఎలాంటి విచారణ చేపట్టకుండా ఆలయ ఇఒ సూర్య కుమారిని బదిలీ చేయడం అన్యాయం అని స్వామి పరిపూర్ణానంద అన్నారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నిజాయితీ, నిబద్ధత కలిగిన ఈవో సూర్యకుమారిని అనవసరంగా బలిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసలు దుర్గ క్షుద్ర పూజలు జరిగాయనడానికి ఆధారాలు, ఆనవాళ్ళు కూడా లేవని, ఈ విషయంపై లోతైన దర్యాప్తు అవసరం అన్నారు. పైగా ఆలయంలో క్షుద్ర పూజలు జరిగిన అంశంపై సమగ్ర విచారణ చేపట్టకుండానే ఎవరో చేసిన తప్పుకు ఇఒ ను బలిచేయడం సరికాదన్నారు. గతంలో ఏపి సీఎం చంద్రబాబు నాయుడు సైతం దుర్గ గుడి ఇఒను ఎంతో ప్రశంసించారని గుర్తుచేశారు. ఆలయంలో అంతర్గత కలహాల వల్ల ఈ వివాదం చోటుచేసుకున్నట్లు తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఈవో సూర్యకుమారి ఎంతో నిజాయితీతో పని చేస్తున్నారని ఆమె తన పదవీకాలంలో హుండీ ఆదాయాన్ని 20శాతం పెంచడమే కాకుండా అవినీతికార్యకలాపాలను తగ్గించారని ఆయన తెలి పారు.ప్రభుత్వం మరోసారి ఈ బదిలీపై పునరాలోచించాల్సినఅవసరముందని ఆయన సూచించారు.

సాగునీటి పథకాలకు శ్రీకారం చుట్టింది టిడిపి ప్రభుత్వమే

నీటి వనరులశాఖ మంత్రి దేవినేని

ధర్మవరం టౌన్, అనంతపురం జిల్లా జనవరి 3 ప్రభాతవార్త: రాష్ట్రంలో సాగునీటి పథకాల రూపకల్పనకు శ్రీకారం చుట్టింది తెలుగు దేశం ప్రభుత్వమేనని రాష్ట్ర నీటి వనరుల శాఖా మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు రాష్ట్రంలో పలు సాగునీటి పథకాలను రూపొందించి పలు ప్రాంతాలకు సాగునీటిని సరఫరా చేశారని ఆయన గుర్తుచేశారు. హంద్రీ-నీవా, తెలుగు గంగ,



లబ్ధిదారులకు పత్రాలను అందజేస్తున్న మంత్రి దేవినేని, ఎంఎల్ఎ గోనుగుంట్ల

గాలేరు-నగరి లాంటి పలు పథకాలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రితో పాటు స్థానిక ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అందులో భాగంగా పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందేనన్నారు. సముద్రం పాలవుతున్న గోదావరి నీటిని వినియోగించుకునేందుకు పట్టిసీమను నిర్మించారన్నారు. టిడిపి ప్రభుత్వం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులతోనే రాష్ట్ర వ్యాప్తంగా సాగునీరు సరఫరా అవుతోందన్నారు. సంవత్సరంలోపలే పట్టిసీమను పూర్తిచేసి కృష్ణాడెల్టాకు ముందస్తుగా సాగునీటిని అందించడం జరిగిందన్నారు. శ్రీశైలం నుండి కృష్ణా డెల్టాకు అందించాల్సిన నీటి వాటాను రాయలసీమకు మల్లించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ధర్మవరం, బుక్కపట్నం చెరువులను నింపగలిగామని ఆయన తెలిపారు. ఏనాయకుడూ చేయని పనిని ముఖ్యమంత్రి చేయగలిగారని మంత్రి తెలిపారు. రైతు అభ్యుదయమే లక్ష్యంగా ఉన్న ముఖ్యమంత్రి రూ.24వేల కోట్లతో రైతుల రుణాలను మాఫీ చేయగలినట్లు తెలిపారు. అందరికీ ఆరోగ్యం ధ్యేయంతో ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందజేస్తున్నామని ఆయన తెలిపారు. దీనిద్వారా లక్షల మంది ప్రజలు ఉత్తమమైన వైద్యాన్ని ఉచితంగా పొందిన విషయాన్ని ఆయన మరోసారి గుర్తుచేశారు.35 సంవత్సరాల మహిళలు తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సాధికార మిత్రలను నియమించడం జరిగిందన్నారు. వీరి ద్వారా పథకాలపై చైతన్యం పొంది వాటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనంతపురం జిల్లాపై ప్రత్యేక ప్రేమతో జిల్లాలో ఏర్పాటు చేస్తున్న కియా కార్ల ఫ్యాక్టరీతో పాటు అనుబంధ సంస్థల ద్వారా వేలమంది నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అభ్యుదయమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇతోధికంగా నిధులను ఇస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చలువతోనే ధర్మవరం, బుక్కపట్నం చెరువులకు శ్రీశైలం నీటిని తెచ్చుకోగలిగామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నీటి వనరుల శాఖా మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావుల సహకారంతో పిఎబిఆర్ కుడి కాలువ ద్వారా తాడిమర్రి, బత్తలపల్లి, ధర్మవరం మండలాల్లోని పలు చెరువులకు 50 శాతం నీటిని సరఫరా చేయనున్నట్లు ఎంఎల్ఎ తెలిపారు. చిత్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌లో 10 టిఎంసిల నీటిని నిలువ ఉంచేందుకు చర్యలు ప్రారంభం అయ్యాయన్నారు. ఇప్పటికే గండికోట ప్రాజెక్టు ద్వారా 5 టిఎంసిల నీటిని సిబిఆర్‌కు తెచ్చుకోగలిగామని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు కమతం కాటమయ్య, శ్యామరావు, ధర్మవరం ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ హేమలత, ఎంపిటిసి సాయిలీ, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి మంచి పేరు తేవాలి

అటవీ శాఖ మంత్రి శిద్దారాఘవరావు

అమరావతి (విజయవాడ సిటి), జనవరి 3, ప్రభాతవార్త: విధినిర్వహణలతో రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దారాఘవరావు అన్నారు. మంత్రిని బుధవారం ఆయన స్వగృహంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపల్ ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు పి మల్లికార్జునరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అటవీ సంపదను సక్రమంగా నిర్వహించి రాష్ట్ర సంక్షేమం కోసం ఉపయోగించాలని, విధి నిర్వహణలో ఆయనకు మంచి పేరు రావాలని మంత్రి శిద్దా రాఘవరావు ఆకాంక్షించారు.

రాప్తాడు - బత్తలపల్లె, అనంతపురం-కల్యాణదుర్గం జాతీయ రహదారుల

నిర్మాణానికి రూ.414కోట్లు

రాజంపేట, జనవరి3, ప్రభాత్‌వార్త: రాష్ట్ర రహదారులను జాతీయ రహదారిగా అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా అనంతపురంజిల్లాలో ఓ రహదారికి మహర్దశ లభించింది. గతంలో ఎన్‌హెచ్ 30గా ఉన్న అనంతపురం- కల్యాణ దుర్గం రహదారికి కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ ఏకంగా 221.84కోట్ల నిధులను మంజూరు చేసింది. రెండు వరుసల రహదారిగా నిర్మించేందుకు ఈ నిధులను కేటాయించింది. రాష్ట్ర రహదారిని నూతన జాతీయ రహదారిగా అభివృద్ధి చేయడంతో పాటు నిర్మాణంలో భాగంగా జరిగే భూసేకరణ ప్రక్రియ, పునరావాసం పనులు కూడా పైన పేర్కొన్న నిధుల్లోనే ఖర్చు చేస్తారు. సుమారు 56కిలోమీటర్ల రాష్ట్ర రహదారి జాతీయ రహదారిగా నిర్మాణం కానుంది. 24నెలల్లోగా ఈ రహదారిని పూర్తి చేయాలని జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ చేపట్టేందుకు ఉత్తర్వులు ఇచ్చింది. ఇదే జిల్లాలో రాప్తాడు-బత్తలపల్లె రహదారిని నాలుగు వరుసుల రహదారిగా నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం మరో 193.04కోట్ల నిధులను మంజూరు చేసింది. ఎన్‌హెచ్-42 రహదారి నిర్మాణం పనులను ఇపిసి పద్ధతిలో చేపట్టనున్నారు.

సుమారు 24కిలోమీటర్ల రహదారిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేయనున్నారు. అనంతపురం జిల్లాలో ఒకే సారి 414కోట్లరూపాయల నిధులు రెండు రహదారులకు మంజూరు కావడం విశేషం. అంతే కాకుండా రెండు రహదారులకు టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభం కావడంతో రానున్న మూడు నెలల్లో పనులు ప్రారంభమయ్యేందుకు మార్గం సుగమమైంది. ఇప్పటికే రాజధాని నుంచి అనంతపురంకు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించనున్న నేపథ్యంలో ఈ హైవేకు జిల్లాలోని దాదాపు అన్ని రహదారులు అభివృద్ధి అయ్యేందుకు అవకాశం ఏర్పడింది.

అభివృద్ధి పట్టాలపై గుంతకల్లు రైల్వే డివిజన్

రైల్వే బడ్జెట్‌లో ప్రయాణికుల సదుపాజీ జటపై రూ.244కోట్ల కేటాయింపుకై ప్రతిపాదనలు

గుంతకల్లు రైల్వే, జనవరి 3 ప్రభాతవార్త: రానున్న కేంద్ర బడ్జెట్‌లో గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ట్రాఫిక్, ప్రయాణీకుల సదుపాయాల కల్పనకై రూ.244కోట్లు కేటాయించాలని గుంతకల్లు డివిజన్ డీఆర్ఎం విజయప్రతాప్‌సింగ్ రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు పంపారు. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ వచ్చే ఫిబ్రవరిలో కేంద్ర బడ్జెట్‌లో ప్రవేశపెడుతున్నారు. ఈనేపథ్యంలో భారతీయ రైల్వేలోని డివిజన్లు, జోన్లు ప్రతిపాదనలను రైల్వే మంత్రిత్వ శాఖకు పంపాల్సి ఉంది. దీంతో గుంతకల్లు డీఆర్ఎం డివిజన్ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి ఇంజినీరింగ్, ఆపరేటింగ్, కమర్షియల్, ఎలక్ట్రికల్, మెకానికల్, సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్, పర్సనల్, మెడికల్, సెక్యూరిటీ, సేఫ్టీ, అకౌంట్స్ తదితర విభాగాలకు చెందిన సంబంధిత అధికారులతో చర్చించి సమీక్షించి రానున్న బడ్జెట్‌లో గుంతకల్లు డివిజిన్‌కు అవసరమైన నిధులకు సంబంధించి ప్రతిపాదనలు రైల్వే బోర్డుకు పంపారు. సేకరించిన సమాచారం ప్రకారం ట్రాఫిక్ సదుపాయాలకు నంద్యాల-ఎర్రగుంట్ల రైలు మార్గాన్ని గుంతకల్లు- రేణిగుంట రైలు మార్గానికి అనుసంధానం చేసేందుకు కొత్తగా రూ.17కోట్లతో బైపాస్ లైన్‌ను నిర్మించే ప్రతిపాదనతోపాటు రూ.12కోట్లతో చంద్రగిరి రైల్వే స్టేషన్‌లో అదనపు లూప్‌లైన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించారు. ప్రయాణీకుల సదుపాయాల కోసం శిథిలావస్థలో ఉన్న సెట్టిగుంట, ఏర్పేడు, నిడిగల్లు, కడప, కోడూరు, హద్దినగుండు, వీరాపూర్, బేవినహాల్, మద్రిచెట్టాల్, చేగుంట రైల్వే స్టేషన్లను ఆధునీకరించేందుకు కేటాయించాలని, ప్రయాణీకులకు కల్పించే కనీస సదుపాయాల్లో భాగంగా 64 స్టేషన్లలో హైలెవల్ ప్లాట్‌ఫాంలతోపాటు మరో 56 స్టేషన్లలో 18, 21, 24 బోగీలకు అందుబాటులో ఉండే విధంగా ప్లాట్‌ఫాంలను విస్తరించేందుకు రూ.110 కోట్లు, 55 స్టేషన్లలో నూతనంగా ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలను నిర్మించేందుకు రూ.85కోట్లతో, గుంతకల్లు, ధర్మవరం, గుత్తి, డోన్, యాదగిరి, ఆదోని, మంత్రాలయం, పాకాల స్టేషన్లలో లకోన్‌లోని రీసెర్చి డిజైన్డ్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ రూపొందించిన ప్లాన్ ప్రకారం బోగీల ఇండికేషన్ బోర్డులను, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటుచేసేందుకు రూ.10కోట్లతో చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపారు. అదేవిధంగా గుంతకల్లు డివిజన్ పరిధిలో నూతన రైలుమార్గాలు, డబ్లింగ్, ట్రాఫిక్ సదుపాయాలు, యార్డు రీమోల్డింగ్, రోడ్డు భద్రత, రోడ్డు ఓవర్ బ్రిడ్జి, రోడ్డు అండర్‌బ్రిడ్జి, లెవల్‌క్రాసింగ్ గేట్లు, రైలు మార్గం పటిష్టత కోసం ట్రాక్ రెన్యువల్ పనులు, రైలు వంతెన పనులు, సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్, రైల్వే విద్యుత్ నిర్వహణ, విదు ్యదీకరణ, విద్యుత్ లోకోషెడ్డు నిర్మాణం, సిబ్బంది క్వార్టర్స్, మౌలికసదుపాయాలు, ప్రయాణీకుల సదుపాయాలతో పాటు ఇతర ప్రత్యేక పనులకై నిధులను కేటాయించాలని కోరుతూ డీఆర్ఎం రైల్వే మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపారు.

కుట్ర కాకపోతే వీడియోలు ఎలాగొస్తాయి

గజల్ శ్రీనివాస్ ఉదంతంపై కలకలం రేపుతున్న మంత్రి మాణిక్యాలరావు వ్యాఖ్యలు

ఏలూరు, జనవరి 3, ప్రభాతవార్త: గజల్ శ్రీనివాస్ వ్యవహారంపై రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి పైడికొండల మాణిక్యాలరావు చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. గజల్ శ్రీనివాస్‌చే లైంగిక వేధింపులకు గురైన బాధితురాలు వీడియో సాక్ష్యాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసింది. గత రెండు రోజులుగా ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బుధవారం సాయంత్రం మంత్రి మాణిక్యాలరావు దీనిపై స్పందిస్తూ గజల్ శ్రీనివాస్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేయడం విశేషం. గజల్ శ్రీనివాస్ తనకు చిన్నప్పటి నుండి తెలుసునని, అతను ఏ తప్పు చేయలేదని అనుకుంటున్నానని మాణిక్యాలరావు అన్నారు. పథకం ప్రకారమే కుట్ర పన్నారని అనుమానం కలుగుతుందన్నారు. లేకపోతే వీడియో సాక్ష్యాలు బయటకు ఎలాగ వస్తాయని ఆయన ప్రశ్నించారు. కావాలనే గజల్ శ్రీనివాస్‌ను కుట్ర చేశారని తాను అనుకుంటున్నానన్నారు.

కాగా గజల్ శ్రీనివాస్ స్వస్థలం పాల కొల్లు పట్టణం. ఈయన ఈ జిల్లాలోనే భీమవ రంలో ఒక విద్యా సంస్థలో తొలిసారిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. అనంతరం తూర్పు గోదావరి జిల్లాలోని మరో విద్యా సంస్థలో ఉద్యోగం చేస్తూ గజల్స్ పాడుతూ అంచలంచెలుగా అందరి మన్ననలు పొంది మంచి పేరు సాధించారు.

అయితే తాజాగా బయటపడిన వ్యవహా రంలో గజల్ శ్రీనివాస్‌చే లైంగిక వేధిం పులకు గురైన బాధితురాలు బయట పెట్టిన వీడియో సాక్ష్యాలు తీవ్ర సంచలనం రేపుతు న్నాయి. ఇదిలా వుండగా మంత్రి చేసిన వ్యాఖ్యలు మరింత దుమారాన్ని రేపుతున్నాయి.

9న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ధర్నా: ఎన్జీవో నేత అశోక్‌బాబు

అమరావి, జనవరి3 ప్రభాతవార్త: పీఆర్సీ బకాయిలు చెల్లించాలని కోరుతూ ఏపీ ఎన్జీవో అధ్యక్షులు ఆశోక్‌బాబు ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు బుధవారం సీఎస్ దినేశ్‌కుమార్‌ను కలిశారు. అయితే జన్మభూమి కార్యక్రమం వల్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బిజీగా ఉన్నారని సీఎస్ తెలిపారు. దేశ వ్యాప్తంగా 50 లక్షల మందికి పీఆర్సీ బకాయిలు రావాల్సివుందని, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులతో కలిసి ఈ నెల 9న బారీ ర్యాలీ, ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. మరోమారు ఫిబ్రవరి 10వ తేదీన ధర్నా చేస్తామని ఆశోక్‌బాబు స్పష్టం చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, పెన్షన్‌లేని విధానం వల్ల తమకు మనుగడలేదని అన్నారు. ఈ సందర్భంగా జెఏసీ సభ్యులు ఎన్ చంద్ర శేఖరరెడ్డి, ఎన్ నర సింహం, సియందాస్, జిహెచ్‌రాజు, సిజిజెఎస్ బాబు, ఎపి యూటిఎఫ్ జనరల్ సె క్రటరీ బాబారెడ్డి, పిపియస్‌రావు తదితరులు ఉన్నారు.



సీఎస్‌ను కలిసిన ఎపీఎన్జీవో నేతలు

నగర కమిషనరేట్‌లో దేశంలోనే తొలి ఫ్యూజన్ సెంటర్

నూతన సాంకేతికతతోనే నేరాలు అరికట్టడం సాధ్యం

భవిష్యత్‌లో శాంతి భద్రత చర్యలు మరింత పటిష్టం: డిజిపి మహేందర్‌రెడ్డి

హైదరాబాద్,జనవరి 3, ప్రభాతవార్త: నూతన సాంకేతికతతోనే నేరాలు అరికట్టడం సాధ్యమని రాష్ట్ర డిజిపి మాహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం టెక్నాలజీ ఫ్యూషియన్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సెంటర్‌లో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్స్, సెక్యూరిటీ బ్లాక్, ట్రాఫిక్ టెక్నాలజీ ఫ్యూషియన్స్, పేషియల్ రికగ్నైజేషన్, ఎమర్జెన్సీ రెస్పాన్స్, సోషల్ మీడియా ల్యాబ్, డయల్ హాక్ ఐ సెంటర్లను, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కమాండ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, దీనిని బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేయనున్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏదైతే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తారో దానిని ఇక్కడ పైలెట్ ప్రాజెక్ట్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం ఆ కమాండ్ కంట్రోల్ ప్రారంభించాక కూడా ఇదే సాంకేతక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. కాగా ఈ తరహా టెక్నాలజీ దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో వినియోగిస్తామన్నారు. అన్ని వ్యవహారాలను ఫ్యూషన్ సెంటర్‌తో అనుసంధానం చేసి, ఎమర్జెన్సీ రెస్పాన్స్ యూనిట్, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్‌కు కూడా మిళితం చేయనున్నారన్నారు.



బుధవారం హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఫ్యూజన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డిజిపి మహేందర్‌రెడ్డి

దాంతో పాటు జిల్లాలోని మిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లను నెలకొల్పి, వారికి శిక్షణ ఇచ్చి రాష్ట్రమంతా ఒకే రకమైనా సేవలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతీ పోలీస్ కమిషనరేట్‌లో వీటిని ఏర్పాటు చేసి, వాటన్నింటిని ప్రాధాన కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ప్రారంభించిన ఫ్యూషియన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లాంటివే, త్వరలో సెబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నగరంలో ఇప్పటికే లక్ష67వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని, రాచకొండ, సైబరాబాద్‌లతో కలిపి నగరంలో 10లక్షల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. టెక్నాలజీ ఫ్యూషన్ సెంటర్ ముఖ్య ఉద్దేశం నేరాలను తగ్గించడమేనని, అసలు నేరాలు జరగకుండా ఆపడం కోసం ప్రయత్నిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు నిలయంగా మారడానికి కావల్సిన అన్ని రకాల శాంతిభద్రతా చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు.

ట్రాఫిక్ మేనేజ్‌మెంట్: టెక్నాలజీ ఫ్యూషన్ సెంటర్‌లో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కోసం ఓ ఫ్లోర్ కేటాయించామని, ఇక్కడ ట్రాఫిక్ సంబంధించిన అన్ని రకాల సమస్యలను అధ్యాయనం చేసి వాటిని పరిష్కరిస్తామని, రోడ్డుపై ప్రయాణించడానికి సులభంగా గమ్యం చేరేందుకు కృషిచేస్తున్నామని, కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో చాలా వరకు ట్రాఫిక్ సమస్యలను అదిగమించ వచ్చని ,ఎక్కడైతే ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందో అక్కడి ప్రజలను అలర్ట్ చేసేందుకు ఈ సిస్టం చాలా ఉపయోగపడుతుందని డిజిపి వివరించారు.

ఫేసియల్ రికగ్నైజేషన్ అనాలసిస్: ఫేసియల్ రికగ్నైజేషన్ సిస్టంలో వివిధ నేరాలకు సంబంధించిన 65వేల మంది నేరగాళ్ల డేటా ఉంటుందని, దీని కేపాసిటి లక్ష వరకు ఉంటుందని, నేరగాళ్ల నగరంలో ఎక్కడ తిరిగినా ఈ ఫేసియల్ రికగ్నైజేషన్ ద్వారా తెలిసిపోతుందని, వారి పోటోలను ఈ సాఫ్ట్‌వేర్‌లో భద్రపరచడం ద్వారా వారిని సులబంగా గుర్తించవచ్చున్నారు. నగరంలో ప్రస్తుతం 9స్థానాల్లో ఇవి పనిచేస్తున్నాయని, మొత్తం 25కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.



బుధవారం భద్రాచలం సమావేశంలో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

గిరిజనుల మధ్య చిచ్చుపెట్టిన ప్రభుత్వం

- బిజెపి, టిఆర్ఎస్, టిడిపి, కాంగ్రెస్ ఒకేజాతి పక్షులే

- త్వరలో రాజకీయ ప్రత్యామ్నాయం

ప్రభాతవార్త / భద్రాచలం

రాష్ట్రంలో ఆదివాసీలకు లంబాడాలకు ప్రభుత్వమే చిచ్చుపెట్టిందని సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో సిపియం మహాసభ ప్రారంభం సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రజలు ఆశించినట్లు పాలన జరగడం లేదన్నారు. అట్టడుగు జీవితాలు అనుభవిస్తున్న గిరిజనుల కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసిందన్నారు. కాని వాటి అమలును మరిచిందన్నారు. దళిత, గిరిజనులకు 3 ఎకరాల భూమి ఇవ్వకపోగా ఉన్న భూమిని కూడా లాకుంటున్నారని అన్నారు. పోడు భూములను సాగు చేసుకోకుండా పోలీసులు గిరిజనులను నిర్భందాలకు గురిచేస్తున్నారన్నారు. అసలు గిరిజనులకే అడవిపై హక్కు లేదనడం ముఖ్యమంత్రి కేసిఆర్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. 10శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి, ఆ విషయాన్ని మరిచారన్నారు. ఇవన్ని అమలు జరగకపోతే గిరిజనులు కలిసికట్టుగా ఉంటారని భావించినా ప్రభుత్వం ఇప్పుడు కులాల మధ్యన చిచ్చు పెడుతున్నారని అన్నారు. ఆదివాసీలు,లంబాడాలు గొడవలు పడి చివరకు చంపుకుంటున్నా కేసిఆర్ ఎందుకు మాట్లాడడం లేదని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. అఖిల పక్షం ఎందుకు ఏర్పాటు చేయడం లేదన్నారు. గతంలో మాల,మాదిగల మధ్య ఇదే విధమైన చిచ్చు లేపారని అన్నారు. గిరిజనుల మధ్య ఘర్షణ పాలకులకే లబ్ధి కలుగుతుందని అందుకే ఈ రకమైన వివాదాలు సరైనది కాదని గిరిజనులు సంయమనం పాటించాలని అన్నారు. ఆదివాసీలకు అన్యాయం జరిగిన మాట వాస్తవమేనని కాని ఈ విషయాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. మాల,మాదిగల మధ్య సైతం ప్రభుత్వం ఇదే రకమైన దోరణితో వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ఎబిసిడిల వర్గీకరణకు అన్ని పార్టీలు మద్దతు పలికినప్పటికి కేంద్రం ఎందుకు ఆమోదం పలకలేదని ప్రశ్నించారు. గిరిజనులు, దళితుల మధ్య వివాదాలు పరిష్కారం కావడం ప్రభుత్వాలకు ఇష్టం లేదని ఆరోపించారు. బిసిలపై ప్రేమ కురిపిస్తున్నట్లు నటిస్తున్న కేసిఆర్ బిసి సబ్‌ప్లాన్ చట్టంను ఎందుకు తీసుకురావడం లేదన్నారు. ఎంబిసి కులాలను ఇప్పటికి గుర్తించలేదని, రూ.1000 కోట్లు కేటాయింపు ఉత్తి మాటలేనని ఆరోపించారు. అందుకే ప్రభుత్వ దానధర్మాలపై కాకుండా 93శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కులాలు, సంఘాలు ఐక్యంగా రాజకీయ ప్రత్యామ్నాయ ఫ్రంట్ ఏర్పాటుకు సిపిఐ(యం) ప్రయత్నిస్తుందన్నారు. సామాజిక కులాలకు రాజ్యాధికారం లక్ష్యంగానే ఫ్రంట్ ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేసారు. ఈ విలేకరుల సమావేశంలో భద్రాచలం ఎంఎల్ఎ సున్నం రాజయ్య, నాయకులు ఎజె రమేష్, సిపియం పట్టణ కార్యదర్శి బి వెంకటరెడ్డి, యం బాలనర్సా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీకు దమ్ముంటే నల్లగొండలో పార్టీ మీటింగ్ పెట్టు

- ప్రతిపక్షాలది దివాళాకోరు రాజకీయాలు

- పిసిసి చీఫ్‌కు సవాల్ విసిరిన మంత్రి జగదీష్‌రెడ్డి



బుధవారం నల్లగొండలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

నల్లగొండ,జనవరి 3 ప్రభాతవార్త ప్రతినిధి: సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గరపడుతున్న వేళ అధికార ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం సాగుతుంది. ఇటీవల సాగుకు నిరంతర విద్యుత్‌ను ప్రభుత్వం అమలు చేస్తుండటంతో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ విద్యుత్ ఉత్పాదకశక్తి పెంచిన ఘనత తమదేనని చెప్పుకుంటోంది. ఇదిలా ఉంటే విద్యుత్ మంత్రి జగదీష్‌రెడ్డికి, టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం నెలకొంది. రెండు రోజుల క్రితం సూర్యాపేటలో విలేకర్ల సమావేశంలో టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి జగదీష్‌రెడ్డి కార్యక్రమాలలో మాట్లాడటమే తప్ప ఎప్పుడైన విలేకర్ల సమావేశం నిర్వహించాడా ..? అని ప్రశ్నించారు. దానికి ప్రతిగా బుధవారం మంత్రి జగదీష్‌రెడ్డి సూర్యాపేటలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌పై ధీటైన విమర్శలు చేశారు. పిసిసి ప్రెసిండెంట్‌గా ఉన్న నీవు బహిరంగ సభ కాదుకదా నల్లగొండ జిల్లా కేంద్రంలో కనీసం విలేకర్ల సమావేశమైన ఏర్పాటు చేశావా ..? అని ప్రశ్నించారు. దమ్ముంటే నల్లగొండలో మీ పార్టీ మీటింగ్ పెట్టు అని సవాల్ విసిరారు. తాము వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తామని అధికారంలోకి వస్తామని ఉత్తర కుమారిడి ప్రగల్భాలు పలుకుతున్నాడని విమరి ్శంచారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 శాసనసభ స్థానాలు,రెండు పార్లమెంట్ సీట్లు టిఆర్ఎస్ గెలుచుకుంటుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులే నిరంతర విద్యుత్‌ను అడ్డుకుంటున్నారని జగదీష్‌రెడ్డి ఆరోపించారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విద్యుత్ రంగ నిపుణులు ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారని అన్నారు.

పర్మిట్ వాహనాలను విధిగా కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే నిబంధన !

మోయలేనీ భారమంటూ యజమానుల ఆందోళన

హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త: రాష్ట్రంలోని పర్మిట్ కలిగిన ప్రైవేటు బస్సులు, స్కూలు బస్సులు, ప్రైవేటు సర్వీసు వాహనాలు, మాక్సీ క్యాబ్‌లు, లారీలు, డిసిఎంలుతోపాటు టెంపో ట్రావెల్స్ మొదలైన రవాణా వాహన యజమాని కార్మిక శాఖ వద్ద వివరాలను తప్పనిసరిగా నిర్దేశిత ఫీజు చెల్లించి..రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే నిబంధన తమకు మోయలేని భారంగా మారిందని ఆయా వాహనాల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్మిక శాఖ వద్ద నమోదు చేసుకోని యెడల రూ.500 జరిమానా లేదా మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా రెండువిధించే అవకాశం ఉందని కార్మిక శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. పర్మిట్ కలిగిన వాహనాలను మోటార్‌ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యాక్టు ప్రకారం కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ లేకుండా రోడ్ల పైకి తేవద్దని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారని సదరు యజమానులు లబోదిబోమంటున్నారు. హఠాత్తుగా ఈనిబంధన పెట్టడంతో తమకు ఇబ్బందిగా మారిందని..దీనికి కొంత మూడు నెలల గడువు అయిన ఇవ్వాలని వారు కార్మిక శాఖను కోరుతున్నారు.

నిలిచిపోయిన పలు వాహనాలు!!

అయితే పర్మిట్ కలిగిన ఆయా వాహనాలకు..కార్మికు సంఖ్యపరంగా కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకునే సందర ్భంగా చెల్లించాల్సిన ఫీజుల వివరాలు ఇలా ఉన్నాయి. 5 మంది కార్మికుల వరకు రూ.750, 6 నుంచి 24 మంది కార్మికుల వరకు రూ.1500, 26 నుంచి 50 మంది కార్మికుల వరకు రూ.4000, 51 నుంచి 100 మంది వరకు రూ.5000, 101 నుంచి 250 మంది కార్మికుల వరకు రూ.7500, 251 నుంచి 500 మంది వరకు రూ.10 వేలు, 501 నుంచి 750 వరకు రూ.15 వేలు, 751 నుంచి 1000 మంది వరకు రూ.20 వేలు, వెయ్యికిపైగా కార్మికులకు రూ.25 వేలు ఫీజుని యజమానులు చెల్లించాలని ప్రకటించారు. కాగా ఈవిషయమై వివరణ అడగ్గా కోర్టు ఆదేశాల మేరకు ఈ నిబంధన పాటించాల్సిందేనని, తాము ఏం చేయలేమని రవాణ శాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

ఆటోలకు మినహాయింపు ఇవ్వాలి:టిఆర్ఎస్‌వికె

హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త: పర్మిట్ వాహనాలకు కార్మిక శాఖలో రిజిస్ట్రేషన్ చేసుకునే నిబంధనల ఆటో కార్మికులకు మినహాయింపు ఇవ్వాలని టిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం (టిఆర్ఎస్‌వికె) బుధవారం కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిగా ఉన్న 3వీలర్ వాహనాలు మినిమం రూ.700 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించలేరన్నారు. మోటారు రంగంలో ఉన్న ఇతర రవాణా వాహనాల యజమానులకు ఈనిబంధనపై కొంత అవగాహన కల్పించి..సమయమిచ్చి అమలు చేస్తే బాగుంటుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య, కార్యదర్శి గిరికిషోర్, టిసిఓడిఏ ప్రధాన కార్యదర్శి ఎ. సత్తిరెడ్డిలు కోరారు.

మేడారం జాతరకు ఉపరాష్ట్రపతిని ఆహ్వానించిన మంత్రి ఇంద్రకరణ్

హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ సౌకర్యం

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి మేడారం జాతరకు ఆహ్వానించారు. ఈనెల 31 నుంచి 3 వరకు నిర్వహించనున్న ఈ జాతరకు సంబంధించిన ఏర్పాట్లపై ఉపరాష్ట్రపతికి వివరించారు. బుధవారం మంత్రి ఢిల్లీలోని వెంకయ్య నాయుడును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో భాగంగా మేడారం జాతర విశిష్టతను మంత్రి ఉపరాష్ట్రపతికి తెలిపారు. అనంతరం మంత్రి తెలంగాణ భవన్‌లోని గురజాడ మందిరంలో మీట్ ద ప్రెస్‌లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత జరిగిన మేడారం జాతరకు 90 లక్షల మంది హాజరయ్యారనీ, ఈ సంవత్సరం దాదాపు కోటి మంది హాజరవుతారని భావిస్తున్నట్లు చెప్పారు. గిరిజన బిడ్డలు భక్తి, శ్రద్ధలతో జరుపుకునే మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించేలా కేంద్ర ప్రభుత్వానికి సూచించాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తులపై ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సానుకూలంగా స్పందించారని తెలిపారు. సమక్క-సారక్కలను దర్శించుకునేందుకు మేడారం జాతరకు వస్తానని ఉపరాష్ట్రపతి హామీ ఇచ్చినట్లు చెప్పారు. మేడారం జాతరను ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సమయత్తం అయిందనీ, ఇప్పటికే ఉత్సవాలు జరిగే ప్రాంతానికి నాలుగు లైన్ల రోడ్లు, మౌలిక వసతులు కల్పించినట్లు మంత్రి చెప్పారు. ప్రత్యేకంగా ఈ సారి సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకు రానున్నట్లు చెప్పారు. వీఐపీలు రోడ్డు మార్గంలో రావడం వల్ల భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో వీవీఐపీల రాకకోసం రెండు హెలీపాడ్లను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఫ్రీ వైఫై, మంచినీరు, స్వచ్ఛతా అంశాలను ముఖ్యమైన అంశాలుగా పరిగణిస్తున్నట్లు చెప్పారు. సమ్మక్క-సారక్కలకు ప్రీతిపాత్రమైన బెల్లం ప్రసాదం కొరత లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సౌకర్యాలు, మౌలిక వసతులు, బెల్లం కొరతపై కలెక్టర్‌తో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఈనెల 18న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రి చందూలాల్, తాను మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించనున్నట్లు మంత్రి వివరించారు. సమావేశంలో మంత్రి ఇంద్రకరణ్‌తో పాటు ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాలాచారి, పార్లమెంటు సభ్యులు నగేష్, సీతారాంనాయక్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ధరల స్థిరీకరణే ప్రభుత్వ విధానం:

ఆర్‌బిఐ మాజీ గవర్నర్ డి.సుబ్బారావు

హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త: దేశంలో ధరల స్థిరీకరణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా ప్రభుత్వ విధానం అమలు జరుగుతుందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ డి.సుబ్బారావు తెలిపారు. ప్రజాజీవితంలో తారతమ్యాలు-ఆర్‌బిఐ అనే అంశంపై బుధవారం ఎన్ఐఆర్‌డిలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రసంగించారు. ఎస్ఆర్ శంకరణ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆర్‌బిఐ తీసుకున్న అనేక కీలక విషయాలను సుబ్బారావు వివరిస్తూ...దేశంలో చెలామణిలో ఉన్న కరెన్సీ ముద్రణ, పంపిణీ వంటి కార్యక్రమాలను ఆర్‌బిఐ పర్యవేక్షిస్తుందన్నారు. ఆర్థికరంగంలో అనేక అంశాలను ఆర్‌బిఐ ద్వారా అమలు జరుగుతాయని, పేదరిక నిర్మూలన కూడా పరిశీలిన జరుగుతుందన్నారు. పరపతి విధానం, వడ్డీరేట్లు, వాణిజ్య బ్యాంకులు అనుసరించాల్సి విధానం కూడా ఆర్‌బిఐ సిఫార్సు చేస్తుందన్నారు. గత యేడాది జరిగిన నోట్ల రద్దు విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ బ్లాక్ మనీని అరికట్టేందుకు తీసుకున్న చర్యలుగా అయన అభివర్ణించారు.

సిఎంకు మైనారిటీ కమిషన్ చైర్మన్ కృతజ్ఞతలు

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: ప్రతిష్టాత్మకమైన తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మన్‌గా తనను నియమించినందుకు మొహమ్మద్ ఖమరుద్దీన్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్‌గా మైనారిటీల అభివృద్ధికి కృషిచేస్తానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.గిరిజన సంక్షేమ శాఖలో ఇంజనీరింగ్ చీఫ్‌గా పనిచేసిన ఖమరుద్దీన్ 2011లో రిటైర్డ్ అయ్యారు. వికారాబాద్ జిల్లా ధారూర్ గ్రామానికి చెందిన ఆయన బిఇ సివిల్స్‌లో ఉత్తీర్ణులయ్యారు. ముందుగా ప్రభుత్వ సర్వీసులో అసిస్టెంట్ ఇంజనీర్‌గా చేరి డిప్యూటి ఇంజనీర్‌గా, ప్రమోషన్ పొంది ఆ తర్వాత ఎస్ఇ, సిఇగా పనిచేసి రిటైర్మెంట్ వరకు ఇంజనీరింగ్ ఇన్ చీఫ్‌గా సేవలందించారు. ఆయన సిద్దిపేట, గజ్వేల్ ఏరియాలో డిఈఈగా పనిచేశారు. ఆసమయంలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొన్నారు. ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు వ్యవస్థాపక అధ్యక్షులుగా కూడా ఖమరుద్దీన్ పనిచేస్తున్నారు.


నేటి నుంచి రాజకీయ నాయకత్వ శిక్షణ తరగతులు ప్రారంభం

మొదటిదశలో 10 వేల మందికి శిక్షణ తరగతులు!

18 నుంచి పల్లెపల్లెకు టిడిపి కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త: టిడిపి-టిఎస్ రాజకీయ నాయకత్వ శిక్షణా తరగతులు గురువారం నుంచి పార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ ప్రారంభిస్తారని, పోలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొంటారనీ..18వ తేదీ నుంచి పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి ప్రకటించారు. బుధవారం ఎన్టీఆర్ భవన్‌లో టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రమణ అధ్యక్షతన పోలిట్‌బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్రపార్టీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలతో సమావేశం జరిగింది. ఇందులో ఈ అంశాలతో రాష్ట్రంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు..ఎని ్నకల్లో ఇచ్చిన హామీల అమలు చేయకపోవడం, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఈసమావేశ నిర్ణయాలను రావుల మీడియాకు వివరించారు.

ప్రభుత్వ వైఫల్యాలపై రైతులు యువకులు, కార్మికులు, మహిళలు సమస్యలను, ఇబ్బందులను శిక్షణా తరగతుల్లో అంశాలుగా పెట్టివాటిపై శ్రేణులకు అవగాహన కల్పించనున్నామన్నారు. రెండురోజుల శిక్షణలో 10 అంశాలు ఉంటాయని మొదటి రోజు తెలంగాణ పునర్నిర్మాణంలో టిడిపి 35 ఏళ్ల సామాజిక ఉద్యమం, తెలంగాణ రైతాంగ దుస్థితి కరువు, పంట రుణాలు, రైతు ఆత్మహత్యలు, నకిలీ విత్తనాలు, పంటనష్టం, తెలంగాణలో నిరుద్యోగ సమస్య-నోటిఫికేషన్లు ఉద్యోగ, అసంఘటిత రంగా నిర్లక్ష్యం, తదితర అంశాలు ఉంటాయన్నారు. ఈశిక్షణా తరగతులకు మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులను ఆహ్వానించామని, ఒక్కొక్క బ్యాచ్‌కి 150 మందిని ఆహ్వానిస్తున్నామని, పాత 10 జిల్లాల నుంచి ఒక్కో జిల్లా నుంచి 15 నుంచి 20 మందిని పిలుస్తున్నామని ఆయన తెలిపారు. మొదటి రోజు 9 గంటలకు ప్రతినిధుల నమోదు కార్యక్రమంతో కార్యక్రమం ప్రారంభం అవుతుందని, శ్రేణులకు ఎన్టీఆర్ భవన్‌లనే భోజన, బస వసతులు కల్పిస్తున్నామన్నారు. రెండోరోజు యోగా, మార్నింగ్‌వాక్, మెడికల్ చెకప్ చేయిస్తున్నామని, ఎన్టీఆర్‌ట్రస్ట్ సహకారంతో బీపీ, షుగర్ వంటి ప్రాథమిక పరీక్షలను శ్రేణులకు చేస్తున్నామన్నారు. శిక్షణ శిభిరంలో నాయకులను చైతన్యం చేయడంతోపాటు వారికి సమాచారం అనే ఆయుధాన్ని ఇస్తున్నామని, టిడిపికి సమర్థవంతమైన నిర్వహిస్తుండట మేనన్నారు. మొదటిదశలో 10 వేల మందికి శిక్షణ తరగతులు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ తెలుగుదేశం పార్టీపై ఎంత దుష్ప్రచారం చేసినప్పటికీ 2014 ఎన్నికల్లో పార్టీకి 22% ఓట్లు వచ్చి టిడిపి-బిజెపితో కల్సి 20 అసెంబ్లీ, ఒక లోకసబ సీటును గెలిచామని రావుల గుర్తు చేశారు. పార్టీ వీడినవారు పార్టీ నుంచి వచ్చిన పదవిని వదులుకోలేదని, రాజకీయ జీవితాన్ని ఇచ్చిన పార్టీ వద్దు..పారీ నుంచి వచ్చిన పదవి ముద్దు అన్నట్లుగా ఇది ఉందని ఆయన దుయ్యబట్టారు. పార్టీకి పూర్వవైభవం రావడానికి శిక్షణ తరగతులు కీలకమైన అడుగుగా భావిస్తున్నామని, ఇది విజయవంతం అవుతాయని ఆశిస్తున్నామని, శిక్షణపూర్తి చేసుకున్న శ్రేణుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నామన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి అయిన జనవరి 18 నుంచి పల్లెపల్లెకు టిడిపి కార్యక్రమాన్ని చేపడుతున్నామని, దీని సన్నాహకంలో భాగంగా ఈనెల 6న ఎన్టీఆర్ భవన్‌లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నామన్నారు. ఈశిక్షణా తరగతుల ద్వారా శ్రేణులకు మనో నిబ్బరం, సమాచారాన్ని ఇవ్వడం ఒకవైపు..పల్లెపల్లెకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఉండాలనే ద్విముఖ వ్యూమంతో వెళ్తున్నామన్నారు.



బుధవారం ఎన్టీఆర్ భవన్‌లో మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ

నేడు ఆర్డీఎస్ ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల

ఎపి మంత్రి దేవినేనికి మంత్రి హరీష్‌రావు ఫోన్

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: ఆర్టీఎస్ ఆయకట్టు రైతులకు శుభవార్త. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆర్టీఎస్ ఆయకట్టు రైతులకు బుధవారం నుంచి సాగునీరు విడుదల కానుంది. ఈమేరకు తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో ఫోన్‌లో చర్చలు జరిపారు. టీఎస్ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జోషి ఏపీ ఇరిగేషన్ సెక్రటరీ శశిభూషణ్‌రావుతో ఆర్టీఎస్ కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు తుంగభద్ర నుంచి నీటి విడుదలపై మాట్లాడారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం తుంగభద్ర బోర్డుకు ఇండెంట్ ఇచ్చిందనీ, ఏపీ ఇంకా ఇవ్వాల్సి ఉందన్నారు. ఉమ్మడిగా ఇండెంట్ ఇస్తే ఇటు ఆర్డీఎస్ రైతులకు, అటు సుంకేశులకు నీరు చేరుతుందనీ, తుంగభద్ర నుంచి ఏపీకి 5.2 టీఎంసీలు, తెలంగాణకు 3.5 టీఎంసీల నీరు చేరుతుందని చెప్పారు. ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని చాలా రోజులుగా ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలోని రైతులు కోరుతున్నారనీ, ఉమ్మడి ఇండెంట్ పంపించడానికి ఏపీ బుధవారం అంగీకారాన్ని తెలిపింది. దీంతో ఒకటి రెండు రోజులలో తుంగభద్ర నుంచి ఆర్డీఎస్ ఆయకట్టుకు సాగునీరు అందుతుంది.

పిఎసిఎల్ లిమిటెడ్ ఖాతాదారులకు ఊరట

హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త: పిఎసిఎల్ ఖాతాదారుల చెల్లంపుల విషయంపై సెబి ఒక ప్రకటన విడుదల చేసింది. ముందుగా కంపెనీ నుంచి రావాల్సిన రూ.2500లోపు ఉన్న ఖాతాదారులు పూర్తి వివరాలను సెబీకమిటీపిఎసిఎల్‌రిఫండ్.కామ్‌లో ఫిబ్రవరి 28లోగా నమోదు చేసుకోవాలని సూచించింది. అయితే ఖాతాదారులు సర్టిఫికెట్ మీద ఉన్నట్లు పేరు, రావాల్సిన పెట్టుబడి, ఖాతాదారుని సెల్‌నెంబర్, పిఎసిఎల్ సర్టిఫికెట్ నెంబర్, ఆధార్/పాన్ కార్డునెంబర్, ఐఎఫ్ఎస్‌సి కోడ్‌తో సహా బ్యాంకు ఖాతానెంబర్, ల్యాండ్ ఎలాట్‌మెంట్ అయిందా లేదా, కొత్తగా బ్యాంకు అకౌంట్‌లో జరిపిన మూడు లావాదేవీల వివరాలు, బ్యాంక్ ఖాతా స్టేట్‌మెంట్ స్కాన్ చేయాలి. బ్యాంక్ స్టేట్ స్కాన్ కాపీలో ఖాతాదారుని పేరు, అడ్రస్, అకౌంట్‌నెంబర్, ఐఎఫ్ఎస్‌సి కోడ్ కనిపించేలా విధంగా ఉండాలి. రూ.2500 లోపు ఖాతాదారులందరూ త్వరగా వివరాలు నమోదు చేయాలని అసోసియేషన్ సూచించింది. మరింత సమాచారం కోసం పిఎసిఎల్ ఇన్వెస్టర్ అసోసియేషన్ ప్రతినిధులను సంప్రదించాలని, నమోదు చేస్తున్న సందర్భంలో ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని, మిగిలిన వారు వేచి ఉండాలని అసోసియేషన్ అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు శ్యాంరావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుల నరసింహ, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరభద్రరావులు తెలిపారు.



అన్నింటికీ దిగులేనా!

సమస్యలేని మనిషంటూ ఉండరు. అయితే కొందరు ఎంత పెద్ద సమస్య వచ్చినా ఏ మాత్రం తొణకకుండా నవ్వుతూ ముందుకు సాగితే, మరికొందరు అతి చిన్న సమస్యకే బెంబేలెత్తిపోతుంటారు. నిజానికి ప్రతి ఒక్కరూ ఆచరించదగినది మొదటి పద్ధతే. దీనికి చేయాల్సిందల్లా సమస్య వచ్చిందే అని బాధపడుతూ కూర్చోకుండా దానినుండి ఎలా బయటపడాలో ఆలోచించడమే. ఒక సంతోషకరమైన విషయమేంటంటే ప్రతి సమస్యకూ ఒక పరిష్కారం ఉంటుంది. చేయాల్సిందల్లా సమస్యకు పరిష్కారం ఉంటుందనే విషయాన్ని అంగీకరించి ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించడమే. జీవితంలో కొన్ని సిద్ధాంతాలను నిర్ణయించుకుని వాటి ప్రకారమే నడుచుకుంటే మంచిది. ఎప్పుడూ సంతోషంగా ఉండడమనేది వీటిలో ముఖ్యమైనది. ఎందుకంటే మీరు సంతోషంగా లేకుండా దిగులుగా కూర్చున్నంత మాత్రాన సమస్య తీవ్రత తగ్గదు కదా. హాయిగా నవ్వుతూ ముందుకు సాగితే సమస్య పరిష్కారం కూడా సులువుగానే అవుతుంది. దీనికి ముందుగా ఏకీభవించాల్సిన కొన్ని విషయాలు...

అందరికీ ఉండేదే!

సమస్య లేని జీవితం ఉంటుందనుకోవడం కేవలం భ్రమే. సమస్యలులేని జీవితం గడపాలనుకోవడం ఒక కలలాంటిది. ఇది మానసిక, శారీరకశక్తిని వృధా చేయడానికి తప్ప దేనికీ పనికిరాదు. మానవమాత్రులుగా పుట్టిన ఏ ఒక్కరూ సమస్య నుండి తప్పించుకోలేరనే విషయాన్ని అంగీకరించాలి.

సమస్య మరో కోణం

సమస్య ఒకరికి బాధ కలిగిస్తే మరొకరికి లాభాన్ని చేకూర్చవచ్చు. అది సమస్యను ఎదుర్కొంటున్న వ్యక్తికే కావచ్చు లేదా ఇతరులకు కావచ్చు. అందుకే జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను బాధ అనే ఒకే కోణం నుండి చూడకుండా రెండో వైపు కూడా చూడడం మొదలుపెడితే అసలు సమస్య ఎందుకు వచ్చింది. దాని పరిష్కారం ఏమిటి అనేది సులువవుతుంది. ఇంకో ఉదా. చెప్పాలంటే వ్యాపారంలో నష్టపోవడమనేది నిజానికి చాలా చేదు అనుభవమే. అయితే దీనికి కుంగిపోకుండా దానిద్వారా గడించిన అనుభవంతో ఇతరులకు అలాంటి సందర్భాలు ఎదురుకాకుండా సలహాలు ఇవ్వడం ద్వారా సహాయపడవచ్చు. అలా కౌన్సెలర్ అవతారం ఎత్తవచ్చు.

కాలానుగుణంగా సమసిపోయేవి:

ఒడిదుడుకులు సహజం. ఏ సమస్యా లేకుండా సాఫీగా సాగిపోయే జీవితం ఎలాంటి రుచీపచీలేని వంటలాంటిదే. కష్టాలు, సమస్యలను ఎదుర్కోవడం, వాటి నుండి బయటపడడానికి చేసే ప్రయత్నాలు, సమస్యను అధిగమించడం ఇవన్నీ జీవితం విలువను ఇంకా పెంచుతాయి.

సమస్యలు కలకాలం అలాగే ఉండవు. వాటికీ ఒక కాలపరిమితి ఉంటుంది. ఒక సమయంలో తీవ్రమైన సమస్యలుగా కనిపించినవే కాలం గడిచిన కొద్దీ మామూలే అనిపించవచ్చు. సూర్యున్ని మేఘాలు కమ్మేస్తాయి, వేసవిలో ఆకులు పూర్తిగా రాలిపోయి చెట్లు మోడుబారిపోతాయి. కానీ ఎల్లకాలం ఇలాగే ఉండదు కదా. మేఘం దాటిపోగానే సూర్యుడు ప్రచండమైన వెలుగును ప్రసాదిస్తాడు. అలాగే వసంతంలో కొత్త చిగుళ్లతో చెట్లు అంతకు ముందుకంటే కొత్త సోయగాలు, అందాలను సంతరించుకుంటాయి. వీటిని ఆదర్శంగా తీసుకుంటే ఎంత పెద్ద సమస్యనైనా ఎదుర్కోవడం అంత కష్టమైన విషయంగా అనిపించదు.

అనుకూలంగా మలచుకోవాలి

సమస్య ఎలా వచ్చిందో అలాగే వెళ్లిపోదు. దాని ప్రభావం కాస్తో, కూస్తో వదిలే వెడుతుంది. ప్రతివ్యక్తీ జీవితంలో అత్యంత క్లిష్టమైన సందర్భాన్ని ఎదుర్కొన్న వారే అయి ఉంటారు. విజయం సాధించిన వ్యక్తుల జీవితాలను పరిశీలిస్తే ఈ విషయం మనకు బాగా అర్థమవుతుంది. వారు జీవితంలో ఉన్నతస్థాయికి చేరడం వెనుక ఒకానొక సందర్భంలో వారు ఎదుర్కొన్న క్లిష్టపరిస్థితే కారణంగా ఉంటుంది. సాఫ్ట్‌వేర్ రంగంలో గొప్ప విజయాలు సాధించిన వ్యక్తి చిన్నతనంలో ముఖ్యమైన పరీక్షల్లో ఫెయిలై ఉండవచ్చు. ఆ సందర్భంలో తన బాట అది కాదని ఫీల్డును మార్చుకోవడం ద్వారా జీవితంలో విజయం సాధించి ఉండొచ్చు. ఇలాంటి సంఘటనలే అబ్రహాంలింకన్, వాల్ట్‌డిస్నీ, బిల్‌గేట్స్ జీవితాల్లోనూ ఉంటాయి. అందుకే సమస్య రాగానే బెంబేలెత్తకుండా దానిని కూడా ఆశావహంగా మలుచుకోగలగాలి. సమస్య వెనుక అంతర్లీనంగా దాగి ఉన్న సందేశాన్ని గమనించగలగాలి.

ధీమాను పెంచుకోవాలి

చాలామందికి తమపై తమకు నమ్మకం ఉండదు. దీనివల్ల సమస్య మరింత జటిలమవుతుంది. అందుకే మొదట ఆత్మవిశ్వాసాన్ని పెంచుకొని దేన్నయినా సాధించగలరన్న నమ్మకాన్ని వృద్ధి చేసుకోవాలి. ఎవరికివారు మాత్రమే ఆ సమస్యను పరిష్కరించుకోగలరు. "**మీరు చేయగలరు. ఆలోచించడం మొదలెడితే మీరే సాధించగలరు**" అనేది ఓ ప్రముఖవ్యక్తి మాట. నిజమే సమస్య గురించి సానుకూలంగా ఆలోచించడం మొదలు పెడితే సగం పరిష్కారం అయినట్టే లెక్క. కాదంటారా?

సమస్యలు రాకుండా ఆపలేం. ఆ సమయాన్ని మార్చలేం. కానీ ఆయా సందర్భాల్లో స్పందించే తీరు, దానివల్ల జీవితంలో ఎలాంటి ప్రభావాలు ఎదుర్కోవలసి ఉంటుంది అనేది కేవలం మన చేతుల్లోనే ఉంది. ❒

రుతుస్రావంతో జాగ్రత్త

మనదేశంలో మహిళల్లో ఐరన్ లోపం చాలా ఎక్కువ. రుతుస్రావం వల్ల రక్తం కోల్పోవడంతో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. రుతుస్రావంతో వచ్చే ఐరన్ లోపాన్ని అధిగమించడానికి ఆహారంలో ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. మాంసాహారంలో చికెన్, మటన్, చేపలు, కాలేయం (లివర్) వంటి వాటిలో ఐరన్ ఎక్కువ శాకాహారంలో ఆకుకూరలు (గ్రీన్ లీఫ్ వెజిటబుల్స్) ఖర్జూరం, నువ్వులు, అటుకులు వంటి పదార్థాల్లో ఐరన్ ఎక్కువ.

ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలు కేవలం రుతుస్రావసమయంలో కాకుండా క్రమం తప్పకుండా నిత్యం (ప్రీమెన్‌స్ట్రుయేషన్) తీసుకోవాలి. దీనివల్ల రక్తస్రావం ద్వారా కోల్పోయే రక్తాన్ని భర్తీ చేసుకునేందుకు వీలవుతుంది. రుతుస్రావం అయ్యే మహిళలు ఆహారంలో ఉప్పు తక్కువగా తీసుకోవాలి. దాంతో పాటు కొవ్వు పదార్థాలు కూడా తక్కువగా



చందనపు బొమ్మ...

చర్మ సంరక్షణలో కీలకపాత్ర వహిస్తుంది చందనం. చర్మం మృదువుగా కావాలన్నా, ముఖం కాంతివంతం అవాలన్నా ఇది ఎంతో కీలకపాత్ర వహిస్తుంది.

- మంచి గంధం అరగదీసి రోజూ రెండు, మూడుసార్లు ముఖానికి రాస్తుంటే మొటిమలు పోతాయి.
- రోజ్‌వాటర్‌లో గంధం కలిపి ముఖానికి రాసుకొంటే ముఖం మీద పొక్కులు, గుంటలు వంటివి తగ్గి మృదువుగా అవుతుంది.
- మంచిగంధాన్ని నూరి కళ్లపై భాగంలో పట్టువేస్తే కంటి ఎరుపులు, మంటలు తగ్గుతాయి.
- పాలతో గంధాన్ని అరగదీసి ముఖానికి రాసుకుంటే ముఖం ప్రకాశవంతంగా ఉంటుంది.
- వేడివల్ల పిల్లలకు వచ్చిన కురుపులకు గంధం అరగదీసి రాస్తే అవి త్వరగా తగ్గుతాయి.
- చందనతైలం 5,6 చుక్కలు స్నానం చేసే నీళ్లలో వేసుకొని స్నానం చేస్తే చర్మవ్యాధులు దరికి చేరవు. శరీరానికి ఎంతో హాయిగా ఉంటుంది.
- ఆలివ్ ఆయిల్, చందనతైలం కలిపి శరీరానికి మర్దనా చేస్తే చర్మం అతి మృదువుగా తయారవుతుంది.
- సాండల్ ఉడ్ సబ్బులను వాడితే చెమటవాసనను తగ్గిస్తుంది.
- పొంగు వ్యాధి వచ్చినవారికి చందనం రాస్తే మంటలు తగ్గి ఎంతో హాయిగా ఉంటుంది.
- పసును, చందనం, రెండింటినీ పాలమీగడతో కలిపి ముఖానికి పట్టించి అరగంట తర్వాత చల్లని నీటితో కడిగితే ముఖవర్ఛస్సు పెరుగుతుంది.
- పసుపు, చందనం, కర్పూరం పొడి, నీటిలో కలిపి పేస్టులా చేసి రాత్రిళ్లు ముఖానికి రాసుకొని ఉదయాన్నే నీటితో కడిగితే మొటిమలుపోతాయి.
- చందనంతో తులసి ఆకుల రసం, వేపాకుల రసం, పసుపు, శనగపిండి కలిపి ముద్దగా చేసి మొటిమలు, పొక్కులు ఉన్నచోట రాత్రి రాసి పొద్దుట గోరువెచ్చని నీటితో కడిగి వేస్తుంటే మొటిమలు పూర్తిగా నశిస్తాయి. ❒



విడాకుల కోసం తొందరవద్దు



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్ట్

వంద అబద్ధాలు ఆడి పెళ్లి చేయ వచ్చని నమ్మి నా గొంతు కోశారు. రెండు అబద్ధాలు చెప్పి నాకు గౌవరవం, సుఖం లేకుండా చేశారు. ఇప్పుడు సర్దుకుంటూనే సంసారం అంటూ హితోపదేశాలు చేస్తు న్నారు. ఆడ పిల్లలకు మనసు, ఆశలు, ఆకాంక్షలు వుంటాయని ఎవరు అనుకోవడం లేదు. మగవారి కోర్కెలు తీర్చడానికి, పిల్లల్ని కని కట్టుకున్నవారి వంశాన్ని ఉద్ధరించడానికి ఆడది పుడుతుం దనుకుంటున్నారు. ఈ సెంటిమెంట్లు, మూఢవిశ్వాసాల చెరనుండి బయట పడాలనుకుంటున్నాను. మోసగిం చిన భర్త, అత్తమామలపై కేసు పెట్టి శిక్ష పడేలాచేయాలనుకుంటున్నాను. దీనికి సరైన మార్గం చూపండి. నా వయస్సు 27 సంవత్సరాలు. పి.జి. అనంతరం బి.ఇడి పాసయ్యాను. ఒక పేరున్న విద్యాసంస్థలో నెలకు 25 వేల రూపాయల జీతానికి పని చేస్తున్న సమయంలో ఒక సంబంధం వచ్చింది. అబ్బాయికి 30 ఏళ్ల వయస్సు. డిగ్రీపాసై ప్రైవేటుగా ఎం.బి.ఎ చేస్తున్నాడని చెప్పారు. స్వంత వ్యాపారం, ఆస్తిపాస్తులు వున్నాయని చెప్పారు. మంచి సాం పదాయం, అలవాట్లు వున్న వ్యక్తి అని చెప్పారు. కట్నకానుకలు అవసరం లేదని పెళ్లి ఖర్చులు పెట్టుకుంటే చాల న్నారు. పైగా తామే పదిలక్షల విలువ గల బంగారు ఆభరణాలు చేయిస్తా మన్నారు. మాది పేదకుటుంబం. మానాన్న రోజంతా తోపుడుబండి వద్ద నిలబడి వ్యాపారం చేసి నన్ను చదివించారు. అలాగే మా ఇద్దరి చెల్లెళ్లను చదివిస్తున్నారు. మా అమ్మ నాన్నకు చేదోడువాదోడుగా సహాయ పడుతుంటాను. ఈ నేపథ్యంలో కట్నం అడగని మంచి సంబంధం అనుకుని పెళ్లికి సమ్మతించారు. నేను కూడా అతను ఎం.బి.ఎ. పూర్తి చేసిన తరువాత స్వంతంగా వ్యాపారాలు విస్తరించి, సమాజంలో నిలదొక్కుకోవచ్చని భావించి పెళ్లికి ఒప్పుకున్నాను. ఏడాదిక్రితం మాకు పెళ్లయింది. పెళ్లయిన వారం రోజులకే అత్తవారింటి పరిస్థితులు, మావారి నిజస్వరూపం బయటపడింది. మా అత్తవారు కూడా అంత ఉన్నవారేమో కాదు. వారి బంధువుల వ్యాపారాలలో పదోవంతు వాటా, జీతం తీసుకుని పనిచేస్తున్నారు. పెళ్లప్పుడు ఐదులక్షల విలువగల ఆభరణాలు మాత్రమే పెట్టారు. మిగిలిన ఐదులక్షల బంగారం భవిష్యత్తులో కొంటామని మభ్యపెడుతున్నారు. ఇక మావారు పదవతరగతి వరకే చదివారు. పైగా అమాయకంగా వుంటాడు. కొద్దిపాటి బుద్ధిమాంద్యం వ్యక్తిలా ప్రవర్తిస్తారు. దాంపత్య జీవితాన్ని అందించడంలో అసమర్ధుడు. ఈ సంవత్సరం రోజుల్లో అతికష్టం మీద రెండుసార్లు మాత్రమే శారీరకంగా కలవగలిగాం. ఈ విషయం మా అత్తగారికి చెబితే నన్నే తప్పుబట్టింది. నేను సరైన బరువు లేనని, శారీరక సౌష్టం తక్కువగా వుందని ఎద్దేవా చేసింది. నేను 40 కిలోల బరువున్నాను. ఎద ఆకృతి చాలా తక్కువగా వుంది. దీనివల్ల అతనిలో కోర్కెలు కలగడం లేదని, తప్పంతా నాదేనని మా అత్త అంటున్నది. అలా అయితే విడాకులు తీసుకుని ఎవరి బతుకు వారు బతకుదామంటే ఎవరు సమ్మతించడం లేదు. మూడు నెలల క్రితం నేను అలిగి పుట్టింటికి వచ్చేశాను. ఇప్పుడు ఉద్యోగం కూడా లేదు. ఈ దశలో అత్తమామలు, భర్తపై కేసు పెట్టి, విడాకులు పొందేమార్గం చెప్పండి.

-హిమజ, రాజమండ్రి

అమ్మా, మీరు కొంతవరకు మోసపోయారనడంలో సందేహం లేదు. దీనికోసం అత్తమామలపై గట్టి ప్రతీకారం తీర్చుకోవాలన్నట్టు ఆలోచించడం సరికాదు. మనదేశంలో పోలీసు కేసులు పెట్టి, కోర్టుల చుట్టూ తిరిగి న్యాయం పొందడం అంత సులభం కాదు. పేరుకు త్వరిగతిన న్యాయం అందిస్తామని చెప్పుకున్నా, సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టు తిరగాల్సి వుంటుంది. మీరన్నట్టు కేసులు పెట్టినా అతని విద్యార్హతలను గూర్చి తప్పుగా చెప్పారనడానికి రుజువులు చూపలేం. ఒకవేళ చూపినా దాని ఆధారంగా విడాకులు ఇవ్వడం సాధ్యం కాకపోవచ్చు. కాగా అనుకున్నంత బంగారం పెట్టలేకపోవడాన్ని మోసపూరిత చర్యగా భావించలేం. మీవారిలో సామర్ధ్యం లేదని నపుంసకుడని కూడా సులభంగా చెప్పలేం. సహజంగా చాలామందిలో శారీరక పరీక్షల్లో సామర్థ్యం వున్నట్టు తెలుస్తుంది. మానసిక లోపాలవల్ల సాన్నిహిత్యం చూపకపోవచ్చు. ఇక విద్యార్హతలు తక్కుయినంత మాత్రాన విడాకులు తీసుకోనవసరం లేదు. మీరు 40 కిలోల బరువున్నారని, శారీరకసౌష్టవం తక్కువగా వుందని చెప్పారు. దీనినిబట్టి మీరు హార్మోన్ల అసమతుల్యతను ఎదుర్కుంటున్నారని భావించాల్సి వుంది. దీనివల్ల ప్రతికూల భావాలు, ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయి. కాబట్టి పగ, ప్రతీకారం, విడాకుల ఆలోచనలు మాని, కలసి వుండేందుకు గల మార్గాలను పరిశీలించండి. ముందు మీరిద్దరు కలసి కౌన్సెలింగ్ తీసుకోండి. అవసరాన్నిబట్టి చికిత్స చేయించుకుని మందులు వాడండి. మీవారిలో లోపాలు సరిదిద్దడం అంతకష్టమేమీకాదు. అలాగే అతన్ని ప్రోత్సహించి ఓపెన్ విద్య (సార్వత్రిక విద్య) ద్వారా డిగ్రీ చేయించి ఆపై దూరవిద్య ద్వారా ఎం.బి.ఎ చేయించవచ్చు. మీరు చదువుకున్నారు కాబట్టి తిరిగి ఉద్యోగంలో చేరవచ్చు. మీ ఉద్యోగం, మీవారి వ్యాపారం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకుని, సుఖమయ సంసారం చేయడానికి వీలుంది. ఒకవేళ కౌన్సెలింగ్, చికిత్సల వల్ల కూడా మీ భర్తలో ఎలాంటి మార్పురాకుంటే, అప్పుడు విడాకుల గూర్చి ఆలోచించవచ్చు. అప్పుడు కూడా మధ్యవర్తుల ద్వారా ఒక ఒప్పందం కుదుర్చుకుని పరస్పర అంగీకరాంతో కోర్టు నుంచి విడాకులు తీసుకునే ప్రయత్నం చేయడం మంచిది. తొందరపాటు నిర్ణయాలు, కక్షసాధింపు చర్యల వల్ల మీరు ఇబ్బందులు పడవలసి వస్తుంది. కాబట్టి సానుకూలంగా ఆలోచించి సమస్యను సున్నితంగా పరిష్కరించుకోండి. ❒



20వ పాశురం



ముప్పత్తుమూవర్ అమరర్కు మున్ శెన్రు
కప్పమ్ తవిర్కుమ్ కలియే! తుయిలెళాయ్,
శెప్పముడై యాయ్! తిఱలుడై యాయ్! శెత్తార్కు
వెప్పం కొడుక్కుమ్ విమలా! తుయిలెళాయ్
శెప్పన్న మెన్ములైచ్చెవ్వాయ్ చ్చిఱు మరుజ్గుల్
నప్పిన్నై నజ్గాయ్! తిరువే! తుయిలెళాయ్
ఉక్కముమ్ తట్టిఒయుమ్ తన్దున్ మణాళనై
ఇప్పోతే యెమ్మై నీరాట్టేలో రెమ్బావాయ్॥

ఇరవై పాట

తలచినంతనే వేగ తరలివెళ్లి
ముక్కోటి దేవతల ముప్పర్తి
ఆశ్రితుల రక్షించు ఆదినారాయణ
మమ్మేల నీవేల మేల్కొనగ లేవు


తిరుప్పావై

అరుణ వర్ణముకన్న ఎఱుపు నీ అధరముల మెఱుపు
ఆ హృదయాన స్వర్ణ కలశముల మెఱుపు
సన్న నీ నడుమున్న ఓ సన్ను తాంగి!
ఆదిలక్ష్మిగ వచ్చి ఆదుకొనవమ్మ!
మామీద దయ ఉంచి మాధవుని కలుప
ఓంకార జ్ఞానమును కలుగజేయ
మాయమ్మ నీళమ్మ మేలుకొనవమ్మ !

భావం: ముప్పది మూడుకోట్ల దేవతలకు ఆపద వచ్చునేమోయని, వారి భయమును పోగొట్టుటకై శత్రువులను భయపెట్టువాడు, మనోవాక్కాయ కర్మలచేత ఆశ్రిత శత్రువులకు భయజ్వరము కలిగించువాడు. బలము గలవాడు అయిన ఓ కృష్ణా మేల్కొనుము". బంగారు చెంచుల వంటి సుకుమారమైన స్తన సౌందర్యము కల ఎర్రని పెదవులు కల సన్నని నడుము కల ల లక్ష్మీ సంపన్నులారా! నీలా! నిద్ర మేల్కొని నడిచిరావమ్మా! విసనకర్ర అద్దము ఇవ్వవమ్మా! నీ వల్లభుని మాతో స్నానమాడుటకు ఒప్పించవమ్మా! అని వెలుపలి గోపికలు నీలాదేవిని కోరుతున్నారు.

ఫలం: అన్యోన్య దాంపత్యం. ❒

ముత్యాల ముగ్గు




సి.రాజ్యలక్ష్మి,
ఎ.ఎస్.రావ్‌నగర్,
హైదరాబాద్

17 చుక్కల నుండి
9వరకు సరిచుక్కలు





ఎస్.జ్యోతిరెడ్డి,
దావనకొండ (మ)
పత్తికొండ (తా)
కర్నూలు జిల్లా
25 చుక్కలు సరి
చుక్క 1 వరకు




పి.రామలక్ష్మి,
భీమవరం
విశాఖపట్నం జిల్లా
13 చుక్కలు
1 వచ్చేవరకు

కనులకింపైన రంగుల్ని అందంగా మార్చితే అది రంగుల మాలికవుతుంది. ముంగిట్లో రంగవల్లిక అవుతుంది. వచ్చే నెలలో రానున్న సంక్రాంతి సందర్భంగా ముచ్చటగొలిపే ముగ్గులకు 'చెలి' ఆహ్వానం పలుకుతోంది. ఈ సూచనలు గుర్తుంచుకోండి.

- ఎ4 సైజు తెల్లకాగితంపై వేయాలి.
- ముందుగా నల్లని ఇంక్‌తో ఔట్‌లైన్ గీసిన తరువాతే ముగ్గులో రంగులో నింపాలి.
- మీరు వేసిన ముగ్గులో అటుఇటు ఎన్ని చుక్కలతో మొదలెట్టాలో స్పష్టంగా రాయండి.
- ముగ్గుతో పాటు మీ పాస్‌పోర్ట్ సైజు ఫొటోని జతచేయండి.
- ఇంటర్నెట్‌లో సేకరించి, పంపే ముగ్గులు ప్రచురించబడవు.
- స్వయంగా మీ చేతితో వేసినగా ఉండాలి.
- ముగ్గు పంపిన వారి చిరునామా ఉండాలి. మా చిరునామా:

ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్-500080.
మెయిల్: cheli@vaartha.com





ఇద్దరమ్మాయిల మధ్య స్టిల్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ , దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లోహారిక అండ్ హాసిని క్రియేషన్స్ పై నిర్మాత రాధాకృష్ణ నిర్మించిన చిత్రం అజ్ఞాతవాసి. విడుదలకు సిద్ధమవుతోంది.. కీర్తిసురేష్, అనుఇమ్మాన్యుయేల్ ఈసినిమాలో పవర్‌స్టార్ సరసన నటిస్తున్న విషయం తెలిసిందే.. ఈసినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. కాగా బుధవారం అజ్ఞాతవాసి చిత్రంకు సంబంధించిన ఓ స్టిల్‌ను సినిమా బృందం విడుదల చేసింది.. ఇందులో కీర్తిసురేష్, అను ఇమ్మాన్యుయేల్‌మధ్యలో పవర్‌స్టార్ కూర్చుని చిరునవ్వులు చిందిస్తున్నారు. టిషర్ట్, జీన్స్‌ప్యాంట్‌తో పవన్ కొత్త స్టైల్లో కనపబడుతున్నారు.. ఆ చిత్రమే ఇది.



ఫస్ట్ ఇంపాక్ట్

స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్, అను ఇమ్మాన్యుయేల్ జంటగా వక్కంతం వంశీ దర్శకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'నాపేరు సూర్య- నా ఇల్లు ఇండియా' ఫస్ట్‌ఇంపాక్ట్ ఇటీవల మీడియాలో విడుదలైంది.. విడుదల చేసిన వెంటనే చూసిన ప్రతిఒక్కరూ ఇంపాక్ట్‌పై ప్రశంసలజల్లు కురిపించారు.. అంతేకాదు సోషల్ మీడియాలో బన్ని సూపర్‌స్ట్రాంగ్ కావటంతో ఈ ఫస్ట్ ఇంపాక్ట్ కి డిజిటల్‌గా కోటి వ్యూస్ కేవలం 24 గంటల్లో రావటం విశేషం.. గతంలో సరైనోడు, డిజె చిత్రాలు కూడ యు ట్యూబ్‌లో రికార్డుగా నిలిచాయి.. సరైనోడు ఫాస్ట్ 118 మిలియన్స్.. డిజె చిత్రం నెలరోజుల్లో 84 మిలియన్ వ్యూస్ రావటంతో స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్ స్టామినా ఏంటో తెలుస్తోంది. అదే ఊపులో ఇపుడు నాన్ బాహుబలి రికార్డులో నెంబర్1గా ఈచిత్రం ఇంపాక్ట్‌కు 29 గంటల్లో ఇలాంటి అరుదైన రికార్డు రావటం యూనిట్ సభ్యులు, అభిమానులు ఆనందంతో ఉన్నారు.. ఈచిత్రాన్ని కె.నాగబాబు సమర్పణలో రామకలక్ష్మీ సినీ క్రియేషన్స్ బ్యానర్‌లో శిరీష శ్రీధర్ నిర్మాతగా, బన్నీవాసు సహనిర్మాతగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్ , శరత్‌కుమార్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో రెగ్యులం్ షూటింగ్ జరుగుతోంది.. ముఖ్యంగా ఈ టీజర్‌నుచూసిన వారంతా అల్లు అర్జున్ డెడికేషన్ గురించి మేక్ ఓవర్ గురించి మాట్లాడుకుంటున్నారు.. నీకు సూర్య సోల్జర్.. కానీ ప్రపంచానికి సూర్య అంటే యాంగర్.. అనే ఇంట్రోతో స్టార్టయిన ఈ ఇంపాక్ట్ నిజంగానే అన్నివర్గాల ప్రేక్షకులకు ఇంపాక్ట్ కల్గించింది.. టైటిల్‌కు తగ్గట్టుగా అల్లు అర్జున్ పాత్రలో లీనమైపోయి నటించిన నటన టీజర్‌లో ఆకట్టుకుంది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసకుని ఈచిత్రం ఈ ఏడాది ఏప్రిల్ 27న విడుదల కాబోతోంది. బాలీవుడ్ సంగీత ద్వయం విశాల్- శేఖర్ అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు.




త్వరలో 'అ' టీజర్

నిత్యామీనన్, కాజల్, రెజీనా, అవసరాల శ్రీనివాస్, ఈషా రెబ్బా ముఖ్యపాత్రల్లో నటిస్తున్న సినిమా 'అ'. నాని నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈచిత్రంషూటింగ్ చివరి దశకు చేరుకుంది.. ఈ చిత్రానికి సంబంధించి ఇటీవల విడుదల చేసిన పోస్టర్లుకు మంచి రెస్పాన్స్ వచ్చింది.. ప్రశాంత్ వర్మ అనే నూతన దర్శకుడు ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు.. డిఫరెట కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈసినిమా టీజర్‌నుజనవరి 5న సాయంత్రం విడుదల చేయబోతున్నారు. రవితేజ ఈసినిమా కోసం వాయిస్ ఓవర్ ఇవ్వటం విశేషం.. ప్రియదర్శి , అవసరాల శ్రీనివాస్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.

24 గంటలూ ఉంటా

అతితక్కువ కాలంలోనే తెలుగులో స్టార్ హీరోల సరసన నటించి టాప్‌స్టార్ అయ్యింది.. ఇకపై తన చిత్రాల్లో తన పాత్రలకు తానే డబ్బింగ్ చెప్పుకోవాలని నిర్ణయించుకుందట.. ఇక తాను ఎన్నిక గంటలు కెమెరా ముందు ఉండమన్నా ఉంటానని, తనకు సినిమాల్లోకి రావాలనేది కల కాకవటం .. ఆ ఫీల్డ్‌లోనే ఉండటం తన అదృష్టమని చెబుతూ, నేను పంజాబీ అయినా తెలుగు, ఎంత స్పష్టంగా మాట్లాడుతున్నానో చూడండి.. ఇక కెమెరా ముందు 24 గంటలు ఉండమన్నా ఉంటాను నాకు కెమెరా ముందు ఉంటే వచ్చే ఆనందమే వేరు అంటూ దర్శక, నిర్మాతలకు తాను ఇకపై కాల్షీట్లు విషయంలో ఇబ్బంది పెట్టను అని పేర్కొంది..

రంజాన్‌కు విక్రమ్ సినిమా



తమిళస్టార్ హీరో విక్రమ్‌కు తెలుగునాట కూడ మంచి క్రేజ్ ఉంది.. ఆయన సినిమాలంటే ఏదో ఒక వైవిధ్యం తప్పకుంటుందనే నమ్మకంతో ఉంటారు ప్రేక్షకులు.. అందుకే ఈ మధ్య ఆయన సినిమా లన్నీ తమిళంతోపాటు డబ్‌చేసి ఒకేసారి తెలుగులో కూడ రిలీజ్ చేస్తున్నారు. ఇకపోతే ప్రస్తుతం ఆయన గతంలో చేసిన సూపర్ హిట్ మూవీ సామి కి సీక్వెల్‌గా సామి 2 చేస్తున్నారు.. హరి డైరెక్టుచేస్తున్న ఈచిత్రం ఇప్పటికే 40శాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. త్వరలోనే మిగతా మొత్తం కూడ ముగించి రంజాన్ కానుకగా జూన్14న రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రంలో విక్రమ్‌కు జోడీగా కీర్తి సురేష్ నటిస్తోంది.. విక్రమ్ స్కెచ్ చిత్రం ఈనెలలోనే రిలీజ్ కానుండగా, గౌతమ్ మీనన్ దర్శకత్వంలో రూపొందతున్న ధృవ నచ్చత్తిరమ్ కూడ ఈ ఏడాదిలోనే విడుదల కాబోతోంది.

5న వస్తున్న 'సారధి'



ధను క్రియేషన్స్ పతాకంపసై అల్లం భువన్ దర్శకత్వం వహించి నిర్మించిన చిత్రం సారధి.. నూతన పరిచయంగా రేవంత్ జి.హెచ్, సమ్మోహిత్ , అనిత్ రాఘవ,. తేజారెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం జనవరి 5న గ్రాండ్ రిలీజ్ కానుండటంతో బృందం మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు, నిర్మాత మాట్లాడుతూ ఇది తన తొలి చిత్రమని, హీరోహీరోయిన్లు కష్టపడినటించారని అన్నారు. హీరో రేవంత్ మాట్లాడుతూ, మంచి స్క్రిప్టు ఎంపకి చేసిన భవన్‌గారికి ధన్యవాదాలు తెలిపారు.. హీరోయిన్ అనిత మాట్లాడుతూ ఈచిత్ర కథ చాలా బాగుందన్నారు. ప్రతిఒక్కకరూ కష్టపడిచేశా మన్నారు.




ఏదన్నా ఉంటే చెబుతా



బాహుబలి ప్రభాస్ గురిం చి రెండు మూడు మాసాలుగా అదేపనిగా సర్క్యులేట్ అవుతున్న టాక్ పట్ల ఆయన స్పందించారు.. తాజాఇంటర్వ్యూలో ఇవన్నీ షేర్ చేసుకున్న ప్రభాస్. తాను ఎవరినైనా ప్రేమిస్తున్నాడా అనే ప్రశ్నకు సూటిగా సమాధానం ఇవ్వలేదు.. ఏదైనా ఉంటే తానే చెప్పే వాడిని అని లేని గర్ల్‌ఫ్రెండ్‌ని ఎక్కడి నుంచి తెమ్మం టారు అని ప్రశ్నించటం విశేషం..

మనుమడే నా సర్వం



కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు ఆనందాన్ని పట్టటం ఎవరి వల్లా కావటం లేదు. తన కుటుంబంలోని మూడో తరానికి తొలి వారసుడు వచ్చిన వేళ మంచు కుటుంబం మొత్తం సంబరాల్లో మునిగితేలుతోంది.. మంచు విష్ణు జనవరి 1న మరోసారి తండ్రైన సంగతి తెలిసిందే. విష్ణు మొదటి సంతానం కవల ఆడపిల్లలు.. ఆ ఇద్దరి పేర్లతోనే బ్యానర్ స్టార్ట్‌చేసి లక్ష్మీ ప్రసన్న బ్యానర్‌కు అసోసియేట్ చేసి గాయత్రిసినిమా నిర్మిస్తున్నారు మోహన బాబు.. ఇపుడు విష్ణు మూడో సంతానంగా మనుమడు పుట్టటంతో తన సంతోషాన్ని ట్విట్టర్‌లో షేర్ చేసుకున్నారు.. నటుడిగా బిజీగా ఉన్నపుడు తనకు పిల్లలు కలిగితే మూడు షిఫ్టులు షూటింగ్‌లో ఉన్న తనకు ఇకపై అన్ని స్రిఫ్టులు మనుమడితోనే అని ప్రకటించేశారు.. చాలా కాలం తర్వాత హీరోగా మేకప్ వేసుకుని మోహన్‌బాబు నటిస్తున్న గాయత్రిసినిమా షూటింగ్‌ప్రోగ్రెస్‌లో ఉన్నపుడే ఈ శుభం జరగటం విశేషంగా ఫీలవుతున్నారు.

పంట పండింది

టాలీవుడ్ హీరోయిన్ మెహరీన్ ఫుల్‌జోష్‌లో ఉంది. కేవలం తన అంద చందాలతో సినీ లవర్స్‌కు మరింత దగ్గరైంది.. తాజాగా మెగా హీరో పక్కన నటించే ఛాన్స్ సొంతం చేసుకుంది. అదేనండి. వరుణ్‌తేజ్, వెంకటేష్ కాంబినేషన్‌లో ఓ మూఈవ రానుంది.. అనిల్ రావిపూడి డైరెక్టు చేస్తున్న ఈచిత్రంలో వరుణ్ సరసన ఈ బ్యూటీ నటించనుంది.. దీనికి ఎఫ్ 2 అనే పేరుని ఖరారు చేశారు. కెరీర్ ప్రారంభంలోనే మొహరీన్ కొంచెం నెమ్మదిగా సాగినపప్పటికీ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీ అయింది.



సినిమాలతో బిజీ

రస్మిక తెలుగులో ఒక్క సినిమా కూడ విడుదల అవ్వకుముందే ఈ హీరోయిన్ 3 సినిమాల్లో నటిస్తోంది.. అందులో మొదటిది నాగశౌర్య ఛలో. ఈసినిమాతోపాటు విజయ్ దేవరకొండ సినిమా చేస్తోది.. పరుశురం బుజ్జి దర్శకుడు.. గీతా ఆర్ట్స్ నిర్మిస్తున్న ఈసినిమాకు గీతా గోవిందం అనే టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం. ఈ రెండుసినిమాతోపాటు రామ్ సినిమాలో ఈ అమ్మాయి ఎంపిక అయ్యిందనే టాక్ విన్పిస్తోంది.. త్రినాధ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈసినిమాను దిల్‌రాజు నిర్మిస్తున్నారు.. వచ్చే నెల నుంచి ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. ఈసినిమాలతోపాటు మరో రెండు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నట్టు తెలుస్తోంది.

బ్యాంకింగ్ రంగానికి ప్రభుత్వ ఇం'ధనం'!

నీరసించిన ఆరు బ్యాంకులకు రూ.7577 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 3: ప్రభుత్వరంగ బ్యాంకుల్లో అధ్వాన్న పనితీరుతో ఉన్న ఆరు బ్యాంకులకు రూ.7577 కోట్ల మూలధన నిధులు అందచేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆమోదించింది. ఈ బ్యాంకులన్నీ నిరర్ధక ఆస్తుల క్రమబద్ధీకరణపై రిజర్వు బ్యాంకు పరిధిలోని తక్షణ సవరణ కార్యాచరణ కేటగిరీలో ఉన్న బ్యాంకులేనని ఆర్థికశాఖ వివరించింది. ఇంద్రధనుష్ ప్రణాళిక పథకం కింద ఈ నిధులు అందుతాయి. ఈ పథకం కింద ప్రభుత్వం బ్యాంకులకు 70వేల కోట్లు నిధులు నాలుగేళ్లపాటు అందిస్తామని ప్రకటించింది. 2019 మార్చి నెలాఖరులోపు ఈ నిధులు బ్యాంకులకు అందుతాయి. ప్రాధాన్యత వాటాలను జారీచేయడం ద్వారా బ్యాంకులు ఈ మూలధన నిధులు అందుకుంటాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐడిబిఐ బ్యాంకు, యూకోబ్యాంకులకు ఈ నిధులు అందుతాయి. వచ్చే కొద్దివారాల్లోనే నిధుల అందచేత కార్యాచరణ ప్రారంభం అవుతుంది. ఇందుకు ప్రభుత్వపరమైన ఆమోదం పొందిన తర్వాత వాటాదారుల అనుమతులు పొందిన తర్వాత ప్రాధాన్యతాషేర్ల జారీద్వారా నిధుల సమీకరణ ఉంటుంది. కోల్‌కతా కేంద్రంగా పనిచేస్తున్న యుకో బ్యాంకు తమకు ప్రాధాన్యత షేర్ల జారీ ప్రక్రియకు బోర్డు డైరెక్టర్లు ఆమోదం తెలిపారని, దీనిద్వారా 1375 కోట్ల రూపాయలు నిధులు అందుతాయని, ప్రభుత్వ అనుమతులు, స్టాక్ ఎక్ఛేంజి సెబీ అనుమతులు అవసరం అవుతాయని వెల్లడించింది. ఇక సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా తమబ్యాంకు పరిధిలోని బోర్డులో ఉన్న నిధుల సమీకరణ కమిటీ ఇప్పటికే ఈక్విటీ కేపిటల్ సమీకరణకు 3.88 కోట్ల ప్రాధాన్యతా షేర్లను 83.15 రూపాయల షేరు ధరతో విక్రయించేందుకు సిద్ధంచేసినట్లు తెలిపింది. ఈ నిధులు ఈ షేరుధర వద్ద 323 కోట్ల రూపాయలు వరకూ సమీకరించవచ్చు. అదే సమయంలో బ్యాంక్‌ఆఫ్ ఇండియాకు రూ.2257 కోట్లు, ఐడిబిఐ బ్యాంకుకు 2729 కోట్లు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు 650 కోట్లు, దేనాబ్యాంకుకు 243కోట్ల రూపాయల నిధులు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూలధనీకరణపథకం కిందనే కాకుండా ముందు ఈ ఆరు నీరసించిన బ్యాంకులకు ఈక్విటీ అవసరాలను తీర్చాలని నిర్ణయించింది. ఈ బ్యాంకులు తమ సాధారణ బిజినెస్ నిర్వహించేందుకు వీలుగా రిజర్వుబ్యాంకు తక్షణ సవరణ కార్యాచరణ(ప్రాంప్ట్ కరెక్టివ్ యాక్షన్) కింద వీటిని తొలగించాల్సి ఉంటుంది. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ గత అక్టోబరులోనే రెండేళ్లకాలానికి ప్రభుత్వరంగ బ్యాంకులను పటిష్టంచేసేందుకుగాను రూ.2.11 లక్షలకోట్లు అవసరం అవుతాయని ప్రకటించారు. బ్యాంకుల్లో మొండిబకాయిలు పెరిగిపోవడం వల్లనే ఈదుస్థితి ఎదురవుతోందని అన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో 2017 జూన్‌నాటికి రూ.7.33 లక్షల కోట్లు నిరర్ధక ఆస్తులు లేదా మొండిబకాయిలు పేరుకున్నాయి. 2015 మార్చినాటికి నిరర్ధక ఆస్తులు రూ.2.75లక్షల నుంచి రెండేళ్లలోపే భారీగా పెరిగాయి. అంతేకాకుండా ఇంద్రధనుష్ ప్రణాళికలో బ్యాంకులు మూలధనీకరణ కింద రూ.1.35 లక్షల కోట్ల నిధులు బాండ్లజారీ ద్వారా సమీకరిస్తాయి. అలాగే ఈక్విటీ వాటాల విక్రయం ద్వారా మరో రూ.58వేల కోట్లు సమీకరించాలని ప్రణాళికలో నిర్ణయించారు. ప్రభుత్వం ఇప్పటికే ఈ మూలధనీకరణ ప్రణాళికకింద బాండ్ల జారీకి విధివిధానాలను రూపొందిస్తోంది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు ముందు నిధుల అవసరం ముఖ్యమని భావించిన ప్రభుత్వం బాండ్లజారీకి సమగ్ర మార్గదర్శకాలను కూడా విడుదలచేయనున్నది. ఇంద్రధనుష్‌ప్రణాళిక కింద బ్యాంకులకు వచ్చే రెండేళ్లలో రూ.18వేల కోట్లు అందుతాయని జైట్లీ వెల్లడించారు. 2015లో ప్రకటించిన ఇంద్రధనుష్ ప్రణాళిక కింద ప్రభుత్వం ప్రభుత్వరంగ బ్యాంకులకు నాలుగేళ్లపాటు రూ.70 వేల కోట్లు అందచేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఈ బ్యాంకులు మార్కెట్ల నుంచి మూలధన అవసరాలను తీర్చుకునేందుకుగాను బేసెల్3 నిబంధనలు భర్తీచేసేందుకు అంతర్జాతీయ సమస్యలను అధిగమించేందుకు మార్కెట్ల నుంచి రూ.1.1 లక్షల కోట్లు నిధులు సమీకరించుకునే అవకాశం కల్పించింది. గడచిన మూడున్నరేళ్లలో ప్రభుత్వం ప్రభుత్వరంగ బ్యాంకులకు రూ.51.858 కోట్లు అందచేసింది. మిగిలిన 18,142 కోట్ల రూపాయలు బ్యాంకులకు వచ్చేరెండేళ్లలో అందుతాయని ఆర్థికశాఖ వివరించింది.



లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
ఎసిసి	1770.05	1.93
జిందాల్‌స్టీల్	219.65	8.07
ఐసిఐసిఐబ్యాంకు	315.05	1.88
కోరమండల్	572.00	5.54
అంబుజాసిమెంట్స్	272.50	1.81
ఐడియా	102.55	1.79
జెట్‌ఎయిర్‌వేస్	869.35	4.53
డిఎల్‌ఎఫ్	258.20	1.65
హిండాల్కో	276.40	1.60
టైటాన్	856.35	1.30
బాటాఇండియా	772.60	2.60

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

డాక్టర్‌రెడ్డీస్	2336.20	-2.97
విప్రో	310.20	-2.73
బజాజ్‌ఆటో	3241.00	-1.61
క్రిసిల్	1865.00	-1.40
టాటామోటార్స్	433.20	-1.29
మదర్‌సన్‌సుమి	373.75	-1.29
ఇన్ఫోసిస్	101.10	-1.01
ఇక్రా	3925.00	-0.99
బ్రిటానియా	4656.00	-0.22
అరబిందోఫార్మా	666.50	-0.80
నెస్లేఇండియా	7845.05	-0.18

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	96
డ్రెస్డ్	(Dressed)	118
విత్ స్కిన్	(with skin)	171
స్కిన్‌లెస్	(Skinless)	195

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (4 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్	350	Hyderabad
(రిటైల్ ధర రూ.4.10)		(Retail Price Rs.4.10)
విజయవాడ	360	Vijayawada
గోదావరి	360	Godavari
విశాఖపట్నం	366	Visakha
వరంగల్	351	Warangal
చిత్తూరు	368	Chittoor
చెన్నై	375	Chennai
ముంబయి	390	Mumbai
న్యూఢిల్లీ	400	New Delhi
కోల్‌కతా	400	Kolkata
బెంగళూరు	375	Bangalore
నమక్కల్	385	Namakkal

బులియన్ ధరలు

	3 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30020	29960
22 క్యారెట్లు (10గ్రా)99.5	28140	28080
వెండి .999 (కేజి)	41832	41623
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29990	29930
22 క్యారెట్లు (10గ్రా)99.5	28110	28050
వెండి .999 (కేజి)	41821	41615
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30040	29950
22 క్యారెట్లు	28160	28070
వెండి బార్ (కేజి)	41844	41633
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30080	29990
22 క్యారెట్లు (10గ్రా)	28200	28120
వెండి (కేజి)	41874	41655
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30040	29950
22 క్యారెట్లు (10గ్రా)99.5	28160	28070
వెండి .999 (కేజి)	41832	41623
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30040	29950
22 క్యారెట్లు	28160	28070
వెండి బార్ (కేజి)	41832	41623

18 రోజుల్లోనే రూ.1050 పెరిగిన పసిడి!

అదేదారిలో వెండి మార్కెట్

న్యూఢిల్లీ, జనవరి 3: పసిడి,వెండి మార్కెట్లలోధరలు పుంజుకుంటున్నాయి. గడచిన 18రోజుల మార్కెట్ ధోరణులు చూస్తే బంగారం పదిగ్రాములకుగాను రూ.1050లవరకూ పెరిగింది. బులియన్ మార్కెట్లలో పసిడి గలగలలు పెరిగాయి. అయితే బుధవారం మాత్రం పసిడి ధరలు పదిగ్రాములు రూ.30,450వద్ద నిలిచాయి. గత ఏడాది డిసెంబరు ప్రారంభం నుంచి డిసెంబరు 12వ తేదీవరకూ చూస్తే బంగారంధరలు తగ్గుముఖంతోనే నడిచాయి. స్థానిక జ్యుయెలర్లు, రిటైలర్ల నుంచి కొనుగోళ్లు మందగించడమే ఇందుకు కీలకం. ఇక పసిడిపై ఒత్తిడికి కారణం అనేక ఇతరత్రా కారణాలు కూడా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో పసిడిధరలు తగ్గుముఖం పట్టడం కూడా వీటిలో ఒకటి. అంతర్జాతీయ విపణిలో ఐదునెలల కనిష్టానికి పసిడిధరలు పడిపోయాయి. అమెరికా మార్కెట్లలో అయితే వడ్డీరేట్ల పెంపు ఉంటుందన్న అంచనాలు ఇందుకు కారణమని నిపుణుల అంచనా. పదిగ్రాములు రూ.29,400 నుంచి పసిడిదరలు రూ.1050లవరకూ కేవలం 18 రోజుల్లోనే పెరిగింది.ప్రస్తుతం ధరలు పదిగ్రాములు రూ.30,450వరకూ పలుకుతున్నాయి. ఇక వెండిధరలు కూడా పసిడితోపాటే పరుగులు పెడుతున్నాయి. 18రోజుల వ్యవధిలోనే



రూ.2000 వరకూ పెరిగింది. కిలో ఒక్కింటికి రూ.37,775ల నుంచి ప్రస్తుతం రూ.39,850కి పెరిగింది. వెండిధరలు కిలో ఒక్కింటికి రూ.140లు పెరిగి కిలో ఒక్కటికి ఢిల్లీ బులియన్ మార్కెట్లో రూ.39,850వరకూ పెరిగాయి. ఇక వెండి నాణేల్లో కూడా రూ.3వేల ధరలు తేడా కనిపిస్తోంది. కొనుగోళ్లకు ప్రతివందనాణేలకు 73 వేలు, విక్రయాలకు రూ.74వేలు చొప్పున పలికాయి. గడచిన 18 రోజుల వ్యవధిలో అయితే మరింతగా పెరిగాయి. పారిశ్రామిక యూనిట్లు, నాణేల తయారీదారులనుంచి కొనుగోళ్లు పెరగడం వల్లనే దేశీయస్పాట్ మార్కెట్లలో ధరలు పెరిగాయని నిపుణులు అంచనావేస్తున్నారు. అంతర్జాతీయంగా కూడా పసిడిధరలు కొంతమేరపడిపోయాయి. ఔన్స్ ఒక్కింటికి 0.33శాతంతగ్గి 1312.80 డాలర్లుగా పలికింది. అదే క్రమంలో వెండిధరలు కూడా 0.64శాతం తగ్గి ఔన్స్ ఒక్కింటికి 17.04 డాలర్లుగా ఉంది. ఇక ఢిల్లీ మార్కెట్‌పరంగాచూస్తే 99.9 కేరట్లు, 99.5 కేరట్ల స్వచ్ఛమైన బంగారం పదిగ్రాములు రూ.30,450లు, రూ.30,300లుగా నడిచింది. అంతర్జాతీయ మార్కెట్లలో కూడా బంగారంధరలు మూడున్నరనెలల గరిష్టానికి ఇటీవల పెరిగాయి. డాలర్ పటిష్టత వీటి తగ్గుముఖం పట్టడాన్ని నిరోధించాయి. అంతకుముందు పసిడిధరలు ఔన్స్ ఒక్కింటికి 1321.33 డాలర్లుగా నడిచింది.

వడ్డీరేట్లపై బ్యాంకుల బంపర్ ఆఫర్

న్యూఢిల్లీ, జనవరి 3: స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మాదిరి దిగ్గజ బ్యాంకులు ఐసిఐసిఐబ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు త్వరలోనే న్యూఇయర్ గిఫ్ట్ ప్రకటించబోతున్నాయి. దిగ్గజ బ్యాంకుల మధ్య పోటీ పెరుగుతుండడంతో, రుణాలపై వడ్డీరేట్లు తగ్గించేందుకు బ్యాంకులు ప్లాన్ చేస్తున్నాయి. ఈ విషయంపై నిర్ణయం తీసుకోవడానికి బ్యాంకుల అసెట్ లైబిలిటీ కమిటీలు త్వరలోనే సమావేశం కాబోతున్నాయని ఈ విషయం తెలిసిన ముగ్గురువ్యక్తులు చెప్పారు. తక్కువ వడ్డీరేట్లు బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న పాత కస్టమర్లకు ప్రయోజనం చేకూర్చనుందని తెలుస్తోంది. మార్కెట్ లీడరు ఎస్‌బిఐ నుంచి అన్ని బ్యాంకులు సంకేతంగా తీసుకున్నాయని, తమ కస్టమర్లకు ప్రయోజనాలను బదిలీ చేయనున్నామని ఓ ప్రభుత్వ రంగ బ్యాంకు సీనియర్ అధికారి చెప్పారు. ఇటీవలే గృహరుణం తీసుకున్న కస్టమర్లకు మంచి వార్త చెబుతూ, ఎస్‌బిఐ తన బేస్ రేటును 30 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో బేస్ రేటు ప్రస్తుతం 8.65శాతానికి దిగివచ్చింది. గతేడాది సెప్టెంబరులో కూడా ఎస్‌బిఐ 5 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. పాలసీ రేట్లలో తగ్గింపును ప్రస్తుతం బ్యాంకులు తమ కస్టమర్లకు బదిలీ చేస్తున్నాయని ఎస్‌బిఐ ఎండి పికే గుప్తా తెలిపారు. ప్రత్యర్థులు హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐబ్యాంకు బేస్



రేటు 8.85శాతముండగా, యాక్సిస్‌బ్యాంకు రేటు 9శాతం, బ్యాంకు ఆఫ్‌బరోడా బేస్‌రేటు 9.15శాతం, పిఎన్‌బి బేస్‌రేటు 9.35శాతం ఉన్నాయి. గత కొన్నేళ్ల క్రితం ప్రైమ్ లెండ్‌రేట్లను అమలు చేయగా, ప్రస్తుతం మాత్రం బ్యాంకులు బేస్‌రేట్లకు మారాయి. 2016లో మళ్లీ బ్యాంకులు ఎంసిఎల్‌ఆర్‌ను పాటించడం ప్రారంభించాయి. తాజాగా బేస్‌రేట్లతో లింకైన రుణాలు కేవలం పాత కస్టమర్లకు మాత్రమే ఉన్నాయి.

రూ.46వేల స్మార్ట్‌ఫోన్ రూ.8990కే

న్యూఢిల్లీ, జనవరి 3: ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ నేటి నుంచి మొబైల్ బొనాంజ సేల్‌కు తెరతీసింది. ఈ సేల్‌లో భాగంగా శాంసంగ్ గెలాక్సీ ఎస్7 స్మార్ట్‌ఫోన్‌పై భారీ డిస్కౌంట్ ఆఫర్ చేస్తోంది. రూ.46వేలుగా ఉన్న స్మార్ట్‌ఫోన్‌పై 19,010రూపాయల డిస్కౌంట్ అందిస్తోంది. అంతే కాకుండా పాత స్మార్ట్‌ఫోన్ ఎక్ఛేంజీపై రూ.18వేల తగ్గింపును కూడా ప్రకటించింది. దీంతో మొత్తంగా శాంసంగ్ గెలాక్సీ ఎస్7 స్మార్ట్‌ఫోన్ రూ.8990కే అందుబాటులోకి వచ్చింది. ఈ స్మార్ట్‌ఫోన్ బ్లాక్ ఆనెక్స్, గోల్డ్ ప్లాటినం, సిల్వర్ టైటానియం రంగుల్లో లభ్యమవుతుంది. ఫీచర్ల పరంగా చూసుకుంటే ఈ స్మార్ట్‌ఫోన్ 5.1అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉంది. ఎక్సీనోస్ 8890 ప్రాసెసర్‌తో ఇది రూపొందింది. 4జిబి ర్యామ్, 32 జిబి ర్యామ్ స్టోరేజ్, 200జిబి వరకు విస్తరణ మెమరీ, 12ఎంపీ రియర్ కెమెరా, 5ఎంపీ ఫ్రంట్ కెమెరా, 3000ఎంఎహెచ్ బ్యాటరీ ఫీచర్లను ఇది కలిగి ఉంది.



ఎయిర్‌లైన్స్ విమాన టికెట్ల రద్దుపై ఛార్జీల తొలగింపు


ముంబై, జనవరి 3: దేశీయ ఎయిర్‌లైన్స్ టిక్కెట్ కాన్సిలేషన్ ఛార్జీలను రద్దుచేశాయి. భీమా-కోరేగావ్ ఘటనపై నిరసనలు పుణె నుంచి మహారాష్ట్రలోని ఇతర ప్రాంతాలకు విస్తరించడంతో, ఎయిర్ ఇండియాతో పాటు పలుదేశీయ ఎయిర్‌లైన్స్ ఈ నిర్ణయం తీసుకున్నాయి. జనవరి 2,3 తేదీల్లో ముంబై నుంచి లేదా ముంబైకు వచ్చే ప్రయాణికులు విమాన టిక్కెట్లను రద్దు చేసుకున్నా, లేదా రీషెడ్యూల్ చేసుకున్నా తాము ఎలాంటి ఛార్జీలను విధించమని ఎయిర్ ఇండియా ఓ ప్రకటనలో తెలిపింది. ప్రైవేట్ క్యారియర్ జెట్ ఎయిర్‌వేస్ కూడా ఛార్జీల రద్దును నేటి వరకు అమలు చేయనున్నట్లు పేర్కొంది. బడ్జెట్ క్యారియర్ ఇండిగో ముంబై, పుణె ప్రాంతాల విమానాలకు టిక్కెట్ మార్పు, క్యాన్సిలేషన్ ఫీజులను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. క్యాన్సిలేషన్ ఫీజులరద్దును ఇండిగో పొడిగిస్తున్నట్లు కూడా చెప్పింది. దళితులు చేపట్టిన భీమా-కోరేగావ్ యుద్ధ స్మారకం వద్ద 200వ విజయోత్సవాల సందర్భంగా హిందూ, దళిత సంస్థల కార్యకర్తల వద్ద ఈ ఘర్షణ జరిగింది. ఈ ఘనటలకు వ్యతిరేకంగా భరితా బహుజన్ మహాసంఘ్ లీరు అంబేద్కర్ మహారాష్ట్ర బంద్‌ను చేపడుతున్నారు.



భారతీయులపై గల్ఫ్ వ్యాట్ షాక్

50లక్షల భారతీయులపై ప్రభావం

హైదరాబాద్, జనవరి 3: సౌదీ అరేబియా, యుఎఇ జనవరి 1నుంచి వ్యాట్ అమల్లోకి తీసుకురావడం వల్ల అక్కడ పనిచేస్తోన్న భారతీయులపై పెను ప్రభావం చూపనుందని మాజీ దౌత్యవేత్త అహ్మద్ అన్నారు. ప్రస్తుతం సౌదీ అరేబియాలో 30లక్షల భారతీయులు ఉండగా, యుఎఇలో 28లక్షల మంది భారతీయులున్నారని ఆయన వెల్లడించారు. వీరిలో దిగువ మధ్య తరగతి, మధ్యతరగతివారే అధికంగా ఉన్నారన్నారు. ఇప్పటికే గత మూడేళ్లలో గల్ఫ్ దేశాల్లో చమురుధరలు పడిపపోవడం, ఉద్యోగ నియామకాలు తగ్గిపోవడం తదితర కారణాలతో అక్కడి సంస్థలు ఉద్యోగులపై పెట్టే ఖర్చులను భారీగా తగ్గించాయని,ఇప్పుడు వ్యాట్ అమలుతో అక్కడ పనిచేస్తోన్న భారతీయులు మరిన్నీ కష్టాలుపడాల్సి వస్తుందన్నారు. వ్యాట్ అమలుతో గల్ఫ్ దేశాల్లో పనిచేస్తోన్న భారతీయుల వేతనాలు భారీగా తగ్గనున్నాయని, వారు స్వదేశానికి పంపించే నగదు కూడా తగ్గే అవకాశాలు ఉన్నాయన్నారు.



డాక్టర్ రెడ్డీస్‌కు ఎఫ్‌డిఎ షాక్!

ముంబై, జనవరి 3: దేశీయ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్‌కి మరోసారి షాక్ తగిలింది. ఆంధ్రప్రదేశ్, విశాక దగ్గర్లోని దువ్వాడ ప్లాంటుకి సంబంధించి యుఎస్‌ఎఫ్‌ఇఎ ఒఎఐతో కూడిన ఎస్టాబ్లిష్‌మెంట్ ఇన్స్‌పెక్షన్ రిపోర్ట్‌ను జారీచేసింది. దీంతో బుధవారం నాటి ట్రేడింగ్‌లో డాక్టర్‌రెడ్డీస్ షేర్లు ఎక్కువ నష్టపోయిన సంస్థగా నిలిచింది. ట్రేడర్ల అమ్మకాలతో 4.5శాతం పతనమైంది. ఫార్మా సెక్టార్‌లో ఒఎఐ అంటే నియంత్రనా సంబంధిత చర్యలకు ఉపక్రమించినట్లేనని నిపుణులు చెబుతున్నారు. 2017 ఫిబ్రవరి-మార్చి తనిఖీలలో యుఎస్‌ఎఫ్‌డిఎ దువ్వాడ ప్లాంటుపై 13 అబ్జర్వేషన్స్‌ను నమోదుచేసింది. ఈ ప్లాంటు నుంచి రెడ్డీస ఇంజక్టబుల్స్‌ను రూపొందిస్తోంది. దాదాపు 2015 నుంచి వెలిబుచ్చుతున్న అభ్యంతరాల నివారణకు కంపెనీ తగిన చర్యలు చేపట్టలేదంటూ యుఎస్ ఎఫ్‌డిఎ పేర్కొన్నట్లు సమాచారం. దీనిపై డాక్టర్ రెడ్డీస్‌ను వివరణ కోసం మార్కెట్ రెగ్యులేటరీ తెలిపింది. తాజా రిపోర్ట్‌పై కంపెనీ ఇంకా స్పందించాల్సి ఉంది. అయితే నవంబరు 21, 2017న విశాఖపట్నంలో దువ్వాడలోని ఉత్పాదక కేంద్రానికి సంబంధించి యుఎస్‌ఎఫ్‌డిఎ నుంచి ఇఐఆర్ అందినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో రెడ్డీస్ తెలిపింది. కానీ సంస్థ తనిఖీ ప్రక్రియ ఇంకాలేదని చెప్పింది. కాగా అమెరికా డ్రగ్ రెగ్యులేటరీ సంస్థ కంపెనీకి మూడు హెచ్చరికలేఖను జారీచేసింది. దువ్వాడ ప్లాంట్ సహా దాని తనిఖీ బంధాలు ఆమోదయోగ్యమైన సమస్యలను ఉన్నట్లు గుర్తించిన సంగతి తెలిసిందే. మరోవైపు జనవరి 25న బోర్డ్‌ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. గత నెల రెడ్డీస్ కౌంటర్ 8శాతానికి పైగా లాభపడింది.



ఆద్యంతం ఒడిదుడుకులే..!

కార్పొరేట్ ఫలితాలపైనే ఇన్వెస్టర్ల గురి


ముంబై, జనవరి 3: స్టాక్ మార్కెట్లు ఒడిదుడుకుల మధ్య కొంతమేరనష్టాలు మూటగట్టుకున్నాయి. ఎన్‌ఎస్ఇ నిఫ్టీ అయితే కేవలం ఒకే ఒక్క పాయింట్ పెరిగింది. బిఎస్ఇ సెన్సెక్స్ ఆరంభంలో భారీ జోరు ప్రదర్శించినా ట్రేడింగ్ ముగిసేనాటికి 18.88 పాయింట్లు దిగువన ముగిసింది. గడచిన రెండు ట్రేడింగ్‌లలో బిఎస్ఇ 244.57 పాయింట్లు నష్టపోయింది. బిఎస్ఇ సెన్సెక్స్ ముందు గరిష్టంగా 3,929.61 పాయింట్లవద్ద ప్రారంభం అయి 33,998.37 పాయింట్లకుసైతం కదిలింది. తదనంతరం 33,765.43 పాయింట్లకు పడిపోయింది. చివరకు 33,793.38 పాయింట్ల వద్ద స్థిరపడింది. అలాగే ఎన్‌ఎస్ఇ నిఫ్టీ కూడా ఒక పాయింట్ ముందుకు కదిలి 10,443.20 పాయింట్లవద్ద ముగిసింది. ఇంట్రాడేలో ముందుకు కదిలిన నిఫ్టీ 10,503.60 పాయింట్ల నుంచి 10,429.55 పాయింట్ల వద్దకు చేరింది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ మెరుగుపడుతుందన్న భావనలతో ఇన్వెస్టర్లు, ట్రేడర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో మార్కెట్లు రెండో ట్రేడింగ్‌లో కూడా మందగమనంతోనే ముగిసాయి. అలాగే కార్పొరేట్ ఫలితాలు వెలువడిన తర్వాతనే కొను గోళ్లు చేయాలని నిర్ణయించారు. దేశీయ ఇన్వెస్టర్లు ముఖ్యంగా కార్పొరేట్ పలితాలపై దృష్టిపెట్టారు. టిసిఎస్, ఇన్ఫోసిస్ ఫలితాలతో కార్పొరేట్ ఫలితాలు ప్రారంభం అవుతాయి. మార్కెట్లు ఎక్కువగా అంతర్జా తీయ ధోరణుల ఆధారంగా కదులుతున్నాయని, కంపెనీల ఆర్థికఫలితాలు వెలువడేంతవరకూ ఇదేధోరణి ఉంటుందని, బయటి అంశాల ఆధారంగా మాత్రమే మార్కెట్ల కదలిక ఉంటుందని రెలిగేర్ బ్రోకింగ్ అధ్యక్షుడు జయంత్ మాంగ్లిక్ అన్నారు. గతంలో జరిగినపెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి అమలు వల్ల ఏర్పడిన నష్టం కార్పొరేట్ ఫలితాలు ఏవిధంగా భర్తీచేస్తాయన్నదే పెద్ద ప్రశ్నగా మారింది. ఇక బిఎస్ఇలో ఆటో మినహా అన్ని విభాగ సూచీలు కూడా సానుకూలంగానే ముగిసాయి. మెటల్ సూచి 1.47శాతం, కేపిటల్ గూడ్స్ 1.22శాతం, రియాల్టీ 1.21శాతం, వినియోగరంగ ఉత్పత్తులసూచి 0.98శాతం పెరిగితే ఆటో రంగ సూచి 0.26శాతం దిగజారింది. సెన్సెక్స్‌లో టాప్ ఐదుసంస్థల్లో అదానిపోర్టులు2.78శాతం, ఎల్‌అండ్‌టి 2.17శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 1.88 శాతం, ఎస్ బ్యాంకు 1.33శాతం, కోల్ ఇండియా 0.72శాతం, లాభపడితే డా.రెడ్డీస్ 2.97శాతం, విప్రో 2.73శాతం,ఒఎన్‌జిసి 1.65శాతం, బజాజ్ ఆటో 1.61శాతం, మారుతి 1.35శాతం చొప్పున నష్టపోయాయి. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు, విదేశీ ఫండ్స్ కొంతమేర ఇన్వెస్టర్ సెంటిమెంట్‌ను బలపరిచాయి. విదేశీ ఇన్వెస్టర్లు ముందు రోజు రూ.522.74 కోట్ల విలువైన వాటాలు కొనుగోలు చేసారు. మార్కెట్ మెగా సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ సూచీల లాభాలకు ఎక్కువ మద్దతునిచ్చింది. మంగళవారం జామ్‌నగర్‌లో రిఫైనరీ ఆఫ్‌గ్యాస్ క్రేకర్‌ను ప్రారం భించింది. మెటల్ రంగషేర్లు కూడా పెరిగాయి. నిఫ్టీ మెటల్‌సూచి 1.8శాతం నుంచి రికార్డుస్థాయికి పెరిగింది. హిందాల్కో, వేదాంత సంస్థలు నిఫ్టీ 50సూచీలో టాప్‌స్థాయిలో లాభపడ్డాయి. రిస్క్ కేటగిరీలో కూడా కొంతమేర లాభార్జన జరిగింది. జర్మనీ, కెనడా సంస్థలు కార్యకలాపాలు పెరగడంతో కొంతమేర మెరుగుదల కనిపించింది. ఆసియా పసిఫిక్‌షేర్లు జపాన్‌బైట ప్రాంతంలో 0.4శాతం పెరిగింది. ముందురోజు 1.4శాతం పెరగిన సంగతి తెలిసిందే. ఆసియా స్టాక్స్ దశాబ్దకాలంనాటి గరిష్టస్థాయికి పెరిగాయి.ఉత్పత్తిరంగ సూచీ కొంతమేర పెరగడం, ప్రపంచమార్కెట్లలో కూడా వృద్ధి కొంతమేర మద్దతునిచ్చింది. ఆసియా పసిఫిక్ మార్కెట్లు జపాన్ బైట ప్రాంతంలో 0.1 శాతం పెరిగాయి. వాల్‌స్ట్రీట్ కొత్తసంవత్సరాన్ని ప్రారంభించింది. రికార్డుస్థాయిలో ట్రేడింగ్ ముగించింది. డౌజోన్స్ 0.42శాతం, ఎస్‌అండ్‌పి 500 0.83శాతం, నాస్‌డాక్ 1.5శాతంచొప్పున పెరిగాయి.



కొత్త ఏడాదిలో స్టాక్‌మార్కెట్లలో 'బుల్'రన్..!

రేటింగ్, బ్రోకింగ్ సంస్థల అంచనాలు

న్యూఢిల్లీ, జనవరి 3: దేశీయ మార్కెట్లు కొత్త సంవత్సరంలో ఫిబ్రవరిలో రానున్న కొత్త బడ్జెట్, కార్పొరేట్ ఆర్థికఫలితాలు, ఈ ఏడాదిలో ఎనిమిది రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీఎన్నికలు, రుతుపవనాలు, అంతర్జాతీయ విపణిలో ముడిచమురుధరలు కీలకం అవుతాయని స్టాక్ బ్రోకింగ్ సంస్థలు, ఇన్వెస్టర్ సంస్థలు పేర్కొంటున్నాయి. అంతర్జాతీయ ముడిచమురుధరలు, అంతర్జాతీయ ఉత్పత్తులధరలు,ప్రపంచ దేశాల విధివిధానాలు, వడ్డీరేట్లు స్థిరంగా ఉంటే సానుకూల వాతావరణం నెలకొంటుందని అరిహంత్‌కేపిటల్ మార్కెట్స్ పూర్తికాలపు డైరెక్టర్ అనితా గాంధీ పేర్కొన్నారు. ఇక గత ఏడాది మార్కెట్లపరిస్థితిని చూస్తే సెన్సెక్స్ 7430.37 పాయింట్లు లాభపడింది. గత ఏడాది 27.91శాతం పెరిగాయి. 30షేర్ సూచీ సెన్సెక్స్ తన జీవితకాల గరిష్టస్థాయికి 34,137.97 పాయింట్లకు చేరింది. 2018లో కూడా కర్నాటక ఎన్నికలు మార్చి ఏప్రిల్ నెలల్లో జరుగుతాయి. మరోమూడు ఉత్తరభారత రాష్ట్రాలెన్నికలు కూడా తదనంతరమే జరుగుతున్నాయి. ఇక ఫిబ్రవరిలో ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్‌లో కార్పొరేట్, ఈక్విటీ, స్టాక్ మార్కెట్లకు అనుకూలమైన నిర్ణయాలు ఎలా ఉంటాయన్న అంశంపై ఇన్వెస్టర్లు, ట్రేడర్లు దృష్టిపెట్టారు. ఆర్థికవృద్ధి, సంస్కరణలు, ఉపాధి వృద్ధి వంటివి ఇప్పటికే కేంద్రపరిశీలనలో



ఉన్నాయని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ దీపక్ జాసాని వెల్లడించారు. సకాలంలో రుతుపవనాలు ప్రవేశిస్తే భారత్ గ్రామీణ రైతాంగానికి ఎంతో మేలుజరుగుతుంది. దిగుబడులు పెరిగి గ్రామీణ ప్రజల సంపద వృద్ధితోవినిమయ శక్తి పెరుగుతుందని, దీనివల్ల జిడిపిలో వినియోగరంగం వృద్ధి పెరుగుతుందన్నారు. బిఎస్ఇ సెన్సెక్స్ ఈ ఏడాది 34,500 స్థాయిని చేరుకుంటుందని, నిఫ్టీ 50 కూడా 10,800 పాయింట్ల స్థాయికి చేరే అవకాశం ఉందని వెల్త్‌రీసెర్చ్ సెంట్రమ్‌బ్రోకింగ్ సంస్థ పరిశోధకులు పాయల్ పాండ్యా అన్నారు. స్వచ్ఛ్ విద్యుత్, అందుబాటులో అందరికీ పక్కాగృహాలు వంటివి కూడా కొన్ని సూచీలకు మద్దతునిస్తాయని అంచనా. కేంద్ర బడ్జెట్‌తోపాటు మార్కెట్లకు ఈ అంశాలే సానుకూలంగా ఉంటాయని విశ్లేషకుల అంచనా. వీటికితోడు అసెంబ్లీ ఎన్నికలు, కేంద్రప్రభుత్వ సంస్కరణలు,విధివిధానాలు కూడా కీలకం అవుతాయి. వీటితోపాటు ఫార్మా, టెక్స్‌టైల్స్ రంగాలు కూడా మరింత ఉన్నతస్థాయిలో పనిచేస్తాయని పాయల్ పాండా అంచనావేసారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సంస్కరణలు, ఇన్వెస్టర్లకు మార్గనిర్దేశనం చేస్తాయి. విభిన్న రంగాల వారీగాను, ఎంపికచేసిన ప్రత్యేక స్టాక్స్‌పరంగా ఉంటాయి. అదనంగా సామర్థ్యం వినియోగం, మూలధన రికవరీ సైకిల్ వంటివి మార్కెట్లకు బూస్ట్ ఇస్తాయి. స్వల్పకాలిక, మధ్యకాలికంగా మార్కెట్ సూచీలకు మేలుచేస్తుందని జియోజిత్ ఫైనాన్షియల్స్ రీసెర్చి హెడ్ వినోద్‌నాయర్ అన్నారు. మొత్తం మీద కొత్త మార్కెట్లలో కొత్తఏడాది కొంత బిజినెస్ పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక దేశీయంగాచూస్తే ఎన్నికలు, కార్పొరేట్ ఫలితాలే కీకం అయ్యాయి. ఇటీవలి ఎన్నికలఫలితాలు ఇందుకు దిశానిర్దేశం చేస్తున్నాయి. అలాగే కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ ప్రవేశపెట్టే కొత్త బడ్జెట్‌పై కూడా ఇన్వెస్టర్లు ఎంతో ఉత్కంఠతో ఉన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో వినిమయ శక్తిపెరిగి మార్కెట్లకు లాభాలు పెరుగుతాయని యాక్సిస్ సెక్యూరిటీస్ సిఇఒ ఎండి అరుణ్‌తుక్రాల్ వెల్లడించారు. ఆర్థికవ్యవస్థ వృద్ధి పథంలోనే కొనసాగుతున్నప్పటికీ ఆహార ఉత్పత్తులధరలు పెరుగుదల, కూరగాయలు ధరలు పెరుగుదల వంటివి కొంత గండికొట్టాయనే చెప్పాలి. అయితే ఇప్పటికిప్పుడు సరఫరా వ్యవస్థ మెరుగుపడుతుందని భావించలేమని, రుతుపవనాల రాక ఇందుకు కీలకం అవుతుందని స్టాక్‌బ్రోకింగ్ సంస్థలు అంచనావేస్తున్నాయి. మొత్తం మీద వచ్చే 18 నెలల్లో ఈక్విటీ మార్కెట్లు మంచి రిటర్నులు చూపిస్తాయని, కార్పొరేట్ ఆర్థికఫలితాలు ఇందుకు మూలం అవుతాయని యాక్సిస్ సెక్యూరిటీస్ సిఇఒఎండి విశ్లేషించారు.

ఈశాన్య సరిహద్దుల్లో చైనా చొరబాట్లు

అరుణాచల్ సరిహద్దులో రోడ్డు నిర్మాణం



న్యూఢిల్లీ, జనవరి 3: చైనా సైనికులు రోడ్డునిర్మాణ మెషిన్లతో భారత సరిహద్దు ప్రాంతంలోనికి చొచ్చుకొచ్చారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో గత నెల చివరిలో చైనా దళాలు 200 మీటర్లు లోపలికి చొచ్చుకు వచ్చినట్లు భారత రక్షణదళాలు ప్రకటించాయి. సరిహద్దుల్లో ఎగువ సియాంగ్ జిల్లాలోని సరిహద్దు గ్రామానికి చేరుకుంటే అప్పటికప్పుడు భారత దళాలు వారిని అడ్డగించాయి. రక్షణశాఖలోని అధికారులుసైతం ఈ అంశాన్ని ధృవీకరించారు. తాజాగా చైనా చొరబాట్లలో భాగంగా ఇలా కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. డోక్లామ్ వద్ద సరిహద్దుల్లో రెండు అణ్వాయుధ సామర్థ్యంతో పొరుగుదేశం చొరబడటం కూడా ఎక్కువ ఉత్కంఠను కలిగించింది. భూటాన్, చైనా, భారత్‌లకు ట్రైజంక్షన్‌గా భావిస్తున్న డోక్లామ్ వద్దకు రావడంతో భారత సైనికదళాలు అప్రమత్తం అయ్యాయి. శీతాకాలంలో చైనా దళాలు తరచూ ఇలాంటి చొరబాట్లకు ఉపక్రమించాయి. ఇక అరుణాచల్‌ప్రదేశ్ విషయానికి వస్తేనైనా దళాలు తమ రోడ్డు నిర్మాణ సామాగ్రిని అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. చైనా సరిహద్దుల్లో రోడ్డునిర్మాణ కార్యకలాపాలను ఎక్కువ చేపట్టింది. స్థానిక రక్షణ సిబ్బంది చైనా ట్రూప్‌లను బైసింగ్ గ్రామం వద్ద అడ్డుకున్నాయి. సియాంగ్ నదికి తూర్పు ఒడ్డున ఈ చొరబాట్లు జరిగినట్లు అంచనా. భారత సైనికులు చైనా దళాలతో వాగ్వాదానికి దిగారు. అంతేకాకుండా చైనా దేశస్తుల రోడ్డు నిర్మాణ యంత్రాలు ఎక్స్‌కవేటర్లవంటి వాటిని స్వాధీనం చేసుకున్నాయి. గెలింగ్ గ్రామం వద్దకు కూడా వారిని రానివ్వలేదని, ట్యూటింగ్ పట్టణం తర్వాత పాలనాపరమైన సర్కిల్‌గా గెలింగ్ గ్రామాన్ని పేర్కొంటారు. చైనా సరిహద్దుల్లో ఈ గ్రామం ఉంది. ఒక వారం లేదా పదిరోజుల ముందు ఈ చొరబాటు జరిగిందని భారత్ భావిస్తోంది. భారత్ చైనా సరిహద్దుల ప్రత్యేక సమావేశం కొత్త ఢిల్లీలో జరిగిన వెంటనే ఈ చొరబాట్లు జరిగాయి. జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్, చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు యాంగ్ జైచీ గత నెల 22వ తేదీ సమావేశమై సరిహద్దు సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకోవాలని, చర్చలుద్వారానే పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఎగువ సియాంగ్ డిప్యూటీ కమిషనర్ దులి కామ్‌దక్ మాట్లాడుతూ మా అధికారులు ట్యూటింగ్ సబ్‌డివిజన్‌లో చైనా చొరబాట్లులేవని వెల్లడించారు. సాయుధ దళాలనుంచి కూడా ఎలాంటి సమాచారం లేదని అన్నారు. తాజాగా జరిగిన సంఘటనలపై సైనిక అధికార ప్రతినిధి కూడా స్పందించలేదు. ఈశాన్య ప్రాంతంలోని ఆర్మీ అధికారులు కూడా ఈ సమాచారాన్ని ఖండించనూలేదు, ధృవీకరించనూ లేదు. ప్రభుత్వం అరుణాచల్‌ప్రదేశ్‌లో రోడ్ల నిర్మాణంపై నిర్లక్ష్యంగా వ్యవహరించడమే చైనా మరింత దూకుడుకు కారణమైంది. చైనా భారతీయ స్థలాన్ని ఆక్రమించి రెండులైన్ల రోడ్డును నిర్మించాలని నిర్ణయించింది. తూర్పు సియాంగ్ జిల్లాలోని పాసిఘాట్ కేంద్రంగా పనిచేస్తున్న ఒక పోరాటక్కుల నేత న్యాయవాది విజయ్ తరమ్ వెల్లడించారు. సరిహద్దుల్లో అనేక కేంద్రాల్లోచైనా రెండులైన్ల రోడ్లు నిర్మాణం చేస్తున్నా భారత్ పట్టించుకోవడం లేదన్నది ఆయన వాదనగా ఉంది. భూటాన్ ప్రాదేశిక ప్రాంతంలో రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుని 73 రోజులపాటు డోక్లామ్ ప్రతిష్టంభనను భారత్ అధిగమించగలిగింది. గతేడాది ఆగస్టు 28న రెండువైపులా సైనికదళాలను ఉపసంహరించేందుకు అంగీకరించడంతో చైనా రోడ్డు నిర్మాణాలను నిలిపివేసింది. అజిత్ దోవల్, యాంగ్ సమావేశంలో రెండు దేశాల అలుముకున్న సునిశిత వాతావరణం దృష్ట్యా అభిప్రాయ బేధాలను పరిష్కరించుకోవాలని అన్నారు. 20వ విడతగా ఈ రెండు దేశాల ప్రత్యేక ప్రతినిధులు సమావేశం నిర్వహించి సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రకటించాయి. తదనంతరంసైతం సరిహద్దుల్లో ఈశాన్య రాష్ట్రాల సరిహద్దుల్లో రోడ్డు నిర్మాణ కార్యక్రమాలకు చైనా తెగబడింది.

ఆర్‌జెడి నేతలకు సిబిఐ కోర్టు 'ధిక్కార' నోటీసులు!



బుధవారం రాంచీలో లాలూను కోర్టుకు హాజరుపరుస్తున్న పోలీసులు

రాంచి, జనవరి 3: సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం బుధవారం లాలూప్రసాద్ నేతృత్వంలోని ఆర్‌జెడి సీనియర్ నాయకులకు కోర్టుధిక్కార నోటీసులు జారీచేసింది. గత నెల 23న జారీచేసిన తీర్పు ఉత్తర్వులను విమర్శించినందుకుగాను ఈ నోటీసులు జారీచేసింది. పశుగ్రాసం కుంభకోణంలో ఆర్‌జెడి చీఫ్ లాలూప్రసాద్ యాదవ్ దోషి అని తేల్చిన సిబిఐ న్యాయస్థానం శిక్షను గురువారం వేస్తుందన్న అంచనాల నేపథ్యంలో తాజాగా ఆర్‌జెడి సీనియర్ల విమర్శలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. లాలూప్రసాద్‌తోపాటు మరో 15 మందిపై సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం శిక్షలు విధించిన సంగతి తెలిసిందే. సిబిఐ జడ్జి శివపాల్‌సింగ్ ఆర్‌జెడి సీనియర్ నాయకులు రఘువంశ్‌ప్రసాద్ సింగ్, శివానంద్ తివారీ, లల్లూ తనయుడు తేజస్వి యాదవ్, కాంగ్రెస్‌నేత మనీష్ తివారీ స్వయంగా సిబిఐ న్యాయస్థానంలో 3న హాజరుకావాలని ఆదేశించారు. బీహార్ అసెంబ్లీలో తేజస్ యాదవ్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. సిబిఐ కోర్టు గురువారం లల్లూప్రసాద్, 15 మంది ఇతరులకు నిర్దిష్టమైన శిక్షను నిర్ణయించాల్సి ఉండగా ఈ విమర్శల నేపథ్యంలో సిబిఐ కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందని సిబిఐ న్యాయవాది వెల్లడించారు. ఈ కేసు బుధవారం విచారణకు రావాల్సి ఉండగా ఇద్దరు న్యాయవాదులు మృతి చెందడంతో సంతాప సూచకంగా న్యాయవాదులు హాజరుకాలేదు. ఆర్‌జెడి చీఫ్, మరో 15 మందిని కోర్టుకు తీసుకువచ్చారు. అయితే వెనువెంటనే వారిని తిరిగి జైలుకు తీసుకెళ్లిపోయారు. గడచిన డిసెంబరు 23న లల్లూప్రసాద్, 15 మందికి పశుగ్రాసం కేసులో నిందితులు, దోషులుగా తేల్చి శిక్ష ఖరారు చేస్తామని ప్రకటించింది. 21 ఏళ్ల తర్వాత ఈ కేసు విచారణ పూర్తయింది. మరో ఆరుగురు, మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రాను ఈ కేసు నుండి కోర్టు కొట్టివేసింది. దేవ్‌ఘర్ ట్రెజరీ నుంచి 1991, 1994 మధ్యకాలాల్లో రూ.89.27 లక్షల రూపాయలు విత్‌డ్రా చేయడం పైనే ఈ కేసు నడిచింది.

స్థానిక హిందూత్వ నేతలపై కేసులు నమోదు



బుధవారం ముంబయిలోదళితులు బంద్ నిర్వహించిన దృశ్యం

ముంబయిలో ఉద్రిక్తతల మధ్య బంద్

పుణే ఎమ్మెల్యే మేవానీ, విద్యార్థినేత ఉమర్ ఖలీద్‌పై కేసులు

ముంబయి, జనవరి 3: పుణే, ముంబై అల్లర్లకు సంబంధించి మహారాష్ట్ర పోలీసులు స్థానికంగా ఉన్న ఇద్దరు హిందూ అతివాద నాయకులుగా భావిస్తున్న నేతలపై కేసులు నమోదు చేసారు. పూణే జిల్లాలోని కొరేగావ్‌లో దళితుని మృతి, మరికొందరికి గాయాలు కావడంతో ముంబయిలో తీవ్ర విధ్వంసకర చర్యలకు పాల్పడ్డారు. అంతేకాకుండా బుధవారం ముంబయి బంద్ పాటించడం వల్ల పరిస్థితిని పర్యవేక్షిస్తున్న పోలీస్ యంత్రాంగం ముందుగా హిందూ స్థానిక నేతలపై కేసులు నమోదు చేసింది. హిందూ ఎక్తా అగాదినేత మిలింద్ ఎక్బోటే, శివప్రతిష్టాన్‌కు చెందిన శంభాజీ భిడేలపై కేసులు నమోదు చేసింది. భీమా కొరేగాంవ్‌లో అల్లర్లకు వీరే మూలకారణమని ఎస్‌సిఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులు నమోదు చేసింది. అలాగే గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేష్ మేవాని, జెఎన్‌టియు విద్యార్థినేత ఉమర్ ఖలీద్‌పై కూడా పూణెలో కేసులు నమోదుచేసారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ఉద్రిక్తతలను మరింతగా రెచ్చగొట్టారని ఈ కేసులు నమోదయ్యాయి. 2017లో శివసేన టికెట్‌పై ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన ఎక్బోటే మాజీ కార్పొరేటర్. ఈ సంఘటనపై ఆయన మాట్లాడుతూ కొన్ని సంఘాలు కావాలనే పని గట్టుకుని హిందూత్వ సంఘాలపై ఆరోపణలు నెట్టి వేస్తున్నాయని, తనకు కానీ, తన సంఘానికి కాని దళితులు, దళితేతరులున్న భావన ఏనాడూ లేద న్నారు. ఇక మరో నిందితుడు భిడే స్పందించేందుకు అందుబాటులోకి రాలేదు. వీరిద్దరిపైనా ఆరోపణలుచేస్తూ బహుజన్‌రిపబ్లికన్ సోషలిస్టు పార్టీకి చెందిన సభ్యుడు అనితా సవాలే చేసిన ఫిర్యాదుమేరకు కేసులు నమోదుచేశారు. ఈకేసును శిఖార్‌పూర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీచేసారు. భీమా కొరేగావ్ ప్రాంతం ఈ పోలీసుస్టేషన్ పరిధిలోకి వస్తుంది. ఇక మేవానీ, ఖలీద్‌లపై విశ్రాంభాగ్ పోలీసుస్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. ముందు రోజు ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ మాట్లాడుతూ ఇదంతా బయటిశక్తులపనేనని అన్నారు. భారిప బహుజన్ మహాసంఘ్‌నేత ప్రకాష్ అంబేద్కర్‌సైతం హిందూత్వ శక్తులపనేనని ఎక్బోతే, భిడే పేర్లను ప్రస్తావించారు. జనవరి ఒకటిన చోటు చేసుకున్న బీమాకొరేగావ్ సంఘటనలు రానురానూ ముంబయి నగరానికి ఎగబాకాయి. ఆర్‌పిఐ కార్యకర్తలుగా చెపుతున్న కొందరు ఆందోళనకారులు రైల్ రోకో, రోడ్డురోకోలను నిర్వహించడంతోపాటు కొన్ని బస్సులనుసైతం ధ్వంసం చేసారు. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు అప్రమత్తమై ఆందోళన కారులను చెదరగొట్టారు. అంతేకాకుండా ముంబయి బంద్‌కు సంబంధించి నాయకులు పిలుపు ఇవ్వడంతో బుధవారం ప్రశాంతంగా కొనసాగిందని పోలీస్ యంత్రాంగం వెల్లడించింది. పాఠశాలలు, కళాశాలలు పనిచేసాయి. స్కూలు బస్సులు మాత్రం రోడ్లపైకి రాలేదు. రైల్వే ట్రాక్‌ల పైకి ఎగబడి ఆందోళనకారులు నినాదాలుచేసి తమ పార్టీ పతాకాలను ఎగురవేసి థాణే, పాల్ఘర్ జిల్లాల్లో రైలు రోకోలు నిర్వహించారు. ఔరంగాబాద్ వర్సిటీలో జరగాల్సిన పరీక్షలు రీషెడ్యూలు చేస్తామని ప్రకటించారు. అలాగే ఇంటర్నెట్ సేవలు సస్పెండ్ చేసారు. థాణే, నాగ్‌పూర్, పూణే ఇతర నగరాల్లో షాపులు వ్యాపార సంస్థలను మూసివేసారు. కోస్తా కొంకణ్ ప్రాంతంలో పూర్తిగా బంద్ పాటించారు. మరాట్వాడా ప్రాంతంలోని దళితుల పట్టున్న ప్రాంతాలు బీడ్, లాతూర్, సోలాపూర్, జలగావ్, ధూలే, అహ్మద్‌నగర్, నాసిక్, పాల్ఘర్‌లలో పూర్తి బంద్ జరిగింది. కొన్నిచోట్ల వాహనాలపై రాళ్లు రువ్వడంతో బస్సుల అద్దాలు పగిలాయి. గడచిన మూడున్నరేళ్ల నుంచి దళితులపై దాడులు పెచ్చుమీరాయని కాంగ్రెస్‌నేత గులాం నబీ ఆజాద్ విమర్శించారు.

ముంబయి అల్లర్లు ఆర్‌ఎస్‌ఎస్, హిందూ శక్తుల పనే!

లోక్‌సభలో కాంగ్రెస్‌నేత మల్లిఖార్జున ఖర్గే ధ్వజం




బుధవారం లోక్‌సభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సీనియర్‌నేత మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ, జనవరి 3: మహారాష్ట్రలో జరిగిన ఘర్షణలకు మూలకారణం ఆర్‌ఎస్‌ఎస్ ఇతర హిందూత్వ శక్తులపనేనని ఈ సంఘటనలు, ఉద్రిక్తతలపై పూర్తి న్యాయవిచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని అన్నారు. లోక్‌సభ జీరో అవర్‌లో ఈ అంశాన్ని ఒత్తిడి తెచ్చి మరీ ప్రస్తావించారు. కాంగ్రెస్ నాయకుడు మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పైనే తన విమర్శలు సంధించారు. ప్రధాని ఈ సంఘటనలపై ఎందుకు మౌనంగా ఉన్నారో స్పష్టం చేయాలని పట్టుబట్టారు. ఆర్‌ఎస్‌ఎస్‌తోపాటు కరుడుగట్టిన హిందూత్వశక్తులు ఈ హింస వెనుక పాత్రధారులని ఆయన విమర్శించారు. మరాఠాలు, దళితులమధ్య చిచ్చురేపి పబ్బంగడుపుకోవాలని ఈ శక్తులు కుట్రలు చేస్తున్నాయని ఖర్గే విమర్శించారు. అంతేకాకుండా బిజెపి సభ్యులు తీవ్రనిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేయడంతో ఖర్గే ఒక దశలో తన చేతిలో ఉన్న కాగితాలనుసైతం చించి ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సంఘటనపై ప్రధాని మోడీ ఎందుకు మౌనం వహించారని, దళితుల సంఘటనలపై నిరంతరం మోడీ మౌనంగానే ఉంటున్నారని, దళిత సమస్యలపై మోడీ మౌనీ బాబాగా మారిపోయారని ఖర్గే విమర్శించారు. బిజెపి అధికారంలో ఉండగా గుజరాత్‌లో కూడా ఈ సంఘటనలు చోటుచేసుకున్నాయని అన్నారు. అనేక రాష్ట్రాల్లో దళితులపై దాడులు జరిగినా ఎన్‌డిఎ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదన్నారు. ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి ఎంపిలు తీవ్రనిరసన వ్యక్తం చేసారు. పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి అనంత్‌కుమార్ కాంగ్రెస్ ఆరోపణలను కొట్టిపారేసారు. ఈ సంఘటనను సాకుగా తీసుకుని కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని అన్నారు. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోవడంతో దళితుల ఓట్లను రాబట్టుకునేందుకు పార్టీపరంగా రాజకీయం చేస్తూ కుట్రలు చేస్తోందని అన్నారు. ఈ సంఘటన ఆధారంగా కాంగ్రెస్ రాజకీయ మైలేజీ సాధించాలని చూస్తోందన్నారు. దీనిపై కాంగ్రెస్ ఎంపిలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ లోక్‌సభ వెల్‌లోకి దూసుకువచ్చి బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించ వద్దంటూ నినాదాలు చేసారు. దేశవిభజనను ఆపండి, ప్రధాని నోరు విప్పాలని డిమాండ్ చేసారు. అంతకుముందు బిజెపి ఎంపిలు ఖర్గే ప్రసంగానికి అడ్డుతగలడం, ఖర్గే తన చేతిలోని కాగితాలను చింపివేయడంవంటివి చేయడంతో ఆ తర్వాత స్పీకర్ సుమిత్రా మహాజన్ ఖర్గేకు నచ్చచెప్పారు. గుజరాత్, మహారాష్ట్రల్లో కూడా దళితులపై ఇవే సంఘటనలు పునరావృతమయ్యాయని బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే హింస నెలకొంటున్నదని, దళితుల పైనే లక్ష్యంగా దాడులు చేస్తున్నట్లు ఆరోపించారు. అంతేకాకుండా కొన్ని నియంతృత్వశక్తులు దళితులను ఎల్లవేళలా అణిచివేసేందుకే చూస్తున్నాయని సమాజంలో అట్టడుగుననే ఉంచాలని కుట్రలు చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. భీమా కొరేగావ్ యుద్ధం 200వ వార్షికోత్సవం సందర్భంగా పూణెలో ప్రారంభమైన హింసాత్మక సంఘటనలు చిలికిచిలికి ముంబైకు పాకాయి. దీనికితోడు ముంబైలో అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్ ముంబై బంద్‌కు పిలుపునివ్వడంతో ప్రస్తుతం ముంబైలో స్మశాన వాతావరణం అలుముకుంది.

ఒకరికి పార్టీ నుంచి, ఇద్దరు బయటి వ్యక్తులకే ప్రాధాన్యం

ఆప్ రాజ్యసభ స్థానాలకు ఎంపిక పూర్తి



బుధవారం న్యూఢిల్లీలో వివరాలు వెల్లడిస్తున్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియా

న్యూఢిల్లీ, జనవరి 3: ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపిలుగా ముగ్గురు ప్రతినిధులను ఎంపిక చేసింది. బుధవారం పార్టీ సంజయ్ సింగ్, సుశీల్ గుప్తా, ఎన్‌డి గుప్తాలను రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లు ప్రకటించింది. అయితే ముందు నుంచి రాజ్యసభ అభ్యర్థిత్వంపై ఆశలుపెంచుకున్న కుమార్ విశ్వాస్ ఆప్ నిర్ణయంపట్ల నిస్ప్రహను వ్యక్తం చేసారు. నిజాలు మాట్లాడినందుకే తనకు శిక్ష వేసారని ఆయన అన్నారు. రాజకీయ వ్యవహారాల పార్టీ కమిటీ సమావేశం అనంతరం ఆప్ జాతీయ కన్వీనర్ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈ ఎంపిక చేసారు. పార్టీ ఎమ్మెల్యేల సమావేశం కూడా పిఎసి భేటీకి ముందు నిర్వహించారు. అన్ని రకాల చర్చలు, సంప్రదింపుల తర్వాత ఎనిమిది మంది పేర్లను పిఎసి పరిశీలనకు వచ్చాయి. ఐసిఎఐ మాజీ అధ్యక్షుడు పార్టీనేత సంజయ్‌సింగ్, సామాజిక కార్యకర్త నారాయణ్ దాస్ గుప్తా, సుశీల్ గుప్తాలను రాజ్యసభకు పంపించాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సిఎం పిఎసి సభ్యులు మనీష్ శిసోడియా వెల్లడించారు. మొత్తం తొమ్మిది మంది పిఎసి సభ్యుల్లో ఎనిమిది మంది సమావేశానికి హాజరయ్యారని, ముగ్గురు పేర్లను వారు ఆమోదించారని ఒక సభ్యుడుమాత్రం ఇద్దరి పేర్లను ప్రతిపాదించినట్లు వెల్లడించారు. నామినీల పేర్లు వెల్లడైన వెంటనే రాజ్యసభ అభ్యర్థిత్వంకోసం ఆశపడుతున్న కుమార్ విశ్వాస్ కేజ్రీవాల్‌పై విమర్శల దాడి చేసారు. పార్టీలో కొనసాగడం ఇక కష్టమని, కేజ్రీవాల్‌ను విభేదిస్తే పార్టీలో మనుగడ కష్టమేనన్నారు. డా. కరణ్‌సింగ్, జనార్ధన్ ద్వివేది, పర్వేజ్ హాష్మీల పదవీకాలం పూర్తి అవుతుండటంతో ఢిల్లీనుంచి వీరిని పంపించేందుకు ఆప్ పార్టీ ఎంపిక చేసింది. పదవీ కాలం పూర్తవుతున్న ఎంపీలందరూ కాంగ్రెస్ పార్టీకి చెందినవారే. ఈ నెల 27తో వీరి పదవీకాలం పూర్తవుతోంది. అధికారంలోని ఆప్ పార్టీ 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీలో 66 మంది సభ్యులతో పాలన పగ్గాలు చేపట్టడంతో మూడు రాజ్యసభ సీట్లను గెలుచుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఉత్తర ప్రదేశ్‌లో క్షేత్రస్థాయి నుంచి పనిచేసిన వ్యక్తి అయినందున సంజయ్‌సింగ్‌ను నియమించామని, ఆర్థికశాస్త్రం, ప్రభుత్వ విధానాలపై నారాయణ్‌దాస్ చేసిన సేవలకుగాను ఆయన్ను అభ్యర్థిగా నియమించినట్లు సిసోడియా వెల్లడించారు. ఇక ఆరోగ్యం, విద్యా రంగాల్లో సుశీల్‌గుప్తా సేవలకు గుర్తుగానే ఆయన్ను రాజ్యసభకు ఎంపిక చేసామని సిసోడియా వెల్లడించారు. మొత్తం 15 వేల మంది అణగారిన, నిరుపేద వర్గాలకు చెందిన చిన్న పిల్లలకు ఢిల్లీ, హర్యానాల్లో విద్యాబుద్ధుల ఎనేర్పించిన వ్యక్తి గుప్తా అని సిసోడియా వెల్లడించారు. సుశీల్‌గుప్తా వాస్తవానికి బిజినెస్ మ్యాన్ గంగా గ్రూప్ సంస్థలను ఆసుపత్రులను నిర్వహిస్తున్నారు. 2013లో కాంగ్రెస్ టికెట్‌పై మోతీనగర్ నుంచి పోటీచేసి ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి 2017 నవంబరులో పార్టీనీ వీడారు. రాజ్యసభకు అభ్యర్థుల ఎంపిక ఆప్ పార్టీలో దుమారం లేపింది. కుమార్ విశ్వాస్ ముంద ఎనుంచీ రాజ్యసభకు తహతహలాడారు. విశ్వాస్ ఈ విషయమై అగ్రనాయకత్వంతో విభేదించారు కూడా. దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్‌లో ఉన్న పార్టీ కేంద్ర కార్యాలయాన్ని విశ్వాస్ మద్దతుదారులు చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేసారు. ఎగువసభకు విశ్వాస్‌ను పంపించాలని పట్టుబట్టారు. గడచిన ఏడాదిన్నర కాలంగా రాజకీయ వ్యవహారాల కమిటీ లేదా తన పెద్దన్న అరవింద్ కేజ్రీవాల్ నిర్ణయాలు బాధను కలిగిస్తున్నాయని, పంపిణీ, జెఎన్‌యు వివాదం పైనా కేజ్రీవాల్ నిర్ణయాలు బాధాకరంగా ఉన్నాయని ఏదైనా నిజం మాట్లాడితే తనలాంటి వారిని శిక్షిస్తున్నారని, ఇపుడు తనకు నిజం మాట్లాడినందుకే పదోన్నతిలేని శిక్ష వేసారన్నారు. రాజ్యసభకు పార్టీకి సంబంధం లేని వ్యక్తులను ఎంపికచేయాలని పిఎసి నిర్ణయించింది. ఒకరిని పార్టీనుంచి, మరో ఇద్దరిని బయటివారిని తీసుకోవాలని నిర్ణయించినా ఆ తర్వాత ముగ్గురినీ బైటివారికే కట్టబెట్టారన్నారు సిసోడియా మాట్లాడుతూ ఇద్దరు బయటి వ్యక్తుల పేర్లను క్షేత్రస్థాయి నుంచి పనిచేసిన వారిని ఎంపిక చేసామన్నారు. ఏడుగురి అభ్యర్థులను తిరస్కరించిన తర్వాత పార్టీ నేతల అభ్యర్థిత్వాన్ని పరిశీలించింది. అందువల్లనే ఒకు పార్టీ వ్యక్తి అయితే ఇద్దరు బైటి వ్యక్తులను పంపించడం మంచిదని నిర్ణయించారు. పార్టీ బైట వ్యక్తులుగా ముందు ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్, కేంద్ర మాజీ మంత్రులు యశ్వంత్ సిన్హా, అరుణ్‌శౌరీ, సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి టిఎస్ ఠాకూర్ పేర్లను పరిగణనలోకి తీసుకున్నా.. ఆప్ నిర్ణయాలను వారు వ్యతిరేకించారు. ఆ తర్వాత పార్టీ నేతలు అశుతోష్, అఆశిష్ ఖైతాన్, ఆతిషి మార్లేనా, రాఘవ్‌ఛద్దా, పంకజ్ గుప్తా, పృథ్విరెడ్డి, ఆశిశ్ తల్వార్, దిలీప్ పాండే, దీపక్ బాజ్‌పాయ్, సంజయ్‌సింగ్‌ను పరిశీలిస్తే.. సంజయ్‌సింగ్ పేరును మాత్రమే ఏకగ్రీవంగా ఎంపికచేసేందుకు వీలైందని ఉప ముఖ్యమంత్రి సిసోడియా వెల్లడించారు.

లోక్‌సభలో ఒబిసి సవరణ బిల్లు

అర్ధాంతర చర్చలతో సభ వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 3: ఒబిసి బిల్లును ప్రభుత్వం లోక్‌సభలో బుధవారం ప్రవేశపెట్టింది. గడచిన రాజ్యసభ సమావేశంలో ఈ బిల్లుకు ప్రతిపాదించిన సవరణలపై చర్చలుజరిగిన తర్వాత అధికార బిజెపి ప్రతిపక్షాలను దుయ్యబట్టింది.ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి కృషిచేస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని విమర్శించింది. ఈ బిల్లుద్వారా ముందు ఒబిసి కమిషన్‌కు రాజ్యాంగహోదా లభిస్తుంది. లోక్‌సభలో ముందు ముసాయిదా బిల్లును ఆమోదించిన తర్వాత ఎగువసభ రాజ్యసభలో కొన్ని సవరణలను ప్రతిపాదించారు. బుధవారం లోక్‌సభలో 123వ రాజ్యాంగసవరణ బిల్లు 2017కు తెచ్చిన సవరణలపై కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్, టిఎంసి సభ్యులు కళ్యాణ్ బెనర్జీలపై తీవ్ర వాగ్యుద్ధంజరిగింది. దీనితో లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను గురువారంనాటికి వాయిదా వేసారు. ఇతర పార్టీల అభిప్రాయాలను బిజెపి పరిగణనలోనికి తీసుకోవడంలేదని, ఒబిసి బిల్లుపట్ల ఒబిసిలకు ఒరిగే న్యాయంలేదని, అందుకే గుజరాత్ ఎన్నికల్లో ఒబిసిలు వ్యతిరేకించారని బెనర్జీచేసిన ఆరోపణలపై సింగ్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. లోక్‌సభలోప్రతిపక్షాలను హెచ్చరిస్తున్నారని, పేర్లుపెట్టి వ్యతిరేకిస్తున్నట్లు బెనర్జి ఆరోపించారు. తీవ్ర వాగ్యుద్ధం జరగడంతో లోక్‌సభవాయిదాకు దారితీసింది. అంతకుముందు సామాజిక న్యాయం సాధికారత మంత్రి తావర్‌చెంద్ గెహ్లాట్ ఈ బిల్లును సలోప్రవేశపెట్టారు. రాజ్యసభలో చేపట్టిన సవరణ లను తిరస్కరించేందుకు ఈబిల్లుకు సవరణలు తెచ్చారు. వెనుకబడిన తరగతులకు నేషనల్ కమిషన్‌నియామకంపై తమనివేదికనురాష్ట్రప్రభుత్వాలు, లేదా రాష్ట్రాలు నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని, అంతేకానీ గవర్నర్లకు కాదని వాస్తవ బిల్లు లోక్‌సభలో వర్షాకాల సమావేశాల్లోనే ఆమోదించినట్లు వెల్లడించారు. నేషనల్ కమిషన్‌లో ఒకమహిళ, ఒకమైనార్టీ కులాల ప్రతినిధి ఉండాలని డిమాండ్‌చేశాయన్నారు. అంతేకాకుండా ప్రతిపక్షం చేసిన సూచనలను చేర్చామని, అయితే మహిళలకు కేటాయించామని, ఇప్పటికే మైనార్టీ కమిషన్ ఉన్నందున నేషనల్ బిసి కమిషన్‌లో మైనార్టీలకు అవసరం లేదని అన్నారు. దీనితోప్రతిపక్షం క్లాజ్3ని తొలగించాలని పట్టుపట్టింది. ఒబిసిల సమస్యలు పరిష్కరించేందుకుగానుప్రత్యేకమంత్రిత్వశాఖ ఉండాలని కాంగ్రెస్‌కు చెందిన రాజీవ్ సాతవ్ పేర్కొన్నారు. జనాభాలో 52శాతం ఒబిసిలున్నందున కమిషన్‌లో ఐదుగురికి మించిన సభ్యులుండాలని మరింతగా ప్రాతినిధ్యం పెరగాలని కోరారు. ప్రభుత్వం ప్రతిపక్షాలు ఇచ్చే మంచిసూచనలను అమలుచేయాలని కోరారు. బిజెపికి చెందిన గణేశ్ సింగ్‌మాట్లాడుతూ ప్రభుత్వం ఒబిసిల సాధికారతకోసం కృషిచేస్తోందని, ఈ బిల్లు ప్రవేశపెట్టడంలోనే ఆంతర్యం తెలుస్తుందన్నారు. అంతేకాకుండా జనాభా గణాంకాలను బహిరంగపరచాలని, దీనివల్ల ఒబిసి జనాభా ఎంతుందో కూడా తెలుస్తుందన్నారు. ఒబిసిలకు కోటాపరంగా మాట్లాడుతూ అనేకప్రభుత్వ సంస్థలు ఈ కోటాను అమలుచేయడంలేదని, ఎఐఐఎంఎస్ పాట్నాలో ఇదేతీరు అమలవుతోందన్నారు. అనేక చోట్లఒబిసి అభ్యర్థులు మెరిట్‌లో వచ్చినా వారిని రిజర్వుకేటగిరిలో జమచేస్తున్నారని అయినా వారికి ఉద్యోగాలు రావడంలేదన్నారు. క్రీమిలేయర్ విధానాన్ని తొలగించాలని, కొంతపరిమితిమేరకు ఉన్న కుటుంబ ఆదాయం పరిధి దాటినతర్వాత ఒకసారి రిజర్వేషన్ పొందినవారికి తిరిగి రిజర్వేషన్ సదుపాయం అందకూడదని అన్నారు. టిఎంసి ఎంపి బెనర్జీ బిజెపిపై ధ్వజమెత్తుతూ ఒబిసిలకు తామే అన్నీ కల్పించినట్లు మాట్లాడుతోందని, బిజెపి సభ్యులు సభలో ఎన్నికల ప్రసంగాలుచేస్తున్నారని పేర్కొన్నారు.


బీమా కొరెగావ్‌పై అట్టుడికిన రాజ్యసభ



బుధవారం రాజ్యసభలో ప్రతిపక్షాల నిరసన

న్యూఢిల్లీ, జనవరి 3: మహారాష్ట్రలో చోటుచేసుకున్న హింసాత్మక సంఘటనలపై బుధవారం రాజ్యసభలో కాంగ్రెస్ దుమారంరేపింది. బీమా కొరేగావ్‌లో జరిగిన ఘర్షణల్లో దళిత యువకుని మృతి పలువురు దళితులకు గాయాలైన సంఘటనతోపాటు, ముంబైలో చోటుచేసుకున్న అల్లర్లకు బాధ్యత బిజెపి, శివసేన ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. సభా కార్యక్రమాలు ప్రారంభం కాగానే కాంగ్రెస్ నేతలు పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేసారు. జీరో అవర్‌లో మహారాష్ట్ర అలర్లపై చర్చించాలని పట్టుబట్టారు. సభా చైర్మన్ వెంకయ్యనాయుడు మధ్యాహ్నం వరకూ సభను వాయిదా వేసారు. మళ్లీ సభా కార్యక్రమాలు ప్రారంభించిన వెంటనే ప్రతిపక్షసభ్యులు మళ్లీ నిరసన ప్రారంభించారు. దళితులపై జరుగుతున్న హింస, దాడులపై చర్చించాలని పట్టుబట్టారు. తిరిగి మధ్యాహ్నం రెండు గంటలవరకూ సభను వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు. రాజ్యసభ టివి ప్రత్యక్ష ప్రసారాలను నిలిపివేయాలని ఛైర్మన్ సూచనతో వాటిని నిలిపివేసారు. సోమవారం బీమా కొరేగావ్‌లో జరిగిన ఉద్రిక్తత దాడుల కారణంగా 28ఏళ్ల రాహుల్‌ఫతంగాలే దళిత యువకుని మృతితోపాటు పలువురికి తీవ్రగాయాలైన సంగతి తెలిసిందే. ఈ అల్లర్లను అదుపు చేయడంలో మహారాష్ట్ర బిజెపి, శివసేన ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, సెక్యూరిటీ వైఫల్యంవల్లనే హింసకుదారితీసిందని ఎన్‌సిపి విమర్శించింది.

చక్కెర మాయా బజార్‌లో చెరుకు రైతు బేజార్



గత దీపావళి నాటికి క్వింటా చక్కెర రూ.3500 వరకు ధర పలకగా ఇప్పుడు రూ. 3100 కు మించి ధర పలకడం లేదు. ఇది ఇంకా రూ.2900 కు తగ్గవచ్చని అంటున్నారు. ఈ చెక్కెర సంవత్సరంలో 2.51 కోట్ల టన్నుల చక్కెర ఉత్పత్తి కావచ్చని భారత చక్కెర మిల్లులసంఘం అభిప్రాయ పడుతోంది. ఇక తెలంగాణ రాష్ట్రషాన్ని పరిశీలిస్తే మొత్తం ఏడు ప్రయివేట్ చక్కెర కర్మాగారాలు గానుగ ఆడుతున్నాయి. అయితే టన్నుకు చెల్లించే ధర అన్ని మిల్లుల్లో ఒకేలా ఉండడం లేదు. ఒకమిల్లులో టన్నుకు రూ.2550 మాత్రమే చెల్లిస్తుండగా మిగతా మిల్లుల్లో రికవరీ శాతం ఆధారంగా రూ.2700 నుండి 3005 వరకు చెల్లిస్తున్నారు.

రెక్కలు ముక్కలు చెసుకుని చెరకు పంటను ఎంతగా పండించినా రైతుకు గిటుబాటు ధర లభించడం లేదు. చక్కెర మాయా బజార్‌లో చెరకు రైతు బజార్ అవుతున్నాడు. టన్ను చెరుకు పండించాడానికి రూ.3300 వరకు వ్యయం అవుతున్నా రైతుకు దక్కేది మాత్రం రూ.3 వేల లోపే ఉంటోంది. కొత్తగా పండిన చెరకును భారీగా గత నెల రోజులుగా చక్కెర కర్మాగారాలకు తరలిస్తున్నా లక్షల టన్నుల చక్కెర పాత నిల్వలు పేరుకు పోవడంతో టోకు మార్కెట్‌లో డిమాండు లేదని చెప్పి వ్యాపారులు ధరలు తగ్గించేస్తున్నారు. గత ఏడాది 2.03 కోట్ల టన్నుల చక్కెర ఉత్పత్తి అయింది. 40 లక్షల టన్నుల చక్కెర పాత నిల్వలు పేరుకు పోయాయని వ్యాపారులు చెబుతున్నారు. గత దీపావళి నాటికి క్వింటా చక్కెర రూ.3500 వరకు ధర పలకగా ఇప్పుడు రూ.3100 కు మించి ధర పలకడం లేదు. ఇది ఇంకా రూ.2900 కు తగ్గవచ్చని అంటున్నారు. ఈ చక్కెర సంవత్సరంలో 2.51 కోట్ల టన్నుల చక్కెర ఉత్పత్తి కావచ్చని భారత చక్కెర మిల్లులసంఘం అభిప్రాయపడుతోంది. ఇక తెలంగాణ రాష్ట్రాన్ని పరిశీలిస్తే మొత్తం ఏడు ప్రయివేట్ చక్కెర కర్మాగారాలు గానుగ ఆడుతున్నాయి. అయితే టన్నుకు చెల్లించే ధర అన్ని మిల్లుల్లో ఒకేలా ఉండడం లేదు. ఒకమిల్లులో టన్నుకు రూ. 2550 మాత్రమే చెల్లిస్తుండగా మిగతా మిల్లుల్లో రికవరీ శాతం ఆధారంగా రూ.2700 నుండి 3005 వరకు చెల్లిస్తున్నారు. చక్కెర రికవరీ 9.5 శాతం వరకు ఉంటే టన్నుకు రూ.2550 వరకు ధర చెల్లించాలని కేంద్రం స్పష్టం చేసింది. ఇంతకన్నా ఎక్కువగా ఉంటే ఒక్కో శాతానికి రూ.268 వంతున చెల్లించక తప్పదు. గత ఏడాది వరకు రికవరీ శాతంపై చెల్లించే ధరకు అదనంగా రూ.300 టన్నులు చెల్లించేవి. కానీ ఇప్పుడు డిమాండు లేనందున గత ఏడాది మాదిరిగా చెల్లించ లేమని మిల్లులు చెబుతున్నాయి. మిల్లులకు చెరకును రైతు అందించిన 15 రోజుల్లోనే రైతు బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ చేయాలని నిబంధన ఉన్నా ఎన్ని మిల్లులు ఈ నిబంధన పాటిస్తున్నాయో ప్రశ్నార్థకమే. ఈ క్రషింగ్ సీజన్‌లు తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షల టన్నుల వరకు మిల్లులకు చెరకు వస్తుందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటికి 7.40 లక్షల వరకు క్రషింగ్ జరిగింది.

చక్కెర పరిశ్రమలోని చిక్కులను రెండు విభాగాలుగా విశ్లేషించవచ్చు. సహజమైన అంశాలు, విధానపరమైన అంశాలు, వీటిని పరిగణించే ముందు 2013 ఏప్రిల్‌కు ముందు, ఏప్రిల్ తరువాత విధానపరమయిన నేపథ్యాలను ప్రస్తావించవలసి ఉంటుంది. దీన్ని రంగరాజన్‌కు ముందు, తరువాత పరిస్థితులను మననం చేసుకోక తప్పదు. భారతదేశ చక్కెర పరిశ్రమలకు పెద్ద సమస్య ఏంటంటే చక్కెరతో రాజకీయాలు చిక్కగా అల్లుకుపోవడ మే. దేశంలో పెద్దసంఖ్యలో రైతులు చెరకును సాగు చేస్తున్నారు. చెరకు ధరలో హెచ్చుతగ్గులు జరిగితేవాటి పరిణామాలు రాష్ట్ర ప్రభుత్వాలపై ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలపై ప్రభావం చూపిస్తాయి. నిత్యావసర సరుకుల చట్టంప్రకారంచక్కెరకూడానిత్యావసర సరకే. మరో పెద్ద సమస్య ఏంటంటే చెరకు ఉత్పత్తికి సంబంధించిన కాలానుగుణ మార్పులు. చెరకు సాగు కొన్నిసార్లు దెబ్బతినగా, మరికొన్నిసార్లు మంచి దిగుబడులు అంది స్తుంది. దీనివల్ల విధానపర నిర్ణయంతో ఇబ్బందులు ఏర్పడుతుం టాయి. చక్కెర ధరలు తరచుగా హెచ్చుతగ్గులకు లోనవుతుండడం తో ప్రభుత్వం ద్వంద్వ ధర వ్యవస్థను ప్రవేశపెట్టింది. లెవీ చక్కెర, చక్కెర స్వేచ్ఛా విక్రయ కోటా విధానాలను ఈ ద్వంద్వ విధానంతో ముడిపెట్టింది. ఈ విధంగా చేయడంతో ప్రతి చక్కెర మిల్లు తన పరిధిలోని కొంత ఏరియాను కేటాయించుకోగలిగింది. ఈ ఏరియా 15 నుంచి 25 కి.మీ పరిధి వరకు విస్తరించి ఉంటుంది. ఏ చక్కెర మిల్లు అయినా తన పరిధిలోని చెరుకునే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అలాగే చెరకు రైతులు కూడా తమ పరిధిలోని చక్కెర మిల్లులకే చెరకును అందించవలసి ఉంటుంది. చక్కెర మిల్లులు తాము ఉత్పత్తి చేసిన దాంట్లో కొంత ప్రభుత్వానికి విక్రయించవల సిన బాధ్యత ఉంది. దీన్నే లెవీ చక్కెరగా పిలుస్తారు. ఈలెవీ చక్కెరను రేషన్ షాపుల ద్వారా వినియోగదారులకు విక్రయించక తప్పదు. ఈ నిష్పత్తిని ప్రాథమికంగా 45:55గా నిర్ణయించారు. ఆ తరువాత 20:80 నిష్పత్తిగా సవరించారు. ఇదంతా 2013 ఏప్రిల్ ముందే రద్దు చేశారు. ప్రస్తుతం దేశంలోలెవీ చక్కెర అంటూ ఏదీ లేదు. లెవీచక్కెర విధానం ఉన్నప్పుడు చక్కెర మిల్లులు తాము ఉత్పత్తి చేసిన చక్కెర లో కొంత ప్రభుత్వానికి అప్పచెప్పవలసి వచ్చేది. మిగతా స్వేచ్ఛా విక్రయ కోటా చక్కెరను నెలలవారీగా వివిధ పాలకవర్గాల విధానాలతో విడుదలచేయవలసి వచ్చేది. ఈవ్యవస్థలో ప్రభుత్వం చక్కెర మిల్లులను బహిరంగ మార్కెట్‌లో ఏపాటిచక్కెరనునెలల వారీగా విక్రయిస్తున్నారు? అని శాసించేది. అదీ కూడా ప్రభుత్వం నిర్ణయించిన మేరకే విక్రయించాలి. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం, కమిషన్ ఆఫ్ అగ్రికల్చరల్ కాస్ట్స్ అండ్‌ప్రైజెస్ (సిఎసిపి) దేశీయ స్థాయిలో చెరకు ధరను నిర్ణయించేవి. దీన్నే మద్దతు ధర (గిట్టుబాటు ధర) అంటారు. ఏటా చక్కెర సీజన్ ప్రారంభానికి ముందు ఈ ధరను నిర్ణయిస్తారు. చెరకు రైతులను ప్రోత్సహించి సాగును పెంచడానికే ఈ గిట్టుబాటు ధర నిర్ణయమవు తుంది. ఈ ధర ప్రకారమే చెరకు రైతులకు చక్కెర మిల్లులు చెల్లింపు జరపాలి. కానీ కొన్ని రాష్ట్రాలు మిల్లులు గిట్టుబాటు ధర కన్నా ఎక్కువ ధర చెల్లించేలా చూస్తుంటాయి. ఈ విధంగా రాష్ట్రాలు నిర్ణయించే ధరను రాష్ట్ర మద్దతుధరగా పరిగణిస్తారు.

ఈసందర్భంగా ఉత్తరప్రదేశ్‌ను ఉదాహరణగా తీసుకోవచ్చు. ఈరాష్ట్రంలో ప్రభుత్వా లు రాష్ట్ర మద్దతు ధరను ఎన్నికల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అధికంగా నిర్ణయిస్తుంటాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో చెరకు సాగుపై రైతులు బాగా మొగ్గుచూపడం పరిపాటి అయింది. ఒక పక్క చెరకు సాగును రైతులు విస్తరించగా మరో వంక చక్కెర మి ల్లులు గిట్టుబాటు ధరను ఎక్కువ చెల్లించేలాఒత్తిడి బాగా పెరిగింది. ఫలితంగా రైతులకు చెల్లించవలసిన మద్దతు ధర బకాయిలు రికార్డు స్థాయిలో పరాకాష్ఠకు చేరుకున్నాయి. కొన్నేళ్ల క్రితం చెరకు ధరలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ ప్రమేయాన్ని నిరోధించడానికి కేంద్ర ఆహారశాఖ మంత్రి ఒకప్రతిపాదన చేశారు. కేంద్రప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకన్నా రాష్ట్ర ప్రభుత్వ మద్దతు ధర ఎక్కువగా ఉంటే ఆ విధంగా ప్రభుత్వాలు ధరను రైతులకు చెల్లించేలా చూడవచ్చు. కానీ మిల్లులకు బదులుగా అదనపు మొత్తాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే రైతులకు చెల్లించాలని ప్రతిపాదించారు. కానీ ఈ ప్రతిపాదన బుట్టదాఖలయింది.

వార్త రిసెర్చ్ డెస్క్

పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్

కెసిఆర్ పాలనను అనుసరిస్తున్న ఇతర రాష్ట్రాల సిఎంలు
డిప్యూటీ సిఎం మహమూద్‌అలీ, మంత్రి మహేందర్‌రెడ్డి

కొడంగల్,జనవరి 3ప్రభాతవార్త: అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణా రాష్ట్రం నంబర్ వన్ స్దానంలో నిలుస్తున్నదని డిప్యూటీ సీఎం మహిమూద్ అలీ,రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పి.మహెందర్‌రెడ్డిలు అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియాజకవర్గ కేంద్రంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ పరిధిలోని మసీదుల ఇమాం,మౌజన్‌లకు సీఎం కేసీఆర్ ప్రకటించిన గౌరవ వేతనాల చెక్కుల అందజేత కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా హాజరైన వారు మాట్లాడుతు మైనార్టీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత కల్పిస్తు సీఎం కేసీఆర్ చేస్తున్న కృషితో రాష్ట్రంలో మైనార్టీలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారని,నిజాంల కాలంలో సైతం అమలు కాని వినూత్న పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.40 సంవత్సరాల పాలన చేపట్టిన కాంగ్రెస్,టీడీపీ పార్టీలు ముస్లీంలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకున్నారని,ఏనాడు ముస్లీంలను అభివృద్ధి చేయాలనే ఆలోచన తలపెట్టలేదని ఆరోపించారు.తెలంగాణా రాష్ట్రం ఏరా ్పటుతో ముస్లీంల అభివృద్ధికి అనేక పథకాలను అమలు చేయడంతో పాటు ఉర్దు భాషకు ప్రాధాన్యత కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.ఉర్దు భాష అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ ముస్లీం విద్యార్దుల విద్యాబివృద్ధికి గాను రాష్ట్రం మొత్తంలో 204 ప్రత్యేక గురుకులాలను మంజూరీ చచేయడం జరిగిందన్నారు.అంతేగాక విదేశాల్లో చదువుకునే విధంగా నిధులు అందించడం,రంజాన్ వేడుకల్లో నూతన దుస్తువులు, ముస్లీం అడపడుచుల పెళ్ళిళ్ళకు షాదీముబారక్ పథకం ద్వారా రూ.75వేలు అందించి ముస్లీంల జీవి తాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు.సీఎం కేసీఆర్ ఉర్దు భాషపై అభిమానం ఉండడంతోనే ఉర్దుకు ప్రాధాన్యత కల్పిస్తు,ఉర్దు భాషను స్వయంగా మాట్లాడడం గర్వకారణమన్నారు. నిజాం కాలంలో ముస్లీంలకు ఎలాంటి ప్రాధాన్యత లభించేదో నేడు అంతకంటే రెట్టింపు ప్రాధానృతను కేసీఆర్ అందిస్తుండడం జరుగుతుందని గుర్తు చేశారు.దీంతో రాష్ట్రంలోని ముస్లీంలు కేసీఆర్‌కు ఎంతో రుణపడి ఉంటారన్నారు. మసీదులు,స్మశానవాటికలు,కమ్యూనిటీ భవనాలు,షాదీఖానాల పునరుద్దరణకు తెలంగాణా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నిధులను మంజూరీ చేయడం జరుగుతుందన్నారు.కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు వేలాదికోట్లు అందిస్తుండంతో ముస్లీంలకు ఆయనకున్న అభిమానం దీంతో స్పష్టమవుతుందన్నారు.మైనార్టీల అభివృద్ధికి గాను ఎస్సీ,ఎస్టీలతో సమానంగా ప్రత్యేక నిధులు మంజూరీ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను బడ్జెట్‌లో రూ.1000కోట్లు కేటాయించడం సీఎం పాలన దక్షతకు నిదర్శనమన్నారు.60 సంవత్సరాల పాటు వెనుకబడిన తెలంగాణా రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ కేవలం మూడున్నర ఏళ్ళలో తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తు దేశంలోనే నంబర్ వన్ స్దానంలో నిలుపాడని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అనుసరిస్తున్నారని గుర్తు చేశారు.ఉద్యమ కాలంలో ప్రత్యేక తెలంగాణా ఏర్పడితే కరెంట్ సరఫరా లేక తెలంగాణా అంధకారంలో మగ్గిపోయే పరిస్దితి తలెత్తుతుందన్న నాయకులకు నేడు కోతలు లేకుండా 24 గంటల పాటు నిరంతర ఉచిత కరెంట్ సరఫరాతో చెంపపెట్టు సమాధానంగా మిగిలిందన్నారు. ముస్లీంలకు 12 శాతం రిజర్వేషన్‌ల అమలు కోసం కేంద్రానికి నివేదించడం జరిగిందని,కేంద్రం సమ్మతించని పక్షంలో కోర్టు ద్వారా ముస్లీంలకు రిజర్వేషన్‌లు కల్పించేలా తెలంగాణా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అనంతరం నియోజకవర్గంలోని అన్ని మసీదుల ఇమాంలు,మౌజన్‌లకు గౌరవ వేతన చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి.నరేందర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు చెర్మేన్ మహ్మద్ సలీం,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,జెడ్పీ సంధ్యారాణి,ఎంపీపీ కన్నం దయాకర్‌రెడ్డి,మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చెర్మేన్ కృష్ణ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఇమాంలు,మౌజన్‌లకు చెక్కులను అందిస్తున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ

జోజిల్లా సొరంగంతో మూడు ప్రాంతాలకు కనెక్టివిటీ



కాశ్మీర్ లోని జోజిల్లాలో ఏర్పాడిన సొరంగం

న్యూఢిల్లీ,జనవరి 3: జమ్ముకాశ్మీర్‌లో సుమారు ఏడువేల కోట్లతో నిర్మించతలపెట్టిన సొరంగ మార్గానికి ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని కేబినెట్ కమిటీ ఆమోదించడంతో ఈ సొరంగం శ్రీనగర్, లేహ్, కార్గిల్‌ప్రాంతాలను కలిపేందుకు ప్రధాన మార్గంగా నిలుస్తుందని నిపుణులు చెపుతున్నారు. అన్ని వాతావరణాలకు అనుకూలంగా ఈ సొరంగ మార్గం పనిచేస్తుందని ఇంజనీర్ల అభిప్రాయం. లేహ్‌ప్రాంతంలో తరచూ మంచుచరియలు విరిగిపడుతుండటం వల్ల రవాణా మార్గాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. శ్రీనగర్ లేహ్ ప్రాంతంలో ఎన్‌హెచ్-1ఎను కలుపుతూ 95 కిలోమీటర్‌నుంచి 118వ కిలోమీటర్‌వరకూ జమ్ముకాశ్మీర్‌లో ఈసొరంగం నిర్మిస్తారు. జోజిలా సొరంగ ప్రాజెక్టును ఇపిసి పద్ధతిలో ఆమోదించినట్లు వెల్లడించింది. 14.5 కిలోమీటర్ల పొడవునా రెండులైన్ల, రెండువైపులా సిగ్నల్ వ్యవస్థతో నిర్మితం అవుతుంది. అయితే అప్రోచ్ రోడ్లను మినహాయిస్తే ఈసొరంగం అతిపెద్దప్రాజెక్టుగా నిలుస్తుందని నిపుణులు అంచనావేసారు. ఏడాదిలో ఆరునెలలపాటు మాత్రమే లేహ్‌ప్రాంతానికి రోడ్డు కనెక్టివిటీ ఉంటుంది. మిగిలిన మాసాల్లో కొండచరియలు విరిగిపడుతుండటంతో ఎక్కువ స్తంభించిపోతోంది. ఇందుకోసం జాతీయ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఈ ప్రతిపాదనలు తెచ్చింది. ఈ ప్రాజెక్టు రూ.6808.9 కోట్ల వ్యయం కాగలదని, ఏడేళ్ల కాలం నిర్మాణానికి వ్యవధి తీసుకుంటుందని ఇంజనీరింగ్ నిపుణులు తేలిచెప్పారు. అంచనా వ్యయంలోనే భూసేకరణ, పునరావాసం, ఇతర నిర్మాణ మందస్తు పనుల వ్యయం కూడా దాగి ఉంది. అంతేకాకుండా నిర్వహణ వ్యయం, నాలుగేళ్లపాటు భరించాలి. ఇక ఈ సొరంగ మార్గానికి అప్రోచ్‌రోడ్లను ప్రత్యేకంగా చేపట్టాల్సి ఉంటుంది. ఈ సొరంగం నిర్మాణం వల్ల జమ్ముకాశ్మీర్‌లోని వెనుబడిన జిల్లాలకు ఎంతోమేలుజరుగుతుందని అంచనా. జోజిలా సొరంగం వల్ల ఎక్కువ ఉపాధి అవకాశాలు స్థానికులకే లభిస్తాయని ప్రభుత్వం చెపుతోంది. కాశ్మీర్, లడక్‌లకు మంచి రోడ్డు కనెక్టివిటీపెరగడంతోపాటు పర్యాటకరంగం మరింత వృద్ధిచెందుతుందని, ట్రాఫిక్ రద్దీపెరుగుతుందని అంచనావేస్తోంది. దీనివల్ల రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు మరింతగా వెన్నుదన్నుగా ఈ సొరంగం ప్రాజెక్టు నిలుస్తుందని కేంద్రం చెపుతోంది.

ఐరాసలో హిందీ అధికార భాషకోసం కృషి చేస్తున్నాం

కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్

న్యూఢిల్లీ,జనవరి3,ప్రభాతవార్త: ఐక్యరాజ్య సమితిలో హిందీని ఒక అధికార భాషగా అమలు చేసేందుకు అయ్యే ఖరు ్చను భరించటానికి భారత్ సిద్దంగా ఉదని, అయితే ప్రస్తుతం ఐరాసలో ఉన్న నిబంధలనల వలన సాధ్యం కావటంలేదని విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ బుధవారం పార్లమెంటుకు చెప్పారు. ఇప్పుడు ఉన్న నిబంధనల ప్రకారం ఓ భాషను అధికార భాషగా గుర్తించి అమలు చేయటానికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమని అన్నారు. మొత్తం 193 సభ్యులున్న ఐరాసలో 129 సభ్యదేశాలు ఒప్పుకున్నప్పుడే హిందీ ఒక అధికార భాషగా గుర్తింపు పొంది అమలవుతుందని సుష్మాస్వరాజ్ లోక్‌సభలో మాజీ మంత్రి,కాంగ్రెస్ నాయకుడు శిశిథరూర్ ప్రశ్నకు సమా ధానంగా



చెప్పారు. ప్రభుత్వం హిందీ అమల య్యేందు అయ్యే ఖర్చునంతటినీ భరించటానికి సిద్ధ మని, సభ్యదేశాల అనుమతి తప్పనిసరి అవటం వల్ల వారి మద్దతును కూడకడటం భారత్‌కు కష్టం కాదని.. అయితే చాలా చిన్న దేశాలలో ఎక్కువ ఖర్చును వారు భరించలేరని అన్నారు.ఇప్పటికే ఫిజీ, మారిషస్,సరినామి, టినిడాడ్,టాగో దేశాలలో హిందీ ఒక అధికార భాషగా ఉందని సభకు చెప్పారు.



బుధవారం బిసి సాధికారత సమావేశంలో మట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం

జస్టిస్ చంద్రకుమార్

హైదరాబాద్, జనవరి3 ప్రభాతవార్త: రాజ్యాధికారమే లక్ష ్యంగా పోరాటం చేస్తే మనదే రాజ్యాధికారం అవుతుందని జస్టీస్ బి.చంద్రకుమార్ అన్నారు. బుధవారం హియాయత్ నగర్‌లోని బిసి సాధికారత భవన్‌లో సంస్థ ప్రధాన కార్యదర్శి కస్తూరి జయప్రసాద్ అధ్యక్షతన జరిగిన సావిత్రిబాయి పూలే 187వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాలొ ్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గొర్లు, బర్లు ఇచ్చి బిసి కులాలను పక్కదారి పట్టిస్తున్నదన్నారు. బిసి కులాలన్నీ ఏకతాటిపైకి వచ్చి రాజకీయాల్లో ముందుకు రావాలని ఆయన చెప్పారు. అన్ని పార్టీల్లోనూ అగ్ర వర్ణాలకు చెందిన వారే ప్రజా ప్రతినిదులగా ఉన్నారాని, రాజకీయాల్లో బిసిలకు సమన్యాయం జరగట్లేదని మండిపడ్డారు. ఓట్లు బిసి కులాలవి సీట్లు మాత్రం అగ్ర వర్ణాలవా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ప్రొ.ఐ.తిరుమలి, ప్రొ.మురళీ మనోహర్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి డా.చొప్పరి శంకర్ ముదిరాజ్, ఆరెకటిక సంఘం రాష్ట్ర ప్రతినిధి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆరు ఉగ్రవాద సంస్థలపై బ్రిటన్‌నిషేధం కొనసాగింపు!

లండన్,జనవరి 3: భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రకార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆరు సంస్థలపై బ్రిటన్ తన నిషేధాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఇండియన్ ముజాహదీన్ భారత్‌లో ఇస్లామిక్ స్టేట్ తరహా రాజ్యస్థాపనకు పనిచేస్తోందని, హింసాత్మకధోరణులతో భారత్‌లో షరియా చట్టాన్ని అమలుచేయాలని చూస్తోందని బ్రిటన ప్రకటించింది. జమ్ముకాశ్మీర్, ఖలిస్తాన్ ఉద్యమాలు నిర్వహిస్తున్న ఆరుగ్రూపుల కార్యకలాపాలపై బ్రిటన్ నిఘా పెంచి ఈ నిర్ణయం తీసుకుంది. అందుకోసమే వీటిని బ్రిటన్ తాను నిషేధించిన జాబితాలో పొందుపరిచింది. బ్రిటన్‌జాబితా ప్రకారంచూస్తే మొత్తం 74 ఉగ్రసంస్థలు వివిధ దేశాల్లో వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తేలింది. బ్రిటిష్ గడ్డపైనుంచి ఈ రెండు గ్రూపులు భారత్ వ్యతిరేక కార్యకలా పాలుని ర్వహిస్తున్నందున వీటిని నిషేధిత జాబితాలో చేర్చాలని భారత్ గత కొంతకాలంగా బ్రిటన్‌ను కోరుతూ వస్తోంది. 2001లోనే అంతర్జాతీయ సిఖ్ యువసమాఖ్యను నిషేధించింది. అయితే 2016లో నిషేధిత జాబితానుంచి తొలగించింది.ప్రస్తుత జాబితాలో బబ్బర్ ఖల్సా బ్రిటిష్ గడ్డపైనుంచే పనిచేస్తోంది. స్వతంత్రఖలిస్తాన్‌ను పంజాబ్‌ప్రాంతంలోనే ఏర్పాటుచేస్తామని సిక్ ఉద్యమాన్నిప్రేరేపిస్తోందని భారత్ బ్రిటన్‌కు ఫిర్యాదుచేసింది. నిషేధిత జాబితాలో ఉన్న ఆరు గ్రూపుల్లో జమ్ముకాశ్మీర్‌లోనే నాలుగు గ్రూపులున్నాయి. హర్కత్ ఉల్ జీహాద్ ఉల్ ఇస్లామి (2005)లోనే నిషేధించింది. హర్కత్ ముజాహిదీన్ 2001లో నిషేధించింది. జైషే ఇ మహ్మద్ ఖుద్దమ్




ఉల్ ఇస్లామ్ 2001లోను, కుల్ ను 2005లోను నిషేధి జాబితాలో చేర్చాలని భారత్‌పరంగా బ్రిటన్‌కు ప్రతిపాదనలు వెళ్లాయి. ఇక జమాత్ ఉల్ ఫుర్క్వాన్ 2005 అక్టోబరులో ఉగ్రప్రేరేపిత కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తేలింది. ఇక 2012లో ఇండియన్ ముజాహదీన్‌ను చేర్చింది. హింసాత్మక ధోరణులు, అతివాదధోరణులతో భారత్‌లో ఇస్లామిక్‌స్టేట్ తరహా రాజ్యస్థాపనతోపాటు షరియా చట్టాన్ని అమలుచేసేలక్ష్యంతో పనిచేస్తోందని బ్రిటన్ వెల్లడించింది. బ్రిటన్ ఉగ్రవాదచట్టం 2000 ప్రకారం ఉగ్రకార్యకలాపాలు, లేదా అతివాదం, హింసాత్మక ధోరణులున్న సంస్థలను జనజీవన స్రవంతిలో నిషేధిస్తుంది. బ్రిటన్ లేదా విదేశాల్లో కూడా ఇదే ఆంక్షలు పనిచేస్తాయి. అంతేకాకుండా వీటికి నగదు సమకూర్చడం,అలాగే స్థిరాస్తి కొనుగోళ్లు వంటి వాటిపై ఆంక్షలుంటాయి. ఈ సంస్థలు నిర్వహించే సమావేశాలకు మద్దతు, తోడ్పాటు, ఏర్పాట్లు చేసినా వారిపై కూడా చట్టపరమైన చర్యలకు ఆస్కారం కలుగుతుంది.

ఎల్‌ఎండి నుండి వదిలిన నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్

ప్రతినిధి.కరీంనగర్,జనవరి 3, ప్రభాతవార్త: కరీంనగర్ దిగువ మానేరు నుండి విడుదల చేసే ప్రతి నీటి బోట్టును రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అర్థికశాఖ మంత్రి ఈటేల రాజేందర్ అన్నారు. బుధవారం ఎంల్ఎండి నుండి దిగువకు నీటిని విడుధల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యాసంగి సీజన్‌లో సాగు నీరు అందించడానికి కట్టుదిట్టమైన ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లాకు త్రాగునీటి అవసరాల కోసం, కరీంనగర్ రైతాంగానికి సాగునీరు వదులుతున్నమని ఆయన తెలిపారు. రైతులు నీటిని వృదా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వరుదకాలువ, ఎస్సారెస్పీ కెనాల్ వెంబడి మోటర్లు పెట్టి నీటిని తోడివెయకుండా నిఘా పెట్టి చూడాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జరా



చేశామన్నారు. ఈ నీటిని ఎప్రిల్ మాసం వరకు అందించేలా ప్రణాళికలు సిద్దం చేశామని వరంగల్,కరీంనగర్ రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎంపి. బోయినపల్లి వినోద్‌కుమార్,మానుకోండూర్ ఎంఎల్ఎ రసమయి బాలకిషన్,కరీంనగర్ ఎంఎల్ఎ గంగుల కమాలాకర్, జడ్జి చైర్మన్ తుల ఉమ, ఎంఎల్‌సి నారాదాసు లక్ష్మన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల్లో ఎక్కువ ఆ మూడు రాష్ట్రాలవే..!

ఉత్తరప్రదేశ్, మహ్వారాష్ట్ర, ఢిల్లీలదే సింహభాగం

న్యూఢిల్లీ, జనవరి 3: ఫిర్యాదుల్లో ఎక్కువశాతం ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఢిల్లీలనుంచే ఎక్కువ అందుతున్నాయని, గత ఏడాది ఈమూడు రాష్ట్రాలనుంచే ఎక్కువ ఫిర్యాదులు అందినట్లు లోక్‌సభకు ప్రభుత్వం వివరించింది. మొత్తం మూడు లక్షల ఫిర్యాదులు ఉత్తరప్రదేశ్‌పైనే కేంద్రానికి అందాయి. మహారాష్ట్రపై 1.81 లక్షలఫిర్యాదులు, ఢిల్లీరాష్ట్రంపై 1,65,310 ఫిర్యాదులు అందాయి. జనవరి నుంచి 2017 నవంబరువరకూ ఈ మూడు రాష్ట్రాలు అగ్రభాగంలో నిలిచాయి. మానవవనరులవిభాగం సహాయ మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. ఈ ఫిర్యాదులన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ ఫిర్యాదుల పరిష్కార పర్యవేక్షణ వ్యవ్థకు అందినవే. వివిధ ప్రభుత్వరంగ సంస్తలపై ఈ ఫిర్యాదుల విభాగానికి వెల్లువలా అందుతున్నాయి. మొత్తం 17.28 లక్షల ఫిర్యాదులుఈ కేంద్ర వ్యవస్థకు అందినట్లు మంత్రి జితేంద్రసింగ్ వివరించారు. ఉత్తరప్రదేశ్‌లో 2.88 లక్షల ఫిర్యాదులు, వమారాష్ట్రలో 1.65 లక్షల ఫిర్యాదులను పరిష్కరించినట్లు మంత్రి వివరించారు. ఇక ఢిల్లీప్రభుత్వపరంగాచూస్తే మొత్తం 1,65,486 ఫిర్యాదులను పరిష్కరించినట్లు వెల్లడించారు. మరో 170 ఫిర్యాదులు అంతకుముందు సంవత్సరం నుంచి 2017కు బదలాయించినవని సింగ్ వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం నుంచి 2.41లక్షలు 2016లోను, 2015లో 1.36 లక్షల ఫిర్యాదులు అందాయి.

మహారా ష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా 206లో 1.71 లక్షలు, 2015లో 87,711 ఫిర్యాదులు వచ్చాయి. ఇక ఢిల్లీప్రభు త్వం 1.63 లక్షలు, 1.24లక్షలు వరుసగా రెండే ళ్లలో ఈఫిర్యాదులు వచ్చినట్లు కేంద్రమంత్రి లోక్ సభకు వివరించారు. 201లో 10.49 లక్షలు, 2016లో 14.83 లక్షల ఫిర్యాదులు అందాయి. బిజెపి పాలిత రాజస్థాన్ ప్రభుత్వంపై 91,926 ఫిర్యాదులు వచ్చాయి. మధ్యప్రదేశ్‌ప్రభుత్వంపై 81,275 ఫిర్యాదులు, గుజరాత్‌ప్రభుత్వంపై 77,650 ఫిర్యాదులు, ఛత్తీస్‌ఘర్‌ప్రభుత్వంపై 26,378 ఫిర్యాదులు అందాయని కేంద్రమంత్రి వివరించారు. కర్నాటక ప్రభుత్వపరంగా ఫిర్యాదుల్లో 88,074 ఫిర్యాదులు అందితే పశ్చిర మబెంగాల ప్రభుత్వంపై 85,440, హర్యానాపై 74,002,తమిళనాడునుంచి 71,225, బీహార్‌నుంచి 64,852, కేరళనుంచి 43,893, పంజాబ్ నుంచి 36,819, తెలంగాణనుంచి 33,037, జార్ఖండ్‌నుంచి 32,759, ఒడిశానుంచి 32,225, ఆంధ్రప్రదేశ్‌నుంచి 30,020 ఫిర్యాదులు గత ఏడాది జనవరి నవంబరు మధ్య కాలంలో అందాయి. ఇక ఉత్తరాఖండ్‌నుంచి 29,263 ఫిర్యాదులు, అస్సాంనుంచి 23,950ఫిర్యాదులు, హిమాచల్‌ప్రదేశ్‌నుంచి 12,991 ఫిర్యాదులు,జమ్ముకాశ్మీర్‌నుంచి 11,757 ఫిర్యాదులు, ఛండీఘర్‌నుంచి 9215ఫిర్యాదులు, గోవానుంచి 4182, త్రిపురనుంచి 3135 ఫిర్యాదులు వచ్చాయని సింగ్‌వివరించారు.

ఇక మేఘాలయపై 2233, పుదుచ్చేరిపై 2220,అండమాన్ నికోబార్ దీవుల నుంచి 2144ఫిర్యాదులు అందాయి. ఇక మణిపూర్‌ప్రభుత్వంపై 1544, అరుణాచల్‌ప్రదేశ్‌నుంచి 1002, నాగాలాండ్‌నుంచి 701, దాద్రానాగర్ హవేలినుంచి 674, సిక్కింనుంచి 585, దామన్ డయ్యూనుంచి 491, లక్షద్వీప్ పాలనా యంత్రాంగాలపై 104 వరకూ ఫిర్యాదులు అందినట్లు సహాయ మంత్రి వెల్లడించారు.

రజనీకోసం రాజీనామా చేసేశాడు!

చెన్నై, జనవరి 3, ప్రభాతవార్త: సూపర్‌స్టార్ రజనీ కాంత్ రాజకీయాల్లోకి వసు ్తన్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. త్వరలో పార్టీ వివరాలు ప్రకటిస్తానని డిసెంబర్ 31న వెల్లడించారు. ఈ నేపథ్యంలో '2.ఓ' సినిమాను నిర్మించిన లైకా ప్రొడక్షన్స్ క్రియేటివ్ హెడ్ రాజు సుందరం తన బాధ్యతలకు రాజీనామా చేశారు. రజనీ పార్టీలో చేరేందుకు మహాలింగం రాజీనామా చేసినట్లు కోలీవుడ్ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా మహాలింగం మాట్లాడుతూ 'రజనీతో కలిసి మూడేళ్లు పనిచేశారు. ఆయన వ్యక్తిత్వం, దూరదృష్టి నన్ను ఆకట్టుకున్నాయి. అందుకే లైకాకు రాజీనామా చేసి తలైవా రాజకీయ ఉద్యమంలో చేరాలని నిర్ణయించుకున్నా' అన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లోగా కొత్త పార్టీ స్థాపిస్తానని, తమ పార్టీ 234 స్థానాల్లోనూ పోటీ చేస్తుందని రజనీ తెలిపారు. డబ్బు, పదవి ఆశతో మాత్రం రాజకీయాల్లోకి రావడంలేదని పేర్కొన్నారు.

నివారించదగ్గ నేరాలపై కానరాని శ్రద్ధ

(డి.మురళీధర్ అమర్‌నాథ్, హైదరాబాద్)

రాష్ట్రంలో అనేక రకాల నేరాలు పెరిగిపోయినట్లు స్వయంగా పోలీసు గణాంకాలే చెబుతున్న నేపథ్యంలో ఈ వైఫల్యానికి పోలీసు శాఖ బాధ్యత వహించాల్సి వుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. నేరాల పెరుగుదలలో కొద్దిపాటి జాగ్రత్తలతో నివారించదగ్గవి 50 శాతానికి పైగా వుండడం ఒక ఎత్తయితే ఈ విషయంలో ప్రజల నుంచి స్పందన లేక పోవడం, పోలీసులు కూడా తమకెందుకులే అని మిన్నకుంటుండడం మరో ఎత్తుగా చెప్పాలి. పోలీసు పరిభాషలో నివారించదగ్గ నేరాలుగా ప రిగణించే పదికిపైగా నేరాల విషయంలో ప్రజల్లో ఆసక్తి లేక పోవడం, పోలీసులు కూడా ప్రజలను చైతన్యపరచలేక పోవడంతో నేరగాళ్ల రెచ్చిపోతూ ఎడా పెడా చోరీలు చేస్తూపోతున్నారు. ఆఖరుకు పశువులను అపహరిస్తున్న నేరగాళ్ల సైతం పోలీసులను సవాల్ చేసే స్థాయికి చేరడం చెప్పుకోదగ్గ అంశం. చోరీలకు పాల్పడుతున్న నేర స్థులు పట్టు బడుతున్న సమయంలో వారి నుంచి రికవరి అవుతున్న సొత్తు ఆశించిన స్థాయిలో వుండక పోవడం కూడా పోలీసుల వైఫల్యంగా విమర్శలు వస్తున్నాయి. నేరాల విషయం అలా వుంచితే ఏయేటి కాయేడు పెరిగిపోతున్న వైట్ కాలర్ నేరాల విషయంలో బాధితుల తప్పిదాలే ఎక్కువగా వుండడం గమనార్హం. అత్యాశపరుల కారణంగా వైట్ కాలర్ నేరగాళ్ల రెచ్చిపోతూ వందల కోట్ల రూపాయలను అప్పణంగా దోచుకుంటున్నారు. ఇక ఈ తరహా నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లకు కఠిన శిక్షలు వేయించ డంలో పోలీసులు పూర్తి స్థాయిలో సఫలీకృతులు కాలేక పోతుండడం మరో వెలితిగా చెప్పాలి.

పోలీసు పరిభాషలో నేరాలను పలు వర్గాలుగా మార్చారు. ఇందులో హత్యలతో కూడిన బందిపోటు దోపిడీలు, బందిపోటు దోపిడీలు, హత్యలు, అత్యాచారాలు, కి డ్నాపులు మొదటి కోవలో వుంటాయి. వీటిని తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తారు. అయితే మొదటి కోవలోకి వచ్చే నేరాల్లో కొన్నింటి నివారణలో పోలీసులు విజయం సాధించారని చెప్పాలి. ఇందులో ముఖ్యమైనవి హత్యలు. ఇవి 20.76 శాతం తగ్గింది. ఇక హత్యలతో కూడిన బందిపోటు దాడులు కూడా 48 శాతం తగ్గింది. బందిపోటు దోపిడీలు పది శాతం పెరిగినా నేరగాళ్ల సంఖ్య ఎక్కువగా వున్న సమయంలో దోపిడీలను కూడా బందిపోటు దోపిడీల కింద పరిగణిస్తుండడం వల్ల ఈ తర హా నేరాలు పెరిగాయని చెప్పాలి. తీవ్రమైన నేరాల్లో కిడ్నాపులు, దోపిడీలు, అత్యాచారాలు పెరగడం నిజంగా ఆందోళనకు గురిచేసే అంశ మేన నన డంలో ఎలాంటి సం దేహం లేదు. అయితే పోలీసు గణాంకాల్లో నేరాల సంఖ్య భారీగా పెరగడానికి కారణమైన దొంగతనాలు, చోరీలు, దాడులకు సంబంధించిన కేసులు విపరీతంగా వుండ డం విశేషం. గడచిన ఏడాది దొంగతనాల వరకు వస్తే 4367గానూ, చోరీలు 11121గానూ, దాడుల కేసులు 15168గానూ వున్నాయి. దీంతో పాటు చిన్నా చితక ఐ పిసి కేసులు 62,931 గా వున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన మొత్తం కేసుల సంఖ్య లక్షా ఏడు వేల 428గా వుండగా పైన పేర్కొన్న కేసులు 93 వేల 587గా వుండ డం విశేషం. అంటే మొత్తం కేసుల్లో 95 శాతం వరకు కొద్దిపాటి జాగ్రత్తలతో నివారించే వీలుందన్న మాట. ఉదాహరణకు దొంగతనాలనే తీసుకుంటే ఇళ్లకు క న్నాలు వేస్తూ చోరీలకు పాల్పడే ఘటనలు చాలా కాలంగా జరుగుతున్నాయి. ఇదే సమయంలో ఇళ్లలో చొరబడుతూ ఇంట్లో వున్న వారిని బెదిరించడం లేదా వారిపై దా డులు చేస్తూ దోపిడీలకు పాల్పడుతున్న ఘటనలు కూడా ఎక్కువగా వుంటున్నాయి. ఈ తరహా ఘటనలను కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే 100 శాతం వరకు నివారించే వీలుందని చాలా సందర్భాలలో తేలింది. ఉదాహరణకు తాళాలు పగులగొడుతూ చోరీలకు పాల్పడుతున్న నేరగాళ్ల ఆటకట్టించేందుకు ఇళ్లకు వుండే తలుపులు, కిటికీలు, వెంటిలేటర్లు, తాళాలు, గడియలు దృఢంగా వుంటే నేరగాళ్ల సులభంగా చోరీలకు పాల్పడే అవకాశమే లేదని చెప్పాలి. నాణ్యమైన వస్తువులు వున్న ఇళ్లలో నేరగాళ్ల చో రీలకు పాల్పడుతున్న ఉదంతాలు చాలా వరకు తగ్గాయి. ఇదే సమయంలో నేరగాళ్లకు అవకాశం ఇవ్వకుండా వుండేందుకు వున్న మరో అవకాశం ఆటోమెటిక్ అలారం వ్యవస్థ. తాళాలు వేసిన ఇళ్లకు అపరిచితులు వస్తే ఈ అలారం వేగంగా మోగుతుంది. దీని వల్ల నేరగాళ్ల పారిపోవడం లేదా పట్టుబడడం జరుగుతుంది. ఈ తరహా అలారం వెయ్యి రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు లభిస్తున్నాయి. ఇక మూడవది సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం. ఇటీవల కాలంలో ఇది బహు ళ ప్రయోజనకారిగా మారింది. చాలా మంది తమ ఇళ్ల లోపలి భాగాలు, బయటి భాగాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది కూడా నేరగాళ్ల పట్టివేత లో దోహదం చేస్తోంది. ఇక ఒకేచోట పది అంతకు పైగా ఇళ్లు వుంటే అందరు కలిసి సమిష్టిగా అలారం వ్యవస్థను, సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం. దీనివల్ల నే రగాళ్ల కదలికలను సులభంగా పసిగట్టేందుకు వీలుంటుంది. అపార్ట్‌మెంట్‌లలో వుంటున్న వారు ఈ తరహా జాగ్రత్తలను తీసుకుంటే మేలుంటుంది. ఇక వీటితో పాటు ఇ ళ్ల తలుపులకు ముందుగా ఇనుప జాలీ వుండే మరో తలుపును ఏర్పాటు చేసుకోవాలి. ముఖ్యంగా అపార్ట్‌మెంట్లల్లో వుండే వారు, జనావాసాలకు దూరంగా వుండే వా రు, ఒంటరిగా వుండే వృద్ధులు, మహిళలు ఈ తరహా ఏర్పాట్లు చేసుకుంటే అపరిచితులు ఇళ్లలోకి ప్రవే శించేందుకు వీలుండదు. చోరీలు, దొంగతనాలు, దోపిడీల నివారణకు ఈ తరహా రక్షణ ఏర్పాట్లు చేసుకుంటే చాలా వరకు ఫలితాలు వుంటాయని నిపుణులు చాలా కాలం నుంచి చెబుతూ వస్తున్నారు. చాలా మంది ఈ తరహా ఏ ర్పాట్లు చేసుకుని నేరాలను నివారించడంతో పాటు నేరగాళ్లను పోలీసులకు పట్టించిన ఉదంతాలున్నాయి. ఒక ప్రణాళిక ప్రకారం ప్రజలను బెంబేలెత్తిస్తున్న స్నాచింగులు, దారి దోపిడీలను పగడ్బందీగా నివారించడంలో సఫలీకృతులైన పోలీసులు కొద్దిపాటి జాగ్రత్తలతో నివారించదగ్గ ఇతర నేరాల విషయంలో విజయం సాధించలేక పోవడం వైఫల్యంగా నిపుణులు చెబుతున్నారు.

ప్రజల నుంచి కరువైన స్పందన...చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంలో పోలీసుల వైఫల్యం

ఇక పైన పేర్కొన్న నేరాలను చిన్న పాటి జాగ్రత్తలు, మరికొద్ది పాటి భద్రతా చర్యల వల్ల చాలా వరకు నివారించే వీలున్నా ఆ దిశగా అటు ప్రజల నుంచి ఇటు పో లీసుల నుంచి పెద్దగా స్పందన లేదని చెప్పాలి. నేరాల నివారణలో పోలీసులు ఎంత చేసినా, ప్రజల నుంచి స్పందన లేకుంటే మాత్రం ఫలితం శూన్యమని చెప్పాలి. అలారం వ్యవస్థ, సిసి కెమెరాల లభ్యత, ఇతరత్రా జాగ్రత్తలు ఇటీవల కాలంలో అనేకం అందుబాటులో వచ్చాయి. సొంత ఇళ్లను నిర్మించుకుంటున్న వారిలో మెజారి టీ ప్రజలు కొద్దోగొప్పో సంపన్న వర్గాలేనని అనేక సందర్భాలలో తేలింది. ఈ నేపథ్యంలో నేరాల నివారణకు వీరంతా తమవంతు సహకారం అందించిన పక్షంలో మ రింత మెరుగైన ఫలితాలు వస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇక ఈ విషయంలో పోలీసులు కూడా ఆయా ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగి ంచాల్సిన అవసరం వుంది. కానీ ఇప్పటి వరకు పోలీసులు ఆ దిశగా పెద్దగా చేసిందేమి లేదనే విమర్శలు వున్నాయి. ఎంతసేపు నేరాలు జరిగిన తరువాత హడావిడి పడడం, నేరగాళ్లను పట్టుకునేందుకు అహర్నిషలు శ్రమించడం తప్పించి అసలు నేరాలే జరగకుండా చేస్తే మంచిగా వుంటుందన్న దానిపై పోలీసులు మరింతగా దృష్టి సా రించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఈ క్రమంలోనే ఆఖరుకు పశువులు చోరీ చేసే దొంగలు కూడా పోలీసులను సవాల్ చేసే స్థాయికి ఎదిగారు. ఇక నేరగాళ్లను ప ట్టుకుంటున్న క్రమంలో చోరీ సొత్తు రికవరి పోలీసులకు మరింత సవాల్‌గా మారుతోంది. నేరగాళ్ల పట్టుబడుతున్నా చాలా సందర్భాలలో ఆశించిన మేరకు చోరీ సొత్తు దొరకడం లేదు.

అత్యాశపరుల కారణంగా పెట్రేగిపోతున్న వైట్ కాలర్ నేరగాళ్ల ఇదిలావుండగా వైట్ కాలర్ నేరగాళ్ల హల్‌చల్ మరో రకంగా వుందని చెప్పాలి. అత్యాశపరులను ఒక పద్ధతి ప్రకారం ఎంచుకుంటున్న వైట్ కాలర్ నేరగాళ్ల ఇదే సమయంలో వారిని నిండా ముంచుతున్నారు. ఎఫ్‌డిలపై అధికవడ్డీ ఆశ చూపడం, చిన్నపాటి పెట్టుబడికి భారీ నజరానాలు ప్రకటించడం, వింత వింత బహుమతులతో మార్కెట్లోకి వస్తుండడంతో చాలా మంది వీటికి ఆశపడుతూ నిండా మునుగుతున్నారు. ఈ క్రమంలో చాలా మంది అమాయకులు కూడా బలవుతున్నారు. వైట్ కాలర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు పోలీసు శాఖలో ప్రత్యేకంగా ఓ విభాగం వున్నా బాధితులకు పెద్దగా ఒరిగిందేమి లేదని చెప్పాలి. ఇటీవల కాలంలో వైట్ కాలర్ నేరగాళ్ల భరితెగింపు మరింత పెరిగింది. ఈ తరహా నేరగాళ్ల పట్టుబడుతున్నా శిక్షలు మాత్రం కఠినంగా పడడం లేదు. వీటిపై పోలీసులు ఇకనైనా తీవ్రంగా దృష్టి సారిస్తే రాబో యే రోజుల్లో అయినా అనేక రకాల నేరాలను నివారించేందుకు అవకాశం వుంటుంది. తద్వారా పోలీసు గణాంకాల్లో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గే వీలుంది.

చోరీలను నివారించే అంశాలపై
ప్రజల నుంచి స్పందన కరవు
పశువుల చోరీలపైనా ఇదే తంతు
నేరగాళ్లు పట్టుబడుతున్నా
భారీగా లభించని చోరీ సొత్తు
అత్యాశపరుల కారణంగా
పేట్రేగుతున్న వైట్ కాలర్ నేరగాళ్లు
ఈ తరహా నేరగాళ్లకు
కఠిన శిక్షలు కరవవుతున్న వైనం

మహారాష్ట్రలో దళితులపై దాడులు గర్హనీయం

దాడులకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించిన దళిత సంఘాలు



ధర్నాలో మాట్లాడుతున్న చెరకు సుధాకర్

సైఫాబాద్, జనవరి 3 ప్రభాతవార్త: దళితుల అభ్యున్నతిని జీర్ణించుకోలేని బిజెపి, ఆర్ఎస్ఎస్ బజరంగ్‌దళ్, హిందూవాహిని తదితర సంస్థలు భీమ్ కోరోగావ్‌లో దాడులకు తెగబడ్డాయని ఆరోపిస్తూ పలు దళిత సంఘాల నాయకులు బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద దర్నా నిర్వహించా రు. ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహ పరి రక్షణ కమిటి ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. ఈ ధర్నాలో పాల్గొన్న తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌వివిధ దళిత సంఘాల నాయకులు జి.శంకర్, బి.మహేష్ బాబు, ఉసా, వరుణ్‌కుమార్, కె.యాదగిరి, రాజు ఉస్తాద్, రామలింగం తదితరులు మాట్లా డుతూ ఫిష్వా బ్రాహ్మణ ఆదిపత్య సైన్యంపై మహార్ రెంజ్‌మెంట్‌కు చెందిన దళిత సైనికులు వీరోచితంగా పోరాడి విజయం సాధించి రెండు వందల సంవత్సరాలు పూరైన సందర్భంగా మంగళవారం అక్కడ దళితులు విజ యోత్సవాలు జరుపుకుంటుంటే సహించలేని అగ్రవర్ణాలు దళితులపై దాడులకు పాల్పడ్డాయని, ఒకరి నిండు ప్రాణాన్ని బలిగొందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడులతో దేశంలో దళితు లందరూ భయాబ్రాంతులకు గురవు తున్నారని, ఇలా దాడులకు పాల్పడటం సిగ్గు చేటని వారు విమర్శించారు. దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం వచ్చిన తరువాత దళితులు, మైనారిటిలపై రకరకాల పేర్లతో దాడులు, హత్యలు జరుగుతున్నాయని, బిజెపి, ఆర్ఎస్ఎస్ తదితర మతోన్మాద సంస్థలను నిషేదించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో దళిత నాయకులు కల్లు గోపాల్, సురేష్‌కుమార్, విద్యాసాగర్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సుజాతపై దాడిని ఖండిస్తున్నాం: ఆఫీసర్ల ఫోరం, దళిత స్త్రీ శక్తి

పంజాగుట్ట, జనవరి 03 ప్రభాతవార్త: మనుధర్మశాస్త్రానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ప్రొఫెసర్ సూరెంపల్లి సుజాతపై జరిగిన దాడిని దళిత ఉద్యోగ సంఘాలు, ఆఫీసర్స్ ఫోరం తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఐఏ ఎస్ అధికారి కాకి మాధవరావు, ఆఫీసర్స్ ఫోరం ప్రతినిధులు డాక్టర్ ఎన్. సిద్దోజిరావు, దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీలు మాట్లాడుతూ మనుధర్మశాస్త్రం దళితులకు, స్త్రీలకు వ్యతిరేకమని ప్రజలకున్న హక్కులన్నీ ఈ శాస్త్రం ద్వారా హరించుకుపోతున్నాయని ఆరోపించారు. ఈ క్రమంలో ప్రతి ఏటా డిసెంబర్ 25న మనుస్మృతి ద్వంసం చేయడం, నిరసన తెలపడం ఎంతో కాలంగా జరు గుతుందని కానీ ఈ ఏటా కొన్ని అప్రజాస్వామిక శక్తులు ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడమే కాకుండా యూని వర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సూరెపల్లి సుజాతపై దాడి చేయడం అన్యాయం అన్నారు. క్యాంపస్ బయట నుంచి వచ్చిన కొన్ని అప్రజాస్వామిక శక్తులు ఆమెపై దాడికి పాల్పడటమే కాకుండా భారతమాత ఫోటోను ఆమె ద్వంసం చేసిందన్న తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో ఆమె పట్ల అసభ్యకర రీతిలో పోస్టింగ్‌లు వస్తున్నాయని చివరికి ఆమెను చంపె స్తామంటూ బెదిరింపులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంత గొడవ జరుగుతున్నా ప్రభుత్వం కానీ పోలీసులు కానీ స్పందించకపోవడం బాదాకరమన్నారు. దళిత స్త్రీలపై ఇంత దాడులు జరు గుతున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం అన్యాయం అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సుజాతపై జరుగుతున్న దాడి పట్ల స్పందించి సోషల్ మీడియాలో ప్రచా రం చేస్తున్న అప్రజాస్వామిక శక్తులపై సైబర్‌క్రైం చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా దళిత సంఘాలు ఉద్యమిస్తాయని హెచ్చరించారు.

స్వచ్ఛ చార్మినార్‌కు బల్దియా ప్రత్యేక ఏర్పాటు



హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్తదేశంలోనే ప్రముఖ పర్యాటన ప్రాంతమైన చార్మినార్ పరిసర ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచడానికి జిహెచ్ఎంసి ప్రత్యేక చర్యలు చేపట్టింది. చార్మినార్‌ను ప్రత్యేక ఐకానిక్ ప్రాంతంగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద స్వచ్ఛ్ కార్య క్ర మాలను చేపట్టడానికి ప్రత్యేక నిధులు మంజూరీ చేయడానికి ఎస్‌టిపిసిని కేటాయించింది. ఈ నిధుల కోసం వేచిచూడకుండానే ముందే చార్మినార్‌తో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి వీధి వ్యాపారి, దుకాణదారులను చైతన్య పరచడంతో పాటు ప్రతి వీధి వ్యాపారికి రెండు డస్ట్ బిన్‌లను జిహెచ్ఎంసి ఏర్పాటు చేసింది. ముఖ్యంగా పత్తర్‌గట్టి నుంచి శాలిబండ, ముర్గీచౌక్ నుంచి లాడ్ బజార్ మార్గంలో ప్రతి 20-30 మంది వీధి వ్యాపారులకు ఒక పారిశుద్య కార్మికుడిని ప్రత్యేకంగా నియమిస్తూ రహదారులపై చెత్త వేయకుండా చూసే బాధ్యతను అప్పగించారు. చార్మినార్ పరిసర ప్రాంతాల్లో ఉన్న డంపర్ బిన్‌లను తొలగించి ఒక వ్యాపారికి చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి వేసేలా నీలం రంగు డబ్బా, ఆకుపచ్చ డబ్బాలను అందజేవారు. ఈ డబ్బాలను ఉన్న చెత్తను ప్రతి అం గంటకు ఒక సారి తొలగించేలా ప్రత్యేక ఏర్పాట్లను జిహెచ్ఎంసి అధికారులు చేపట్టారు. రహా దారులపై చిన్న కాగితం, ప్లాస్టిక్ కవర్ ఉండకుండా నిరంతరం పర్యవేక్షించేందుకు నలుగురు సీనియర్ అధి కారు లను కూడా నియమించారు. వీటితో పాటు ప్రస్తుతం ఉన్న షీ టాయిలెట్లు ఇతర పబ్లిక్ టా యిలెట్లను పరిశుభ్రంగా నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాటు చేపట్టారు. చారి ్మనార్ సందర్శించే దేశ, విదేశీ పర్యా టకుల నుంచి స్వచ్ఛ్ కార్యక్రమాలపై ఫీడ్ బ్యాక్ స్వీకరిస్తున్నారు. చారి ్మనార్‌ను సందర్శించే పర్యా టకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా జిహెచ్ఎంసి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

కళాపోషణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది : కౌన్సిల్ చైర్మన్ స్వామిగౌడ్

నాంపల్లి, జనవరి 3 ప్రభాతవార్త : అంతరించిపోతున్న తెలంగాణ కళలకు, భారతీయ సంప్రదాయ శాస్త్రీయ కళాపోషణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్ అన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి నేతృత్వంలో నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా 5500 మంది జానపద కళాకారులకు ప్రమాదభీమా పథకాన్ని అందించడం, తెల్లరేషన్ కార్డులున్న జానపద కళాకారులకు త్వరలో ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు సాంస్కృతిక సారధి ద్వారా 550 మంది కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగం, కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో సృజన కల్చరల్, లిటరరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఈరోజు బుధవారం రాత్రి మూడురోజులపాటు జరిగే 'సృజన జాతీయ నృత్యోత్సవం' వైభవంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు, ముషీరాబాద్ ఎమ్మెల్యే డా. కె.లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సభలో కనకమామిడి స్వామిగౌడ్ ముఖ్యఅతిథిగా, తెలంగాణ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎల్.రమణ, డా. మధు వారణాసి, ఆచార్య జొన్నలగడ్డ అనురాధ గౌరవ అతి థులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ కళలను పసి తనం నుండే విద్యార్థులకు విధిగా ఒక పాఠ్యాంశంగా నేర్పించే విషయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి తనవంతు కృషిచేస్తానని హామీనిచ్చారు. ప్రభు త్వమే కాకుండా సృజనలాంటి మరికొన్ని సాంస్కృతిక సంస్థలు కళలను, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. డా. నందమూరి తారక రామారావు తెలుగుజాతి సంప్రదాయమైన ధోతికట్టి, కండువ వేసుకొని ఢిల్లీకివెళ్లి తెలుగుజాతికి ఒకటుందన్న విష యాన్ని, గుర్తింపును తీసుకువచ్చారని పేర్కొ న్నారు. టీవిలు, సినిమాల ప్రభావంతో కళలపట్ల ప్రజల్లో ఆసక్తి తగ్గిపోవడానికి కారణంగా పరిణమించిదని అభిప్రాయపడుతూ అందరం కళల అభివృద్ధికి కృషిచేద్దామని పిలుపునిచ్చారు. డా. కె.లక్ష్మణ్ మాట్లాడుతూ తెలుగు భాష, సాహిత్యం, కళలను నిరంతరం ప్రోత్స హించు కోవడానికి పెద్దయెత్తున గత నెలలో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించుకోవడం జరిగిందని, అయితే మహాసభలు ముగిసిన తర్వాత ఈ ఉత్సాహం కొరవడిందన్నారు. మన కళలకు నిలయమై తెలుగుభాష, కళాభ్యున్నతికి ఎంతగానో కృషిచేస్తున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి ముఖ్యమంత్రిగా ఉన్న వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆనాడే బాచుపల్లిలో 10 ఎకరాల భూమిని కేటాయించి, కోట్ల రూపాయలు వెచ్చించి విశ్వవిద్యాలయానికి భవనం, విద్యార్థులకు హాస్టల్ భవనాన్ని కట్టించడం జరిగిందని, అయితే ఈరోజు అక్కడి విద్యా ర్థులకు కనీసం తాగేందుకు మంచినీరు, హాస్ట ల్‌లో భోజన వసతులు, విద్యనభ్యసించడానికి ఇక్కడకు వచ్చేందుకు బస్సు సౌకర్యాలు కరువైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా భారతీయ సంప్రదాయ శాస్త్రీయ కళల ను కాపాడుకోవాల్సిన, ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈరోజు కళాకారుల ప్రదర్శనలు ఎంతో ఉత్సాహభరితం జరిగాయని కళాకారులను అభినందించారు. ఎల్.రమణ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం యొక్క ప్రా ముఖ్యత, గొప్పదనమని, అవి కళలతో సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. కళా ప్రదర్శనలు నిర్వహించడం ఎంత అవ సరమో ప్రేక్షకులను ఆకట్టుకోవడం, ఆయా ప్రదర్శనలను చూసే విధంగా ప్రచారం చేయడం కూడా అంతే అవసరమన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే కళాకారులు లక్షల కోసం రారని, ప్రేక్షకుల చప్పట్లే వారిలోని కళాతృష్ణను రెట్టింపు చేసి ఆనందాన్ని, తృప్తిని కలిగి స్తాయన్నారు. జాతీయ నృత్యోత్సవంలో భాగంగా ఈ రోజు కూచిపూడి, పేరిణి, లాస్యం, యక్షగానం, గూమర్ తదితర నృత్యప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శింపబడి ఆహుతులను ఎంతగానో రంజింపజేశాయి.

తిరుమలలో భక్తులరద్దీ సాధారణం

తిరుమల,జనవరి 3 ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండపై బుధవారం భక్తుల రద్దీ సాదారణంగా వుంది. సాయంత్రానికి వైకుంఠం-2లో 1కంపార్టుమెంట్‌లో భక్తులువుండి 2గంటలు సర్వదర్శనం సమయం పడుతోంది. సాయంత్రం6గంటల వరకు సుమారు 47,181 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించు కున్నారు.

టిటిడి ట్రస్టులకు 24.10లక్షలు విరాళాలు అందాయి.


ఎంతో కొంత ఇవ్వాల్సిందే! రోగులను దోచుకుంటున్న సిబ్బంది!

ప్రసూతి ఆస్పత్రుల్లో మరీ దారుణంగా వ్యవహారం
ఆరోపిస్తున్న రోగుల కుటుంబ సభ్యులు
పట్టించుకోని వైద్యాధికారులు

హైదరాబాద్, జనవరి3 ప్రభాతవార్త కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోడానికి నిరుపేదలకు స్తోమతలేక..ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్నారు. ఉచితంగా వైద్యం అందుతుంది కదా అని. ఇక్కడ ఉచితంగా వైద్యం అందుతున్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే వైద్య సిబ్బందికి ఎంతో కొంత నజరానా ఇవ్వలేక చాలామంది రోగులు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవాలంటే అక్కడ విధులు నిర్వర్తించే కొంత మంది వైద్య సిబ్బందికి ఎంతో కొంత ముట్ట చెప్పాల్సిందే. లేకుంటే వారి నుండి వేధింపులు ఎదుర్కొనాల్సి వస్తుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అడ్మిట్ అయిన కాన్నుంచి డిశ్చార్జి అయ్యేంత వరకు అక్కడ పని చేసే వారికి కచ్చితంగా చదివింపులు చది వించాల్సిందే. ఒకవేళ ఇవ్వకుంటే సహా య నిరాకరణ చేస్తారు ఆస్పత్రి సిబ్బంది. ఈ రకమైన దందా ఎన్నో ఏళ్లుగా నగరంలోని అన్ని ఆస్పత్రుల్లో నడుస్తున్న విషయం అక్కడి అధికారులకు తెలిసినా ఎవ్వరూ పట్టించుకోవడంలేదని రోగుల సహాయకులు ఆరోపిస్తున్నారు. నగరంలోని ప్రధాన ఆస్పత్రులైన గాంధీ, ఉస్మానియా, నిలోఫర్, ప్లేట్ల బురుజు, సుల్తాన్‌బజార్ ప్రసూతి ఆస్పత్రుల్లో నిత్యం 1200 నుంచి 1500 మంది వరకు రోగులు వస్తుంటారు. ఇలా వచ్చే వారిలో పిల్లలు, పెద్దలు, గర్భిణీలు, శస్త్రచికిత్సల కోసం వచ్చే వారు, జ్వరపీడితులు, దీర్ఘకాలిక, మొండి వ్యాధులు ఇతర వివిధ రకాల రోగులు వైద్యం కోసం వస్తుంటారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందాలంటే కచ్చితంగా అమ్యామ్యాలు ఇచ్చుకోవాల్సిందే. ఆస్పత్రికి వచ్చే రోగికి బెడ్ కేటాయించడం కాడినుంచి బ్యాండేడ్ మార్చేదాకా ప్రతి పనికి యాబైయో...వందో ఇవ్వాల్సిందే. బెడ్, స్ట్రెచ్చర్, వీల్ చైర్, దుప్పట్లు, బ్యాండేడ్ మార్చాలన్నా, వైద్య పరీక్షలకు తరలించాలన్నా, ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లాలన్నా, డిశ్చార్జి అయినా సిబ్బందికి కొంత నగదు ముట్టజెప్పాల్సిందే. లేకుంటే రోగులకు సహకరించరని రోగుల సహాయకులు, బంధువులు ఆరో పిస్తున్నారు. ప్రసూతి ఆస్పత్రుల్లో పరిస్థితి మరోలా ఉంటోంది. డెలివరీ కేసులు వచ్చాయంటే ఆస్పత్రి సిబ్బందికి ఇక పండగే..ఆడ బిడ్డ పుడితే ఒక రేటు...మగ బిడ్డ పుడితే మరో రేటు. ఒకరిద్దరికి ఇవ్వడం కాదు. ఆ వార్డులో ఉండే అందరికి కలిపి ఒక రేటు నిర్ణయిస్తారు. నిర్ణయించిన నగదును కచ్చితంగా ఇవ్వాల్సిందే. ఒకవేళ ఇవ్వ లేదనుకో వారికి ఇక సహాయనిరాకరణే. ఆడబిడ్డ పుడితే రూ. 1000, మగబిడ్డ పుడితే రూ. 1500 వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరో పిస్తున్నారు. వార్డుల్లో విధులు నిర్వహించే కొంత మంది వార్డు బాయిలు, సెక్యూరిటీ సిబ్బంది, ఆయాలు, స్వీపర్లు మరీ బలవంతంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అడిగినంత డబ్బులు ఇవ్వకుంటే వేధింపులకు గురి చేస్తున్నారని చెప్తున్నారు. వార్డులోకి వెళ్లి రోగిని పలకరియ్యాలన్నా గేటు వద్ద ఉండే సెక్యూరిటీ సిబ్బందికి డబ్బు చెల్లించాలి. లేకుంటే లోనికి అనుమతించని పరిస్థితి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రతి పనికి సిబ్బంది తీసుకునే నజరానాల రేటు చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. సుమారుగా అమ్మాయి పుడితే రూ.1000, అబ్బాయి పుడితే రూ.1500. వార్డులోపలికి అనుమతించాలంటే నలుగురికి కనీసం రూ.50-100. డ్రెస్సింగ్ చేస్తే రూ.రూ.100-200. దుస్తులు మార్చాలంటే రూ.100. స్ట్రెచ్చర్, వీల్ చైర్ కేటాయించాలంటే రూ.50. మృతదేహం మార్చురికి తరలించాలంటే రూ.500. పోస్టుమార్టం తరువాత అప్పగించడానికి రూ.2000 వరకు తీసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వీటిపై ఉన్న శ్రద్ధ విధులు నిర్వర్తించటంపై సరిగా చూపట్లేదని విమర్శలు వినిపి స్తున్నాయి. తమ దగ్గర డబ్బులు లేకనే సర్కారు దవఖానాలకు వైద్యం కోసం వస్తున్నాం. ఇక్కడకు ఎక్కువగా పేదలే వస్తారు. కానీ ఇక్కడికి వచ్చే రోగులను సిబ్బంది దోచు కుంటున్నారు. పరామర్శించడానికి వచ్చే వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. బాబుపుడితే ఇంతా...అమ్మాయి పుడితే ఇంతా, బెడ్, స్ట్రెచ్చర్‌కి ఒక రేటు ఫిక్స్ చేసి అడుగుతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిని వేధిస్తున్నారు. దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఆస్పత్రికి వచ్చే వా రంతా వారిలాగే నిరుపేదలనే విషయం ఇక్కడి సిబ్బంది గుర్తించాలి. నజరానాలు వసూలు చేసే వారిపై అధికారులు కఠినంగా శిక్షించాలి. అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్ళినా పట్టించుకోవడం లేదని రోగుల బంధువులు ఆరోపి స్తున్నారు. అధికారులు విచారించి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నగరంలో పేరొందిన ఆస్పత్రులైన గాంధీ, ఉస్మానియా, నిలోఫర్, ఫీవర్, సుల్తాన్ బజార్ ప్రసూతి ఆస్పత్రి, ప్లేట్ల బురుజు ఆస్పత్రి, కింగ్ కోఠి ప్రభుత్వ ఆస్పత్రి, నిమ్స్ ఆస్పత్రుల్లో నర్సుల కొరత తీవ్రంగా వెంటాడుతోంది. వైద్య ఆరోగ్య శాఖలో ఏఎన్ఎంల కొరత తీవ్రంగా ఉన్నది. ఈ కొరత ముఖ్యంగా ప్రసూతి ఆస్పత్రులకు తీవ్రంగా వెంటాడుతోంది. సరిపడా సిబ్బంది లేక అరకొర సిబ్బందితోనే ఆస్పత్రి యాజమాన్యాలు సేవలను అందిస్తున్నాయి. ఉన్న వారితోనే సేవలు అందిస్తుండటంతో నర్సులపై తీవ్రంగా పని ఒత్తిడి పడుతోంది. దీని కారణంగా విధుల్లో చాలా తప్పిదాలు జరుగుతున్నాయి. కొన్ని సార్లు బిడ్డలు తారుమారయిన ఘటనలు ఈ కారణంగానే జరిగినట్లు అధికారులు తేల్చారు. ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రుల్లో రోజుకు కనీసం 50 నుంచి 100 వరకు ప్రసవాలు జరుగుతాయి. సుల్తాన బజార్ ప్రసూతి ఆస్పత్రిలో సుమారుగా 30-40, గాంధీ ఆస్పత్రిలో 30-40, ప్లేట్ల బురుజు ప్రసూతి ఆస్పత్రిలో 80-100, నిలోఫర్‌లో 50-80 వరకు రోజుకు జరుగుతాయి. ప్రధానమైన ఈ ఆస్పత్రులకే గర్భిణీలు వస్తుంటారు. అన్ని ఆస్పత్రులల్లో నర్సుల కొరత తీవ్రంగా ఉంది. వీటితో పాటు గైనకాలజిస్టులు, ఆయాల కొరత కూడా ఉంది. 100 మంది గర్భిణీలకు కేవలం 4-6 మంది మాత్రమే గైన కాలజిస్టులు ఉన్నారు. ఇకా నర్సులు, ఆయాల కొరత చెప్పనక్కర్లేదు. ఆయాలు, నర్సులు కొరత ఉండటంతో ప్రసవాల సమయంలో శిశువులను సక్రమంగా గుర్తించడం కష్టతరమవుతోంది.

14న శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు ముగింపు

తిరుమల,జనవరి3 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఈనెల13వతేదీతో అధ్యయనోత్స వాలు ఘనంగా ముగియనున్నాయి. నిత్యకల్యాణం పచ్చ తోరణంలా భాసిల్లుతున్న తిరుమల శ్రీవారి ఆలయంలో ఏడాదిపొడవునా 450 ఉత్సవాలు జరుతాయి. వీటిలో 25రోజుల పాటు జరిగే సుదీర్ఘ ఉత్సవంగా అధ్యయనోత్సవంకు ప్రత్యేక గుర్తింపు వుంది. గత ఏడాది డిసెంబర్‌లో శ్రీవారి ఆలయంలో ప్రారంభమైన అధ్యయనోత్స వాలు జనవరి 14 న ముగుస్తున్నాయి. ఇందులో భాగంగా శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఉభయదేవేరులతో శ్రీమలయప్ప స్వామి వారిని వేంచేపుచేసి స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్టిగానం చేశారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4వేల పాశురాలను శ్రీవైష్ణవులు పారాయణం చేశారు. తొలి11రోజులు పగల్‌పత్తుఅని, మిగిలిన 12రోజులు రాపత్తుఅని వ్యవహరిస్తారు. 22వ రోజును కణ్ణినున్ శిరుత్తాంబు, 23వరోజును రామానుజ నూత్రందాది, 24వరోజు శ్రీవరాహ స్వామివారి సాత్తుమొర, 25వరోజు తణ్ణీరముదుతో ఈ అధ్య యనోత్సవాలు ముగియనున్నాయి.


స్వామివారి అధ్యయనోత్సవ దృశ్యం

కోరేగావ్ ఘటన తెలుగు రాష్ట్రాలకు ఓ హెచ్చరిక

నిఘా విభాగాల నిరంతర అప్రమత్తతను ఎత్తిచూపిన మహారాష్ట్ర అల్లర్లు

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: మహా రాష్ట్రలోని పుణె సమీపంలో గల కోరేగావ్ అనే చిన్నపాటి పట్టణంలో మంగళవారం జరిగిన ఘర్షణలు స్వల్ప వ్యవధిలో మొత్తం రాష్ట్రం అంతటా విస్తరించి ఒకరి మరణానికి దారి తీయడంతో పాటు కోట్లాది రూపాయల ఆస్తి నష్టానికి దారితీసిన ఉదంతం తెలుగు రాష్ట్రాలకు ఒక హెచ్చరికగా నిఘా నిపుణులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఘటనలు కోరేగావ్ ఘర్షణలకు దగ్గరగా వుండడంతో నిపుణులతో పాటు విశ్రాంత పోలీసు అధికారులు ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర నిఘా విభాగాలు నిరంతరం అప్రమత్తంగా వుండాల్సిన అవశ్యకతను కోరేగావ్ ఘటన మరోసారి తేల్చి చెప్పింది. మహా రాష్ట్రలోని కోరేగావ్‌లో 'కోరేగావ్ యుద్ధం' ద్విశతాబ్ది వార్షికోత్సవాన్ని దళితులు సంబరంగా జరుపుకుంటున్న సమయంలో కొందరు అతి వాదులు, ఇంకొన్ని సంఘాల నాయకుల కారణంగా ఆ వేడుకల వద్ద ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెల కొంది. ఎప్పుడో రెండు వందల ఏళ్ల క్రితం జరిగిన ఓ యుద్ధంలో బ్రిటిష్ సైన్యంతో కలిసి దళితులు ఆనాటి రాచరికంపై పోరాడి విజయం సాధించారు. నాటి నుంచి ప్రతిఏటా జనవరి రెండవ తేదీన కోరేగావ్‌లో దళితులు విజయోత్సవం జరపడం ఆనవాయితీగా మారింది. అయితే ఈ విజయం దళితులకే పరిమితం కాకుండా బ్రిటిష్ జాతీయులను కీర్తించే విధంగా వుందని కొన్ని సంఘాల నాయకులు అభ్యంతరం చెప్పారు. భారతదేశాన్ని ఎంతో కాలం పాలించి ఇక్కడి ప్రజలను అష్టకష్టాలు పెట్టిన బ్రిటిష్ వారిని పొగడం ఏమిటని ఈ సంఘాల నాయకులు ప్రశ్నించారు. అయితే కోరేగావ్ వేడుకలపై వెనక్కు తగ్గేది లేదని స్థానిక దళితులు తెగేసి చెప్పారు. ఇలా కొన్ని రోజులుగా ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్నా ఆ రాష్ట్ర నిఘా విభాగం కానీ కేంద్ర నిఘా వర్గాలు కానీ దీనిపై చిన్నపాటి సమాచారం కూడా సేకరించలేక పోయాయంటే ఆ విభాగాల అధికారులు ఎంతటి మొద్దు నిద్రలో వున్నారో..? అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే మంగళవారం కోరేగావ్ ఉత్సవాల్లో ఒక్కసారిగా దాడులు, ప్రతిదాడులు జరిగి పరస్పరం కొట్టుకునే వరకు పరిస్థితులు వెళ్లాయి. ఈ కారణంగా చెలరేగిన అల్లర్లలో ఒక వ్యక్తి మరణించగా వంద మంది వరకు గాయపడ్డారు. ఇదే సమయంలో కోరేగావ్‌తో పాటు పుణె, ముంబాయి, మరికొన్ని ప్రాంతాలలో అల్లర్లు చెలరేగి కోట్లాది రూపాయల ఆస్తి బుగ్గి పాలయ్యింది. వందలాది వాహనాలు కాలి బూడిదయ్యాయి. అయితే పోలీసులు వెంటనే తేరుకుని అల్లర్లకు పాల్పడుతున్న వారిపై, ఘర్షణలు పడుతున్న వారిపై బాష్ప వాయువు గోళాలను ప్రయోగించారు. లాఠీలు ఝళిపించి జనాన్ని చెదరగొట్టారు. గంటల వ్యవధిలోనే అల్లర్లు చెలరేగిన ప్రాంతాలలో భారీగా పోలీసులను మోహరించడంతో పరిస్థితులు అదుపులోకి వచ్చాయి. ఇదే సమయంలో ఆందోళన కారులను రాజకీయ, రాజకీయేతర నాయకులు సముదాయించడంతో ఉద్రిక్తతలు మరింత సద్దుమణిగాయి. ఇక కోరేగావ్ ఘటన తెలంగాణలోని ఉట్నూరులో ఇటీవల ఆదివాసీలు, లంబాడీల మధ్య జరిగిన ఘర్షణలకు దగ్గరగా వుండడం గమనార్హం. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరులో వుండే ఆదివాసీలు, లంబాడీల మధ్య కొంత కాలంగా వచ్చగడ్డి వేస్తే మండిపోయే పరిస్థితులున్నా దీనిపై సమాచార సేకరణలో నిఘా విభాగం ఘోరంగా విఫలం చెందింది. ఇదే సమయంలో రాజకీయ నాయకులు కూడా తమకేమీ పట్టనట్టు వ్యవహరించారు. చివరకు ఇరు వర్గాల వారు తమ తమ వర్గాలకు చెందిన బడా నాయకులతో ఏకంగా హైదరాబాద్‌లోనే భారీ బహిరంగ సభలు నిర్వహించి ఆయా వర్గాల తీవ్రస్థాయిలో విమర్శలు చేసుకుని కత్తులు, లాఠీలు సైతం ప్రదర్శించి చివరకు దీనిపై ఆఖరుకు పోలీసులు కూడా చూస్తూ వుండడం తప్పించి జరగబోయే అనర్థాలను ఊహించలేక పోయారు. దీని పర్యవసానంగానే ఆదిలాబాద్‌లోని ఉట్నూరు సహా పలు ప్రాంతాలలో ఇరువర్గాల మధ్య గొడవలు చెలరేగి కోట్లాది రూపాయల ఆస్తి నష్టం జరిగింది. ఇదే సమయంలో అల్లరిమూకల హింసాత్మక చర్యలకు జడుసుకున్న ప్రజలు రోడ్డు ప్రమాదానికి గురై చనిపోయారు. ఉట్నూరు విషయం అలావుంచితే ఏపీలోని ఉభయ గోదావరి జిల్లాలలో ఇటీవల ఈ తరహా ఘటనలు అనేకం జరిగాయి. ముఖ్యంగా ఆక్వా పరిశ్రమల ఏర్పాటుపై ప్రజలు చేబట్టిన నిరసనలు హింసాత్మకంగా మారడం తెలిసిందే. అంతకు ముందు ఏపీలోని పలుచోట్ల భూ సేకరణ అంశాలు కూడా హింసాత్మకంగా మారి పోలీసు కాల్పుల వరకు వెళ్లాయి. నిఘా విభాగాలు నిరంతర అప్రమత్తత అవశ్యకతను ఎత్తిచూపిన కోరేగావ్ ఘటన ఇక కోరేగావ్ ఘటన నిఘా విభాగాల నిరంతర అప్రమత్తత అవశ్యకతను మరోమారు ఎత్తి చూపింది. నిఘా విభాగాలు ఏ మాత్రం ఏమరపాటుగా వున్నా జరిగే పరిణామాలు భారీగా వుంటాయని, దానికి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వుంటుందని మొన్న ఆదిలాబాద్‌లోని ఘటనలు చెప్పగా నేడు కోరేగావ్ అల్లర్లు నిరూపించాయి. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో నిఘా విభాగాల పనితీరు అంతంత మాత్రంగానే వుందని కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో చాలా సందర్భాలలో చెప్పడం గమనార్హం. ఇదే సమయంలో కేంద్ర నిఘా విభాగాలు సైతం రాష్ట్రాల నిఘా విభాగాలతో సమన్వయంగా వుండడం లేదని విమర్శలు వున్నాయి. రాష్ట్రాల నిఘా విభాగాలు ఎంతసేపు రాజకీయ కార్యకలాపాలపై సమాచారం సేకరణకు, ప్రత్యర్థి వర్గాల కార్యక్రమాల వివరాలపై నిఘా వుంచడానికి అధిక సమయం కేటాయిస్తుండడంతో అసలు లక్ష్యం దారి తప్పుతుందని ఐబి అధికారులు పలుమార్లు వ్యాఖ్యానించారు.

కోరేగావ్ ఘటనల నేపథ్యంలో నైనా రాష్ట్రాల నిఘా విభాగాలు మొద్దు నిద్రను వీడుతాయో..? లేదో...? కేంద్ర నిఘా వర్గాలతో సమన్వయంగా వుండి పనిచేస్తాయో...? లేదో...?చూడాల్సి వుంది.

బిగుతు బురఖా ధరించరాదంటూ ఉత్తరప్రదేశ్‌లో ఆంక్షలు



- -సహారాన్పూర్‌లో ఫత్వా జారీ చేసిన మత పెద్దలు
- -కాలేజీ విద్యార్థులను టార్గెట్ చేసిన ఫత్వా
- -చోద్యం చూస్తున్న ముస్లిం లా బోర్డు
- -ముస్లిం మహిళా సంఘాల విమర్శల వెల్లువ

లక్నో,జనవరి3,ప్రభాతవార్త వివిధ విజ్ఞాన శాస్త్రాలతో ప్రపంచం దూసుకుపోతున్న తరుణంలో, ప్రపంచ నలుదిశలా స్త్రీలు పురుషులతో పోటీ పడుతున్న తరుణంలో కూడా భారత్‌లో మహిళలపై వివక్షత కొనసాగుతోంది. వివిధ మతాల సమ్మేళనమైన భారత్‌లో కుల, మత, ప్రాంతాల వారీగా అసంఖ్యాకంగా సంస్కృతులు, సంప్రదాయాలు విలసిల్లుతున్నాయి. అన్నీ మహిళలను రక్షణ కల్పించాలి.. గౌరవించాలని బోధించేవే. కానీ ఆచరణలో మా త్రం మొండి చెయ్యి చూపిస్తున్నాయి. ఇటీవల సుప్రీంకోర్టు ముస్లిం మహిళా సమాజానికి వెన్నుదన్ను కలిగించేలా త్రిపుల్ తాలాక్‌ను రద్దుచేసింది. కేంద్ర ప్రభుత ం ఆ తీర్పుమేరకు ఇటీవల లోక్ సభలో తలాక్ వ్యతిరేక బిల్లును పెట్టి సభ ఆమోదాన్ని పొందింది. ఆ బిల్లు రాజ్య సభలో కూడా ఆమోదం పొందాల్సి ఉంది. అయితే ఇంత జరు గుతున్నా.. ఉత్తరప్రదేశ్‌లోని సహారాన్పూర్ జిల్లాలో ముస్లిం మత పెద్దలు వదులు బురఖా ధరించాలిని ముస్లిం మహిళా కాలేజీ విద్యా ర్థులకు ఫత్వా జారీచేసారు. రంగు రంగుల బురఖాలు, బిగుతుగా ఉన్న బురఖాలు ధరించ టం వల్ల పురుషుడిని ఆకర్షించుతూ తప్పుడు సంకేతాలు ఇచ్చినట్ల అవుతుందని దానివల్ల అనర్థాలు జరుగుతాయని.. అందువల్ల బిగుతు బురఖా ధరించ రాదంటూ హుకుం జారీ చేసారు. ఈ ఫత్వా సహారాన్పూర్ జిల్లాలోని 500 కిలోమీటర్ల పరిథిలో వర్తిస్తుంది. దీనిపై ముస్లిం విద్యార్థి సమాజం స్పందిస్తోంది. ఇలాంటి ఫత్వాలు స్త్రీ సహజ స్వేచ్ఛను అడ్డుకొనేలా ఉంటాయని.. ఇస్లాం ప్రకారం స్త్రీ ఎలా ఉండాలో అలాగే ఉండటం తమకు తెలుసని.. ఇలాంటి ఫత్వాలు జారీ చేయమని ఇస్లాంలో లేదని సహారాన్పూర్ జిల్లాలో విద్యార్థిసంఘాలు అంటున్నాయి. ముస్లిం మహిళా సంఘాలు కూడా ఫత్వాపై మండి పడుతున్నాయి. ముస్లిం లా బోర్డు కూడా స్పందిస్తూ...

స్త్రీ ఆకారాన్ని తెలిసేలా బిగుతు బురఖాలు ధరించరాదని ఫత్వా సారాంశమని తెలిపింది.

స్వచ్ఛతపై 60 రోజుల కార్యాచరణను ప్రకటించిన జిహెచ్ఎంసి

హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్తహైదరాబాద్ నగరాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా కేంద్ర స్వచ్ఛ్ భారత్ మిషన్ ప్రకటించడంతో స్వచ్ఛ్ సర్వేక్షణ్-2018లో నగరాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు 60రోజుల కార్యాచరణ ప్రణాళికను జిహెచ్ఎంసి ప్రకటించింది. నేటి నుంచి ప్రతి రోజు ఒక వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాలు, కార్పోరేటర్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు కూడా భాగస్వామ్యం కావాలని జిహెచ్ఎంసి కమిషనర్ జనార్థన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నేటి నుంచి 60 రోజుల పాటు జరగనున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో చేపట్టే స్వచ్ఛ కార్యక్రమాలు కింద విధంగా ఉన్నాయి. చెత్తను తగలబెట్టకుండా చైతన్య ప్రచార కార్యక్రమం, స్వచ్ఛదూత్, ఎస్ఎఫ్ఏలు, స్వచ్ఛ్ ఆటో డ్రైవర్లకు మధ్య అంతర్గత అనుసంధానం ఏర్పాటు, పబ్లిక్ టాయిలెట్లను సూచించే బోర్డులు, సూచీల ఏర్పాటు, స్వచ్ఛ్ దూతలచే బొట్టు కార్యక్రమం,

పెట్రోల్ బంకులు, హోటళ్లు వద్ద సైనేజీల ఏర్పాటు, బస్టాపులను శుభ్రపరచడం, స్వచ్ఛ్ ఆటో డ్రైవర్లపై ప్రత్యేక దృష్టిసారించడం, కొత్తగా ఏర్పడిన గార్బేజ్ పాయింట్లను ఎత్తివేయడంతో పాటు పాత గార్బేజ్ పాయింట్ల వద్ద సుందరీకరణ, హాస్టళ్లలో కంపోస్టు యూనిట్‌ల ఏర్పాటు, ఫంక్షన్ హాళ్లలో కంపోస్టు ఎరువుల తయారీ, సిఆర్‌పిల పనితీరు సమీక్ష, పరిచయం కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశపెట్టడం, కొత్తగా టాయి లెట్ల, మూత్రశాలల నిర్మాణాలను ఏర్పాటుకు స్థలాల ఎంపిక, బహిరంగ మూత్ర విసర్జన నిర్మాణాలను లాతీ సిటీ నిర్వహణ, స్వయం సహాయం బృందాలు, టౌన్‌లెవల్ ఫెడరేషన్లు, స్లమ్ లెవల్ ఫెడరేషన్లు, చెత్తను తడి, పొడి విడదీసి కంపోస్టు యూనిట్‌ల ఏర్పాటుపై చర్చించేందుకు మొదటి ఎజెండాను నిర్వహించడం, పాఠశాల్లోని అన్ని తరగతుల్లో స్వచ్ఛ్ కమిటీల ఏర్పాటు, వీక్లీ మార్కెట్‌లలో ప్లాస్టిక్ కవర్ల నిషేదంపై ప్రత్యేక ప్రచార కార్యక్రమం. కాలనీ సంక్షేమ సంఘాల ద్వారా కమ్యునిటీ కంపోస్టు యూనిట్ల ఏర్పాటు

స్వచ్ఛ్ ప్రతిజ్ఞ నిర్వహణపై ప్రత్యేక చర్యలు, స్వచ్ఛ్ వార్, రన్, మారథాన్‌ల నిర్వహణ, మటన్ చికెన్ షాపులకు కవర్ల స్థానంలో టిఫిన్ బాక్సులు, రైతు బజార్లు, మార్కెట్‌లలో కంపోస్టు యూనిట్లు ఏర్పాటు, జరిమానాల విధింపు, ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు, సన్మానాలు, పురస్కారాలు అందజేయడం, మాల్స్, ఆసుపత్రుల ముందు టాయిలెట్లను తెలిపే సైనేజీల ఏర్పాటు, తడిపొడి చెత్త వేరు చేయడంపై విస్తృత ప్రచార నిర్వహణ, తడి, పొడి చెత్తను వేరు చేయడంపై ప్రముఖులతో భేటి, స్వచ్ఛ్ దూత్‌ల ప్రభావంపై ప్రతి వారం సమీక్ష, బల్క్ గార్బేజ్‌ను ఉత్పత్తి చేసే సంస్థలపై ప్రత్యేక ప్రచారం, ట్రాన్స్‌ఫర్ స్టేషన్ జీరో గార్బేజ్ ఉండేలా ప్రతి రోజు ఉదయం ప్రత్యేక చర్యలు, తడి, పొడి చెత్తను వేరు చేయడంపై పాఠశాల విద్యార్థులపై చైతన్యపరచడం, వందశాతం గార్బేజ్ సేకరించడం, యూజర్ చార్జీలను వసూలు చేయడం, ప్లాస్టిక్ నిషేదంపై ప్రత్యేక చర్యలు, ప్రతిరోజు పాఠశాలలో స్వచ్ఛ్ ప్రతిజ్ఞ చేయించడం, ఉత్తమ స్వచ్ఛ్ ఆటో డ్రైవర్లను సన్మానించడం, బహిరంగ మూత్ర ప్రదేశాల వద్ద వాల పేయింటింగ్‌ల ఏర్పాటు, పాఠశాలలో స్వచ్ఛత క్విజ్ పోటీల నిర్వహణ, తడి, పొడి చెత్త వేరు చేయడంపై ప్రతి కార్యాలయంలో సిబ్బందిన చైతన్యపరచడం, చేతి సంచులు ఉపయోగించేలా ప్రచారం, రైల్వే ట్రాక్‌లను పరిశుభ్రంగా ఉంచడం, డ్రై డే విధానాన్ని అమలు చేయడం, తడి, పొడి చెత్తను వేరుచేయడంపై అధికారులు ఇంటింటికి వెళ్లి గాంధీగిరి నిర్వహించడం, ఇంజనీరింగ్ కళా శాలలు, ఐటి కేంద్రాల్లో స్వచ్ఛ్ సర్వేక్షణ ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, వ్యాపార ప్రాంతాల్లో డస్ట్‌బిన్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం, పది స్వచ్ఛ్ సూత్రాలను విస్తృతంగా ప్రచారం చేయడం, పారిశుధ్య కార్మికులను ఆరోగ్య పరీక్షలు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం, తడి, పొడి చెత్తపై మురికివాడల్లో కళాజాతుల ద్వారా చైతన్య కార్యక్రమాలను ఏర్పాటు చేయడం, పాత రిక్షాల స్థానంలో కొత్త రిక్షాలను ఏర్పాటు చేసి వాటి సంఖ్య పెంచడం,

కమ్యునిటీ హాళ్లను పరిశుభ్రంగా ఉంచడం, వీక్లీ మార్కెట్లలో టాయిలెట్లను ఏర్పాటు చేయడం, స్వచ్ఛ్ సర్వేక్షణ్‌పై సర్కిళ్ల వారీగా స్వీయ ర్యాకింగ్‌లు, సినిమా హాళ్లలో స్లైడ్ ద్వారా ప్రచార కార్యక్రమం, రేడియో ఛానళ్ల జింగిల్స్ ద్వారా ప్రచారం. వీధి వ్యాపారస్తుల నుంచి గార్బేజ్‌ను అదేరోజు రాత్రి, మరుసటి ఉదయం విధిగా సేకరించడం, తడి, పొడి చెత్తను జిహెచ్ఎంసి సిబ్బంది, ఉద్యోగులు విధిగా వేర్వేరు చేయడం, పాఠశాలలో స్వచ్ఛ్ హీరోలు, జీరోలను గుర్తించి అవార్డులు ప్రధానం చేయడం, బల్క్ గార్బేజ్ ఉత్పత్తి చేసే ఆసుపత్రులు, హోటళ్లు, సంస్థలకు కంపోస్టు యూనిట్ల ఏర్పాటుపై లిఖిత పూర్వకంగా సమాచారం అందించి కార్యక్రమాన్ని నిర్వహించడం, ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నుంచి జవహర్ నగర్ వరకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా పంపే వాహనాల సందర్భంగా ప్రత్యేక ప్రచారం కార్యక్రమాల నిర్వహణ, ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ల సుందరీకరణ, స్పష్టమైన కార్యక్రమాల పిన్ పాయింట్‌ల కార్యక్రమాల నిర్వహణ.

వికసించిన బాల మేధావులు



బుధవారం నెల్లూరులో విద్యావైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న దృశ్యం

నెల్లూరు, జనవరి 3 ప్రభాతవార్త-హారనాధపురం: రాష్ట్రస్థాయి45వ బాలల వైజ్ఞానిక, గణిత పర్యావరణ ప్రధర్శన 2017-18 బుధవారం స్థానిక సుబేదార్‌పేటనందుగల సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఛైర్మన్ బొమిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, నగర ఎమ్మెల్యే డా.పోలు బొయిన అనీల్ కుమార్ యాదవ్, నుఢా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, జిల్లా కలెక్టర్ రేవు ముత్యాల రాజు, పాఠశాల విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసుల రెడ్డి, సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ విశ్వనాథ, శాస్త్రవేత్త జగదీష్, ఎస్‌సిఆర్‌టి విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. తొలుత గురుకృప నృత్య కళాశాల విద్యార్దులు స్వాగత నృత్యాలతో అతిథులకు స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా డా.అనిల కుమార్ యాదవ్ మాట్లా డుతూ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మన నెల్లూరులో జరగడం గర్వకారణమన్నారు. గత 45సంవత్సరాలుగా ప్రభుత్వాలు విద్యార్దులకు సైన్స్‌పై అవగాహన కల్పించేందుకు, వారిలో ఉన్న సృజ నాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎందరో ఐఏఎస్, ఐపిఎస్‌లు చదివి దేశంలో ఉన్నత స్దానాల్లో స్దిర పడినవారున్నారని, అందుకు ఉదాహరణ మన జిల్లా కలెక్టర్ ముత్యాలరాజేనని పేర్కొన్నారు. బీదా రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విద్య.వైద్యరంగాలకు పెద్దపీట వేస్తున్నాయన్నారు. నుఢా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ సైన్స్ అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.

పాక్ కాల్పులకు బిఎస్ఎఫ్ జవాన్ మృతి

- -సాంబ సెక్టార్‌లో పాక్ కాల్పుల ఒప్పంద ఉల్లంఘన
- -పుట్టినరోజునే కాల్పులలో మృతిచెందిన జవాన్
- -బుధవారం సాయంత్రం 4గంటల ప్రాంతంలో కాల్పులు
- -ఎదురుకాల్పులు జరిపిన బిఎస్ఎఫ్



బిఎస్ఎఫ్

జమ్ము, జనవరి3,ప్రభాతవార్త కొత్త సంవత్సరం ప్రారంభంలో జమ్ముకాశ్మీర్‌లోని సాంబ సెక్టార్‌లో పాక్ కాల్పుల ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడింది. బుధవారం సాంబ సెక్టార్‌లోని అంతర్జాతీయ సరిహద్దులలో పాక్ సైనికులు కాల్పులు జరిపారు. భారత సైన్యం కూడా ఎదురు కాల్పులు జరిపింది. బుధవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో సరి హద్దులలో జరిగిన కాల్పుల ఘటనలో భారత సైన్యానికి చెందిన బిఎస్ఎఫ్(సరిహద్దు భద్రతా దళం) కానిస్టేబుల్ ఆర్.పి.హాజారా(50) తీవ్రంగా గాయబడ్డారు. అసుపత్రికి తరలి స్తుండగా మృతి చెందినట్లు అధికారులు తెలి పారు. బియస్ఎఫ్ పటాలానికి చెందిన హాజారా అంర్జాతీయ సరిహద్దులలో విధుల నిర్వ హిస్తున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షీ దాబాద్‌కు చెందిన హాజారా 27సంవత్సరాలుగా సరి హద్దులలో విధుల నిర్వహిస్తున్నారు. బుధ వారం హాజారా పుట్టినరోజు. తన సహచర సైని కులతో కలసి పుట్టిన రోజు వేడుకలను కూడా జరుపుకున్నారని తెలుస్తోంది. అయితే అదే రోజు కాల్పులలో మృతి చెందటంతో ఆయన కుటుంబంలో వాషాదం నెలకొంది.

రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

కేంద్రానికి మంత్రి జోగురామన్న వినతి

ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులతో భేటీ

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త : రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని అటవీ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన ఢిల్లీలో పలువురు కే ంద్రమం త్రులను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి సంబంధించి పలు అభివృద్ధి, సంక్షేమ అంశాలతో పాటు రాష్ట్రానికి రావాల్సిన నిధులపై ఆయన కేంద్ర మంత్రులతో చర్చించారు. అనంతరం ఢిల్లీ తెలంగాణ భవన్‌ఖలో మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి మహేశ్ శర్మను కలిసి అదిలాబాద్‌లో జంతు, పశు జీవ వైవిద్య ప్రదర్శన శాల ఏర్పాటుపై చర్చించినట్లు తెలిపారు. జంతు, పశు, జీవ వైవిద్య ప్రదర్శన శాఖ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి 185 కోట్లతో ప్రతిపాదన అందించిందని, ఇందులో కేంద్ర వాటా 125 కోట్లు త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. మిగిలిన వాటాలో రాష్ట్ర ప్రభుత్వం 45 కోట్లు, అంకుశ్ స్వచ్ఛంద సంస్థ 20 కోట్లను ఇచ్చే నిధులతో ప్రాజెక్టు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్ హెడ్‌క్వార్టర్స్ లో క్యాటగిరి వన్ విభాగంలో సైన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని సమావేశంలో భాగంగా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశామని తెలి పారు. రాష్ట్ర విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి మహేశ్ శర్మ ఫిబ్రవరి 6న హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ అంశాలను పరిష్కరిస్తానని హామినిచ్చినట్లు తెలి పారు. సామాజిక, న్యాయ శాఖ మంత్రి థావర్ చంద్ గెహ్లాట్‌తో బీసీ వర్గాల సమస్యలు, స్కాలర్ షిప్‌లపై చర్చించినట్లు మంత్రి జోగు రామన్న వివరించారు. కొత్తగా 15 బీసీ హాస్టళ్ళ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు గతంలోనే కేంద్రానికి పంపామని, అందుకు సంబంధించిన నిధులు, అనుమతులు త్వరగా విడుదల చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను త్వరగా కేటాయించాలని కేంద్రమంత్రిని కోరినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 113 బీసీ కులాలు ఉన్నాయని, ఇందులో కేవలం 85 కులాలను మాత్రమే ఓబీసీ కులాలుగా గుర్తించబడ్డాయని మంత్రి తెలిపారు. మిగిలిన కులాలను ఓబీసీలుగా గుర్తించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో వారికి అన్యాయం జరుగుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చామన్నారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి థావర్ చంద్ గెహ్లోట్ త్వరలోనే ఓబీసీ కమిషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారన్నారు. ఓబీసీ కమిషన్ ఏర్పాటుతో ఓబీసీ సమస్య పరిష్కార మవుతుందన్నారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధిపై కేంద్ర పర్యాటక శాఖ మంత్రి అల్ఫాన్స్‌తో చర్చించామని మంత్రి తెలిపారు. ఆదిలాబాద్‌లో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, జాతీయ, అంతర్జాతీయ సందర్శకులను ఆకర్శించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు.

ఇందులో భాగంగా కుంతాల, పొచ్చెర జలపాతాలను జాతీయ ప్రాజె క్టులుగా గుర్తించి అభివృద్ధి చేయడానికి సంబంధించిన 141 కోట్లతో కూడిన ప్రతి పాదనలను కేంద్రానికి గతంలో పంపామని మంత్రి గుర్తు చేశారు. భారీ పరిశ్రమల శాఖ మంత్రి అనంత్ జోగీతో రాష్ట్రంలోని భారీ పరిశ్రమల అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిపరు. రామగుండం ఫర్టిలైజర్, సిసిఐ ఏర్పాటుపై కేంద్ర మంత్రితో చర్చించామని, ఈ రెండు అంశాలను త్వరలోనే పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి హామిని చ్చారన్నారు. కేంద్ర మంత్రులను కలిసిన వారిలో అటవీశాఖ మంత్రితో పాటు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి వేణు గోపాలచారి, పార్లమెంట్ సభ్యులు జి.నగేష్, సీతారాంనాయక్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ఉన్నారు.,

సెలెక్ట్ కమిటీకి ట్రిపుల్ తలాక్ సవరణబిల్లు

రాజ్యసభలో అధికార, ప్రతిపక్షాల వాగ్యుద్ధం



గులాంనబీ ఆజాద్

న్యూఢిల్లీ, జనవరి 3: ట్రిపుల్ తలాక్ సవరణ బిల్లును సెలెక్ట్ కమిటీకి నివేదించాలనిప్రతిపక్షం పట్టు బట్టడంతో రాజ్యసభలో బుధవారం ట్రిపుల్ తలాక్ బిల్లు ప్రవేశపెట్టినా ప్రతిపక్ష అధికార సభ్యుల మధ్య తీవ్ర వాగ్యుద్ధం జరి గింది. చివరకు ఎటూ తేలకపోవడంతో రాజ్యసభ వాయిదా పడింది. ముస్లిం మహిళల హక్కులు, వివాహ పరిరక్షణ బిల్లు 2017 (ట్రిపుల్ తలాక్ బిల్లు)ను బుధవారం కేంద్ర న్యాయమంత్రి రవిశంకర్ ప్రసాద్ సభలోప్రస్తావించారు. సుప్రీం కోర్టు రాజ్యాంగబద్ధం కాదని ఇచ్చిన తీర్పుతో కేంద్రం ప్రత్యేకసవరణ బిల్లును తెచ్చింది. తృణమూల్ కాంగ్రెస్ ఎంపి సుఖేందు శేఖర్‌రాయ్ 125వ నిబంధన కింద సవరణను తెస్తూ ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి నివేదించాలని కోరారు. ఈబిల్లులో అనేక లోపాలున్నాయని, విభిన్న రంగాలనుంచి ఈ బిల్లుకు సలహాలు సూచనలు అవసరమని ఆయన అన్నారు. కాంగ్రెస్ సభ్యులు ఆనంద్‌శర్మకూడా సెలక్ట్ కమిటీకి నివేదించాలని ఏకీ భవించారు. టిఎంసి, ఎఐఎడిఎంకె, డిఎంకె, సిపిఐ, సిపిఎం, ఆర్‌జెడి, బిఎస్‌పి వంటిప్రతి పక్షాలు కూడా శర్మ ప్రతిపాదనను సమర్ధించాయి. సభ్యులు అనేకసార్లు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడంతో అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్యుద్ధం చోటు చేసుకుంది. ఒక దశలో ప్రతిపక్ష సభ్యులు ఆర్థిక మంత్రి, రాజ్య సభాపక్ష నాయకుడు అరుణ్‌జైట్లీ, కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్‌లను సైతం మాట్లాడనీయ కుండా తమ నిరసనను వ్యక్తం చేసారు. డిప్యూటి ఛైర్మన్ పిజె కురియన్ ఇందుకు సంబంధించి వివరణ ఇస్తూ సంబంధిత మంత్రి, రాజ్యసభా పక్ష నాయకులకు తమ అభిప్రాయాలు చెప్పే హక్కు ఉందన్నారు. సుప్రీం కోర్టునిషేధించినా ట్రిపుల్ తలాక్ కొనసాగుతోందని, అందువల్లనే ఈ బిల్లు అవసరం అయిందని వెల్లడించారు. ఆనంద్‌శర్మ, రాయ్‌లు చేసిన ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ మాట్లా డుతూ మొత్తం దేశం ట్రిపుల్ తలాక్‌ను వీక్షిస్తోందని, ఒక సభలో మీరు బిల్లుకు మద్దతిచ్చారని, ఎగువసభలో వ్యతి రేకిస్తున్నారని కాంగ్రెస్ సభ్యులనుద్దేశించి పేర్కొ న్నారు. ట్రెజరీ ఎంపిలు మాట్లా డుతూ సుప్రీం కోర్టు ట్రిపుల్ తలాక్‌పై ఇచ్చిన నిషేధం కేవలం ఆరు నెలలపాటు మాత్రమే అమలులో ఉంటుందని, ఫిబ్రవరి 22వ తేదీతో ముగుస్తుందని, అందువల్లనే ఈబిల్లు అత్యవసరంగా ముస్లిం వివాహిత మహిళల హక్కుల పరిరక్షణకోసం ప్రవేశ పెట్టామని సభ్యులు వెల్లడించారు. ప్రతిపక్ష సభ్యులు మాత్రం సెలెక్ట్ కమిటీకి నివేదించాల్సిందేనని, బిల్లులో అనేకలోపాలున్నాయని పట్టుబట్టారు.

ప్రతిపక్ష నేత గులాంనబీ ఆజాద్ ఈ బిల్లుపై ఓటింగ్ నిర్వ హించాలని, మెజార్టీ ఓటింగ్ వినిపించు కోన పుడు ఈ బిల్లు ఎలా సాధ్య పడుతుందని ప్ర శ్నించారు. అయితే చివరి వరకూ అధికార ప్రతిపక్ష సభ్యులమధ్య వాగ్యుద్ధం తగ్గకపోవడంతో రాజ్యసభను గురువారానికి వాయిదావేస్తున్నట్లు ఛైర్మన్ స్థానంలోని కురియన్‌ప్రకటించారు.

విశాఖ ఉక్కులో 10శాతం పెట్టుబడుల ఉపసంహారణకు ఆమోదం

హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త అద్భుతమైన పనితీరుతో ప్రభుత్వ రంగ పరిశ్రమలలో నవరత్నగా ప్రసిద్ధి చెందిన విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో పెట్టుబడులను ఉపసంహా రించు కోవడానికి కారణాలు ఏమిటని వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఉక్కు శాఖ సహాయ మంత్రి విష్ణుదేవసాయి సమా ధానం ఇచ్చారు. విశాఖలో ఉక్కులో పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదనకు 2012లోనే ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సూత్ర ప్రాయంగా ఆమోదం తెలిపిందని వెల్ల డించారు.

ప్రభుత్వం పెట్టుబడుల ఉప సంహరణ విధానాన్ని అను సరించి రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్‌లో ప్రభుత్వాన్ని ఉన్న 100శాతం వాటల్లో 10శాతాన్ని పబ్లిక్ ఇష్యూ ద్వారా విక్రయించడం జరుగు తుంద న్నారు. విశాఖ ఉక్కు నష్టాలను ప్రతి కూల మార్కెట్ పరి స్థితులు, ఉక్కు ఉత్పాదనల అమ్మ కాలలో క్షీణత, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లలో పెరి గిన బొగ్గు ధరలు, అంతర్జాతీయంగా ఉక్కు పరిశ్రమలో ఏర్పడిన మాంధ్యం ప్రధాన కారరణాలలో కొన్ని అవి మంత్రి వివరించారు. నియంత్రణ ఎత్తివేసిన రంగాలలో ఉక్కు ఉత్పా దన రంగం ఒకటన్నారు. అందువల్ల ఇందులో ప్రభుత్వం పాత్ర సంధాన కర్తకే పరి మితం అయిందన్నారు. ఈ నేపథ్యంలో దేశీయ ఉక్కు పరిశ్రమను పరిరక్షించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్ల డించారు. ఉక్కు వాణిజ్యానికి సంబంధించి దిగు మతులపై యాంటి డంపింగ్ డ్యూటీ విధించ డం, ఉక్కు దిగుమతులకు కనీస ధరను నిర్ణ యించడం, క్వాలిటీ కంట్రోల్ చర్యలు ద్వారా ఉక్కు ఉత్పాదనలు, దిగుమతులు బిఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ని బంధనలు విధించడం, ప్రభుత్వం వినియోగం కోసం కొనుగోలు చేసే ఉక్కు ఉత్పాదలన్నింటిని తప్పనిసరిగా దేశీయ ఉక్కు పరిశ్రమల నుంచి మాత్రమే సేకరించే విధానాన్ని ప్రకటించడం వంటి పలు చర్యలను ప్రభుత్వం చేపట్టినట్లు మంత్రి వివరించారు.

ఆ ఎంపిలపై అనర్హత వేటు వేయండి:ఎంపి వైవి సుబ్బారెడ్డి

హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త లోకసభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌తో వైఎస్సార్సీ ఎంపి వై.వి.సుబ్బారెడ్డి భేటి అయ్యారు. బుధవారం ఆమెను కలిసి పార్టీ ఫిరాయించిన ఎంపిలు ఎస్‌పివైరెడ్డి, కొత్తపల్లి గీత, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బుట్టారేణుకపై అనర్హత వేటు వేయాలన్నారు. రాజ్యసభలో జెడియు ఎంపిలపై వేటు వేసినట్లుగా వైఎస్సార్సీ కాంగ్రెస్ నుంచి గెలు పొంది, అనంతరం పార్టీ ఫిరా యించిన వారిపై కూడా చర్యలు తీసు కోవలన్నారు. సెక్రటరీ జనరల్ ఈ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పీకర్ తెలి పారన్నారు.

వైద్య పరిశోధనకు 'గణదర్పణ్' శరీరదానం

అవయవదానం చేయడం ఎంత గొప్పదో వైద్యశాస్త్ర పరిశోధనలకు మృతదేహాలను అప్పగించడం కూడా అంతే గొప్పవిషయం. ఈ ఆశయానికి కట్టుబడిన 35 మంది స్నేహితులు "గణదర్పణ్"పేరున ఒక సంస్థను పశ్చిమ బెంగాల్‌లో నెలకొల్పి తమ మృతదేహాలను వైద్యపరిశోధనకు అప్పగిస్తామని ప్రమాణం చేశారు. ఈ ఆదర్శానికి అంకితం అయ్యారు.1986 లో గణదర్పణ్ సంస్థకు శ్రీకారం చుట్టారు. తూర్పుభారతంలో అత్యంత ఉదారసంస్థగా వర్థిల్లుతున్న ఈ" గణదర్పణ్" లక్ష్యానికి తగ్గట్టు ఇప్పుడు మిలియన్ మంది తమ మృత దేహాలను పరిశోధనలకు అప్పగించడానికి నిర్ణయం తీసుకు న్నారు.ఈ వ్యవస్థ సంస్థాపక కార్యదర్శి ఏనలభైఎల్లపైబడిన వయోవృద్ధుడు బ్రజ్‌రాయ్ ఈ సందర్భంగా మృతదేహ దానం పై మాట్లాడుతూ మౌలిక సదుపాయలు అంతంత మా త్రంగా ఉండడం. కుటుంబ సంప్రదాయలు శవదానానికి అడ్డంకిగా ఉంటున్నాయని పేర్కొన్నారు. మృతదేహాలను వైద్య పరిశోధనకు అప్పగించడానికి ఎవరైతే మొదట ఒప్పుకున్నారో వారిలో చాలా మంది కుటుంబీకులు ఆయా దాతల మృత దేహాలను పశ్చిమబెంగాల్ మెడికల్‌కాలేజీలకు చేర్చడం సాధ్యం కాలేదని చెప్పారు. అయితే మృతదేహాలను దానం చేయడానికి సిద్ధమవుతున్న దాతల సంఖ్య రాను రాను పెరుగుతోంది ప్రతిఏటా 10.000 మంది తమ మృతదేహాలను. అప్పగించడానికి తమ వద్దకు వస్తున్నారని బ్రజ్‌రాయ్ తెలిపారు.శాస్త్రీయ పరిశోధనకు శరీరాన్ని అప్పగించడం గొప్ప కార్య క్రమంగా ప్రజలు ఇప్పుడిప్పుడే తెలుసుకొంటున్నారు. అందువల్ల ఈ శరీరదానంపై ఉన్న ఆంక్షలు, అపోహలు క్రమంగా తొలగిపోతున్నాయని బ్రజ్‌రాయ్ స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం మొత్తం మీద ఐదు అనుబంధ సంస్థల ద్వారా "గణదర్పణ్" పనిచేస్తోంది.1986నుంచి 2017 వరకు ఒక మిలియన్ మంది తమ శరీరాలను దానంగా ఇవ్వడానికి ప్రమాణం చేశారు. అయితే వీరిలో 1800 వ్యక్తుల శరీరాలు మాత్రమే" గణదర్పణ్ "ద్వారా మెడికల్‌కాలేజీలకు తరలించడమయిందని బ్రజ్‌రాయ్ పేర్కొన్నారు. అత్యధిక శాతం కేసుల్లో ఆయా వ్యక్తుల కుటుంబాల అభ్యంతరాలు అడ్డతగులు తున్నాయి. దాంతో ఆయా శవాలు దానం కాకుండా అంత్యక్రి యలతో అంతమవుతు న్నాయి. నగరాల అవతల చాలామంది మృతి చెందడంతో ఆయా వ్యక్తుల ఉనికి అవసాన దశలో కనుక్కోలేక పోతున్నారు.మౌలిక వ్యవస్థ లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. రాష్ట్రప్రభుత్వం నిర్వహణలోని ఆస్పత్రుల్లో ఇటువంటి మృతదేహాలను తక్షణం స్వీకరించే వ్యవస్థ,ఏర్పాట్లు సరిగ్గాలేనందునె తన తల్లి మృతదేహాన్ని వైద్యపరిశోధనకు అప్పగించలేకపోయినట్టు దక్షిణ కోల్‌కతాకు చెందిన కంప్యూ టర్ ఇంజినీర్ సుబ్రతామౌలిక్ చెప్పారు. ఆరోజుసాయంత్రం 4 గంటల ప్రాంతంలో మెడికల్ కాలేజీకి వెళ్లాం. కానీ 3 గంటల వరకే శవాలను తీసుకోగలిగామని మరునాడు మధ్యాహ్నం శవాన్ని తీసుకు రావలసిందిగా మెడికల్ కాలేజీవారు చెప్పారని కానీ అది వీలు కాలేదని సుబ్రతామౌలిక్ తెలిపారు. దానం చేస్తామని ప్రయాణం చేసిన వ్యక్తుల మృతదేహాల్లో చాలా తక్కువ వాటినే మెడికల్ కాలేజీలకు చేర్చగలుగుతున్నారన్న ప్రశ్నకు బ్రజ్‌రాయ్ వివరణ ఇచ్చారు. ఏ మృతదేహాలు దానానికి అప్పగించడానికి ప్రమాణం జరిగిందో ఆయా వ్యక్తు లు మృతిచెందిన 8 గంటల లోగానే మంచు గడ్డల శీతలీకరణతో శరీరాలను భద్రపరచవలసి ఉంటుంది. కానీ 2007 నుంచి మెడికల్ కాలేజీ సిబ్బంది కాలేజీ ఆవరణలో ఉండడానికి వీలు లేకుండా చేశారు.ఫలితంగా వారు సకాలంలో మృత దేహాల వద్దకు చేర్చలేక పోతున్నారని రాయ్ పేర్కొన్నారు. ఇటువంటి క్షేత్రస్థాయి సమస్యలను ప్రభుత్వం పరిష్కరిం చాల్సి ఉంది. తమ మృతదేహాలను పరిశోధనలకు అప్పగిస్తా మని ప్రమాణం చేసిన మిలియన్ మందిలో ఇంకా చాలమంది సజీవం గానే ఉన్నారు. అయితే ఈ పరిస్థితులను గమనించిన ప్రభుత్వం రాత్రి పగలు అనే తేడాలేకుండా రోజంతా మృత దేహాలను స్వీకరించేలా మెడికల్ కాలేజీల్లో సౌకర్యాలు అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తోందని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేబసిన్ భట్టాచార్య వివరించారు.



తూర్పుభారతంలో అత్యంత ఉదారసంస్థగా వర్థిల్లుతున్న ఈ" గణదర్పణ్" లక్ష్యానికి తగ్గట్టు ఇప్పుడు మిలియన్ మంది తమ మృత దేహాలను పరిశోధనలకు అప్పగించడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ వ్యవస్థ సంస్థాపక కార్యదర్శి నలభై ఎళ్ల పైబడిన వయోవృద్ధుడు బ్రజ్‌రాయ్ ఈ సందర్భంగా మృతదేహ దానం పై మాట్లాడుతూ మౌలిక సదుపా యలు అంతంత మా త్రంగా ఉండడం. కుటుంబ సంప్రదాయలు శవదానానికి అడ్డంకిగా ఉంటున్నాయని పేర్కొన్నారు.మృతదేహాలను వైద్య పరిశోధనకు అప్పగించడానికి ఎవరైతే మొదట ఒప్పుకున్నారో వారిలో చాలామంది కుటుంబీకులు ఆయా దాతల మృతదేహాలను పశ్చిమబెంగాల్ మెడికల్‌కాలేజీలకు చేర్చడం సాధ్యం కాలేదని చెప్పారు. అయితే మృతదేహాలను దానం చేయడానికి సిద్ధమవుతున్న దాతల సంఖ్య రాను రాను పెరుగుతోంది ప్రతిఏటా 10.000 మంది తమ మృతదేహాలను. అప్పగించడానికి తమ వద్దకు వస్తున్నారని బ్రజ్‌రాయ్ తెలిపారు.

శవదానంలోనే కాదు అవయవ దానంలో కూడా చాలామందికి అపోహలు ఆంక్షలు వీడడం లేదు. అవయవాన్ని దానం చేస్తే అవయవలోపంతో జీవితాంతం ఉండవలసి వస్తుందన్న భ్రాంతి చాలా మందిలో ఉంది. మరికొందరు పున ర్జన్మలో అవయవలోపం వెంటాడుతుందని నమ్ముతుం టారు. ఇలాంటి అపోహలే పెద్ద ఆటంకం. బెంగళూరుకు చెందిన గిఫ్ట్‌యువర్ ఆర్గన్ ఫౌండేషన్ సహ సంస్తాపకులు రేష్మ బూదియా కొన్ని భయాలు వివరించారు. ఒకరి అవయవాన్ని దానంగా తీసుకోవడం కుటుంబానికి ఖర్చు పెట్టవలసిన భారంగా భావించడం, లేదా దానానికి తగిన ఆరోగ్యవంతమైన అవయవం కాకపోవడం అనే అపోహలున్నాయి. ఇది వాస్తవా నికి ఒక అవయవం ఆరోగ్యమైనదా కాదా అన్నది డాక్టర్ చూడాలి. బలహీనమైన కళ్ళున్నవారు దానం చేయలేరన్న కథ ఉంది ఆరోగ్యకరమైన కార్నియా ఉంటే రెటీనా బలహీనంగా ఉన్న కంటిని దానంచేయవచ్చు. మరణ సమయంలో కనుగుడ్డు పూర్తిగా బయటకు తీసి వేయడమవుతుంది. కాని చివరికి కార్నియా మాత్రమే ఉపయోగించడమవుతుంది. అవయవ మార్పిడిపై మానసిక ఆందోళన కూడా ప్రభావం చూపుతుంది. మిచిగన్ యూనివర్సిటీ భారత్, అమెరికా దేశాల్లో ఇటీవల అధ్యయనం చేసింది. అవయవ మార్పిడికి ఈ రెండు దేశాలవారు ఇష్టపడడం లేదని తేలింది.దాతల నుంచి స్వీకరించడానికి ఇష్టపడడం లేదు. అవయవ మార్పిడివల్ల ప్రవర్తనలో మార్పువస్తుందని భారతీయులు అపోహ పడుతున్నారుఅవయవ స్వీకారానికి సిద్ధపడినా దాత నుంచి డిఎన్ఎ మార్పిడి, లేదా రక్తం మార్చడం వ్యక్తిగతంగా సరిపోవాలి.రక్తమార్పిడి సాధారణమే అయినా ప్రభావం ఉంటుందన్న అభిప్రాయం జనాల్లో ఉంది. మృతుల అవయవాలు స్వీకరిస్తే తాము కురూపులు అవుతారన్న భయం కూడా చాలామందిలో ఉంది. మానవ శరీరం పవిత్రమైనది.

అవయవ దానం చేస్తే కురూపి కారు. అంత్యక్రియలకు ఆటంకం ఉండదు. శస్త్ర చికిత్స తరువాత శరీరంపై కుట్లు జాగ్రత్తగా వేస్తామని డాక్టర్లు చెప్పారు. అవయవ దానంపై సంపూర్ణ అవగాహన కుటుం బాల్లో కలిగిస్తే సత్ఫలితాలు ఉంటాయని డాక్టర్లు చెబుతు న్నారు. అవయవ దానానికి కట్టుబడిన వ్యక్తులు మృతి చెంది తే వారి కుటుంబీకులు వారి అవయవ దానానికి ఇష్టపడడం లేదు. దాత కోరికను నెరవేర్చడం లేదని డాక్టర్లు చెబుతు న్నారు. ఏదెలాగైనా వైద్యపరిశోధనలకు మృతదేహాలను అప్పగించడంలోను రోగులకు అవయవ దానం చేయడం లోనూ ముసురుకున్న అపోహాలను తొల గించడంలో ప్రభుత్వంతోపాటు సేవాసంస్థలు డా క్టర్లు కూడా ప్రజల్లో అవగాహన పెంపొందిస్తేనే ఈ దానం సఫలీకృతమవుతుంది.

-వార్త రీసెర్చ్ డెస్క్

పూలే-అంబేద్కర్ జాతర ప్రారంభం

సైఫాబాద్, జనవరి 3 ప్రభాతవార్త: సావిత్రబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని పూలే-అంబేద్కర్ జాతర రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో రాష్ట్రంలో స్వేచ్ఛా, సమానత్వం, సోదరభావంతో కూడిన బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద 'పూలే-అంబేద్కర్ జాతర' ప్రారంభమైంది. ఈ జాతరను ఎఐసిసి కార్యదర్శి వి.హనుమంతరావు జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అంబేద్కర్‌కు, ఆయన రచించిన రాజ్యాంగానికి గౌరవం లేకుండా పోయిందని, అగ్రవర్ణాలు బడుగుబలహీన వర్గాలను, దళిత ప్రజలను అణగదొక్కుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం వచ్చిన తరువాత దళితులు, మైనారిటిలపై అధికంగా దాడులు పెరిగిపోయాయని, ఇందుకు పూణేలో జరిగిన సంఘటనే నిదర్శనమన్నారు.

సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ప్రసంగిస్తూ దళితుల హక్కులు హరించబడుతున్నాయని, రాజ్యాంగం ప్రకారం ప్రజలకు స్వేచ్ఛా లేకుండా పోయిందని, మహారాష్ట్ర మంగళవారం దళితులపై జరిగిన దాడులు దారుణమన్నారు. పూలే-అంబేద్కర్ జాతరకు ఆయన సంఘిభావం వ్యక్తం చేశారు. ప్రజాగాయకుడు గద్దర్ మాట్లాడుతూ పూల- అంబేద్కర్ జాతర ద్వారా ప్రజలు చైతన్య వంతులై 2009లో జరిగే ఎన్నికల్లో దళిత బహుజనులు రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మాభూములు, మానీళ్లు, మా ఉద్యోగా లు, మా అడవీ మాకే దక్కాలని డిమాండ్ చేశారు. పూలే-అంబేద్కర్ ఆశయాలు అమలుకు దళిత బహుజనులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లు రవి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు జరగడం లేదని, మహారాష్ట్రలో రక్తపాతం జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవ్వరికి స్వేచ్ఛా లేకుండా పోయిందని, ప్రభుత్వం గొంతులను నొక్కుతున్నదని, చివరికి నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా పోయిందని ఆరోపించారు.తెలంగాణ ప్రజలకు సామాజిక న్యాయం దక్కాలని యుపిఎ ఛైర్ పర్సన్ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని కేటా యిస్తే సామాజిక న్యాయం దక్కడం లేదని, ప్రజలను అణిచివేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.

పూలే -అంబేద్కర్ రాష్ట్ర కమిటి ప్రతినిధి ప్రభంజన్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ఈ జాతర నేటి నుంచి తెలంగాణలోని 31 జిల్లాల్లో పర్యటిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తుందని ఏప్రిల్ 29న నిజాం కళాశాల ప్రాంగణంలో లక్షలాది మందితో భారీ బహిరంసభ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు, సినీ యర్ జర్నలిస్టు జెబి రాజు, వివిధ సంఘాల నాయకులు నల్లా సూర్యప్రకాష్, రాజుఉస్తాద్, కె.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

'వక్ఫ్ బోర్డు భూముల'పై సిబిఐతో విచారణ జరిపించాలి

సైఫాబాద్, జనవరి 3 ప్రభాతవార్త: కబ్జాకు గురైన 44 వేల ఎకరాల వక్ఫ్ బోర్డు భూములపై ప్రభుత్వం తక్షణమే సిబిఐచే విచారణ జరిపించాలని, లేని పక్షంలో సిఎం క్యాంప్ కార్యాలయం ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని ఆల్ ఇండియా ముస్లిం మైనారిటి ఆర్గనైజేషన్ ఛైర్మన్ సయ్యద్ ముక్తార్‌హుస్సేన్, మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ ఎం.ఎ.సిద్ధిఖి డిమాండ్ చేశారు. గత సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ముస్లింలకు అనేక హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ముస్లింలను మోసం చేశారని వారు ఆరోపించారు. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే వక్ఫ్ బోర్డు ఆస్తులపై సిబిఐచే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ ముక్తార్ హుస్సేనీ

విచారణ జరిపిస్తానని, కబ్జాకు గురైన భూములను స్వాదీనం చేసుకుంటామని, కబ్జా చేసిన రాజకీయ నాయకులపై చర్యలు తీసుకుంటామని, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని, డబల్ బెడ్‌రూంలు కేటాయిస్తామని గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కెసిఆర్ వరాలు ప్రకటించారని, అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికి ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మోసం చేశారని ధ్వజమెత్తారు. ముస్లింల రిజర్వేషన్‌లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కెసిఆర్ చేతులు దులుపుకున్నారని, ఎన్‌డిఎకి సన్నిహితంగా ఉంటున్న కెసిఆర్ కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చి పార్లమెంట్‌లో బిల్లు ఎందుకు పెట్టించలేకపోయారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు

'డీఎస్సీ బాధితులకు' ఉద్యోగాలు కల్పించాలి

ఆందోళన లో1998, 2002, 2008, 2012 డీఎస్సీ బాధితులు

న్యాయం చేయాలని వేడుకుంటున్న డీఎస్సీ అభ్యర్థులు

వికారాబాద్, జనవరి 3, ప్రభాతవార్త : విద్యా వ్యవస్థకు ప్రస్తుతం ఉపాధ్యాయులు అవసరం... డీఎస్సీ బాధితులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇదివరకు పలుమార్లు ఇచ్చిన హామి నెరవేర్చేందుకు ఇంత కన్నా సరైన సమయం, సందర్భం మరొకటి ఉండదు. 2008 -డీఎస్సీ పరీక్ష రాసి క్వాలిఫైడ్ అయి(ఉద్యోగానికి ఎంపికై) సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేసుకున్నాక అప్పటి ప్రభుత్వం, అధికారుల అవినీతి అక్రమాలకు ఉద్యోగం పొందక నష్టపోయిన డీఎస్సీ బాధితులు తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేస్తారని భావించారు. అప్పట్లో ఇప్పుడున్న కేసీఆర్‌తో సహ కీలక పదవుల్లో ఉన్న కల్వకుంట్ల కవిత, ఈటెల రాజేందర్‌లు తప్పక న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. దీంతో డీఎస్సీ-008 బాధితులు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. ఇక తమ బతుకులు బాగుపడ తాయని జూన్ 2వ తేదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు ఉద్యోగాలు ఇస్తారని భావించారు. ఆ రోజు ఎలాంటి ప్రకటన రాలేదు. ఆ తర్వాత ఉపాధ్యాయులు లేని, ఉపాధ్యాయులు తక్కువగా ఉన్న పాఠశాలల్లో వీవీల నియామకంపై దృష్టి సారించిన ప్రభుత్వానికి డీఎస్సీ బాధితులు గుర్తుకు రాకపోవడం బాధాకరం. వీవీలకు బదులుగా డీఎస్సీ బాధితులను నియమించడానికి న్యాయం చేస్తా మని డీఎస్సీ బాధితులకు ఇచ్చిన హామిని నిలబెట్టుకోవడానికి సరైన సమయం ఇదేనని ఎందుకు గుర్తుకు రావడం లేదు అని విద్యావేత్తలు ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చెప్పులరిగేలా తిరిగినా న్యాయం చేయలేదు అప్పటి ప్రభుత్వాలు. తెలంగాణ ంష్ట్రంలో ఇప్పుడూ పరిస్థితి గతాన్ని తలపిస్తుందని కొందరు బాధితులు మనోవేదనకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే తమ బతుకుల్లో వెలుగు నిండుతుందని భావించి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు డీఎస్సీ బాధితులు. అనుకున్నట్లుగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. అనుకున్నట్లుగానే ముఖ్యమంత్రిగా కేసీఆర్, అప్పట్లో హామిలు ఇచ్చినవారు ప్రస్తుతం కీలక మంత్రులుగా అనుకుంటే వెంటనే ఉద్యోగాలు ఇచ్చేస్థానంలో ప్రభుత్వంలో ఉన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయుల అవసరం ఉంది. ఉపాధ్యాయుల అవసరం విద్యా వ్యవస్థకు అవసరమనుకున్నప్పుడల్లా వీవీలను నియమిద్దామా, డీఎస్సీ వేద్దామా అని చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వానికి గతంలో ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేస్తామని బాధితులకు ఇచ్చిన హామి గుర్తుకు రావడం లేదా, మానవతా దృక్పథం, సూపర్‌న్యూమరరీ అనే మాటలు గుర్తుకు రావడం లేదా అని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి కూడా డీఎస్సీ బాధితులకు సంబంధించిన ఫైలు మొత్తం పూర్తయి ముఖ్యమంత్రి సంతకం కోసం ముఖ్యమంత్రికి పంపడం జరిగిందని, ప్రస్తుతం ఈ ఫైలు ముఖ్యమంత్రి వద్ద ఉందని ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా గత సంవత్సరం జూన్ 29వ తేదీనాడు ప్రకటించారు. బాధితులకు న్యాయం చేయడానికి ఇంతకన్నా సరైన సమయం సందర్భం మరొకటి లేదని ముఖ్యమంత్రి దృష్టి సారించి ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. 1998, 2002, 2008, 2012 డీఎస్సీలకు సంబంధించి మొత్తం బాధితులు సుమారు 6947 మంది ఉంటారని పేర్కొంటున్నారు. ఇందులో చాలామంది తదుపరి డీఎస్సీలలో ఉద్యోగాలు పొందారు. ఇతర ఉద్యోగాలలో మరి కొంతమంది సెటిల య్యారు. ఇదిలా ఉండగా ఇందులో కొంతమంది మృతి కూడా చెందినట్టు బాధితులు అంటున్నారు. 1998 డీఎస్సీకి సంబంధించి బాధితులు రిటైర్‌మెంట్ వయస్సు కూడా దాటింది. బాధితుల వైపు దృష్టి సారిస్తే గత 18 సంవత్సరాలుగా ఉద్యోగం కోల్పోయి దుర్భర జీవితాలు అనుభవిస్తున్న హృదయ విదారక సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మొత్తం మీద డీఎస్సీ బాధితులు 3 నుండి 4 వేల మంది మాత్రమే ఉంటారని బాధితులు అంటున్నారు. ఇందులో డీఎస్సీ 2008 బాధితులు సుమారు 1,500 మంది ఉంటారని తెలిపారు. వెంటనే ఉద్యోగాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఫైలుపై సంతకం చేయాలని బాధితులు కోరుతున్నారు.

జనవరి 1 2018నాడు కేసీఆర్‌ను వేడుకున్న బాధితులు: మాకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని డీఎస్సీ- 2008, డీఎస్సీ-1998 క్వాలిఫైడ్స్ సంఘం నాయకులు శ్రీనివాస్‌నాయక్, శ్రీనివాస్‌లు ఈ నెల 1వ తేదీ నూతన సంవత్సరం 2018నాడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి వేడుకున్నారు. ముఖ్యమంత్రి సానుకూలంగానే స్పందించారు.

పిలిపించి మాట్లాడిన ముఖ్యమంత్రి కేసీఆర్: ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 జనవరి 3వ తేదీ డీఎస్సీ-2008 బాధితులను పిలిపించి క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. తప్పకుండా ఉద్యోగాలిచ్చి న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. హామి ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచింది. కేసీఆర్ ఇచ్చిన మాట తప్పరని ప్రగాఢ నమ్మకంతో డీఎస్సీ బాధితులు ముఖ్యమంత్రిని 2018 జనవరి 1వ తేదీనాడు అదే క్యాంపు కార్యాలయంలో కలిసి ఉద్యోగాలిచ్చి న్యాయం చేయాలని వేడుకున్నారు.

ఉద్యోగాలిచ్చి ఆదుకోండి-2008 డీఎస్సీ సాధన సమితి అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్:

ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగాలిచ్చి ఆదుకోవాలి. ముఖ్యమంత్రికి తమ గోడు వినిపించేందుకు ప్రయత్నించగా తమను క్యాంపు కార్యాలయానికి పిలిపించి సుమారు గంట పాటు సీఎం మాతో మాట్లాడారు. మాకు ఉద్యోగాలు ఇస్తామని హామి ఇచ్చారు. పాత డీఎస్సీ ఫైలు కూడా సీఎం వద్ద ఉందని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. ఇప్పుడు ఉద్యోగాలు ఇవ్వడానికి అను కూలంగా ఉంది. వీవీల బదులు మాకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నాం.ముఖ్యమంత్రి కేసీఆర్ జనవరి చివరికల్లా ఉద్యోగాలిస్తారనే నమ్మకముంది

-2008 డీఎస్సీ సాధన సమితి ఉపాధ్యక్షుడు మల్లికార్జున్‌గౌడ్

ముఖ్యమంత్రి చెప్పింది చేస్తారు. చేసి చూపిస్తారు. మాటిస్తే తప్పని ముఖ్యమంత్రి ఎవరన్నా ఉన్నారంటే అది కేసీఆర్. ముఖ్యమంత్రి కేసీఆర్‌పై నమ్మకముంది. మాకు ఉద్యోగాలిచ్చి న్యాయం చేస్తారు. వరంగల్ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాత డీఎస్సీ బాధితులకు మానవతా దృక్పథంతో ఉద్యోగాలు ఇస్తామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కేసీఆర్ ఇచ్చిన హామీలన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. బంగారు తెలంగాణలో భాగంగా మాకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చి డీఎస్సీ బాధితుల జీవితాల్లో బంగారు కాంతులు నింపాలి. ముఖ్యమంత్రి ఈ వైపుగా దృష్టి సారించి ఫైలుపై సంతకం చేసి న్యాయం చేయాలని డీఎస్సీ బాధితుల తరపున వేడుకుంటున్నా.

జిల్లాల వారీగా డీఎస్సీ-2008 క్వాలిఫైడ్స్ వివరాలిలా ఉన్నాయి

రంగారెడ్డి 220, వరంగల్ 88, మెదక్ 170, మహబూబ్‌నగర్ 287, అదిలాబాద్ 78, నిజామాబాద్ 120, కరీంనగర్ 190, ఖమ్మం 210, నల్గొండ 150, హైదరాబాద్ 8 డీఎస్సీ-2008 క్వాలిఫైడ్స్ ఉన్నారు. మొత్తం 1521 బాధితులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు.

నిజమైన చదువుల సరస్వతి సావిత్రిబాయ్ పూలే

బిసి కమిషన్ ఛైర్మన్ బిఎస్.రాములు



సమావేశంలో ప్రసంగిస్తున్న బిసి కమిషన్ ఛైర్మన్ బిఎస్.రాములు

చిక్కడపల్లి, జనవరి 3 ప్రభాతవార్త: బడుగు, బలహీనవర్గాలవారు చదువుకు నోచుకోని రోజుల్లో వారికి చదువుచెప్పి నిజమైన చదువుల సరస్వతి అనిపించుకున్న సావిత్రిబాయ్ పూలే అని బిసి కమిషన్ ఛైర్మన్ బిఎస్.రాములు అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సావిత్రిబాయ్ పూలే జయంతిని సావిత్రిబాయ్ పూలే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షురాలు బెల్లం మాధవి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం బిఎస్.రాములు మాట్లాడుతూ మహిళల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి మహిళలను చైతన్యవంతం చేసిన వీరవనిత సావిత్రిబాయ్ పూలే అని అన్నారు. కానీ ఇప్పటికీ కూడా దేశంలో మహిళలపై వివక్షదాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విశేషంగా సేవలందించిన వారికి అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేషన్ ఛైర్మన్ గుండు సుధారాణి, ఎంబిసి కార్పొరేషన్ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిసి కమిషన్ సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, కరీంనగర్ జిల్లా పరిషత్ ఛైర్మన్ తుల ఉమ తదితరులు పాల్గొన్నారు.

బడుల్లో బాలలకేది భరోసా!

- కొత్త అడ్మిషన్లు కోసం యాజమాన్యాల ఆరాటం
- ప్రైవేటు సంస్థలో ప్రమాణాలకు పాతర
- చీకటి గదులు, ఫైర్‌సేఫ్టీ, పనిచేయని లిఫ్టులు
- మెట్లపై నడవలేక బరువుతో చిన్నారులు ఇబ్బందులు



ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు నేలపై కూర్చోని విద్యనభ్యశిస్తున్న వైనం

హైదరాబాద్,జనవరి 3 ప్రభాతవార్త : నగరరంలో ప్రైవేటు స్కూళ్లు దోచుకోవడానికి పుట్టుకొచ్చాయనే విమర్శలు జోరందుకున్నాయి. విద్యాసంవత్సరం ప్రారంభంలో ఆడ్మిషన్లు తీసుకునేందుకు చూపుతున్న ఆరాటం భద్రతలో చూపించడంలేదంటున్నారు.రెండు కితం నుంచి ఆడ్మిషన్లు ప్రారంభం కావడంతో చిన్నారులను చేర్చుకునేందుకు జిమ్మిక్కులు ప్రదర్శిస్తునా న్నరు.ప్రవేశాల ప్రక్రియ ఈనెల 12వరకు ఉండటంతో తమకు వచ్చిన విద్యలను ప్రదరి ్శస్తున్నారు. అత్యాధునిక హంగులతో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని విదా ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని ఆదిరిపోయే హామీలిచ్చి లక్షల్లో డొనేషన్లు దండుకున్నారు.కానీ చిన్నారులకు సౌకర్యాలు ఏర్పాట్లు చేయడంతో పూర్తిగా విఫలమయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు.పాఠశాలలు ప్రారంభమై ఏడు నెలలు గడుస్తున్న నేటివరకు అరకొర సౌకర్యాలతో నెట్టుకొస్తున్నారు.స్కూళ్లకు అనుమతి తీసుకున్నప్పుడు ఏర్పాటు చేసిన వాటితో కాలం వెల్లదీస్తున్నారు.ఫైర్‌సేఫ్టీ మచ్చుకులేదు.చీకటి గదులు, నామమాత్రంగా మంచినీటి సరఫరా, వంగిపోతున్న బెంచీలు, పనిచేయని లిఫ్టులు పలుసమస్యలతో చిన్నారులు ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు.గ్రేటర్ పరిధిలో 1884 ప్రైవేటు బడులుండగా వాటిలో 7లక్ష 24వేలమంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు.వీటిలో సుమారు 700స్కూళ్లు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఫీజుల వసూలు చేయడం తప్ప చిన్నారులకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. వీరంతా స్దానిక రాజకీయ నాయకుల అండదండలతో ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురిచేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.వీటిలో ఎక్కువ శివారు ప్రాంతాల్లో ఉన్న యాజమాన్యాలు చేస్తున్నారు. ఒకవేళ విద్యార్ధి సంఘాల నాయకులు నిలదీస్తే ఈస్కూళ్లు ఫలానా మంత్రి బంధువులకు సంబంధించినది పేర్కొంటూ పాఠశాల లోపలి వెళ్లేముందు ఎమ్మెల్యే స్టిక్కర్ అట్టించిన వాహనం ఉంచి నిలదీస్తే బడి పరిసరాలకు రాకుండా తరిమికొడుతామని హెచ్చరికలు చేస్తున్నారు. మాబడులు మాఇష్టమనే పార్ములానే పాటిస్తున్నారు. ఇటీవల బాలాపూర్ ఒక విద్యార్ధి తల్లిదండ్రులు స్కూళ్ల బసు ్సలో సీట్లు సరిగ్గాలేకపోవడం, వానకురిస్తే అద్దా ్దలు పనిచేయకపోవడం విద్యార్దులు చలిగాలికి వణికిపోయి జ్వరాల బారినపడుతున్నారని అడిగితే మీపిల్లలను సొంత వాహానంలో పంపించాలని సమాధానం చెప్పారు.దీంతో వారు ఫీజులు చేతిలో పడ్డాక యాజమాన్యం అరాచకాలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అవినీతి గెలిచింది, అధికారులు ఓడిపోయారా?

భారీగా ఐఎఎస్‌ల బదిలీల వెనుక మతలబు ఏమిటి?

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,జనవరి3: రాష్ట్రంలో దాదాపు 30 మందికి పైగా అధికారుల బదిలీలు జరగడం వెనుక మతలబుపై చర్చనీయాంశంగా మారింది. ఈ బదిలీలతో అవినీతి గెలిచింది, అధికారులు ఓడిపోయారనే పరిస్థితి తేలింది. ఎమ్మెల్యేల అవినీతి అక్రమాలను స్వయంగా ఆయా జిల్లాల కలెక్టర్లే బయట పెట్టడం తెలంగాణలోనే కాక దేశ వ్యాప్తంగా చర్చనీ యాంశ మైనప్పటికీ, సదరు ఎమ్మెల్యేపై చర్యలు లేకపోగా, నేరుగా కలెక్టర్లపైనే బదిలీ వేటు పడింది. తమపై విమర్శ లు సంధించిన కలెక్టర్లపైనే ఎమ్మెల్యేలు బదిలీ వేటు వేయించారు. ఆ ఎమ్మెల్యేలు ఇద్దరూ ఉమ్మడి వరంగల్ జిల్లా వారే. వారిలో ఒకరు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అయితే ఇంకొకరు శంకర్ నాయక్. వీరిద్దరూ తీవ్ర విమర్శల పాలయ్యారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి భూ కబ్జాలను జనగామ కలెక్టర్గా ఉన్న శ్రీదేవసేన బయట పెట్టారు. ఎమ్మెల్యే కబ్జాలను తాను రంగంలోకి దిగి అడ్డు కుంటున్నట్లు ఆమె వెల్లడించారు. అలాగే మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తన పట్ల అసభ్యంగా ప్రవర్తించారని, తన చేయి పట్టుకున్నారని మహబూబాబాద్ కలెక్టర్ ప్రీతిమీనా ఆరోపించారు. దీనిపైన పెద్ద దుమా రమే రేగింది. ఇవి కాకుండా ఇతర అధికారుల బదిలీల్లో కూడా మంత్రులు, ఎమ్మెల్యేల ప్రభావం ఉందని తెలు స్తోంది. అవినీతి అంతం ప్రభుత్వ పంతం అనే నినాదం ఎలా ఉన్నా, తాజాగా జరిగిన కొన్ని బదిలీలు మాత్రం ఇందుకు విరుద్ధంగా జరిగినట్లుగా విమర్శలు వస్తున్నాయి. సీనియర్ అధికారుల్లో కొందరు అర్హతగా పోస్టింగ్స్ లభించడం వెనుక కారణాలపై ప్రత్యేక చర్చ జరుగుతున్నది. మొన్నటివరకు ఏ మాత్రం పనికిరాని అధికారిగా భావించి కీలక పదవుల నుంచి తొలగించి, తాజాగా మంచి పోస్టుల్లో నియమించడమెందుకని అంతర్గం ప్రశ్నార్థక మవుతున్నది. ప్రభుత్వ వ్యవహారాల కొన్ని విషయాల్లో తీవ్ర ఆరోపణలకు తావిస్తున్నది. గతంలో ఐపిఎస్ అధికార శిఖరంగా ఇంటలి జెన్స్ విభాగం నుంచి మార్చి ఏ మాత్రం ప్రాధానం కాని పోస్టుల్లో నియమించారు. బహుశ గతంలో ఏ సమయంలోనూ ఈ విధమైన నిర్ణయం జరగలేదు. ఇంటలిజెన్స్ వంటి విభాగంలో పనిచేసిన వారికి మరింత మెరుగైన పోస్టులు లభించాయి. కానీ ఐజి స్థాయి అధికారి ఈ విధంగా అవమానకర పోస్టును పొందిన పరిస్థితి గతంలో జరగలేదు. ఇక తాజాగా ఐఎఎస్ ల భారీ బదిలీలలోనూ ఇలాంటి పరిస్థితులు కనిపిస్తు న్నాయి. అవినీతి అరికట్టే విధంగా కలెక్టర్లు పనిచేస్తున్న సమయంలో వారిని ప్రోత్సాహం చడానికి బదులు ఇలాంటి నిర్ణయాలు తీసు కుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎలాంటి సందేశం ఇస్తున్నదనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. శాసనసభ్యులు కొందరు అక్రమాలకు, అవినీతికి పాల్పడుతున్నారని బహిరంగంగా కలెక్టర్ ప్రకటించారంటే తగిన ఆధారం ఉంటేనే ఇలా జరుగుతుందని అందరూ అంగీకరించాల్సిందే. ... ముందుకు వచ్చి ఇలాంటి ఆరోపణలు చేయరన్నది ప్రజల అభిప్రాయం. ఇది పాలనా యంత్రాంగం కూడా అంగీకరించక తప్పని విషయంగా ఉన్నతాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. కానీ ఇటీవలి కాలంలో ఐఎఎస్ల సంఘం కూడా నిర్వీర్యంగా మారిందని, దీంతో ఐఎఎస్లకు జరుగుతున్న ఇబ్బందులను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో ఆ సంఘం వెనుక బడుతున్నదని అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఐఎఎస్‌లకు సంబంధించిన క్యాడర్ పోస్టుల్లో ఐపిఎస్‌ను నియమించిన సివిల్ సప్లయిస్ విభాగం విషయంలో ఐఎఎస్ ల సంఘం తీవ్ర అవమానాన్ని ఎదుర్కొంది. ఈ మేరకు సమావేశమై, ఈ చర్యను ఖండించినా, వారు బహిరంగంగా చెప్పలేకపోయారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందించాలని మీటింగ్‌లో ప్రతిపాదించినప్పటికీ ఆ వినతి పత్రం రూపొందించినా, దీనిని ముఖ్యమంత్రికి అందించడంలోనూ వారు ధైర్యం చూపలేదు. తాజాగా కొందరు సీనియర్ ఐఎఎస్‌లకు అప్రధాన పోస్టులు లభించాయి. అతి కీలక పోస్టులకు మరికొందరిని నియమించారు. వారిలో కొందరు ప్రభుత్వం లెక్కలో అంత సమర్థులు కారు. కాని తాజాగా వారికి తిరిగి కీలక శాఖల్లో నియామకం లభించింది. పాలనా యంత్రాంగం తీసుకుంటున్న ఇలాంటి చర్యల వల్ల ఆరోపణలు పెరుగుతున్నాయి.



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజుతో భేటీ అయిన ఎంపి కవిత

కేంద్రమంత్రి సురేష్ ప్రభును కలిసిన ఎంపి కవిత

న్యూఢిల్లీ, జనవరి 3 ప్రభాతవార్త: కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి సురేష్‌ప్రభును నిజామాబాద్ ఎంపీ కె.కవిత బుధవారం న్యూఢిల్లీలో కలిశారు. నిజామాబాద్ జిల్లాలోని బాల్కొడ నియోజకవర్గంలో స్పైస్ పార్కు కోసం రాష్ట్ర ప్రభుత్వం 42 ఎకరాల భూమిని కేటాయించి, రూ.30 కోట్లుమంజూరు చేసింని మంత్రి సురేష్‌ప్రభుకు ఆమె తెలిపారు. డిపిఆర్‌ను స్పైస్ బోర్డు ప్రిపేర్ చేసిందని, పనులు వేగంగా జరుగుతున్నాయని వివరిం చారు. మంత్రి సూచన మేరకు ఫిబ్రవరి 3న స్పైస్ బోర్డుచైర్మన్, వాణిజయ మంత్రిత్వ శాఖ అధికారులు హైదరా బాద్‌కు వస్తున్నారు. అదేరోజు హైదరాబాద్‌లో ఒకవ ర్క్ షాపును నిర్వహిస్తారు. పసుపు పండించే రైతులు, పసు పును ఎగుమతి చేసే వ్యాపారాలు, పసుపు పంటతో అనుబంధం ఉండేవారు ఈవర్క్‌షాపుకు హాజరవుతారు.

టర్మరిక్ సెల్ ఏర్పాటు: తెలంగాణలో పసుపు రైతులను ఆదుకునేందుకు స్పెషల్ టర్మరిక్ సెల్‌ను ఏర్పాటు చేస్తారు. ఈసెల్‌ను ఫిబ్రవరిలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి సురేష్‌ప్రభు ప్రారంభిస్తారు. ఈసెల్ ద్వారా రైతులకు నాణ్యమైన పసుపు వంగడాలు, పంట చేతికి వచ్చిన తర్వాత ప్రాసెస్ చేసేందుకు రైతులకు బాయిలర్‌లను అందజేసేందుకు ఛైర్మన్‌ను కోరుతామని మంత్రి సురేష్‌ప్రభు చెప్పారు. పసుపు రైతులకు మేలు చేసేందుకు పంటకు మంచి ధర వచ్చేలా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిత్వ శాఖతో సంప్రదించి సంయుక్తంగా కార్యాచరణ రూపొందిస్తామని ఎంపీ కవితకు ఆయన హామీఇచ్చారు. పసుపు రైతులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన మంత్రి సురేష్‌ప్రభుకు కవిత కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి: మంత్రి తలసాని



బుధవారం పశుసంవర్ధక శాఖ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సచివాలయంలో పశుసంవర్ధక శాఖ అధికారుల నూతన డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పశుసంవర్ధక శాఖలో నూతన నియామకాలు, పదోన్నతులను చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. పశువైద్య సేవలను మెరుగుపరుచడం, ఆసుపత్రులలో మౌలిక వసతులను కల్పించడం జరిగిందని అన్నారు. అందరి కృషితో అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుతో పశుసంవర్ధక శాఖ ఉన్నతమైన గుర్తిం పును సాధించిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనతో రూ. 5వేల కోట్ల ఖర్చుతో చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. గొర్రెల కొనుగోలు కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్ళి ఎంతో శ్రమిస్తున్న పశుసంవర్ధక శాఖ అధికారులు, వైద్యులకు మంత్రి అభినందనలు తెలిపారు. జీవాలకు సేవ చేయడం ఎంతో అదృష్టమని, జీవాలకు అవసరమైన వైద్యం సకాలంలో అందించడంతో పాటు గ్రాసం అందుబాటులో ఉండేవిధంగా చూడాలని సూచించారు. జీవాలకు అవసరమైన మందులు, వ్యాక్సిన్‌లు పశువైద్య శాలలకు అందించడమే కాకుండా జీవాల వద్దకే వైద్యసేవలు అందించే ఉద్దేశంతో సంచార పశువైద్యశాలలను ప్రారంభించుకున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పశుసంవర్ధక శాఖ మరింత అభివృద్ధి సాధిస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల బదలీ అయిన పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేష్ చందా పశుసంవర్ధక శాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు కార్యదర్శి రేణుకాదేవి, టిఎస్ఎల్‌డిఎ సీఈఓ మంజువాణి, పశుసంవర్ధక శాఖ అధికారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ బేరీ బాబు, విఎఎస్‌ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పెంటయ్య, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసి డ్రైవర్, కండక్టర్‌పై దాడిచేసిన వ్యక్తుల అరెస్ట్

గోషామహల్, జనవరి 3, ప్రభాతవార్త: టిఎస్ ఆర్‌టిసి డ్రైవర్,కండక్టర్‌పై దాడిచేసి డబ్బులు లాక్కున్ని తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను అబిడ్స్ పోలీసులు అరెస్ట్ చేసి వారినుంచి 9,490 రూపాయ లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గత డిసెంబరు 28న బషీర్‌బాగ్ వద్ద టిఎస్‌ఆర్‌టిసి డ్రైవర్, కండక్టర్‌పై దాడిచేసి డబ్బులు లాక్కున్న సంఘటన విధితమే. బుధవారం అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ ఎ.గంగారాం, డిఐ ఎన్.మోహన్ రావుతో కలిసి అబిడ్స్ ఎసిపి జి.భిక్షంరెడ్డి మాట్లాడుతూ కింగ్‌కోఠి నియాత్‌ఖానా పరధాగేట్ ప్రాంతానికి చెందిన మహ్మద్ సర్ఫరాజ్ యుద్దీన్ ఖాన్(35), యాకుత్‌పురా, రెయిన్‌బజార్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ముక్తార్ ఎలియాస్ ముట్(28), లంగర్‌హౌస్ సర్దార్‌బాగ్ ప్రాంతానికి చెందిన సబీర్ హుస్సేన్ ఎలియాస్ సబీర్(23) గతే డిసెంబరు 28 తెల్లవారు జామున వర్నా కారు (ఎపి-26పి 9359) బషీర్‌బాగ్ లా కళాశాల రహదారిపై వస్తున్నారు. ముందున్న టిఎస్‌ఆర్‌టిసి బస్సు డ్రైవర్ సైడ్ ఇవ్వడం లేదని అగ్రహించి కరీంనగర్ జిల్లా వేములవాడ డిపోకు చెందిన టిఎస్‌ఆర్‌టిసి బస్సు (టిఎస్0080) డ్రైవర్ రత్నాకర్‌రెడ్డి, కండక్టర్ రవీందర్‌పై దాడి చేసి బ్యాగ్‌లో ఉన్న 9,496 రూపాయలను తీసుకుని ఉడాయించారు. దీంతో రత్నాకర్‌రెడ్డి, రవీందర్ అబిడ్స్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. దాడిచేసి తప్పించుకు తిరుగుతూ కారులో అబిడ్స్, ఎంజె మార్కెట్, జుమ్మెరాత్ బజార్, లంగర్ హౌస్‌మీదుగా తిరిగారు. అక్కడి నుంచి జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సిసి కెమెరాల ఆధారంగా వర్నాకారును గుర్తించి ఆర్‌టిఎ కార్యాలయంలో సంప్రదించి వారి అడ్రస్ గుర్తించి, అదుపులోకి తీసుకుని విచారించి కేసు నమోదు చేశారు. మహ్మద్ షర్ఫారాజ్ యుద్దీన్‌ఖాన్ గతంలో హత్యకేసులో నిందితుడని ఎసిపి భిక్షంరెడ్డి తెలిపారు. నిందితులను పట్టు కోవడంలో కష్టపడిన సిఐలు గంగారాం, మోహన్ రావులోపాటు ఎస్‌ఐ లక్ష్మయ్య, కానిస్టేబుళ్లను ఎసిపి జి.భిక్షంరెడ్డి అభినందించారు. ఈ కేసును అదనపు ఇన్‌స్పెక్టర్ మోహన్‌రావు, ఆధ్వర్యంలో ఎస్‌ఐ లక్ష్మయ్య దర్యాప్తు చేస్తున్నారు. కాగా ప్రతిఒక్కరు సిసికెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తప్పించుకు తిరుగుతున్న వర్నా కారును సిసి కెమెరాల ద్వారా గుర్తించినట్లు చెప్పారు.

టిఎస్ఆర్టీసి ఆర్థికస్థితి మెరుగుకు ప్రత్యేక చర్యలు: ఛైర్మన్ సోమారపు

హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త: అద్భుతమైన మానవవనరులు ఉన్న సంస్థకు పేరు ప్రఖ్యాతులు సాధిం చడంలో ప్రతిఒక్కరి కృషి దాగి ఉందని టిఎస్ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ తెలిపారు. గతేడాది కంటే ఈఏడాది మరింత పురోభివృద్ధి సాదించేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందని అధికారులకు సూచించారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని అధికారులు తనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సందర్భంలో బుధవారం సంస్థ అభ్యున్నతిపై వారితో చర్చించారు. సంస్థ ఎండి జి.వి.రమణా రావుతోపాటు ఈడిలు, ఉన్నతాధికారులు, అధికారులు, ఛైర్మన్‌కు పుష్పగుచ్చాలు అందించి న్యూఇయర్ గ్రీటింగ్స్ చెప్పారు. ఈసందర్భంలో అధికారులతో ఛైర్మన్ కాసేపు సంస్థ విషయాలపై మాట్లాడారు. 2017లో కొన్ని డిపోలు లాభాల్లోకి రావటం, మరికొన్ని నష్టాలలను అధిగమించే స్థాయికి చేరుకోవడం మంచి పరిణామమన్నారు. ఇదేదిశలో ఈఏడాది కూడా మరింత ప్రయత్నం చేస్తే అన్ని డిపోలు పూర్తిస్థాయిలో లాభాలను ఆర్జించగల్గు తాయన్నారు. ఈమేరకు అందరి సహకారం అవసరమన్నారు. ఎండి. రమణారావు మాట్లాడుతూ సంస్థ ఆర్థికంగా మరింత పుంజుకోవడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మరోవైపు నూతన పద్దతుల ద్వారా ఆర్థికాభివృద్ది సాధించేదిశలో ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. కష్టపడి పనిచేసే కార్మికులు, ఉద్యోగులు, మరింత వేగాన్ని అందుకున్నట్లయితే సంస్థ పతాకస్థాయికి చేరుకుంటుందనే నమ్మకం తమకు ఉందన్నారు.

సంక్రాంతికి 3,262 ప్రత్యేక బస్సులు


ఎపి 1,352, తెలంగాణ 1,910

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: సంక్రాంతి సందర్భంగా నగరం నుంచి వివిధ ప్రాంతాలకు 3,262 ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేసినట్లు ఆర్టీసీ రంగారెడ్డి రీజనల్ మేనేజర్ యాదగిరి విలేకరుల సమావేశంలో తెలిపారు. 10 నుంచి 13 వరకూ ఆంధ్రాకు 1,352, తెలంగాణలోని పలు ప్రాంతాలకు 1,910 బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. 11, 12 తేదీల్లో రోజువారీగా నడిచే బస్సుల్లో ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తయ్యాయని, ప్రత్యేక బస్సులకోసం ఆన్‌లైన్ రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. ఈ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని శివారు ప్రాంతాల నుంచి బస్సులు నడుపుతామని చెప్పారు. విజయవాడ, ఖమ్మంవైపు వెళ్లే బస్సులను ఎంజిబిఎస్ నుంచే నడుపుతామని అన్నారు. ఎంజిబిఎస్, జూబ్లీ బస్‌స్టేషన్, ఎల్బీనగర్, ఉప్పల్ బస్‌స్టాప్‌లలో సంక్రాంతి నాలుగు రోజులు సీనియర్ అధికారులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటారన్నారు. దూరప్రాంతాల బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీలుంటాయని ఆయన వెల్లడించారు.

1000 రకాల స్వీట్లతో అలరించనున్న స్వీట్ ఫెస్టివల్

హైదరాబాద్, జనవరి 03, ప్రభాతవార్త: ఈనెల 13 నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ స్వీట్ ఫెస్టివల్‌లో 1000 రకాల స్వీట్లు తీపిప్రియులను అలరించనున్నాయి. దేశంలోని పలు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన స్వీట్లతో పాటు విదేశాలలో ప్రఖ్యాతిగాంచిన స్వీట్లను సైతం ఇక్కడ అందుబాటులో ఉంచనున్నారు. ఈమేరకు బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో కైట్ ఫెస్టివల్ బ్రోచర్‌ను రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి ఎ.చందూలాల్, ప్రభుత్వ కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఫెస్టివల్‌లో భారీ సంఖ్యలో స్వీట్లను అందుబాటులో ఉంచనున్నామని చెప్పారు. తయారీదారులు తమ ఇంటి వద్ద తయారు చేసి గానీ, లేదా అక్కడికక్కడే గానీ స్వీట్లను తయారు చేయవచ్చని తెలిపారు. అలాగే, ఈనెల 13 నుంచి మూడు రోజుల పాటు 3వ అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సిబిఐపి అవార్డు అందుకున్న ట్రాన్స్‌కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్‌రావు



హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రతియేటా ఇచ్చే ప్రతి ష్టాత్మక సిబిఐపి అవార్డును ఈ యేడాది తెలంగాణ ట్రాన్స్‌కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్‌రావు అందు కున్నారు. బుధవారం న్యూ ఢిల్లీలో సాయంత్రం జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రుల సమక్షంలో సిఇఐపి అధ్యక్షుడు రవీందర్‌కుమార్ వర్మ ఈ అవార్డును అందిం చారు. సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్ సిబిఐపి జ్యూరీ ఇటీవలే ప్రభాకర్‌రావును ఈ ప్రతిష్టాత్మక అవార్డు కోసం ఎంపిక చేసింది. విద్యుత్ సరఫరా రంగంలో విశేష కృషి చేసి దేశంలోనే తెలంగాణ ట్రాన్స్‌కో పనలు రంగాల్లో అగ్రగామిగా ఎంపిక నిలిపినందుకు ఎంపిక చేసినట్లు బోర్డు ప్రకటించింది. సాయంత్రం జరిగిన అవార్డుల కార్యక్రమంలో కేంద్ర మానవవనరులు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సత్యపాల్ సింగ్, కేంద్ర జలవనరుల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్, విద్యుత్ శాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్‌సింగ్, సిబిఐపి ఉపాధ్యక్షులు మసూద్ హుస్సేన్, కార్యదర్శి కంజిల్లా, కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి యుపి సింగ్ సాంప్రదాయేత ఇంధన వనరుల శాఖ కార్యదర్శి ఆనంద్‌కుమార్, కేంద్ర విద్యుత్ శాఖ కార్యదర్శి అజయ్‌కుమార్ బల్లాలు పాల్గొన్నారు. గడిచిన మూడున్న సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా 514 సబ్‌స్టేషన్, 1724 పవర్ ట్రాన్స్ పార్మర్లు, 19154 కి.మీ కొత్త లైన్లు, విద్యుత్ సరఫరా వ్యవస్థకు 40శాతం అదనపు సిస్టంను జతచేశారు.

2002 బ్యాచ్ ఐఎఎస్‌లకు పదోన్నతులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,జనవరి3: సంవత్సరం 2002 బ్యాచ్‌లోని నలుగురు ఐఏఎస్ అధికారులకు కార్యదర్శులుగా పదోన్నతులు పొందారు. పదోన్నతులు పొందిన వారిలో రఘునందన్‌రావు (కలెక్టర్ రంగారెడ్డి), జ్యోతిబుద్ధ ప్రకాష్(సెక్రటరీ, షెడ్యూల్ కాస్ట్ డవలప్‌మెంట్), చిరంజీవులు (కమిషనర్, హెచ్‌ఎండిఎ), సుదర్శన్‌రెడ్డి(కేంద్ర రక్షణ శాఖలో డెప్యూటేషన్) ఉన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

8,9 తేదీల్లో ఆల్ ఇండియా విప్‌ల సదస్సు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,జనవరి3: ఈనెల 8,9 తేదీల్లో రెండు రోజుల పాటు ఆల్ ఇండియా విప్‌ల సదస్సు జరుగనుంది. రాజ్‌స్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరుగనున్న పార్లమెంట్,అసెంబ్లీ చీఫ్ విప్,విప్‌ల సదస్సు జరుగనుంది. దీనికి అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి హరీష్‌రావు, అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు, టిఆర్‌ఎస్ చీఫ్ విప్, విప్‌లతో పాటు అన్ని పార్టీల చీఫ్ విప్‌లు హాజరవుతారు.

ఎక్సైజ్ సిబ్బందికి నూతన వాహనాలు సమకూరుస్తాం: మంత్రి పద్మారావు

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి నూతన వాహనాలు సమకూర్చనున్నట్లు మంత్రి టి.పద్మారావు తెలి పారు. ఎక్సైజ్ శాఖలో ఉన్న అన్ని యూనియన్లు ఒకేతాటిపై ఉండాలన్నారు. బుధవారం సచివాల యంలోని తన చాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రొహి బిషన్, ఎక్సైజ్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ-2018ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమ యంలో ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు తమ ఉద్యో గాలను పణంగా పెట్టి పోరాటం సాగించారన్నారు. తెలంగాణ ఆవిర్భవించిన తరువాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు గుడుం బాపై ఉక్కుపాదం మోపి గుడుంబా నుంచి బాధి తులను కాపాడటం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని గుడుంబా రహితంగా మార్చడానికి నిరంతరం శ్రమిస్తున్న కానిస్టేబుల్ నుంచి డీసీ వరకు ఎక్సైజ్ సిబ్బందికి అందిరికీ ప్రభుత్వం వాహనాలు అందిస్తున్నారు. ఈ విషయంపై సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందనీ, దీనిపై ఆయన త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో టీఎస్‌బీసీఎస్ ఛైర్మన్ దేవీప్రసాదరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ సోమేష్ కుమార్, అడిషనల్ కమిషనర్ రాజశేఖరరావు, జాయింట్ కమిషనర్ అజయ్ రావు, మంత్రి ఓఎస్డీ రాజేశ్వరరావు, అసోసియేషన్ ప్రసిడెంట్ వివేకా నందరెడ్డి, జనరల్ సెక్రటరీ హరికిషన్ తదితర నేతలు పాల్గొన్నారు.

ఎఫ్ఆర్‌డిఐ బిల్లును రద్దు చేయాలి

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: ఎఫ్ఆర్‌డిఐ బిల్లును రద్దు చేయాలని రిటైర్డ్ ఇండస్ట్రియల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (రివ్వా) డిమాండ్ చేసింది. రివ్వా ఆధ్వర్యంలో బుధవారం ఎఐటియుసి కార్యాలయంలో ఎఫ్ఆర్‌డిఐ బిల్లుపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి బి.రాంబాబు మాట్లాడుతూ బిల్లు విషయంలో ప్రభుత్వం ప్రజలకు నిజాలు చెప్పకుండా మోసం చేస్తోందని విమర్శించారు. బిల్లులోని 49, 52, 53 క్లాజులు డిపాజిటర్ల హక్కులు హరించే విధంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకు రుణాలు ఎగ్గొట్టిన వారిపై చర్యలు తీసుకోకుండా ఇప్పుడు కొత్తగా ఎఫ్ఐఆర్‌డిఐ చట్టం తేవటంలో కుట్ర ఉందన్నారు. పాలకులే బ్యాంకు దోషులుగా ఉన్న విచిత్ర పరిస్థితి నేటి సమాజంలో ఉందన్నారు. పారిశ్రామికవేత్తలు బ్యాంకులకు ఎగనామం పెట్టిన డబ్బులు సుమారు 10 లక్షల కోట్లు, బ్యాంకులలో వివిధ రంగాల ప్రజలు దాచుకున్న డబ్బులు 96 లక్షల కోట్లు, ఎఫ్ఆర్‌డిఐ చట్టం తెస్తారనే ప్రచారంతో ప్రజలు భయభ్రాంతులై సుమారు 25 లక్షల కోట్లు డిపాజిట్లు విరమించుకున్నట్లు సమాచారం ఉందనా న్నరు. ఆర్థిక విశ్లేషకులు డి పాపారావు, ఎఐటియుసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఉజ్జిని రత్నాకరరావు, తదితరులు మాట్లాడారు. డిపాజిటర్ల డబ్బుపై వారికే హక్కు ఉండాలని, డిపాజిట్లకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వాలని, విశ్రాంత కార్మికుల డిపాజిట్లకు 12 శాతం వడ్డీ చెల్లించాలని, తదితర 5 తీర్మానాలు సభ ఆమోదించింది.


పాతబస్తీకి సిఎం ఎవరు.? సిపిఐ నారాయణ సూటిప్రశ్న

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కెసిఆర్ అయితే పాతబస్తీకి అసదుద్దీన్ ఓవైసీనా? హోం మంత్రి అక్బరుద్దీన్ ఓవైసీనా.? ఎందుకుపాతబస్తీలో మెట్రో రైలు తీసు కురావడం లేదు ? అని సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో సగభాగమైన పాతబస్తీ అభివృద్ధికి ప్రభుత్వం వివక్షత చూపితే ఊరుకోబోమనానరు. నారాయణతో పాటు సిపిఐ నాయకులు పల్లా వెంక ట్‌రెడ్డి, ఇటి నర్సింహా, పార్టీ నగర కార్యదర్గ సభ్యు లు బుధవారం నగరంలోని మెట్రోరైలులో తార్నాక నుంచి అమీర్‌పేట వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా అమీర్‌పేటలో నారాయణ మాట్లా డుతూ నగరంచుట్టూ మెట్రో ప్రయాణిస్తుంటే పాత బస్తీలో ఇంకా మెట్రో రైలు నిర్మాణ పనులు ప్రారం భించక పోవడం వెనుక అంతర్యమేమిటన్నారు.

'టిఎస్ఐపాస్ పనితీరు అద్భుతం'

హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త: పారిశ్రామిక వర్గాల నుంచి ప్రభుత్వ విధానాలకు వచ్చే సానుకూల ఫీడ్‌బ్యాక్ పనిచేసేందుకు స్ఫూర్తినిస్తుం దని మంత్రి కెటిఆర్ అన్నారు. పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ద్వారా ఉద్యోగాలు కల్పించాలన్న తమ లక్ష్యంవైపు పనిచేసేందుకు ఇది దోహదం చేస్తుందన్నారు. బుధవారం టిఎస్ఐపాస్ పనితీరుపై మంత్రి కెటిఆర్‌కు డెల్ ఎక్సెల్ ఫార్మా సిఈఓ రఘుపతి కందారపు ఒక సందేశం పంపారు. గతంలో వివిధ కంపెనీల్లో పనిచేసిన రఘుపతి సొంత పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు చేసిన ప్రయత్నాల్లో ప్రభుత్వం, ప్రభుత్వ విధానాలతో తన అనుభవాలను మంత్రితో పంచుకున్నారు. తాను గత 15 సంవత్సరాలుగా అనే కంపెనీల్లో ఫార్మా రీసెర్చ్ విభాగానికి హెడ్‌గా పనిచేశానని, తనకు ఇంతటి సులభమైన, పారదర్శకత అనుభవం ఎప్పుడూ కలగలేదన్నారు.

వర్గీకరణపై ప్రభుత్వ వైఖరేంటో సిఎం కెసిఆర్ ప్రకటించాలి: మోత్కుపల్లి



హైదరాబాద్, జనవరి 3 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వ వైఖరి ఏమిటో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటిం చాలనీ..వెంటనే మంద కృష్ణ మాదిగను విడుదల చేయాలనీ టిడిపి-టిఎస్ పోలిట్‌బ్యూరో సభ్యుడు మోత్కుపల్లి నర్సింహులు డిమాండ్ చేశారు. బుధవారం ఎన్టీఆర్‌భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ చేయాలనుకుంటున్నారా? వద్దనుకుంటు న్నారా? ఆశపెట్టడం ఎందుకు? ఆశపడ్డవారిని అణగదొక్కడం ఎందుకో ప్రభుత్వమే సమాధానం చెప్పాలని కోరారు. ధర్నా చేసిన మందకృష్ణ మాదిగను గతంలో అరెస్ట్ చేసి 10 రోజులు జైలులో పెట్టారనీ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఈవిధంగా జైలులో పెట్టలేదని..ప్రజాస్వామ్యంలో ధర్నాలు చేయడం ప్రజల హక్కు అని, ఎవరూ మాట్లాడినా అరెస్ట్ చేసి జైలులో పెట్టడం ఎంతవరకు సమంజసమని మోత్కుపల్లి ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పరిష్క రించడం పోయి అణిచివేసే వైఖరిని అనుసరిస్తున్న ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. మందకృష్ణమాదిగ ఆయన ఆఫీసులో నిరసన తెలుపుతున్నా అరెస్ట్ చేసి కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌లో తిండి పెట్టకుండా ఆయన్ను విడుదల చేయలేదన్నారు. ఆయన ఏమైనా దొంగా? వర్గీకరణ ఉద్యమం శాంతియుతంగా చేస్తున్న ప్రభుత్వమే రెచ్చగొడుతుందన్నారు. ఇదేవిధంగా కొనసాగితే రాబోయే కాలంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని నర్సింహులు హెచ్చరిం చారు. రాష్ట్రంలో మాదిగలు లేని ఊరులేదని.. 16% దళితుల్లో 10% మాదిగలే ఉన్నారనీ వీరు ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే పరిస్థితి వస్తుంద న్నారు. ఇంటింటికి దీక్ష, గ్రామపంచాయతీల వద్ద ధర్నాలు మాదిగలు, ఉపకులాలు చేసే పరిస్థితులు వస్తాయన్నారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం హామీల అమల్లో విఫలమైందని..మూడెకరాల పంపిణీలో, గ్రామాల్లో అందరికీ ఉద్యోగం ఇస్తామన్న హామాల్లో విఫలమైందన్నారు. పేద ప్రజల పక్షాన ప్రభుత్వం పనిచేయడం లేదన్నారు.

గజ్వేల్ ఆసుపత్రి స్థాయి 100 పడకలకు పెంపు

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న మెదక్ జిల్లా గజ్వేల్ ఆసుపత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గజ్వేల్ ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రిగా ఉంది. దీనిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని నిర్ణయించినందున ఇందుకు అవసరమైన రూ. 21 కోట్ల విడుదలకు పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ దీనికి సంబంధించిన ప్రతిపాదనలు గతంలోనే పంపగా, వీటిని పరిశీలించిన అనంతరం సంబంధిత నిధుల విడుదలకు పరిపాలనా అనుమతులు జారీ చేస్తున్నట్లు రాజేశ్వర్ తివారీ జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు.

అలిపిరి ఘటనలో మావోయిస్టులు 17 క్లైమోర్ మైన్స్ వాడారు

ఒక్క ఫ్లాష్ లైట్‌తో పేల్చారు, నాటి ఘటనపై సైబర్ ఎస్‌పి

హైదరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త: ఉమ్మడి ఎపికి చంద్రబాబు నాయుడు సిఎంగా వున్న సమయంలో తిరుపతిలోని అలిపిరి వద్ద 2003 అక్టోబర్‌లో నిషిద్ధ మా వోయిస్టులు జరిపిన దాడిలో మొత్తం 17 క్లైమోర్ మైన్స్ వాడినట్లు నాటి ఘటనపై పరిశీలన జరిపిన సైబర్ వింగ్ ఎస్‌పి ఒకరు తెలిపారు. నక్సలైట్లు అంతకు ముందు కూడా క్లైమోర్ మైన్స్ వాడిన ఉదంతా లున్నా ఏకంగా ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న కాన్వాయ్‌పై దాడి చేయడం అదే తొలిసారి అని ఆయన తెలిపారు. చంద్రబాబునాయుడుపై దాడికి వాడిన క్లైమోర్ మైన్స్‌ను నక్సలైట్లు ఒక్క ఫోటో ఫ్లాష్‌తో పేల్చి వేశారని, అయితే అదృష్టవశాత్తూ తొమ్మిది మైన్స్ పేలగా ఎనిమిది పేలలేదని ఆయన వెల్లడించారు. ఈ ఘటన జరిగిన నాడు హైదరాబాద్‌లో తాను పనిచేస్తున్నానని, ఈ ఘటన సాయంత్రం నాలుగు గంటల సమయంలో జరిగిందని, దీనిపై సమాచారం అందగానే మరుసటి రోజు ఉదయం విమానంలో తిరుపతికి తన బృందంతో వెళ్లానని ఆయన తెలిపారు. ఎఫ్ఎస్ఎల్ బృందంతో అలిపిరి వద్ద పేలుడు జరిగిన ప్రాం తంలో వెళ్లిన సమయంలో అంతా గందరగోళంగా వుందని, ఘటనా స్థలంలో ఐదారు వందల మంది ఉన్నారని, ఇదే సమయంలో అక్కడ పేలకుండా వున్న ఎనిమిది క్లే మోర్ మైన్స్ వున్నాయని ఆయన తెలిపారు.

రాష్ట్ర బడ్జెట్‌పై కసరత్తు మొదలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,జనవరి3: ప్రణాళిక,ప్రణాళికేతర పద్దులు లేకుండా ప్రగతి పద్దు, నిర్వహణ పద్దు పేరుతో కొత్త తరహాలో 2018-19 వార్షిక సంవత్సర బడ్జెట్‌కు ఆర్థిక శాఖ సన్నాహాలు చేస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను,ప్రస్తుత సంవత్సరం కేటాయించిన నిధులలో ఇప్పటి వరకు ఎంత ఖర్చయింది? ఇంకా ఎన్ని నిధులు అవసరం? అనే విషయంపై ప్రభుత్వ శాఖలు నివేదిక తయారు చేస్తున్నాయి. ఈనెల 9వ తేదీలోగా అన్ని శాఖలు బడ్జెట్ ప్రతిపాదనలను పంపాలని ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి మొదటి వారంలోనే ప్రవేశపెట్టనున్నందున రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనను త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈసారి రాష్ట్ర బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి కేటాయింపులు పెంచడంతో పాటు, రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.8వేల చొప్పున పంటల పెట్టుబడి పథకానికి కూడా కేటాయింపులు చేయనున్నారు. గతంలో ఆర్థిక సంవత్సరం మొదలైన మొదటి ఆరు నెలలు వరకు బడ్జెట్ కేటాయింపుల్లో కనీసం 10శాతం నిధులు కూడా ఖర్చు చేయడంతో అధికారులు విఫలమయ్యేవారు కానీ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించడంతో ఏ ప్రాంతంలో ఎక్కడ ఎవరికి ఎంత నిధులను ఖర్చు చేశామనే విషయంపై అధికారులు అప్రమత్తంగా ఉంటున్నారు. నిధులు సద్వినియోగమయ్యే లా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఫలితంగా ఈసారి మొదటి ఆరు నెలల్లోనే నిర్ణీత పరిమితిని మించి నిధులను ఖర్చు చేశారు.

మొదటి టెస్టుకు జడేజా డౌట్?

కేప్‌టౌన్: బిసిసిఐ బుధవారం మొదటి టెస్టు గురించి మరో సంచలన వార్త విడుదల చేసింది. దక్షిణాఫ్రికా పర్యటనలో భారత జట్టుకు ఎంపికైన రవీంద్ర జడేజా రాలేని పరిస్థితుల్లో ఉన్నాడట. ఇంకో శుభవార్త ఏమంటే కాలికి గాయంతో మ్యాచ్ ఆడలేనని చెప్పిన ఇప్పుడు గాయం తగ్గిపోవడంతో ఆడేందుకు మళ్లీ సిద్ధమయ్యాడు. భారత్ జట్టు ఆల్-రౌండర్ రవీంద్ర జడేజా కొద్ది రోజులుగా వైరల్ జ్వరంతో బాధపడుతున్నాడు. అది గమనించిన వైద్యులు 48 గంటల పాటు చిక్సిత్స నిమిత్తం విశ్రాంతి కావాలంటూ అభిప్రాయ పడ్డారు. జనవరి 5న మ్యాచ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆ రోజు ఉదయానికి గానీ జట్టులో ఎవరు ఆడాడనే అని తేల్చిచెప్పలేం. ఈ విషయం అలా ఉంచితే భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ ధావన్ దక్షిణాఫ్రికా టూర్‌కు సెలక్టై కాలి గాయం తోనే మ్యాచ్ ఆడేందుకు వచ్చాడు. అయితే ప్రాక్టీస్‌లోనే ధావన్ ఆడలేడంటూ మ్యాచ్‌కు దూరం పెట్టారు. కాగా, ఈరెండు రోజుల్లో ధావన్ మళ్లీ కోలుకుని ఫిట్‌అని నిరూపించుకున్నాడు. మళ్లీ ఆడేందుకు ఫిట్‌తోఉన్నట్లుధావన్ స్పష్టం చేశాడు.

ాయfVmంచి కోలుకున్న ధావన్



మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనున్న భారత జట్టు...


విరాట్ కోహ్లీ (కెప్టెన్), ఎం.విజయ్, కెఎల్ రాహుల్, శిఖర్ ధావన్, ఛతేశ్వర్ పుజారా, అజింక్యా రహానె(వైస్‌కెప్టెన్), రోహిత్ శర్మ, వృద్ధిమాన్ సాహా (వికెట్ కీపర్), ఆర్ అశ్విన్, రవీంద్ర జడేజా, పార్థివ్ పటేల్ (వికెట్ కీపర్), హార్థిక్ ఫాండ్యా, భువనేశ్వర్ కుమార్, మొహమ్మద్ షామీ, ఇషాంత్ శర్మ, ఉమేశ్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా.

టీ20 క్రికెట్‌లో మున్రో ప్రపంచ రికార్డు...

క్రిస్ గేల్‌ను దాటేసిన మున్రో...



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: వెస్టిండీస్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్ ఆటగాడు కోలిన్ మున్రో అరుదైన ఘనత సాధించాడు. క్రిస్ గేల్, బ్రెండెన్ మెక్‌కల్లమ్, ఎవిన్ లూయిస్, రోహిత్ శర్మలను దాటి ప్రపంచ రికార్డుని నెలకొల్పాడు. టీ20 క్రికెట్‌లో మూడు సెంచరీలు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. బే ఓవల్ మైదానంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడో టీ20లో కోలిన్ మున్రో తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. ఈ మ్యాచ్‌లో 47 బంతుల్లో సెంచరీని నమోదు చేశాడు. మొత్తంగా 196.2 స్ట్రైక్ రేట్‌తో 53 బంతుల్లో 104 పరుగులు చేశాడు. రెండో టీ20లో హాఫ్ సెంచరీతో మెరిసిన కోలిన్ మున్రో, మూడో టీ20లో 53బంతుల్లో 3 ఫోర్లు, 10 సిక్స్‌ల సాయంతో 104 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. మున్రో విజృంభణతో న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 243 పరుగులు చేసింది. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ అయిన కోలిన్ మున్రో జనవరి 6, 201న బంగ్లాదేశ్‌పై జరిగిన మ్యాచ్‌లో తొలి టీ20 సెంచరీని నమోదు చేశాడు. ఆ మ్యాచ్‌లో 54 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఇక,రెండో సెంచరీ భారత్‌పై సాధిం చాడు. రాజ్‌కోట్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. దీంతో ఒక క్యాలండర్ ఇయ ర్‌లో రెండు టీ20 సెంచరీలు చేసిన ఆటగాడిగా అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో మూడు సెంచరీలు చేసినందుకు గాను మున్రోకి 36 ఇన్నిం గ్స్‌లు అవసరమయ్యాయి. ప్రస్తుతం వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌లో మూడు హాఫ్ సెంచరీలు నమోదు చేసిన ఆటగాడిగా ము న్రో చరిత్ర సృష్టించాడు. మూడో టీ20లో మున్రో చేసిన సెంచరీ టీ20ల్లో అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసిన ఆటగాళ్ల జాబితాలో క్రిస్‌గేల్, ఆరోన్ పించ్‌తో కలిసి ఐదో స్థానంలో నిలబెట్టింది. అంతేకాదు మార్టిన్ గుప్టిల్‌తో కలిసి మున్రో నెలకొల్పిన 136 పరుగులు భాగస్వామ్యం టీ20 క్రికెట్‌లో టాప్ 10 అత్యధిక భాగస్వామ్యాల్లో ఒకటిగా నిలిచింది. గుప్టిల్ 38 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సుల సాయంతో 63 పరుగులు చేశాడు.



బ్యాడ్మింటన్ కోర్టులో సైనాతో మరియు క్రికెటర్ సురేశ్ రైనా

బ్యాడ్మింటన్ కోర్టులో సైనాతో పాటు రైనా

హైదరాబాద్: ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ (పిబిఎల్)లో భారత క్రికెటర్ సురేశ్ రైనా సందడి చేశాడు. డిసెంబర్‌లో ప్రారంబమైన పిబిఎల్ పోటీలు ప్రస్తుతం లక్నోలో జరుగుతున్నాయి. టోర్నీలో భాగంగా అవధె వారియర్స్ -అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్ మధ్య మ్యాచ్‌లు నిర్వహించారు. ఈ పోటీలకు భారత క్రికెటర్ సురేశ్ రైనా హాజరయ్యాడు. దీంతో స్టేడియంలో రైనా అనే పిలుపుతో మార్మోగింది. అవధె వారియర్స్ 4-3తో విజయం సాధించింది. అనంతరం వారియర్స్ ఆటగాళ్లు రైనాతో కలిసి ఫోటోలు దిగారు. భారత స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ తన తల్లితో కలిసి రైనాతో ఫోటోకు ఫోజులిచ్చింది. అనంతరం సైనా నెహ్వాల్ మాట్లాడుతూ....మ్యాచ్‌లు తిలకించేందుకు వచ్చి...ఆటగాళ్లను ప్రోత్సహించిన రైనాకు ధన్యవాదాలని పేర్కొంది. అలాగే పిబిఎల్ టోర్నీ సందర్భంగా బ్యాడ్మింటన్ చాంపియన్ సైనా నెహ్వాల్ జట్టు అవధె వారియర్స్‌కు మద్ధతివ్వడం ఎంతో ఆనందంగా ఉంది. జట్టుకు నా శుభాకాంక్షలని రైనా తెలిపాడు.సయ్యద్ ముస్తక్ అలీ ట్రోఫీలో పాల్గొనేందుకు రైనా లక్నో చేరుకున్నాడు. యో యో పరీక్ష పాసైన రైనా దేశవాళీ క్రికెట్‌లో అంతగా రాణించకపోవడంతోనే దక్షిణాఫ్రికా పర్యటనకు ఎంపిక చేయలేదని బిసిసిఐ సెలక్టర్లు తెలిపారు. ఇక ఈ ఏడాది ఐపిఎల్‌లో రైనా చెన్నై సూపర్ కింగ్స్‌లోనే ఆడనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

సఫారీ పిచ్‌లపై భువనేశ్వర్ ప్రమాదకారి: శ్రీనాథ్

న్యూజిలాండ్: దక్షిణాఫ్రికా గడ్డపై భారత బౌలింగ్ విభాగాన్ని ముందుండి నడిపించే సామర్థ్యం ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ ఉందని మాజీ బౌలర్ జవగళ్ శ్రీనాథ్ అభిప్రాయపడ్డాడు. శుక్రవారం నుంచి కేప్‌టౌన్ వేదికగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సిరీస్ తీరుపై మీడియాతో శ్రీనాథ్ బుధవారం మాట్లాడారు. సఫారీలతో టెస్టు సిరీస్ కోసం మహ్మద్ షమీ, ఉమేశ్ యాదవ్, భువనేశ్వర్ కుమార్, ఇషాంత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, హార్థిక్ పాండ్యా తదితర ఫాస్ట్ బౌలర్లని జట్టులోకి భారత సెలెక్టర్లు ఎంపిక చేశారు. భువనేశ్వర్ కుమార్ బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగలడు. దానికి పిచ్ నుంచి కొంచెం పేస్ లభిస్తే చాలు. అతను అలవోకగా వికెట్లు పడగొట్టగలడు. భారత్ జట్టుకి అతను పెద్ద ఆస్తి...ముఖ్యంగా దక్షిణాఫ్రికా బౌన్సీ పిచ్‌లపై అతను మరింత ప్రమాదకారి. గత ఏడాదిన్నర కాలంగా భువీ చాలా మెరుగయ్యాడు. ఈ సఫారీ పర్యటనలో జట్టుని ముందుండి నడిపిస్తాడని నానమ్మకం అని శ్రీనాథ్ వివరించాడు.

సచిన్ చెప్పాడనే అకాడమీని ఓపెన్ చేశా: కాంబ్లీ

న్యూఢిల్లీ: ప్రాణ స్నేహితులైనటువంటి భారత మాజీ ఆటగాళ్లు సచిన్ టెండూల్కర్, వినోద్ కాంబ్లీ ల మధ్య ఉన్న స్నేహం గురించి క్రికెట్ అభిమానులకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వీరిద్దరూ బాల్యం నుంచి ప్రముఖ క్రికెటర్ గురువు రమాకాంత్ అచ్రేకర్ వద్ద శిక్షణ తీసుకున్నారు. టీమిండియా తరుపున తమ క్రికెట్ కెరీర్‌ను దాదాపు ఒకే సమయంలో ఆరంభించారు. సచిన్ తన అసాధారణ ప్రతిభతో సుదీర్ఘ కాలం క్రికెట్ ఆడగా వినోద్ కాంబ్లీ మాత్రం మధ్యలోనే వెనుదిరిగాడు. అయితే క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత మళ్లీ మైదానంలో అడుగుపెట్టడానికి మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఇచ్చిన సలహానే కారణమని తాజాగా కుంబ్లే వెల్లడించారు. నేను అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత తదుపరి భవిష్యత్ కార్యాచరణపై సందిగ్ధంలో ఉన్నాను. వ్యాఖ్యానం చేయాలా...?లేదా టెలివిజయణ్ ఎక్స్‌పర్ట్ అయ్యాలా..? అని నిర్ణయించుకో లేకపోయాను. కానీ నాకు క్రికెట్ అంటే ఎంతో ఇష్టం కనుక మళ్లీ మైదానంలో అడుగుపెట్టాలనే నిర్ణయించుకున్నానని బాంద్రా కుర్లాలో క్రికెట్ కోచింగ్ అకాడమనీకి ప్రారంభించిన అనంతరం విలేకరుల సమావేశంలో కుంబ్లే ఈ విషయం చెప్పారు. సచిన్ టెండూల్కర్‌కు బాగా తెలుసు నేను క్రికెట్‌ఋ ఎంతగా ఆరాధిస్తానో.అందుకే, నన్ను క్రికెట్ కోచింగ్ అకాడమీని ఎందుకు ప్రారంభించకూడదని సచిన్ సూచించాడని తన ప్రాణ స్నేహితున్ని వినోద్ గుర్తు చేసుకున్నారు. ఆ కారణంగానే ప్రస్తుతం సచిన్ చూపిన మార్గంలో తాను పయనిస్తూ అకాడమీ ప్రారంభించానన్నారు. భారత క్రికెట్ చరిత్రలోనే తొలిసారి వరుసగా రెండు డబుల్ సెంచరీలు సాధించిన ఘనత కుంబ్లేకు ఉంది. తనను మళ్లీ ఫీల్డ్‌లోని తీసుకొచ్చిన ఘనత మాత్రం సచిన్‌దే. అచ్రేకర్‌సర్ నుంచి మేం నేర్చుకున్న పాఠాలను ముందు తరం ఆటగాళ్లకు నేర్పేందుకు సమయంవచ్చిందనితాను అనుకుంటున్నానన్నారు. యువ క్రికెటర్లు దీన్ని సద్వినియోగం చేసుకుంటే ఇది గొప్ప విషయమని కుంబ్లే అభిప్రాయపడ్డారు.




సచిన్, కాంబ్లీ (ఫైల్ ఫోటో

పంజాబ్ ఆటగాళ్లకు షాక్...

ఒక్కరికే ఛాన్స్ అన్న సెహ్వాగ్..

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)లో అంతకముందు కింగ్స్ ఎలెవన్ జట్టు తరుపున ఆడిన ఆటగాళ్లకు నిజంగా ఇది చేదువార్త. ఐపిఎల్ 2018 కోసం ఒకే ఒక్క ఆటగాడిని ఎలెవన్ పంజాబ్ ఫ్రాంచైజీ అట్టిపెట్టుకోవాలని చూస్తున్నట్లు ఆజట్టు డైరెక్టర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. 2018 సీజన్ కోసం ఆటగాళ్లను అట్టిపెట్టుకునే కార్యక్రమం గురువారం ముంబైలో జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వీరేంద్ర సెహ్వాగ్ బుధవారం స్పోర్ట్స్ కీడాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. కేవలం ఒక్క ఆటగాడిని మాత్రమే అట్టిపెట్టుకోవాలని భావిస్తున్నాం. అంతకుముందు పంజాబ్ తరుపున అద్భుత ప్రదర్శన చేసిన గ్లెన్ మ్యాక్స్‌వెల్, డేవిడ్ మిల్లర్,హాషీం ఆమ్లా, సందీప్ శర్మ, మోహిత్ శర్మల కోసం రైట్ టు మ్యాచ్ కార్డులను వినియోగిస్తాం. ఈసారి కొత్త టాలెంట్‌ను వెతికే పనిలో పడ్డాం. సందీప్ శర్మ, అక్షర్ పటేల్ అలాగే వెలుగులోకి వచ్చారని సెహ్వాగ్ తెలిపారు.కింగ్స్ ఎలెవన్ పంజాబ్ జట్టు సహ యజమాని నెస్ వాడియా కూడా మాట్లాడుతూ జట్టు మొత్తాన్ని రీబిల్ట్ చేయాలని అనుకుంటున్నాం. అయితే ఈ నిర్ణయం బ్రాడ్ హాడ్జ్, సెహ్వాగ్‌లకే వదిలేశామని అన్నాడు. ఇదిలా ఉంటే ఇప్పటికే ఫ్రాంఛైజీలు తమ వద్ద అట్టిపెట్టుకునే ఆటగాళ్ల జాబితాను వెల్లడించాయి. డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్ కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు ఆల్‌రౌండర్లు హార్థిక్ పాండ్యా, కృనాల్ పాండ్యాను తన వద్దే అట్టిపెట్టుకుంది. ఈ వేలానికి ముందు ఫ్రాంచైజీలు ముగ్గురు ఆటగాళ్లను తమ వద్దే అట్టిపెట్టుకునే వెసులుబాటుని ఐపిఎల్ నిర్వాహకులు కల్పించిన సంగతి తెలిసిందే. ఇందుకుగాను జనవరి 4ని చివరి తేదీగా నిర్ణయించింది. దీంతో ముంబై ఇండియన్స్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు పాండ్యా బ్రదర్స్‌ను తన వద్దే అట్టిపెట్టుకుంది. రిటెన్షన్ పాలసీలో భాగంగా ఈ ముగ్గురిని ఎంపిక చేసుకుంది. ఇక,రైట్‌టు మ్యాచ్ కింద జస్ప్రీత్ బుమ్రా, పొల్లార్డ్ ముంబై మళ్లీ జట్టులోకి తీసుకునే అవకాశముంది. చెన్నై సూపర్‌కింగ్ జట్టు కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని, ఐపిఎల్ సూపర్‌స్టార్ సురేశ్ రైనాలను అట్టిపెట్టుకుంటుండగా...రవీంద్ర జడేజా విషయంలో కాస్త సందిగ్ధత నెలకొంది. ఇక, ఢిల్లీ డేర్ డెవిల్స జట్టు కాస్త అయోమయంలో ఉన్నట్లు తెలిసింది. రిషబ్‌పంత్, శ్రేయాస్ అయ్యర్‌లను ఢిల్లీ తిరిగి తీసుకునే అవకాశం ఉంది.





చెన్నై జట్టులో ధోనీ, రైనా

చెన్నై: ఐపిఎల్ 2018 సీజన్‌కి గాను చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ అట్టిపెట్టుకునే ఆటగాళ్ల వివరాలను వెల్లడించింది. ఐపిఎల్ నిబంధనల ప్రకారం ప్రతి ఫ్రాంచైజీకి ముగ్గురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే వెసులుబాటు ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ జట్టు మాజీ కెప్టెన్ ధోని, సురేశ్ రైనా, జడేజాలను తీసుకుంటామని గతంలో చెన్నై ఫ్రాంచైజీ ప్రకటించింది. తాజాగా అట్టిపెట్టుకునే ఆటగాళ్ల జాబితా నుంచి రవీంద్ర జడేజీ పేరుని తొలగించినట్లు తెలుస్తోంది. అతడి స్థానంలో మరో యువ క్రికెటర్‌ను తీసుకోవాలనే యోచనలో చెన్నై ఉన్నట్లు తెలుస్తోంది. మేము కచ్చితంగా ధోని, సురేశ్ రైనాలను అట్టిపెట్టుకుంటాం. ఇక మూడో క్రికెటర్ ఎంపికపై ఇంకా చర్చిస్తున్నామని చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ అధికారి ఒకరు తెలిపారు. ఐపిఎల్ 2018 సీజన్ కోసం జనవరి 27, 28 తేదీల్లో బెంగుళూరు నిర్వాహకులు వేలం నిర్వహించనున్నారు. ఈ వేలానికి ముందు ఫ్రాంచైజీలు ముగ్గురు ఆటగాళ్లను తమ వద్దే అట్టిపెట్టుకునే వెసులుబాటుని ఐపిఎల్ నిర్వాహకులు కల్పించిన సంగతి తెలిసిందే. దీంతో...జనవరి 4లోపు అట్టిపెట్టుకునే ఆటగాళ్ల జాబితాను బిసిసిఐ ఫ్రాంచైజీలు సమర్పించాల్సి ఉంది. కాగా, ఐపిఎల్ 2018 సీజన్ ఆరంభానికి ముందే అదరగొడుతుంది. ఐపిఎల్ పది సీజన్లను పూర్తి చేసుకుంది. అయితే ఇప్పటివరకు వేలం పాటను మాత్రమే ప్రత్యక్ష ప్రసారం చేసేవాళ్లు. కానీ ఈసారి మాత్రం వేలానికి ముందు జరిగే ఈ అట్టిపెట్టుకునే కార్యక్రమాని ్న కూడా ప్రసారం చేయాలని ఐపిఎల్ నిర్వాహకులు నిర్ణయించారు. ఐపిఎల్ గవర్నింగ్ కౌన్లిస్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది. ఆటగాళ్లను అట్టిపెట్టుకునే కార్యక్రమం గురువారం ముంబైలో తాజ్‌లాండ్స్ ఎండ్‌లో నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గం.లకు స్టార్ స్పోర్ట్స్ ప్రత్యేకంగా ప్రసారం చేయనుంది.

అండర్ 19 క్రికెట్ ప్రపంచకప్‌కు అంపైర్ల ప్యానల్ ప్రకటించిన ఐసిసి

ప్యానల్‌లో భారత్ నుంచి ఇద్దరికి చోటు.



న్యూఢిల్లీ: న్యూజిలాండ్ వేదికగా జనవరి 13 నుంచి ప్రారంభం కానున్న అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్‌కు చెందిన ఇద్దరు అంపైర్లు అనిల్ చౌధురి, సికె నందన్‌లకు చోటు దక్కింది. ఈ మేరకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) బుధవారం 14మందితో కూడిన అంపైర్ల ప్యానల్‌ను ప్రకటించింది. న్యూజిలాండ్ ఆతిథ్య మిస్తోన్న ఈ అండర్ 19 ప్రపంచకప్ 12వ ఎడిషన్ కావడం విశేషం. అంపైర్ల ప్యానల్‌లో రాబర్ట్ బైలీ, గ్రెగొరీ బ్రాత్‌వైట్, అనిల్ చౌధురి, నిగెల్ దుగిడ్, షాన్ జార్జ్, షాన్ హేగ్, మార్క్ హా థ్రోన్, రన్మోర్ మార్టినెజ్, సికె నందన్, అహ్సాన్ రాజా, షోజాబ్ రాజా, తిమోతి రాబర్ట్ రాబిన్సన్, లాంగ్టాన్ రుసెరె, పాల్ విల్సన్‌లు ఉన్నారు. వీరితో పాటు ఐసిసి డెవల్మెంట్ ప్యానల్‌లో డేవిడ్ ఒదియాంబో, బుద్ధీ ప్రధాన్, ఇయాన్ రామేజ్‌లకు కీలక బాధ్యతలు నిర్వహించనున్నారు. ఇక మ్యాచ్ రిఫరీలుగా జెఫ్ క్రోని, దేవ్దాస్ గోవింద్జీ, గ్రామీ లా బ్రూయ్‌లు ఉన్నారు. బే ఓవల్ వేదికగా డిఫెండింగ్ చాంపియన్ వెస్టిండీస్, ఆతిథ్య జట్టు న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగే తొలి మ్యాచ్‌కి షాన్ జార్జి, అహ్సాన్ రాజాలు ఫీల్డ్ అంపైర్లుగా ఉంటారు. ఇక, నాకౌట్ మ్యాచ్‌లకు సంబంధించిన అంపైర్లు, మ్యాచ్ రిఫరీలను తర్వాత ప్రకటించనున్నట్లు ఐసిసి పేర్కొంది. ఈ టోర్నీలో డిపెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న వెస్టిండీస్ మరోసారి వరల్డ్ కప్ నెగ్గిన పాకిస్తాన్ రికార్డును సమం చేయాలని ఉవ్విళ్లూరుతోంది. ఇండియా, ఆస్ట్రేలియా జట్లు అండర్ 19 వరల్డ్ కప్‌ను మూడు సార్లు గెలవగా...దక్షిణాఫ్రికా,ఇంగ్లాండ్ జట్లు ఒక్కసారిగా టోర్నీ విజేతగా నిలవలేదు. ఈ టోర్నీలో మొత్తం 16 జట్లు పాల్గొంటుంగా భారత్, వెస్టిండీస్, ఆస్ట్రేలియా జట్లు టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నాయి. మరోవైపు ఈ టోర్నీకి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈసారి ఈ టోర్నీలో వారసులు ఆరంగేట్రం చేస్తున్నారు. ఆస్ట్రేలియా క్రికెట్ లెజెండ్ స్టీవ్ వా వారసుడు ఆస్టిన్‌వా, దక్షిణాఫ్రికా మాజీ పేస్‌బౌలర్ మకాయ ఎన్తిని కుమారుడు థండో ఎన్తీ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నార. ఈ టోర్నీ కోసం ఇప్పటికే రాహుల్ ద్రావిడ్ పర్యవేక్షణలోని అండర్ 19 జట్టు న్యూజిలాండ్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే.

అంపైర్లు: రాబర్ట్ బైలీ, గ్రెగొరీ, బ్రాత్‌వైట్, అనిల్ చౌధురి, నిగెల్ దుగిడ్, షాన్ జార్జ్, షాన్ హేగ్, మార్క్‌హైథ్రోన్, రన్మోర్ మార్టినెజ్, సికె నందన్, అహ్సాన్ రాజా, షోజాబ్ రాజా, తిమోతి రాబర్ట్ రాబిన్సన్, లాంగ్టాన్‌రుసెరె, పాల్‌విల్సన్

2020 వరకు ఇదే జట్టులో కొనసాగుతా: సెర్జియా

మాంచెస్టర్: మాంచెస్టర్ సిటీ ఫార్వర్డ్ ఆటగాడు సెర్జియా అగురో 2020 వరకు తన జట్టుతోనే ఉండాలని ఆశపడుతున్నాడు. అర్జెంటీనా అంతర్జాతీయ జట్టుకు ఎతిహాద్ స్టేడియం వద్ద 2020 అర్థభాగం వరకు పనిచేయాలని ఇంతకుముందే ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటివరకు 17 ప్రీమియర్ లీగ్‌లు ఆడిన అగురో మొత్తంగా 13 గోల్‌లు సాధించాడు. నాకు మేనేజర్ పెప్ గార్డియోలాతో ఎటువంటి విభేదాలు లేవు. ఇంకా నాకే ఆయన భవిష్యత్‌పై అనుమానంగా ఉంది. వాట్‌ఫర్డ్ 3-1తేడాతో గెలుపొందిన అనంతరం అగురో మీడియాతో ఒప్పందం ప్రకారం...నేను 2020 వరకు ఇదే జట్టులో కొనసాగుతానన్న నమ్మకాన్ని వ్యక్తపరిచాడు. ఈ సీజన్ చివరి వరకుతన వల్ల అయినంత కష్టపడతానని పేర్కొన్నాడు.ఆ తర్వాత ఎలాంటి పరిణామాలు జరుగుతాయో చూద్దామంటూ ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు. అసలు నా ఉద్దేశ్యం జట్టు మారాలని కాదు. మనమెవ్వరం నిర్ణయాలు తీసుకోవడానికి జట్టు ఏ నిర్ణయం తీసుకుంటే దానికి నేను కట్టుబడి ఉంటానని నమ్మకాన్ని వెలిబుచ్చాడు. ప్రస్తుత సూపర్‌లీగ్‌లో హ్యారీకేన్(18), మొహమ్మద్ సలాహ్ (17), రహీమ్ స్టెర్లింగ్(14)లు మాత్రమే అగురో (13) కంటే ఎక్కువ గోల్‌లు చేశారు.



టీ20లోనూ చిత్తుగా ఓడిన విండీస్

న్యూజిలాండ్: న్యూజిలాండ్ పర్యటన నుంచి రిక్త హస్తాలతో విండీస్ జట్టు స్వదేశానికి బయిల్దేరనుంది. ఇప్పటికే కివీస్ చేతిలో టెస్టులు, వన్డేల్లో క్లీన్‌స్వీప్‌నకు గురైన ఆజట్టు...బుధవారం జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లోనూ చిత్తుగా ఓడిపోయింది. బే ఓవర్ వేదికగా జరిగిన ఈ చివరి మ్యాచ్‌లో ఓపెనర్ కాలిన్ మన్రో (53బంతుల్లో 3ఫోర్లు, 10సిక్స్‌లతో 104 పరుగులు) ఆకాశమే హద్దుగా చెలరేగి శతకం చేయడంతో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. మన్రోతో పాటు మరో ఓపెనర్ మార్టిన్ గప్టిల్ (38బంతుల్లో 5ఫోర్లు, రెండు సిక్స్‌లతో 63 పరుగులు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లక్ష్య ఛేదనలో విండీస్ జట్టుకి ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్ వేసిన టిమ్ సౌథీ ఓపెనర్లు వాల్టన్, క్రిస్ గేల్ ఇద్దరినీ డకౌట్‌గా పెవిలియన్‌కు పంపేశాడు. అనంతరం ప్లెచర్ (32 బంతుల్లో 4ఫోర్లు,మూడు సిక్సర్లతో 46 పరుగులు) ఒక ఎండ్‌లో వికెట్ల వేటకి అడ్డుగట్ట వేసే ప్రయత్నం చేసినా...మరో ఎండ్‌లో పావెల్ (16), సిమ్రన్ (7), కార్లోస్ బ్రాత్‌వైట్ (15) వరుసగా వికెట్లని చేజార్చుకున్నాడు. దీంతో ఒత్తిడిలో పడిన ఆ జట్టు చివరికి 16.3 ఓవర్లలో 124 పరుగులకు కుప్పకూలిపోయింది. కివీస్ బౌలర్లలో టిమ్ సౌథీ (3/21), బౌల్ట్ (2/29), ఇష్ సోధి (2/25) కరీబియన్ల పతనాన్ని శాసించారు.

హోరా హోరీగా సీనియర్ కబడ్డీ పోటీలు

క్వార్టర్ ఫైనల్ చేరుకున్న ఇండియన్ రైల్వే, హార్యానా జట్లు

ఫతేమైదాన్,జనవరి 3 ప్రభాతవార్త: తెలంగాణ కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుతున్న 65వ కాసాని క్రిష్ణ ముదిరాజ్ స్మారక పోటీల్లో కబడ్డీ పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. జాతీయ సీనియర్ కబడ్డీ ఛాంపియన్‌సిప్‌లో మహిళా క్వార్టర్ ఫైనల్‌లోకి ఇండియన్ రైల్వే,హార్యాన జట్లు చేరుకున్నావి. వీరితో పాటు ఉత్తర ప్రదేశ్,చండీఘడ్, పంజాబ్, కేరళ, హిమచల్ ప్రదేశ్, మహారాష్ట్ర చేరుకున్నాయి. పురుషుల విభాగంలో కర్ణాటక, ఉత్తరఖాండ్ నిలిచావి. బుధవారం జరిగిన ప్రీ క్వార్టర్ మ్యాచ్‌లలో మహిళా విభాగంలో ఇండియన్ రైల్వే 37-19తో ఢిల్లీపై గెలుపొందగా, మిగితా మ్యాచ్‌లలో ఉత్తరప్రదేశ్ 45-12 ఒరిస్సాపై, చతీషుగడ్ 27-23తో కర్ణాటకపై, పంజాబ్ 33-19తో బిహార్‌పై, హర్యాన 31-27తో చండీఘడ్‌పై,కేరళ 31-21తో ఆంధ్రప్రదేశ్‌పై, హిమచల్ ప్రదేశ్ 24-21తో తమిళనాడుపై, మహారాష్ట్ర 41-21తో వెస్ట్ బెంగాల్‌పై గెలుపొందగా, క్వార్టర్ ఫైనల్‌లో ఇండియన్ రైల్వే జట్టు ఉత్తర ప్రదేశ్‌పై విజయం సాధించావి. గత ఏడాది 3వ స్థానం సాధించిన ఆంధ్రప్రదేశ్ మహిళా జట్టు ఓటమితో టోర్నమెంట్ నుండి నిష్కరించింది. పురుషుల క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో కర్ణాటక 37-27తో తమిళనాడుపై, మరో మ్యాచ్‌లో ఉత్తరఖాండ్ 52-31తో ఆంధ్రప్రదేశ్‌పై టోర్నమెంట్ నుంచి అవుట్ అయింది. మొత్తానికి జాతీయ సీనియర్ కబడ్డీనుంచి రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన జట్లు ఓటమి చెందావి.

అనంతరం జరిగిన కార్యక్రమంలో ద్రోణాచార్య అవార్డుగ్రహీత, అంతర్జాతీయ కబడ్డీ కోచ్: ఇ.ప్రసాద్‌రావుకు టోర్నమెంట్ నిర్వాహకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కబడ్డీ సంఘం అధ్యక్షుడు ఏఎస్.జలాట్, భారత కబడ్డీ సంఘం అధ్యక్షురాలు డాక్టర్ ముర్గల్ బదురియా, శాట్స్‌చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి,రాష్ట్ర కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి కె.జగదీశ్వర్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుతున్న జాతీయ సీనియర్ ప్రోకబడ్డీలో అడిన 54 మంది క్రీడాకారులు ఈ జాతీయ సీనియర్ కబడ్డీలో పాల్గొంటూ ప్రేక్షకులను స్పూర్తినిస్తున్నారు. ఈ క్రీడాకారులు వివిధ రాష్ట్ర జట్లకు నాయకత్వం వహిస్తూ ఆ రాష్ట్ర జట్లను విజయపథంలో నడిపిస్తున్నారు. ఇందులో రాహుల్ చౌదరి, అనూప్ కుమార్, మజిత్, సుఖేష్ షిండే, ప్రశాంత్ తదితర క్రీడాకారులు అద్భుతంగా అడుతూ ప్రేక్షకులను అకట్టుకుంటున్నారు.



జాతీయ సీనియర్ కబడ్డీ పోటీలలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత కబడ్డీ కోచ్ ప్రసాద్ రావును సన్మానిస్తున్న భారత కబడ్డీ సంఘం అధ్యక్షుడు జె.ఎస్.గెలాట్, తదితరులు

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.